సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+20+40 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 6.00   సంపుటి: 10 సంచిక: 335

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | KURNOOL | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఆదివారం 25-2-2018



'గ్రామాల్లో సంపద పెరగాలి.
పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

SUNDAY Special



ఓ ఆశ్చర్యానికి.. ఓ అద్భుతానికి ప్రతిరూపం.. అ!

ఈ రోజు అచ్చంగా మన అమ్మాయిలు అదే పని చేసి చూపించారు. ముందుగా తెలుగమ్మాయి బుద్దా అరుణరెడ్డి ఆస్ట్రేలియాలో జరిగిన ప్రపంచ కప్ జిమ్నాస్టిక్స్‌లో కాంస్య పతకం సాధించి.. ఈ కప్‌లో పతకం నెగ్గిన తొలి భారత జిమ్నాస్ట్‌గా చరిత్ర లిఖిస్తే.. అటు దక్షిణాఫ్రికాలో భారత అమ్మాయిల క్రికెట్ జట్టు టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. దక్షిణాఫ్రికాలో ఒకేసారి వన్డే, టి20 సిరీస్‌ను నెగ్గిన తొలి జట్టుగా రికార్డు నెలకొల్పింది.

- స్పోర్ట్స్‌లో

దక్షిణాఫ్రికాను దంచేశాం..



టెస్టు సిరీస్ కోల్పోయినప్పటికీ... వన్డే, టి20 సిరీస్‌లను తొలిసారి సొంతం చేసుకొని దక్షిణాఫ్రికా పర్యటనను భారత జట్టు ఘనంగా ముగించింది. కేప్‌టౌన్‌లో శనివారం జరిగిన మూడో టి20లో భారత్ 7 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2–1తో సొంతం చేసుకుంది.

- స్పోర్ట్స్‌లో

శనివారం ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగిన బహిరంగ సభకు హాజరైన భారీ జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్



బాబు నోట పూటకో మాట

ప్రత్యేక హోదా వల్ల ఉపయోగం లేదని, హోదా కంటే ప్రత్యేక ప్యాకేజీ వల్లే ఎక్కువగా మేలు జరుగుతుందని నాడు చంద్రబాబు ఊదరగొట్టారు. కోడలు మగ బిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా అంటూ వ్యాఖ్యానించారు. ఓ దశలో హోదా పేరెత్తితే జైలుకు పంపుతామంటూ యువతను భయపెట్టారు. హోదా కోసం అలుపెరుగని పోరాటం సాగిస్తున్న ప్రతిపక్ష నేతను తప్పుపట్టారు. జగన్ నిర్వహించిన యువభేరీలకు తరలి వచ్చే విద్యార్థులను అడ్డుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూ తన స్వార్థం కోసం రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారు. అవినీతి, అధికార దుర్వినియోగం మినహా నాలుగేళ్లుగా రాష్ట్రంలో పూచిక పుల్లంత అభివృద్ధి జరగలేదు. ఏడాదిలో ఎన్నికలు రానున్నాయని తెలిసి, ప్రజలంతా ప్రత్యేక హోదాను కోరుకుంటున్నారని గమనించి హోదా వల్లే అభివృద్ధి సాధ్యమని ఇపుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. బాబు తీరు పట్ల ఔరా.. అంటూ జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అలవిగాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా అన్ని వర్గాల వారిని మోసం చేసింది కాక, పూటకో మాట మాట్లాడుతూ మళ్లీ మోసం చేయజూస్తున్న చంద్రబాబు రెండు నాల్కల ధోరణిపై ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిప్పులు చెరిగారు. చంద్రబాబు తీరు చూసి నిత్యం రంగులు మార్చే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతోందని ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శనివారం 96వ రోజు ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ఎద్దేవా చేశారు.

- వివరాలు 6లో

సంస్కరణలతో పన్నులు తగ్గుతాయి

- విశాఖ భాగస్వామ్య సదస్సులో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- జీఎస్‌టీతో కేంద్ర, రాష్ట్రాల ఆదాయాలు వచ్చే ఫిబ్రవరికి ఎలా పెరుగుతాయో మీరే చూడండి
- సమర్థ నాయకత్వం, స్థిరమైన వృద్ధి రేటుతో భారత్ దూసుకెళుతోంది
- నోట్ల రద్దుతో వడ్డీరేట్లు దిగొచ్చాయి
- పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రాల్లో ఏపీ ముందంజ



విశాఖపట్టణం నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి:

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సాహసోపేతమైన సంస్కరణల వల్ల ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు కనిపించినా దీర్ఘకాలంలో పలు ప్రయోజనాలు చేకూరతాయని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చెప్పారు. సంస్కరణల వల్ల దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. పన్ను చెల్లించే వారి సంఖ్య పెరిగితే పన్ను రేట్లు దిగొస్తాయన్నారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 3వ భాగస్వామ్య సదస్సును శనివారం విశాఖలో ఉప రాష్ట్రపతి ప్రారంభించి మాట్లాడారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఇళ్లల్లో ఉన్న నగదు బ్యాంకులోకి వచ్చి చేరి రుణాల వడ్డీరేట్లు ఇప్పటికే దిగొచ్చాయని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

పన్ను చెల్లింపుదారులు పెరిగారు

దేశంలో పన్ను చెల్లించే వారి సంఖ్య 6.74 కోట్ల నుంచి 8.28 కోట్లకు పెరిగిందని, ఇది మరింత పెరిగితే పన్ను రేట్లు కూడా దిగొస్తాయని ఉప రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. జీఎస్‌టీ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు సరిగ్గా ఏడాదిలోగా అంటే వచ్చే ఫిబ్రవరి నాటికి ఏ విధంగా పెరుగుతాయో మీరే చూడండి అని చెప్పారు.

ప్రపంచం చూపు భారత్ వైపు

సంస్కరణలు, సమర్థవంతమైన నాయకత్వం, స్థిరమైన వృద్ధి రేటుతో దూసుకుపోతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి అంతర్జాతీయ ఇన్వెస్టర్లు ఎదురు చూస్తున్నారని ఉప రాష్ట్రపతి తెలిపారు. వచ్చే పదేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 2.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 10 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడం ద్వారా ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా అవతరించనుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల్లో భారత్ స్థానం 30 ర్యాంకులు ఎగబాకిందని, ఇదంతా సంస్కరణలు, పారదర్శక విధానల వల్లే సాధ్యమైందన్నారు.

వ్యవసాయంలో అవకాశాలను అందుకోండి

దేశంలో 60 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి

మిగతా 2వ పేజీలో ▶

ఫ్యామిలీలో

టూ స్టోరీస్

ఆకాశం కథొకటి. భూమి కథొకటి.
అంటే.. ఒకరి కథలో ఆకాశం..
ఇంకొకరి కథలో భూమీ..
ఉన్నాయని కాదు.
అలాగని లేవనీ కాదు! ఆకాశమూ
భూమీ పుట్టినప్పటి నుండి
ఉన్న కథలని. అన్ని కథలని!
లైంగిక వేధింపులతో
మన అమ్మాయిలకు...
అన్ని వేధింపులని!!

ఇంటర్ పరీక్ష కేంద్రాలు.. బహుదూరం

ఇంటర్ విద్యార్థులకు కష్టాలు ఎదురుకానున్నాయి. పరీక్ష కేంద్రాలను విద్యార్థుల నివాస ప్రాంతాలకు ఎక్కువ దూరంలో కేటాయించడమే దీనికి కారణం. చదువుతున్న కళాశాలకు, వారికి కేటాయించిన పరీక్ష కేంద్రానికి మధ్య దూరం 20 – 30 కిలోమీటర్ల వరకూ ఉండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

- 2లో

సాక్షి రౌండప్

విజయవాడ
ఆదివారం I ఫిబ్రవరి I 25 I 2018
www.sakshi.com

2

భారత మహిళల జట్టు తొలిసారి 1976లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. తొలిసారి వెస్టిండీస్‌తో టెస్టు మ్యాచ్ ఆడింది.







ఇటీవల హైపర్‌లూప్ అనే పదం తరచుగా వినిపిస్తోంది కదూ.. రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు.. గమ్యస్థానానికి అతి తక్కువ సమయంలో చేరుకునేందుకు సరికొత్త వాహనమే ఈ హైపర్‌లూప్. ఇటీవల వర్జిన్ కంపెనీతో మహారాష్ట్రలోని పుణే నుంచి ముంబై మధ్య హైపర్‌లూప్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. సాధారణంగా ఈ రెండింటి మధ్య ప్రయాణానికి పట్టే రెండున్నర గంటల సమయాన్ని 25 నిమిషాలకు ఈ హైపర్‌లూప్ తగ్గించనుంది. ఇదే తరహాలో యూఏఈలోని అబుదాబీ నుంచి దుబాయ్‌కి వెళ్లేందుకు కూడా ఇదే వర్జిన్ కంపెనీ హైపర్‌లూప్ నిర్మాణం చేపట్టనుంది. ఈ రెండు నగరాల మధ్య ఉన్న 140 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 12 నిమిషాల్లో చేరుకోవచ్చుట. గంటకు ఈ హైపర్‌లూప్ 1223 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుందట. అయితే తాజాగా ఈ హైపర్‌లూప్ లోపల ఎలా ఉంటుంది.. ప్రయాణికులకు ఏయే సదుపాయాలు.. హంగులు ఆర్భాటాలు ఉంటాయో వర్జిన్ కంపెనీ అక్కడి ప్రజలకు కళ్లకు కట్టింది.

సంస్కరణలతో పన్నులు తగ్గుతాయి

▶ మొదటి పేజీ తరువాయి

అపార అవకాశాలున్నాయని, వీటిని వినియోగించుకోవాలని ఇన్వెస్టర్లను ఉప రాష్ట్రపతి కోరారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, సెరీ కల్చర్‌లో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ కోసం ఈసారి కేంద్ర బడ్జెట్‌లో రూ.1,400 కోట్లు కేటాయించినందున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ముందు వరుసలో ఏపీ

మూడు అంతర్జాతీయ విమానాశ్రయాలకు తోడు మొత్తం 5 విమానాశ్రయాలు, సుమారు 1,000 కి.మీ నాలుగు లైన్ల జాతీయ రహదారి, రేవులు, రైల్వే కనెక్టివిటీ లాంటి మౌలిక వసతులతో పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రాల్లో ఏపీ ముందు వరుసలో ఉందని వెంకయ్య పేర్కొన్నారు. రాష్ట్రం ఇప్పటికే ఫార్మా, ఆటోమొబైల్, సోలార్ పవర్‌లకు కేంద్రంగా ఎదిగిందన్నారు.

ఏపీ అన్నిట్లో ఎదగాలి: కేంద్ర మంత్రి సురేష్

కొత్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు చెప్పారు. ఏపీ పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఉద్యోగ కల్పనలోనూ ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. తూర్పు తీరంలో అతి పెద్ద ఆటో కాంపొనెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రం భావిస్తోందని, దీన్ని ఏపీలో నెలకొల్పాలన్న వినతిని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాలు.. బహుదూరం

పరీక్ష రాసేందుకు విద్యార్థులు 20-30 కి.మీ. ప్రయాణించాల్సిందే

- ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి పంపబోమంటున్న అధికారులు
- తీవ్ర ఆందోళనలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కేంద్రాల కేటాయింపులో గందరగోళాన్ని, అభ్యర్థుల ఇబ్బందులను మరిచిపోకముందే ఈసారి ఇంటర్ విద్యార్థులకు కష్టాలు ఎదురుకానున్నాయి. ఇంటర్ పరీక్ష కేంద్రాలను విద్యార్థుల నివాస ప్రాంతాలకు ఎక్కువ దూరంలో కేటాయించడమే దీనికి కారణం. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28 నుంచి జరగనున్న ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షలకు పది లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరుకానున్నారు. విద్యార్థులు చదువుతున్న కళాశాలకు, వారికి కేటాయించిన పరీక్ష కేంద్రానికి మధ్య దూరం 20 – 30 కిలోమీటర్ల వరకూ ఉండటం, మరోవైపు పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అంగీకరించబోమని అధికారులు చెబుతుండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యార్థి చదువుతున్న కళాశాలకు, ఇంటికి ఐదు కిలోమీటర్ల లోపు పరీక్ష కేంద్రాన్ని కేటాయించాల్సి ఉండగా ఇంటర్ బోర్డ్ దీన్ని పాటించలేదు.

పరీక్ష కేంద్రాల కేటాయింపుల్లో ఇష్టారాజ్యం

కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే 2.30 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. గుంటూరు, విజయవాడ నగరాలతోపాటు రూరల్ పరిధిలో పరీక్ష కేంద్రాల కేటాయింపులో ఇంటర్ బోర్డు ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. గుంటూరులో చదువుతున్న విద్యార్థులకు నగరానికి దూరంగా శివార్లలో ఉన్న కళాశాలలను, శివార్లలోని



కళాశాలల్లో ఉన్న విద్యార్థులను నగర పరిధికి కేటాయించారు. గుంటూరు సాంబశివపేటలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు నగరానికి దూరంగా ఉన్న నల్లపాడు, పెదపలకలూరు, రెడ్డిపాలెంలో ఉన్న పరీక్ష కేంద్రాలను కేటాయించడంతో వెళ్లడానికి ట్రాఫిక్‌లో కనీసం గంట సమయం పట్టనుంది. విజయవాడ బెంజి సర్కిల్‌లో ఉన్న నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థికి పునాదిపాడులో ఉన్న చైతన్య జూనియర్ కళాశాల కేటాయించారు. ఒక కార్పొరేట్ కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు తిరిగి అదే యాజమాన్యంలోని మరో కళాశాలను పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేయడంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు ప్రధాన కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనుకూలమైన పరీక్ష కేంద్రాలను కేటాయించుకున్నాయని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి.

ఇతర జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి

చిత్తూరు జిల్లాలోని పీటీయం, కుందుకూరు, మద్దయ్యగారిపల్లె, కమ్మచెరువుల ప్రాంతాల విద్యార్థులకు 20 కి.మీ. దూరంలో ఉన్న బి.కొత్తకోట పరీక్ష కేంద్రం కేటాయించారు. అదేవిధంగా తూంగుండ్రం, రంగాపురం, పిల్లారికుప్పం, ఎల్ఎన్‌పురం, ఆముదాల గ్రామాల విద్యార్థులకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలను కేటాయించారు. విశాఖపట్నం జిల్లాలో గతేడాది వరకు అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంగా ఉండేది. ఈ ఏడాది దీన్ని ఎత్తేసి అరకులో ఎగ్జామ్ సెంటర్ పెట్టడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవు. అనంతగిరి మండల కేంద్రం నుంచి అరకు 27 కిలోమీటర్ల దూరం ఉండటమే ఇందుకు కారణం. పరీక్ష కేంద్రం మార్చవద్దని మూడు నెలల నుంచి ధర్నాలు, ఆందోళనలు చేసినా అధికారులు పట్టించుకోలేదు. అసలే ఏజెన్సీలో బస్సు సౌకర్యం అంతంతమాత్రం.

విద్యార్థులను ఆందోళనకు గురిచేయడం తగదు

మా అమ్మాయి పరీక్ష కేంద్రం ఇంటి నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. మండుటెండలో అంతదూరం ప్రయాణించి వెళ్లాల్సిన పరిస్థితుల్లో డీహైడ్రేషన్‌కు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారు? దీనిపై మంత్రి గంటా, ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉదయలక్ష్మికి ఫిర్యాదు చేసినా స్పందన లేదు.
–సత్యనారాయణ, పేరెంట్, విజయవాడ

విద్యార్థులకు శిక్ష

సుదూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలను కేటాయించడం ద్వారా విద్యార్థులను శిక్షించినట్లు ఉంది. రోజూ 20 లేదా 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పరీక్ష రాయడం సాధ్యం కాదు. ట్రాఫిక్‌తో సకాలంలో చేరుకుంటామో, లేదో అనే ఆందోళనతో విద్యార్థులు పరీక్ష రాయలేరు.
–ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు, గుంటూరు

హోదా పోరుపై విపక్షం కార్యాచరణ

- 27 వరకూ కళాశాలల్లో సమావేశాలు
- 1న కలెక్టర్ కార్యాలయాల దిగ్బంధనం
- పార్టీ శ్రేణులకు వైఎస్సార్ సీపీ సర్క్యులర్ జారీ

సాక్షి, హైదరాబాద్: విభజన వల్ల అన్ని విధాలుగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ తాము చేస్తున్న పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్ సీపీ నిర్ణయించింది. ప్రత్యేక హోదా అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సమాయత్తమైంది. ప్రత్యేక హోదాపై విద్యార్థులను చైతన్య పరిచే విధంగా ఈ నెల 27 వరకూ రచ్చబండ కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ సర్క్యులర్ జారీ చేసింది. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రముఖ కళాశాలల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించాలని పార్టీ నేతలకు సూచించింది. 'ప్రత్యేక హోదా మన హక్కు–ప్యాకేజీతో మోసపోవద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సర్క్యులర్‌లో సూచించారు. టీడీపీ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదాకు బదులుగా ప్రత్యేక ప్యాకేజీని స్వాగతించిన విషయాన్ని ప్రజలకు వివరిస్తారు. మార్చి 1న అన్ని జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల దిగ్బంధనానికి పార్టీ పిలుపునిచ్చింది. 2014 మార్చి 1న ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంపై నాటి రాష్ట్రపతి సంతకం చేసిన నేపథ్యంలో అదే రోజు నిర్వహిస్తున్న కలెక్టరేట్‌ల దిగ్బంధనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని వైఎస్సార్ సీపీ కోరింది.

బీజేపీ అన్యాయం చేసిందని ప్రచారం చేయండి

టీడీపీ నేతలకు సీఎం ఆదేశం

సాక్షి, అమరావతి: ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ అన్యాయం చేసిందని ప్రచారం చేయాల్సిందిగా టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇదే విషయాన్ని అందరూ కలిసి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా టెలికాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి తమను ఆదేశించినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. విభజన హామీల అమలు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి అనుసరించాల్సిన వైఖరిపై పార్టీ నేతలకు శనివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. బీజేపీ నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందంటూ బీజేపీ ప్రవేశపెట్టిన కర్నూలు డిక్లరేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి రాయలసీమకు చేశానని బాబు పేర్కొన్నారు.

ఇదంజగత్



చెరిసగం పంచుకోమన్నారని ఒకరు మీ కుర్చీ, మరొకరు టేబుల్ పట్టుకెళ్లార్సార్!

పారిశ్రామిక ప్రగతిలో దూసుకెళుతున్నాం

విశాఖ భాగస్వామ్య సదస్సులో సీఎం చంద్రబాబు

- పెట్టుబడులకు ఏపీలో అపార అవకాశాలు
- ఎలాంటి అనుమతులైనా 21 రోజుల్లోనే
- భూ వివాదాలు తలెత్తితే మేమే పరిష్కరిస్తాం
- రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పలు సవాళ్లు

విశాఖపట్నం నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ పురోగతిలో ఉందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీని 2022 నాటికి దేశంలో మూడో రాష్ట్రంగా, 2029 నాటికి దేశంలో నంబర్‌వన్‌గా నిలబెట్టడమే తమ లక్ష్యమన్నారు. మరే రాష్ట్రంలోనూ లేని అపార వనరులు ఏపీలో ఉన్నాయని, పెట్టుబడిదారులు ముందుకొస్తే అన్ని విధాలా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. శనివారం విశాఖలో ప్రారంభమైన పారిశ్రామిక భాగసామ్య సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడారు.

మూడు వారాల్లో అనుమతులు

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారికి అన్ని రకాలుగా సహకరిస్తామని, మౌలిక సదుపాయాలు కల్పించి ఏవైనా భూ వివాదాలు తలెత్తినా తామే పరిష్కరిస్తామని సీఎం ప్రకటించారు. ఎలాంటి అనుమతులైనా దరఖాస్తు చేసిన 21 రోజుల్లోనే వచ్చేలా చేస్తామన్నారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందుబాటులో ఉందన్నారు. కొత్త రాష్ట్రమైనప్పటికీ పారిశ్రామిక పురోభివృద్ధిలో ఏపీ దూసుకుపోతోందన్నారు. 2015–16లో 10.5 శాతం, 2016–17లో 11.61 శాతం, 2017–18 మొదటి అర్ధ సంవత్సరంలో 11.37 శాతం పురోభివృద్ధి నమోదైందన్నారు. రెండంకెల వృద్ధి సాధించడం ఏపీకే





సీఎంతో టూరిజం ప్రాజెక్టులకు ఎంఓయూ కుదుర్చుకుంటున్న ప్రతినిధులు. చిత్రంలో మంత్రి అఖిలప్రియ ● లూలూ కన్వెన్షన్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఉపరాష్ట్రపతి, సీఎం తదితరులు

సాధ్యమైందన్నారు. సీఎం హోదాలో తాను ఆరు భాగస్వామ్య సదస్సులను నిర్వహించడం గర్వంగా ఉందని చెప్పారు.

సమస్యల్లో వ్యవసాయం

రాష్ట్రంలో వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, గత ఏడాది 29 శాతం వర్షపాతం తక్కువగా ఉందని చంద్రబాబు తెలిపారు. అయినా 14% పురోగతి సాధించామన్నారు. ఈ ఏడాది 13.8% వర్షపాతం తక్కువగా ఉన్నా, 29% వ్యవసాయం, అనుబంధ రంగాల్లో పురోగతి నమోదైందని తెలిపారు. తాము చేపట్టిన నీటి యాజమాన్య విధానాల వల్లే ఇది సాధ్యమైందన్నారు.

ఆటోమొబైల్ కేంద్రంగా ఏపీ: మంత్రి అమరనాథ్‌రెడ్డి

ఆటోమొబైల్ పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతోందని పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికే ఇసుజు, కియా, హీరో మోటార్స్, అపోలో టైర్స్ తదితర కంపెనీలు వచ్చాయని త్వరలో మరిన్ని సంస్థలు రావటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 2020 నాటికి ఆటోమొబైల్ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు భాగస్వామ్య సదస్సులో తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేలా ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

భావనపాడులో పెట్టుబడులకు సిద్ధం: గౌతమ్ అదాని

భావనపాడు పోర్టులో పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని భాగస్వామ్య సదస్సులో ప్రకటించారు. సంప్రదాయేతర ఇంధన వనరుల పరిశ్రమలతో కలుపుకొని రూ. 9,400 కోట్ల పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేసేందుకు దేశంలో కృషి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షులు శోభన కామినేని, డిఐపీపీ కార్యదర్శి రమేష్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సమక్షంలో ఆటోమోటివ్ కాంపొనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటో మొబైల్ మ్యాన్యుఫ్యాక్చరర్స్, రాష్ట్ర ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డుల మధ్య అవగాహన ఒప్పందం జరిగింది.

పర్యాటకంలో రూ.రూ.7,806 కోట్ల పెట్టుబడులు

విశాఖలో భాగస్వామ్య సదస్సు సందర్భంగా శనివారం పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులకు సంబంధించి 56 ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, పర్యాటకశాఖ మంత్రి అఖిలప్రియ ఆయా కంపెనీల ప్రతినిధులకు అందజేశారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో రూ.7,806 కోట్ల మేర పెట్టుబడులు పెట్టుబడులతో పాటు 33,123 ఉద్యోగాలు రానున్నట్లు పర్యాటకశాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా చెప్పారు.

ఎంవోయూలు 1,946 కార్యరూపం దాల్చినవి 531

గత మూడేళ్లలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి 1,946 అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నామని, వీటి ద్వారా రూ. 13.54 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని, 31 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేసినట్టు సీఎం తెలిపారు. ఇప్పటికే 531 పరిశ్రమలు ఉత్పత్తిలోకి వచ్చాయని, రూ. 1.03 లక్షల కోట్ల పెట్టుబడి వచ్చిందని, 2.65 లక్షల మందికి ఉపాధి లభించిందని ప్రకటించారు. మరో 1143 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, వీటి ద్వారా రూ. 5.69 లక్షల కోట్ల పెట్టుబడి వస్తుందని, పారిశ్రామిక పెట్టుబడుల పురోగతి దేశంలోనే అత్యధికంగా 59 శాతం నమోదైందని చెప్పారు. మరో ఐదేళ్లలో 20 లక్షల మంది ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.

వేదిక, ఆహారం, పానీయాలకు రూ.16.46 కోట్లు

సాక్షి, అమరావతి: విశాఖపట్టణంలో ప్రారంభమైన భాగస్వామ్య సదస్సు వేదిక నిర్మాణం, ఫుడ్, డ్రింక్‌లకు రూ.16,46,48,053 కోట్లు వ్యయం అవుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో అడ్వాన్స్ కింద వేదిక, ఫుడ్, డ్రింక్స్ కోసం రూ.2.03 కోట్లు విడుదల చేస్తూ పరిశ్రమల శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. భాగస్వామ్య సదస్సులో కిట్స్, గిఫ్ట్స్ ఇచ్చేందుకు రూ.1.74 కోట్లను విడుదల చేస్తూ పరిశ్రమల శాఖ మరో జీవోను జారీ చేసింది. వీవీఐపీలు, ఇతర ప్రతినిధుల వసతి, రవాణా, ప్రచార హోర్డింగ్స్, పచ్చదనం కోసం రూ.3.43 కోట్లను విడుదల చేస్తూ మరో జీవో ఇచ్చింది.

వచ్చే ఏడాదీ విశాఖలోనే

సాక్షి, విశాఖపట్నం: వచ్చే ఏడాది కూడా విశాఖలోనే సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఏటా సదస్సు నిర్వహించే ఏపీఐఐసీ మైదానంలో కొత్తగా అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఏడాదిలో నిర్మాణం పూర్తైతే తదుపరి భాగస్వామ్య సదస్సు అందులోనే ఏర్పాటు చేస్తామన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని కన్వెన్షన్ సెంటర్ నిర్మాణ కాంట్రాక్టు పొందిన లూలూ సంస్థ సీఎండీ యూసఫ్ ఆలీని కోరారు.

పెట్టుబడుల సదస్సులు ఎవరి కోసం?

- వచ్చే పెట్టుబడుల కంటే సదస్సుల ఏర్పాట్లకయ్యే ఖర్చే ఎక్కువ
- విశ్రాంత ఐఏఎస్ అధికారి శర్మ ధ్వజం

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులు ఎవరి కోసం? ఎందుకోసం? అని ప్రజా సంఘాలు ప్రశ్నించాయి. గతంలో నిర్వహించిన ప్రపంచ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులతో సాధించిందేంటో చెప్పాలని డిమాండ్ చేశాయి. గత రెండు సదస్సుల్లో రూ. 11.11 లక్షల కోట్లకు 881 సంస్థలతో ఒప్పందాలు జరిగాయని, లక్షల మందికి ఉపాధి




కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్నారని... ఈ లెక్కల్లో అసలు వాస్తవాలు చూస్తే ప్రభుత్వ డొల్లతనం బయటపడుతుందన్నాయి. పెట్టుబడుల సదస్సుల ద్వారా వచ్చే లాభం కంటే సదస్సుల ఏర్పాట్లకయ్యే ఖర్చు ఎక్కువగా ఉందని విమర్శించాయి. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్ వేదికగా మూడు రోజులపాటు జరిగే ప్రజాసంఘాల సదస్సులు శనివారం ప్రారంభమయ్యాయి. 'వ్యవసాయ రంగంలోకి పెట్టుబడులు–భూసేకరణ–పర్యావసానాలు– ప్రత్యామ్నాయాలు' అనే అంశంపై తొలిరోజు సదస్సులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ మాట్లాడారు. కారుచౌకగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ భూములు లాక్కుని ఆహార భద్రతను పాటించడం లేదని దుయ్యబట్టారు. విశాఖ రైల్వేస్టేషన్ పరిధిలో ఉన్న సేవానగర్‌లోని పలు కుటుంబాలను బలవంతంగా నగర శివార్లు కొమ్మాదికి తరలించి వారికి ఉపాధి లేకుండా చేశారని మండిపడ్డారు. సదస్సులో వివిధ అంశాలపై పలువురు వక్తలు ప్రసంగించారు. ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎమ్ఎస్, సీఎల్‌సీ, పీఓడబ్ల్యూ, ఓపీడీఆర్, పీడీఎస్‌యూ, విరసం, దళిత విముక్తి, సీఎమ్ఎస్, దళిత హక్కుల సమాఖ్య, అరుణోదయ తదితర సంస్థల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సదస్సులు జరుగుతున్నాయి.

ఉగాది తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు

శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి

గరుగుబిల్లి (కురుపాం): ఉగాది తరువాత గ్రహాలు అనుకూలంగా లేకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతాయని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి అన్నారు. అలాగే రైతులు కూడా ఇబ్బందులు పడతారని చెప్పారు. విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలం చిలకాం పంచాయతీ దత్తివలసలో ఎంపీ జేడీ శీలం అభివృద్ధి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామం సమీపంలో ఉన్న అమ్మవారి గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర దేశస్థులు తమ మతాలను విస్తరించేందుకు గ్రామాలను ఎన్నుకొంటుంటే... రహదారుల అభివృద్ధి పేరుతో విజయవాడ పరిసరాల్లో ప్రభుత్వం 45 ఆలయాలను కూల్చడం హేయమైన చర్యని




మండిపడ్డారు. విజయవాడలోని కనకదుర్గమ్మ సన్నిధిలో క్షుద్రపూజలు నిర్వహించడం క్షమించరాని నేరమన్నారు. ఢిల్లీ తెలుగు అకాడమీ కార్యదర్శి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు తన వంతుగా కృషిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో రహదారి, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించినట్టు వివరించారు. గ్రామస్తుల సహకారంతో గ్రామంలో రామాలయాన్ని నిర్మిస్తామని, తన వంతుగా రూ.3 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలాగే రెండేళ్లపాటు అర్చకులకు నెలకు రూ.2 వేలు చొప్పున అందిస్తామని చెప్పారు.

‘చెట్టు’పక్కల వెతికినా..



అది న్యూజిలాండ్ దేశంలోని క్యాంప్ బెల్ అనే ద్వీపం.. ఆ ద్వీపంలో ఒక చెట్టుంది. ఒక చెట్టుందనే ఎందుకు అంటున్నామంటే అక్కడ ఒక్కటే చెట్టుంది కాబట్టి. అదేంటి ఒక్కటే చెట్టుండటం ఏంటి అని ఆశ్చర్యపోతున్నారా..? అవును ఆ చెట్టుకు చుట్టుపక్కల దాదాపు 200 కిలోమీటర్ల మేర మరో చెట్టు ఉండదట! ఈ ద్వీపం ప్రపంచంలోనే కఠినమైన వాతావరణం ఉన్న ప్రాంతాల్లో ఒకటి. చాలా వేగమైన గాలులు వీయడమే కాకుండా ఏడాది పొడవునా కేవలం 600 గంటల కన్నా తక్కువ సేపు సూర్యరశ్మి ఉంటుందట. అంతే కాదు వర్షం లేకుండా 40 రోజులు మాత్రమే ఉంటుందట. దీంతో ఇక్కడ జనజీవనం దాదాపు అసాధ్యం. కాకపోతే చాలా చిన్న చిన్న పొదలు, గడ్డి మాత్రమే పెరుగుతుందట. అయితే ఇక్కడ పెరిగిన చెట్టు పేరు సిట్కా స్ప్రూస్. దీన్ని 1901–1907 మధ్య కాలంలో న్యూజిలాండ్ మాజీ గవర్నర్ లార్డ్ రాన్‌ఫర్లీ నాటినట్లు భావిస్తుంటారు. అక్కడ పెద్ద అడవిని సృష్టించాలనే ఉద్దేశంతో దీన్ని నాటినా ఫలితం లేకుండాపోయింది. ఇక్కడి వాతావరణాన్ని తట్టుకుని ఈ ఒక్క చెట్టు మాత్రమే బతికి బట్టకట్టగలిగింది. అంతేకాదు వంద ఏళ్లుగా అది వర్ధిల్లుతోంది. దీంతో ప్రపంచంలోనే ఒంటరి మొక్కగా మిగిలిపోయింది.

చక్కని ‘చుక్క’..



సాధారణంగా చుక్కలతో ఏం చేస్తాం.. భారత్‌లో అయితే మహిళలు ముగ్గులు వేస్తారు. విదేశాల్లో అయితే ఏ పజిల్సో గీస్తారు. కానీ ఫ్రాన్స్‌కు చెందిన స్ట్రాస్ మాత్రం బొమ్మలు గీస్తాడు. సాధారణంగా బొమ్మను గీయాలంటే ఏ గంటో.. రెండు గంటల సమయమో పడుతుంది.. కానీ మనోడు మాత్రం ఈ చుక్కల చిత్రాన్ని గీసేందుకు కొన్ని వందల గంటల పాటు శ్రమించాల్సిందే. పెన్నుతో ఒక్కో చుక్క పెట్టుకుంటూ అందమైన, అద్భుతమైన బొమ్మలను గీస్తాడు. ఈ ఫొటోలో ఉన్న బొమ్మ చూస్తే.. దాన్ని గీసేందుకు మనోడు పడ్డ శ్రమ అర్థమవుతుంది. ఈ కళను ఎవరి దగ్గరా నేర్చుకోలేదని, తన సొంత ఆలోచనలకు ప్రతిరూపమే ఈ అద్భుతాలు అని చెబుతున్నాడు స్ట్రాస్.

1978 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ బరిలోకి దిగింది.



మరో 1,300 కోట్ల పనులు నవయుగకే!

- పోలవరం స్పిల్, స్పిల్ ఛానల్‌లో మిగిలిన పనులు కూడా నామినేషన్‌పై అప్పగించాలని నిర్ణయం
- 60 సీ కింద ట్రాన్స్‌ట్రాయ్‌కి నోటీసులు

సాక్షి, అమరావతి: పోలవరం జలాశయంలో స్పిల్ వే, స్పిల్ నిర్మాణానికి సంబంధించి రూ.1,243.67 కోట్ల విలువైన పనులను నవయుగ సంస్థకు ఇప్పటికే నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టేసిన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని పనులను అదే తరహాలో అప్పగించేందుకు సిద్ధమైంది. స్పిల్ వే , స్పిల్ ఛానల్‌లో మిగిలిన సుమారు రూ.1,300 కోట్ల విలువైన పనులను అదే సంస్థకు నామినేషన్ పద్ధతిలో ఇచ్చేందుకు తాజాగా రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలో పాత కాంట్రాక్టర్ ట్రాన్స్‌ట్రాయ్ నుంచి ఆ పనులను తొలగించేందుకు 60 సీ నిబంధన కింద జలవనరుల శాఖ అధికారులు రెండు రోజుల క్రితం నోటీసులు ఇచ్చారు. పక్షం రోజుల్లో ఆ పనులను ట్రాన్స్‌ట్రాయ్ నుంచి తొలగించి నవయుగకు కట్టబెట్టనున్నారు. ఈ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

పీపీఏకి త్వరలో ప్రతిపాదనలు

పోలవరం పనులు చేసే సత్తా ట్రాన్స్‌ట్రాయ్‌కు లేదని పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ), నిపుణులు పదేపదే చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ఖాతర్ చేయలేదు. ఈ క్రమంలో ట్రాన్స్‌ట్రాయ్ నుంచి రూ.1,483.22 కోట్ల విలువైన పనులను 60 సీ నిబంధన కింద తొలగించి గతేడాది నవంబర్ 16న టెండర్ పిలిచారు. అయితే అంచనా విలువను రూ.287.22 కోట్లు పెంచడంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం టెండర్లను నిలిపివేయాలని ఆదేశించటం తెలిసిందే. ఈ గుట్టు రట్టవడంతో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు వ్యూహం మార్చారు. కేంద్రంపై రాజకీయంగా ఒత్తిడి తెచ్చి పాత ధరల పేరుతో ఆ పనులను నవయుగకు కట్టబెట్టారు. తాజాగా ఇదే రీతిలో స్పిల్ వే, స్పిల్ ఛానల్‌లో మిగిలిన రూ.1,300 కోట్ల విలువైన పనులను నవయుగకు అప్పగించేందుకు సిద్ధమయ్యారు. ట్రాన్స్‌ట్రాయ్ ఇచ్చే సమాధానంతో నిమిత్తం లేకుండా పనులను నవయుగకు నామినేషన్‌పై అప్పగించేందుకు అనుమతి ఇవ్వాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీకి ప్రతిపాదన పంపాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

వైఎస్సార్, బాబు చరిత్రపై చర్చకు సిద్ధమా?

- ఆదినారాయణరెడ్డీ.. నీకు రాజకీయ భిక్ష పెట్టింది డాక్టర్ వైఎస్సారే
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్‌బాబు



విజయవాడ సిటీ: తమ పార్టీకి చెందిన ఫ్యాన్ గుర్తుపై గెలిచి, దొడ్డిదారిన సైకిలెక్కి మంత్రి అయిన ఆదినారాయణరెడ్డికి రాయలసీమ పౌరుషం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి సైకిల్ గుర్తుపై పోటీ చేసి గెలవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టీజేఆర్ సుధాకర్ బాబు సవాల్ విసిరారు. ఆయన శనివారం విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆదికి దమ్ముంటే చంద్రబాబు చరిత్ర, డా.వైఎస్సార్ చరిత్రపై చర్చించేందుకు సిద్ధం కావాలని చాలెంజ్ చేశారు. చంద్రబాబు వేసే ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి మహానేత వైఎస్సార్, ఆయన కుటుంబంపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. చంద్రబాబు విష కౌగిలిలో చిక్కుకున్న మంత్రి ఆది.. రాజకీయ భిక్ష పెట్టిన దివంగత సీఎం వైఎస్సార్ కుటుంబాన్నే విమర్శిస్తున్నాడని దుయ్యబట్టారు. నాడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తాను ఉన్నప్పుడు వైఎస్సార్ చెబితేనే నారాయణరెడ్డి కుమారుడికి కడప జిల్లా యువజన కాంగ్రెస్ పదవి ఇచ్చానని గుర్తు చేశారు. అదీ ఆయన చరిత్ర, స్థాయి అని ఎద్దేవా చేశారు.

చంద్రబాబు మొదటిసారి ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి అడ్డదారిలో సీఎం అయ్యారని, రెండోసారి వాజ్‌పేయి చరిష్మాతో, మూడోసారి పవన్, బీజేపీ పొత్తుతో సీఎం పీఠం ఎక్కారని గుర్తుచేశారు. ఏనాడూ ఒంటరిగా పోటీ చేసి గెలిచిన చరిత్ర బాబుకు లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తమ నాయకుడు జగన్ సింగిల్‌గా పోరాడతారని, కేంద్రాన్ని, 100 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ని, సోనియాగాంధీని ఎదిరించిన ధీరుడని గుర్తు చేశారు.

నీరవ్ మోదీపై మౌనమెందుకు?

- ప్రధానిని ప్రశ్నించిన కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ
- కర్ణాటకలో రెండోవిడత జనాశీర్వాద యాత్ర



అథణి (సాక్షి, బళ్లారి): బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి పరారైన నీరవ్‌మోదీ గురించి ప్రధాని మోదీ ఎందుకు నోరు మెదపడం లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. లలిత్ మోదీ రూ.15వేల కోట్లు లూటీ చేసి మాయమయ్యారని, విజయ్‌మాల్యా రూ.9 వేల కోట్ల మేర బ్యాంకు రుణాలు ఎగ్గొట్టి లండన్‌లో తిష్టవేశారని, వీరి గురించి మోదీ కనీసం నోరెత్తడం లేదని మండిపడ్డారు. శనివారం కర్ణాటకలోని బెళగావి జిల్లా అథణిలో రెండో విడత జనాశీర్వాద యాత్రలో భాగంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ కేంద్ర మంత్రులకు అధికారం అప్పగించకుండా, అన్నీ తానై వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేంద్రమంత్రులను అలంకార ప్రాయంగా మార్చేశారని, మంత్రులపైనే మోదీకి నమ్మకం లేదన్నారు. బసవేశ్వరుని తత్వాలను మాట్లాడుతున్న మోదీ.. ఆయన సిద్ధాంతాలను మాత్రం పాటించడం లేదని విమర్శించారు. ‘అధికారంలోకి వచ్చాక నల్లధనాన్ని వెలికితీస్తామని, ప్రతి పేదోడి ఖాతాలో రూ.15 లక్షలు జమచేస్తామని చెప్పారు. అలాగే ఏటా రెండు కోట్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వీటిల్లో ఏ ఒక్కటైనా అమలు చేశారా? అబద్ధాల్లో మోదీకి ఈ ప్రపంచంలోనే సాటి ఎవరూ లేరు’ అంటూ మోదీపై రాహుల్ ధ్వజమెత్తారు. అవినీతి ఆరోపణలపై జైలుకెళ్లి వచ్చిన యడ్యూరప్పను సీఎం అభ్యర్థిగా ప్రకటించడాన్ని తప్పుపట్టారు. కార్యక్రమంలో సీఎం సిద్ధరామయ్య, కేపీసీసీ అధ్యక్షుడు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెరపై తగ్గని అనురక్తి

రజనీ, కమల్ తీరుపై తమిళ జనం విస్మయం

సాక్షి ప్రతినిధి, చెన్నై: రాజకీయాలకు అంకితం అవుతామని ప్రచారం చేసుకుంటున్న నటులు రజనీకాంత్, కమల్‌హాసన్ కొత్త సినిమాలు అంగీకరించడంతో తమిళనాడు ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ప్రజాసేవపై వారికి ఉన్న ఆసక్తి ఇంతేనా అని పెదవి విరిస్తున్నారు. కమల్, రజనీల రాజకీయ అరంగేట్రం ఒకేసారి సాగుతోంది. ఎట్టకేలకూ రజనీకాంత్ కంటే కమల్ ముందుగానే ఈ నెల 21న పార్టీని ప్రకటించారు. శంకర్ దర్శకత్వంలో ‘2.ఓ’, పా రంజిత్ దర్శకత్వంలో తన అల్లుడు ధనుష్ నిర్మిస్తున్న ‘కాలా’ చిత్రాలను రజనీ పూర్తి చేశారు. ఈ రెండు చిత్రాల తరువాత రజనీ ఇక సినిమాల్లో నటించరని అందరూ భావించారు. ఇక రాష్ట్ర పర్యటనకు సిద్ధం అవుతానని రెండురోజుల క్రితం రజనీ కూడా స్పష్టం చేశారు. అయితే, ఈ ప్రకటన వెలువడిన 24 గంటల్లోనే రజనీ కొత్త సినిమా వెలుగులోకి వచ్చింది. కేంద్ర మాజీ మంత్రి దయానిధి మారన్ సోదరుడు, సన్ నెట్‌వర్క్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తున్న చిత్రాన్ని రజనీకాంత్ అంగీకరించడం అందరినీ ఆశ్చర్యంలో పడేసింది. కమల్ ‘విశ్వరూపం–2 చిత్రాన్ని పూర్తి చేశారు. శభాష్‌నాయుడు షూటింగ్ ఇంకా పూర్తికాలేదు. కాగా, శంకర్ దర్శకత్వంలో భారతీయుడు–2 చిత్రాన్ని కమల్ అంగీకరించారు. ఇదికాక, బిగ్ బాస్–2లో నటించేందుకు సైతం కమల్ అంగీకరించినట్లు సమాచారం. కమల్ తన పార్టీకి ‘మక్కల్ నీది మయ్యం’ అని పేరుపెట్టి ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని తమిళనాడు పేద బడుగు, బలహీనవర్గాల సంక్షేమ సంఘం విమర్శించింది. రాజకీయ పార్టీకి న్యాయస్థానాన్ని ముడిపెట్టినందున కమల్‌పార్టీ పేరుపై నిషేధం విధించాలని తమిళనాడు ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించింది.

ధిక్కరణ పిటిషన్‌పై దిక్కులు!

- 142 సంస్థల ఆస్తుల్లో వాటాపై ఏపీ సర్కారు నిర్లక్ష్య ధోరణి
- రూ.వేల కోట్ల విలువైన ఆస్తులను జనాభా ప్రాతిపదికన పంచుకోవాలన్న సుప్రీం
- ఆస్తులు ఏ భూభాగంలో ఉంటే ఆ రాష్ట్రానికే చెందుతాయని కేంద్రం ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: విభజన చట్టం ప్రకారం 10వ షెడ్యూల్‌లో పొందుపరిచిన సంస్థల ఆస్తులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయపరంగా దక్కాల్సిన వాటాపై రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రానికి అనుకూలంగా తీర్పు వెలువరించినా అమలు చేసేలా చర్యలో తీసుకోవటంలో దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. రాష్ట్రం తరపున గట్టిగా వాదనలు వినిపించకుంటే 142 సంస్థలకు చెందిన రూ. 29.50 వేల కోట్ల విలువైన ఆస్తులపై ఆశలు వదులుకోవాల్సిందేనని అధికార వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

ఉన్నత విద్యామండలి కేసులో ఏపీకి ఊరట

ఆస్తుల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ఉన్నత విద్యామండలి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యంలో ఏపీకి అనుకూలంగా తీర్పు వచ్చిన సంగతి తెలిసిందే. ఉన్నత విద్యామండలితోపాటు 142 సంస్థల్లోని స్థిర, చరాస్తులను జనాభా ప్రాతిపదికన రెండు రాష్ట్రాలు పంపిణీ చేసుకోవాలని, అందులో విఫలమైతే కేంద్రమే ఆ విభజన చేయాలని 2016 మార్చి 18న సుప్రీం తీర్పునిచ్చింది. తమ భూభాగంలోని సంస్థలన్నీ తమకే చెందుతాయన్న తెలంగాణ వాదనను కోర్టు తోసిపుచ్చింది. ఉన్నత విద్యామండలి బ్యాంక్ ఖాతాల ఫ్రీజింగ్ కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. ఈ సంస్థలపై తెలంగాణతో పాటు ఏపీకి సమాన హక్కులు ఉన్నాయని పేర్కొంది. 58 : 42 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణలు జనాభా ప్రాతిపదికన పంచుకోవాలని స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు అమలు కోసం ఉన్నత విద్యామండలి రాష్ట్ర ప్రభుత్వానికి మూడుసార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదు. తీర్పును యథాతథంగా అమలు చేయటంపై చాలాకాలం నాన్చింది. కేంద్రంపై ఒత్తిడి తేవడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. చివరకు కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థల్లోని ఆస్తులు ఏ భూభాగంలో ఉంటే అవి ఆ రాష్ట్రానికి చెందుతాయని ఆమేరకు విభజించుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. ఇది సుప్రీంకోర్టు ఆదేశాలకు పూర్తిగా భిన్నంగా ఉండటం గమనార్హం.

ఏడాది దాటిపోతున్నా అదే మౌనం

కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉత్తర్వులిచ్చి దాదాపు ఏడాది దాటిపోతున్నా రాష్ట్రం స్పందించలేదు. కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేయాలని ఉన్నత విద్యామండలి ప్రయత్నించినా అడ్డుపుల్ల వేసింది. తీర్పుపై స్పష్టతనివ్వాలని సుప్రీంకోర్టునే మళ్లీ కోరుతూ వ్యాజ్యం వేయించింది. దీనిపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించి తమ తీర్పుపై మళ్లీ స్పష్టతనివ్వాల్సిన అవసరం లేదని, కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులతో తమకు సంబంధం లేదని, ఒకవేళ అవి తీర్పునకు భిన్నంగా ఉంటే ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచిస్తూ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆ తరువాతైనా ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయకుండా కాలయాపన చేసింది. చివరకు గత వారం సుప్రీంకోర్టులో ధిక్కరణ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ మార్చి 5 నుంచి 9 తేదీల మధ్య సుప్రీంకోర్టు ఎదుట విచారణకు వచ్చేలా లిస్టులో నమోదైంది. ఈసారైనా రాష్ట్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించకుంటే రాష్ట్రం భారీగా నష్టపోతుంది.

మొద్దునిద్ర వీడకుంటే భారీ నష్టమే

10వ షెడ్యూల్‌లోని 142 సంస్థల్లో కీలక 25 సంస్థలు తెలంగాణలో ఉన్నాయి. తక్కిన సంస్థలు ఏపీలో ఉన్నాయి. అన్నిటి ఆస్తులు, నగదు డిపాజిట్లు, బ్యాంకు ఖాతాలన్నీ హైదరాబాద్ కేంద్రంగానే ఉన్నాయి. ఆయా సంస్థల నగదు, ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఏపీకి రావాల్సిన 58 శాతం వాటా ప్రకారం రూ. 4500 కోట్లు అందాల్సి ఉంటుంది. ఇక స్థిరాస్తుల రూపేణా రూ.25 వేల కోట్లు ఏపీ వాటాగా అందాల్సి ఉంది. గతంలో హైకోర్టులో దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి న్యాయస్థానం నోటీసులు జారీ చేసినా ఏపీ సర్కారు కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. ఇప్పటికైనా మేలుకుని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించకుంటే రాష్ట్రానికి దక్కాల్సిన ఆస్తులు, నిధులు భారీగా కోల్పోవాల్సి ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

కేంద్రం ‘ప్యాకేజీ’ ఇచ్చినా చాలు

ఏపీఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ



సాక్షి, అమరావతిబ్యూరో: కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వకున్నా ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చినా చాలని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అంబికా కృష్ణ చెప్పారు. విజయవాడలోని ఆర్టీసీ కాంప్లెక్స్ పరిపాలనా భవనంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక హోదా విషయంలో ఉద్యమం చేసే విషయంపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రధాని, ఉప రాష్ట్రపతిపై ఇంకా నమ్మకం ఉన్నందున ఉద్యమం దశ వరకూ వెళ్లలేదని చెప్పారు. దక్షిణ భారతదేశంలో యూఎఫ్‌వో, క్యూబా డిజిటల్ సినిమా ప్రొవైడర్లు కొత్త టెక్నాలజీ పేరుతో భారీగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. వారి ఒంటెత్తు పోకడలకు నిరసనగా ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లో మార్చి 2 నుంచి ఆయా ప్రొవైడర్లు థియేటర్లు బంద్ చేస్తున్నట్లు వెల్లడించారు.

సమాధి నుంచి మృతదేహాన్ని తీసి వేలిముద్రల సేకరణ

మైసూరు: ఊపిరితో ఉన్నన్ని రోజులు ఏదో ఒక సమస్యతో జీవితం నెట్టుకొచ్చిన మనిషికి మరణించినా మనశ్శాంతి దక్కడం లేదని చెప్పడానికి ఇదో ఉదాహరణ. గుండెపోటుతో మరణించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మృతదేహాన్ని కొందరు వ్యక్తులు బయటికి తీసి పేపర్లపైన వేలిముద్రలు తీసుకుని వెళ్లారు. ఈ ఘటన మైసూరు జిల్లాలోని నంజనగూడులో శనివారం వెలుగు చూసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకంఠ ప్రసాద్ గుండెపోటుతో శుక్రవారం మృతి చెందడంతో ఆరోజు సాయంత్రమే కుటుంబీకులు నంజుండేశ్వర దేవాలయం సమీపంలోని స్మశానంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. శనివారం కొందరు వ్యక్తులు మృతదేహాన్ని కొంత మేరకు వెలికి తీసి వేలిముద్రలు తీసుకొని వెళ్లారు. మృతదేహం కొంతవరకు బయటకు రావడాన్ని గుర్తించిన స్థానికులు ఈ విషయాన్ని మృతుని కుటుంబీకులకు తెలపగా.. వారు వచ్చి మళ్లీ పూడ్చిపెట్టారు. వ్యాపార లావాదేవీలున్నవారు ఎవరైనా ఇలా చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

‘టీఎస్ కాప్’కు ఎన్‌సీఆర్‌బీ ట్రోఫీ

సాక్షి, హైదరాబాద్: ఎన్‌సీఆర్‌బీ–2017 ట్రోఫీని తెలంగాణ పోలీస్ శాఖ గెలుచుకున్నట్లు ఎన్‌సీఆర్‌బీ జాయింట్ డైరెక్టర్ సంజయ్ మాథుర్ వెల్లడించారు. ఈ మేరకు డీజీపీ మహేందర్‌రెడ్డికి శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర పోలీస్ శాఖకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

సాక్షి
విజయవాడ
ఆదివారం | ఫిబ్రవరి | 25 | 2018
www.sakshi.com

ఫక్తు అవకాశవాదం



త్రికాలమ్



కె. రామచంద్రమూర్తి

ఇప్పుడే కాదు. మొదటి నుంచీ అంతే. పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను వెల్లడిస్తూ, రెండు వైపులా ఉంటూ, రెండు వాదనలు వినిపిస్తూ రాజకీయ లబ్ధి పొందడం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత నారా చంద్రబాబునాయుడికి తొలినాళ్లలోనే ఒంటబట్టిన విద్య. చైనా అధినేత మావో రాసిన 'ఆన్ కాంట్రడిక్షన్'ను చంద్రబాబు చదివారో లేదో తెలియదు. మార్క్స్ చెప్పిన గతితార్కిక భౌతికవాదం అర్థం చేసుకునే అవకాశం కలిగిందో లేదో! పరస్పర విరుద్ధమైన పోకడలు పోతూ రాజకీయాలలో ప్రయోజనం పొందుతున్న చంద్రబాబు వంటి రాజకీయ నాయకుడు దేశంలో మరొకరు కనిపించరు. పరిమితమైన అధ్యయనం, కాసింత తెగింపు, కష్టపడి పనిచేసే మనస్తత్వం, సానుకూల సామాజిక శక్తుల అండదండలు ఉంటే రాజకీయ లక్ష్యాలు సాధించవచ్చునని ఆయన నిరూపించారు. కొన్ని వేళల సాధ్యం కాకపోయినా చాలా సందర్భాలలో ఇది ఆశించిన ఫలితాలు ఇచ్చింది. ప్రత్యర్థులు ఎవరనే అంశంపైన, వారి బలాబలాలపైన ఈ తరహా రాజకీయం జయాపజయాలు ఆధారపడి ఉంటాయి.

వైరుధ్యాలను సమన్వయం చేస్తూ నడిపించే రాజకీయాలలో సహజంగా సమాజంలో నెలకొన్న వైరుధ్యాలను వినియోగించుకొని రాజకీయ ప్రయోజనం సాధించడం ఒక పద్ధతి. ఉద్దేశపూర్వకంగా వైరుధ్యాలను సృష్టించి వాటితో వర్ధిల్లుతూ దాగుడుమూతలు ఆడి ప్రత్యర్థులపైన ఆధిక్యం సాధించడం మరో రకం రాజకీయం. చంద్రబాబుది రెండో విధానం. ఇందులో సత్యాసత్యాలతో నిమిత్తం లేదు. ధర్మాధర్మ వివేచన లేదు. అవకాశాలను బేరీజు వేసుకొని, లక్ష్యాలను నిర్ణయించుకొని, పరిస్థితులను ఏ విధంగా తనకు అనుకూలంగా మలచుకోవచ్చునో గ్రహించే నేర్పు. లాఘవంగా ఆట ఆడగలిగే ఒడుపు ప్రధానం.

సదా మారే స్వరం

ఈ అవకాశవాద రాజకీయానికి తాజా ఉదాహరణ ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా కోసం జరుగుతున్న ఉద్యమం. ఆంధ్రప్రదేశ్ విభజన కోసం జరిగిన ఉద్యమంలో, విభజన బిల్లు పార్లమెంటు పరిశీలనలో ఉన్న సందర్భంలో టీడీపీ అనుసరించిన రెండు కళ్ల–రెండు నాలుకల సిద్ధాంతం ఈ తరహా రాజకీయానికి ఉదాహరణ. ఎన్నికల ప్రచారంలో నాటి బీజేపీ ప్రధాని అభ్యర్థి నరేంద్రమోదీ సరసన మాట్లాడుతూ ప్రత్యేక హోదా పదేళ్లు సరిపోదు పదిహేనేళ్లు ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేసిన చంద్రబాబు అధికారం వచ్చాక ప్రత్యేక హోదా సంజీవని కాదంటూ మాట మార్చిన వైనం ప్రత్యేకించి గుర్తు చేయనక్కరలేదు. ప్రత్యేక హోదా కోసం ఉద్యమం కొనసాగిస్తున్న ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీపైన నిర్బంధం విధించడమే కాకుండా 'ప్రత్యేక హోదా అంటే జైలే'అంటూ హెచ్చరించిన చంద్రబాబు ఇప్పుడు స్వరం మార్చి ప్రత్యేక హోదా వద్దని తాను ఎన్నడూ అనలేదంటూ సన్నాయి నొక్కులు ప్రారంభించారు. దాని కోసం తాను మాత్రమే ఉద్యమిస్తున్నానని కూడా ఆయన అనగలరు.

ముఖ్యమంత్రి పదవి నుంచి ఎన్‌టీ రామారావును తప్పించినప్పుడు కూడా ఇదే ద్వంద్వ వైఖరి. ఎన్టీఆర్‌కు విధేయుడుగా ఉన్నట్టు ప్రకటిస్తూనే, మెత్తగా మాట్లాడుతూనే తిరుగుబాటు చేయగలిగారు. అశోకగజపతిరాజు ఎన్టీఆర్ గురించి పరుషంగా మాట్లాడారు కానీ చంద్రబాబు ఎన్నడూ పల్లెత్తు మాట అనలేదు. ఎన్టీఆర్‌ది అమాయకత్వం, అహంభావం కలగలిసిన విచిత్ర వ్యక్తిత్వం కనుక ఆయనను పూర్తి ముసుగుతొలగించి తెలుసుకోవడానికి చాలా సమయం పట్టింది. ప్రమాదం గ్రహించి ఐఏఎస్ అధికారి జయప్రకాశ్‌నారాయణ ద్వారా లక్ష్మీపార్వతి రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటిస్తూ లేఖ రాసినా వ్యవహారం చాలాదూరం వెళ్లిందని, వెనక్కు తగ్గే పరిస్థితి లేదని స్పష్టం చేశారు చంద్రబాబు. ఆ విధంగా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడిని గద్దె దింపగలిగారు. కొంత విరామం తర్వాత ఎన్టీఆర్‌ను స్మరించడం, స్తుతించడం ఆరంభించారు. మరణానికి ముందు ఎన్టీఆర్ ఆవేదన టెలివిజన్ చానళ్ళ దగ్గర నమోదై భద్రంగా ఉంది.

ఎన్టీఆర్ అస్తమయం తర్వాత యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా పగ్గాలు చేపట్టిన అనంతరం, కాంగ్రెస్ మద్దతుతో ఏర్పడిన దేవెగౌడ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు. ఐకే గుజ్రాల్‌ను కాంగ్రెస్ మద్దతుతోనే ప్రధాని చేయగలిగారు. అప్పుడు కాంగ్రెస్ మద్దతు నిరభ్యంతరంగా స్వీకరించిన చంద్రబాబు 1998లో అదే పార్టీకి మద్దతు ఇవ్వడానికి నిరాకరించారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు సమదూరం పాటించాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. నాటి సీపీఎం ప్రధాన కార్యదర్శి హర్‌కిషన్‌సింగ్ సుర్జీత్, మాజీ ప్రధాని వీపీ సింగ్ ఎన్నిసార్లు ఆహ్వానించినా ఢిల్లీ వెళ్ళకుండా ఆశాభంగం కలిగించారు. దీన్ని అవసరార్థ రాజకీయం (politics of expediency)గా సమర్థించుకోవచ్చు. అవకాశవాద రాజకీయమని కూడా అనవచ్చు. 1999లో బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి 1998 మార్చినాటి సమదూరం సిద్ధాంతం అడ్డురాలేదు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభంజనంలో అలిపిరిలో నక్సలైట్ల దాడి తాలూకు సానుభూతి పవనాలు వీగిపోయాయి. పరాజయం అనంతరం బీజేపీకి రాంరాం చెప్పారు. 2009లో తిరిగి కమ్యూనిస్టులతో భుజం కలిపి తృతీయ ఫ్రంట్‌లో కొనసాగుతున్నట్టే వ్యవహరించగలిగారు. తెలుగువారి సమైక్యత కోసం, ఆత్మగౌరవం కాపాడటం కోసం పుట్టిన పార్టీగా అభివర్ణించిన తెలుగుదేశం ప్రత్యేక రాష్ట్ర సాధన పరమావధిగా పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితితో కలసి మహాకూటమి ఏర్పాటు చేయడం అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ఠ.

రహస్య బంధాల రాజకీయం

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 'రెండు కళ్ళు– రెండు నాల్కల' సిద్ధాంతాన్ని అమలు చేసిన చంద్రబాబు అవకాశవాద రాజకీయాన్ని ఆకాశం దాకా విస్తరించారు. 'తాను కట్టిన హైదరాబాద్'ను వదులుకోవడం ఇష్టం లేదు. తెలంగాణ ఉద్యమం పట్ల ప్రజలలో ప్రబలిన సానుకూలతను కాదనే పరిస్థితి లేదు. కోస్తాంధ్ర ప్రాంత ప్రజలలో సమైక్యంగా కొనసాగాలన్న అభీష్టాన్ని తప్పుపట్టే అవకాశం లేదు. వారి అభిప్రాయం మార్చగలిగే శక్తి లేదు. రెండు వైపులా ఉండాలనీ, ఇరువురికీ చెందాలనే ఎత్తుగడ వేశారు. మాట వరుసకు హేమాహేమీలతో ఒక కమిటీని నియమించి, కమిటీ సభ్యులను ఆంధ్ర ప్రాంతంలో పర్యటింపజేసి, తెలంగాణ ఏర్పడితే తమకు అభ్యంతరం లేదంటూ ప్రజలు భావిస్తున్నారనే ఒక అభిప్రాయాన్ని కృత్రిమంగా సృష్టించి, కమిటీ సమర్పించిన నివేదికకు పార్టీ పొలిట్‌బ్యూరో చేత ఆమోద ముద్ర వేయించారు. తన మాటకు ఎదురు చెప్పే నాయకుడు టీడీపీలో లేకపోవడం ఆయనకు కలసివచ్చిన అంశం. తెలంగాణ ఏర్పాటుకు అభ్యంతరం లేదని ప్రణబ్‌ముఖర్జీ కమిటీకి లేఖ రాశారు. కోస్తాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతినకూడదనే ఆరాటంతో అస్పష్టంగా మాట్లాడటం ప్రారంభించారు. 'దమ్ముంటే బిల్లు పెట్టండి' అంటూ యూపీఏ అధ్యక్షురాలు సోనియాగాంధీని రెచ్చగొట్టారు. తీరా బిల్లు రూపొందించే క్రమంలో సీమాంధ్ర ప్రజలకు ఏం కావాలో యూపీఏ ప్రభుత్వానికి చెప్పారా అంటే, అదీ లేదు. యూపీఏతో సంబంధాలు లేవా అంటే దండిగా ఉన్నాయి. పి. చిదంబరంతో బాదరాయణ సంబంధం ఉంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన సీబీఐ విచారణ ఆదేశించడానికీ, తర్వాత సీబీఐ చేత అభియోగాలు చేయించడానికీ, పదుల సంఖ్యలో చార్జిషీట్లు వేయించడానికీ కాంగ్రెస్ నేతలతో ఉన్న రహస్య సంబంధాలను వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు పి. శంకరరావుతో పాటు ఎర్రన్నాయుడు కూడా పిటిషన్‌లో భాగస్వామి. విభజన బిల్లు రూపకల్పనలో సహకరించకపోగా రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించారంటూ నిందించడం ప్రారంభించారు. 'తెలంగాణ ప్రజలకు సోనియా అమ్మ అయితే నేను చిన్నమ్మను' అంటూ ప్రకటించిన బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడానికి యూపీఏతో సహకరించారు. రాజ్యసభలో పదేళ్ళు ప్రత్యేక హోదా కావాలంటూ బీజేపీ సీనియర్ నాయకుడు ఎం. వెంకయ్యనాయుడు పట్టుపట్టారు. ఇందులో టీడీపీ సభ్యుల ప్రమేయం లేనేలేదు. తలుపులు మూసినా, కరెంటు తీసినా అప్పుడు బీజేపీ అభ్యంతరం చెప్పలేదు. పైగా యూపీఏతో సహకరించింది. బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ పార్లమెంటు ఉభయ సభలనూ ఉద్దేశించి రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు చెబుతూ ప్రధాని మోదీ, ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ అశాస్త్రీయంగా విభజించిందనీ, సర్వ నాశనం చేసిందనీ ఘాటుగా విమర్శించారు. నాలుగేళ్ళుగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ వాగ్దానం చేసిన ప్రత్యేక హోదాను మంజూరు చేయకుండా నెపం 14వ ఆర్థిక సంఘంపైనా, కాంగ్రెస్‌పైనా నెట్టడంలో బీజేపీ, టీడీపీలు సమష్టిగా వ్యవహరించాయి. రాష్ట్రాన్ని విభజించినందుకు సీమాంధ్ర ప్రజానీకం 2014లో కాంగ్రెస్‌ను కఠినాతికఠినంగా శిక్షించారు. నాలుగేళ్ళుగా ద్వంద్వ నీతితో తప్పించుకొని తిరుగుతున్న టీడీపీ, బీజేపీలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉపేక్షిస్తారనుకోవడం దురాశ. ఇప్పుడు ప్లేటు ఫిరాయించి, బీజేపీని నిందించి, ప్రత్యేక హోదా కోసం జరుగుతున్న పోరాటంలో ముందు పీఠిన నిలబడాలని ప్రయత్నించినప్పటికీ ప్రజలు టీడీపీని విశ్వసిస్తారా? 1978 నుంచి ఇప్పటి దాకా చంద్రబాబు ఆచరిస్తున్న అవకాశవాద రాజకీయాలను అర్థం చేసుకోలేనంత అమాయకులా ఆంధ్రులు? రాజకీయాలలో కనీస స్థాయి నీతినియమాలను మంటగలిపి ప్రతిపక్షానికి చెందిన శాసనసభ్యుల చేత అడ్డగోలుగా ఫిరాయింపులు చేయించిన, రాజకీయ విలువలను తుంగలో తొక్కిన నాయకుడిని వివేకవంతులైన ప్రజలు మన్నిస్తారా? మొన్నటి దాకా అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్‌కే కేంద్ర నిధులు అత్యధికంగా అందాయనీ, తానే ఈ ఘనకార్యం సాధించాననీ, హోదా కంటే ప్యాకేజీ విలువైనదనీ నమ్మబలికిన చంద్రబాబు ఇప్పుడు ప్రత్యేక హోదాకి జిందాబాద్ అంటే ప్రజలు గొర్రెల మందలాగా అనుసరిస్తారని భ్రమపడుతున్నారా? ఒక వైపు చంద్రన్న కానుకలంటూ సంక్షేమం పేరు మీద కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు సబ్సిడీలకు బానిసలైనారంటూ నిందించడం ఏమి నీతి? స్వవచోవ్యాఘాతాలకు అంతులేదా? రాష్ట్ర విభజన అనంతరం కూడా ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో సైతం తన ప్రాబల్యం నిలుపుకోవాలనే కాంక్షే 'ఓటుకు కోట్ల' కుంభకోణానికి దారి తీసింది. ఎన్నికలలో తెలంగాణలో టీఆర్ఎస్‌కి స్పష్టమైన మెజారిటీ వచ్చిన తర్వాత ఒక ఎంఎల్‌సీని గెలిపించుకునేందుకు ఎంఎల్ఏలను కొనుగోలు చేయాలన్న ఆరాటం ఎందుకు? హైదరాబాద్‌లో పదేళ్ళు కొనసాగుతూ అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ చక్రం తిప్పాలనే అత్యాశ. అందని ద్రాక్ష కోసం అర్రులు చాచడం, భంగపడటం అలవాటైన రాజకీయ నాయకుడికి అవకాశవాద రాజకీయం ఒక అలవాటుగా, ఒక వ్యసనంగా మారుతుంది. ఈ ఉదంతం తాలూకు దృశ్యాలూ, చిత్రాలూ అన్ని చానళ్ళ దగ్గరా, పత్రికా కార్యాలయాలలోనూ ఉన్నాయి. కానీ చూపించవు, ప్రచురించవు. ఇక్కడే కాదు ఢిల్లీలోని జాతీయ మీడియాలోనూ తనకు ఇబ్బంది కలిగించే వార్తలు రాకుండా నివారించగల పరమ చురుకైన యంత్రాంగం చంద్రబాబు నిర్మించుకున్నారు.

ఎల్లకాలమూ మోసగించలేరు

నైతికంగా, రాజకీయంగా ఇన్ని ఘోరమైన తప్పిదాలు చేస్తూ తాను నిప్పులాంటి మనిషినంటూ చాటుకోవడం చంద్రబాబుకే చెల్లింది. ఎన్ని అపరాధాలు చేసినా ప్రమాదాల నుంచి గట్టెక్కడానికి కారణం ఆయనకు మీడియా భయం లేకపోవడం. పైగా మీడియా అభయం ఉండటం. 1995లో వైస్రాయ్ హోటల్‌లో జరిగిన తిరుగుబాటు నాటకం నుంచి మొన్న రాష్ట్ర విభజనకు అభ్యంతరం లేదంటూ లేఖ ఇచ్చిన తర్వాత సైతం ప్రజాగ్రహాన్ని మొత్తం కాంగ్రెస్ వైపు మళ్ళించి 2014 ఎన్నికలలో గెలుపొందే వరకూ టీడీపీ అధినేత ఆచరించింది ఫక్తు అవకాశవాద రాజకీయమే. ద్వంద్వ వైఖరే. రెండు కళ్ళు–రెండు నాల్కల సిద్ధాంతమే. 'అందరినీ కొంతకాలం మోసగించగలవు. కొందరిని ఎల్లకాలం వంచించగలవు. కానీ అందరినీ ఎల్లకాలం మోసగించలేవు (You can fool all the peole some of the time and some of the people all the time, but you cannot fool all the people all the time)' అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ అన్న మాటలు సర్వకాల సర్వావస్థలకూ వర్తించే నీతివాక్యాలు, ఆణిముత్యాలు. ద్వంద్వ రాజకీయం, వైరుధ్య సమన్వయం, రెండు కళ్ళ–రెండు నాల్కల సిద్ధాంతం కొన్ని సందర్భాలలో ఆశించిన ఫలితాలు ఇవ్వవచ్చును కానీ ఎల్లవేళలా కపట రాజకీయం జయప్రదం కాజాలదని ఇందలి నీతి.

కేజ్రీవాల్ (ఢిల్లీ సీఎం)
రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఫ్రైడే మార్నింగ్ నేను, నా డిప్యూటీ, ఇంకొందరం కలిసి అనిల్ బైజల్ ఇంటికి వెళ్లాం. షేవ్ చేసుకుని ఫ్రెష్‌గా కనిపించారు బైజల్. ఉదయం నైన్‌థర్టీకే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కి ఇంత తీరికెలా దొరికిందబ్బా అని భలే ఆశ్చర్యం వేసింది!

'సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీష్ శిసోడియా, ఒకళ్లిద్దరు ఆప్ ఎమ్మెల్యేలు వచ్చి, నా చెంప మీద కొట్టి వెళ్లారు' అని బైజల్ మాపై కంప్లయింట్ చేస్తే కనుక.. మోదీ మళ్లీ మా ఇంటి పైకి ఓ యాభై మంది పోలీసుల్ని పంపేంత మృదువుగా ఉన్నాయి ఆయన చెంపలు.

"మీరే చేసుకుంటారా? బయటి నుంచి ఎవరైనా వచ్చి చేస్తారా బైజల్‌జీ" అని అడిగాను.

"ఏంటి చేసుకునేది?".. అడిగారాయన.

"గెడ్డం షేవింగ్" అన్నాను.

"మీ ఆప్ ఎమ్మెల్యేలంతా గెడ్డాలపై పడ్డారేంటి కేజ్రీ?" అన్నారు.. తన చెంపల్ని రెండు చేతులతో నిమురుకుంటూ. అది నిమురుకోవడం కాదు, దాచుకోవడం అని మా డిప్యూటీ సీఎం కనిపెట్టినట్లున్నాడు. నావైపు చూసి నవ్వబోయాడు. 'నవ్వబోవద్దు' అన్నట్లు నేను సైగ చేశాను.

"ఏంటీ.. నవ్వబోవద్దు అని మీ డిప్యూటీకి సైగ చేస్తున్నావు?".. అడిగారు బైజల్.



నాకు మతిపోయింది. "ఇంత షార్ప్ ఏంటి బైజల్‌జీ మీరు! ఎవరైనా నవ్వుని పట్టేస్తారు. మీరు నవ్వబోవడాన్ని కూడా పట్టేశారు" అన్నాను.

"మీరు గ్రేట్ సర్" అన్నాడు మా డిప్యూటీ.. ఆయనకు షేక్‌హ్యాండ్ ఇవ్వబోతూ.

బైజల్ పట్టించుకోలేదు. "ఏంటిలా వచ్చారు?" అని అడిగారు.

"చెప్పే వచ్చాం కదా సర్" అన్నాడు మా డిప్యూటీ.

"చెప్పకుండా వచ్చారని నేను అనడం లేదు. వచ్చింది ఎందుకో చెప్పమని అంటున్నాను" అన్నారు.

"స్టేట్‌లో ఒక్క స్టేట్ ఎంప్లాయీ కూడా ఫోన్‌లు చేస్తుంటే ఎత్తట్లేదు. మీటింగులకు రమ్మంటే రావడం లేదు సర్" అని చెప్పాడు మా డిప్యూటీ.

"వచ్చినవాళ్ల గెడ్డాలు పగలగొట్టి, గొంతులు పిసికేస్తుంటే ఎవరొస్తారు కేజ్రీ? అయినా సీఎస్‌ని ఏ చీఫ్ మినిస్టర్ అయినా అలా పట్టుక్కొట్టేస్తాడా!" అన్నారు బైజల్.. నావైపు తిరిగి.

"నేను కొట్టడమేంటి బైజల్‌జీ!" అన్నాను.

"నీ ఎమ్మెల్యేలు కొడితే నువ్వు కొట్టినట్టు కాదా కేజ్రీ?" అన్నారు బైజల్.


"వాళ్లు కూడా ఏం కొట్టలేదు బైజల్‌జీ. ప్రజలకి పంపిణీ చేయాల్సింది పంపిణీ చేయడం లేదని, సీఎస్‌కి పంపిణీ చేయాల్సింది సీఎస్‌కి పంపిణీ చేశారు. అంతే" అని చెప్పాను.

"సర్లే.. వెళ్లండి. వెళ్లి, కలిసిమెలిసి పనిచేసుకోపోండి" అని పైకి లేచారు బైజల్.

"మోదీ, అమిత్‌షా కూడా కలిసిమెలిసి పనిచేయడానికి వచ్చేస్తున్నారు బైజల్‌జీ!" అని చెప్పాను.

"అయినా సరే, ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. పోండి" అన్నారాయన!!

అతిథి దేవోభవ మాటల్లోనేనా?



కరణ్ థాపర్

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం భావించినట్లయితే దాన్ని అంతగా పట్టించుకోవలసిన పని లేదు. కానీ అది వాస్తవమేనన్న అభిప్రాయం ప్రస్తుతం బాగా ప్రచారంలోకి వచ్చింది. వాస్తవం కంటే ఎరుక ప్రధానం అనడానికి ఇదొక స్పష్టమైన సందర్భం. దీని అర్థం ఏమిటంటే, భారత ప్రభుత్వం ట్రూడోను నిర్లక్ష్యం చేయనప్పటికీ–దాని ఉద్దేశం అది కాదని నమ్మడానికే నేను సిద్ధపడుతున్నాను–అలా చేసిందన్న ఆరోపణలకు గురికావడమే కాకుండా, దోషిగా నిలిచిందనే.

ఈ మొత్తం వ్యవహారంలో ముఖ్య విషయం ఏమిటంటే, తనను నిర్లక్ష్యం చేస్తున్నారన్న విషయం జస్టిన్ ట్రూడోకు స్పష్టంగా తెలిసి ఉండటమే. తనకు అవమానం జరిగిందని ట్రూడో భావించనప్పటికీ, తాను అవమానానికి గురైనట్లు చాలామంది భారతీయులు నమ్ముతున్నట్లు ఆయనకు తెలిసింది. పైగా అలాంటి అభిప్రాయం ట్రూడో సొంత దేశానికి కూడా చాలా స్పష్టంగా ఏర్పడింది. కాబట్టి నిజం ఏదైనప్పటికీ, తనను నేరుగా ఎవరూ అవమానించనప్పటికీ అలాంటి అనుభూతి ఆయనకు కలిగే ఉంటుంది. ఇరుదేశాల్లో ఏ పక్షానికీ ఇది మంచి చేసేది కాదు.

ఏదేమైనప్పటికీ, ఈ అంశంలో వాస్తవాలకేసి నేను పరిశీలించదలిచాను. తనకు సరైన స్వాగతం లభించలేదని ట్రూడో భావిస్తున్నట్లు ఇవి సూచిస్తున్నాయా? ఉద్దేశపూర్వకంగానైనా లేక మరో విధంగానైనా సరే దీనికి సమాధానం అవును అన్నదే.

కెనడా ప్రధానికి స్వాగతం చెప్పడానికి భారత ప్రధాని విమానాశ్రయానికి రాలేదన్నదే ఒక అసందర్భమైన విషయం. కాగా, ఆయనకు స్వాగతం చెప్పేందుకు వెళ్లిన ప్రభుత్వ ప్రతినిధుల స్థాయి సరైందేనా? పూర్తి స్థాయి కేబినెట్ మంత్రి విమానాశ్రయంలో కనబడలేదు. పైగా, కేంద్రప్రభుత్వం ఒక అనామక సహాయమంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌ను అక్కడికి పంపింది. కెనడాతో మన సంబంధాలను మెరుగుపర్చుకోవలసిన అవసరం ఉన్నందున ఆయనకు స్వాగతం పలకడానికి మన విదేశాంగ మంత్రి వచ్చి ఉంటే ఉత్తమంగా ఉండేది కదా.

ఇది చిన్న విషయమే అనుకుంటే మరిన్ని ఘటనలు కూడా జరిగాయి. కెనడా ప్రధాని ఆగ్రా, అహమ్మదాబాద్ నగరాలను సందర్శించినప్పుడు ఉత్తరప్రదేశ్, గుజరాత్ ముఖ్యమంత్రులు ఆయనను కలిసే ప్రయత్నం కూడా చేయలేదు. వారు ఇతర కార్యక్రమాల్లో మునిగిపోయి ఉన్నారంటే సందేహపడాల్సిన అవసరం లేదు. కానీ ట్రూడో కెనడా ప్రధానమంత్రి. పైగా తాను ఇటీవలే భారత్ సందర్శనకు వచ్చిన కెనడా టూరిస్టు కాదు. వాస్తవానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తమ రాష్ట్రాలను సందర్శించినప్పుడు ఈ సీఎంలిద్దరూ హాజరయ్యారు. ఈ విషయం కెనడా ప్రజలకు, వారి మీడియాకు స్పష్టంగా తెలిసే ఉంటుంది.

అన్నిటికంటే మించి జస్టిన్ ట్రూడోకు స్వాగతం చెబుతూ ట్వీట్ పంపడంలో ప్రధాని మోదీ వైపు నుంచి జరిగిన వైఫల్యం ఆశ్చర్యం కలిగిస్తుంది. నిజానికి అది వైఫల్యమేనా? అది ఉద్దేశపూర్వకంగా జరిగి ఉండకపోవచ్చు. కానీ ఇలాంటి ఘటనలు కాకతాళీయంగా జరగవు. ఇవి ఉద్దేశపూర్వకంగా జరిగినవే. స్పష్టం కాకపోవచ్చు కానీ సూచనప్రాయంగా అయినా సరే వీటి వెనుక ఒక సందేశం ఉంది. ఆ సందేశం చాలా శక్తివంతమైనది. ఎందుకంటే దాన్ని మనం అనేక రకాలుగా వ్యాఖ్యానించవచ్చు.

ఆదిత్య హృదయం



వీటిలో ఒక వ్యాఖ్యానాన్ని ఉపేక్షించడానికి వీల్లేదు. చాలా తరచుగా ట్వీట్లు చేస్తూ, డాంబికమైన కౌగిలింతలను ఆయుధంగా చేసుకునే అలవాటున్న మోదీ ఇప్పుడు పాటిస్తున్న ఈ నిశ్శబ్దం కెనడియన్లకు చాలానే బోధపరుస్తుంది. బోధపర్చింది కూడా.

ఈ ఉదంతంలో అతి ముఖ్య విషయం ఏదంటే, ఇంతవరకు జరుగుతూ వచ్చిన పరిణామాలు ఏవీ అవసరం లేదన్నదే. కెనడాతో మనకున్న అభిప్రాయభేదాలను లాంఛనప్రాయ చర్చలకు వదలిపెట్టవచ్చు. అక్కడే వీటికి మంచి పరిష్కారం దొరుకుతుంది. కానీ మీరు ఒకరిని మీ ఇంటికి ఆహ్వానించినప్పుడు సాదరస్వాగతానికి హామీ ఇచ్చేలా అతిథితో యుక్తంగా వ్యవహరించాల్సి ఉంది. దీనికి భిన్నమైన అభిప్రాయాన్ని సృష్టించాక, పదే పదే అలాంటి అభిప్రాయాలనే పునరావృతం చేయడం, వ్యాప్తిలోకి తీసుకురావడం వల్ల మీరు మీ అతిథితో చెడుగా వ్యవహరిస్తున్నారని అందరూ నమ్మేలా చేస్తుంది. అతిథి దేవోభవ భావనకే ఇది వ్యతిరేకం. అతిథిని దైవంగా భావించే భారతీయ సంప్రదాయం నుంచి తమను మినహాయించారనే భావనతోటే ట్రూడో దంపతులు స్వదేశానికి వెళతారని నేను భయపడుతున్నాను.

చివరగా మన ఈ తరహా స్వాగతం, తన ఖలిస్తాన్ అనుకూల విధానాలను సవరించుకునేలా ట్రూడోను ప్రోత్సహిస్తుందా అని నా సందేహం. మన ఆతిథ్యం మరీ లాంఛనం కాకుండా మరింత ఉదారంగా ఉండినట్లయితే, అది తనకు నచ్చచెప్పేలా ఉండేది. ఒక తేలికపాటి పాఠాన్ని మనం నిర్లక్ష్యం చేసినట్లుగా కనిపిస్తోంది. అదేమిటంటే.. మీరు మార్చాలనుకుంటున్న వ్యక్తిని మీరు ఎన్నటికీ బాధించవద్దు.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు
ఈ–మెయిల్ : karanthapar@itvindia.net

ఈ 'గుజరాత్ నమూనా'ను ఇక సాగనీయొద్దు

ఇది అంతటా వ్యాపించిన అంటువ్యాధని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. బ్యాంకులో పనిచేసే ఒకరిద్దరు ఉద్యోగులను పట్టుకోవడం అర్థరహితం. అందువల్ల ఫలితం ఉండదు. దీని నివారణకు ఉన్న ఒకే ఒక మార్గం–నియమబద్ధ పాలన. ఒక కేసులో కాదు...ట్రాఫిక్ ఉల్లంఘన మొదలుకొని హత్య కేసు వరకూ అన్ని రకాల కేసుల విషయంలోనూ నివారణోపాయం ఇదే.

అవలోకనం



ఆకార్ పటేల్

గత కొన్ని సంవత్సరాల్లో వేలాది కోట్ల ప్రజా ధనాన్ని సులభంగా కైంకర్యం చేసిన హర్షద్ మెహతా, హితేన్ దలాల్, జతిన్ మెహతా, కేతన్ పరేఖ్ తదితర యువ గుజరాతీల జాబితాలో నీరవ్ మోదీ కూడా చేరారు. వారు దోచుకెళ్లిన డబ్బును ప్రజాధనం అని నేను ఎందుకంటున్నానంటే పబ్లిక్ రంగ బ్యాంకుల నుంచి వీరందరూ మాయం చేసిన డబ్బంతా పౌరులది కనుకనే. ప్రభుత్వానికి ఒక్కో షేరు రూ. 163కు అమ్మడం ద్వారా రూ. 5,500 కోట్లు సమీకరిస్తున్నట్టు పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) మొన్న ప్రకటించింది. కానీ ఆ షేరు ధర నీరవ్ మోదీ వ్యవహారం తర్వాత రూ. 113కు పడిపోయిందని గుర్తుంచుకోవాలి. అంటే ఒక అసమర్థ బ్యాంకులో పెట్టుబడి కోసం మళ్లీ మనమంతా ఒక్కో షేరుకు అదనంగా రూ. 50 చెల్లించవలసి వస్తున్నదన్న మాట. ఇలా బ్యాంకుల్లోకి డబ్బు తరలించినప్పుడల్లా ఇక అంతా సవ్యంగా ఉంటుందని పాలకులు మనకు చెబుతుంటారు. అయితే ఇదంతా బోగస్. ఇంతక్రితం భారీయెత్తున బ్యాంకులకు డబ్బులిచ్చిన ప్రతిసారీ ఏం జరిగిందో ఇప్పుడూ అదే పునరావృతమవుతుంది.

మనకు తెలిసిన స్టాక్ మార్కెట్ స్కాం నిజానికి నీరవ్ మోదీ, జతిన్ మెహతాలు చేసిన బ్యాంకు కుంభకోణాల వంటిదే. జర్నలిస్టులు దేబాశిస్ బసు, సుచేతా దలాల్ కలిసి 'ద స్కాం: ఫ్రమ్ హర్షద్ మెహతా టు కేతన్ పరేఖ్' అనే గ్రంథం రాశారు. ఆ తర్వాత దాన్ని మరింత విస్తృతపరిచి 'ఆల్‌సో ఇన్‌క్లూడ్స్ జేపీసీ ఫియాస్కో అండ్ గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు స్కాం' అని చేర్చి పునర్ముద్రించారు. ఈ దౌర్భాగ్య దేశంలో కుంభకోణాలకు కొదవలేదు గనుక ఆ పుస్తకాన్ని వారు నిరంతరం సవరించుకుంటూ పోకతప్పదన్నదే నా ఆందోళనంతా. హర్షద్ మెహతా కుంభకోణంపై ఆ పుస్తకంలో రాసిన ఒక పేరాను ఉటంకిస్తాను. 'చాలా సులభంగా మన దృష్టికోణం తప్పిపోయేంత అతి పెద్ద కుంభకోణమిది. ఇది ఆరోగ్య బడ్జెట్ కంటే, విద్యకయ్యే బడ్జెట్‌కంటే చాలా పెద్దది. ఈ స్కాం లక్షలాది రూపాయలను చిల్లర డబ్బుగా మార్చేస్తుంది. ఆర్నెల్లలో ఎంతో అర్థరహితంగా, భగ్గున పెరిగిన షేర్ల ధరలు ఉన్నట్టుండి కుప్పకూలుతుండగా బోఫోర్స్ స్కాంకు 50 రెట్లు అధికమైన కుంభకోణం ఒకటి మధ్యతరగతిని సుడిగాలిలా చుట్టుముట్టింది'.

హర్షద్ మెహతా స్టేట్ బ్యాంక్ కోసం సెక్యూరిటీలు కొన్నాడు. కానీ వాటిని ఆ బ్యాంకుకు అందజేయలేదు. ఆ సెక్యూరిటీలతో స్పెక్యులేషన్ వ్యాపారానికి దిగాడు. దీన్ని గురించి బసు, దలాల్ ఇలా అంటారు: 'ఈ స్కీంలో అతనికి పేరు మోసిన ఏఎన్‌జడ్ గ్రిండ్లేస్ బ్యాంకు, రిజర్వ్‌బ్యాంకు అధీనంలోని నేషనల్ హౌసింగ్ బ్యాంకు తోడ్పడ్డాయి. ఈ రెండూ ఇష్టానుసారం హర్షద్ ఖాతాకు చెక్కుల్ని జమచేశాయి. రిజర్వ్‌బ్యాంకుతో స్టేట్ బ్యాంకుకు ఉండే ఖాతాను హర్షద్ తానే సొంతంగా నిర్వహించే స్థాయికి చేరాడు. కృత్రిమ కొనుగోళ్లను, అమ్మకాలను ఆ ఖాతా ద్వారా నడిపించి...అవి జరిగినట్టు చూపించినప్పుడల్లా వాటి తాలూకు డబ్బును తన సొంత ఖాతాకు క్రెడిట్ చేసుకోవడమో, డెబిట్ చేసుకోవడమో కొనసాగించేవాడు'.



ఇది అంతటా వ్యాపించిన అంటువ్యాధని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. బ్యాంకులో పనిచేసే ఒకరిద్దరు ఉద్యోగులను పట్టుకోవడం అర్థరహితం. అందువల్ల ఫలితం ఉండదు. దీని నివారణకు ఉన్న ఒకే ఒక మార్గం–నియమబద్ధ పాలన. ఒక కేసులో కాదు...ట్రాఫిక్ ఉల్లంఘన మొదలుకొని హత్య కేసు వరకూ అన్ని రకాల కేసుల విషయంలోనూ నివారణోపాయం ఇదే. నేర న్యాయవ్యవస్థ క్రియాశీలకంగా ఉండితీరాలి. రాజ్యం కూడా అన్ని సందర్భాల్లో ఎలాంటి మినహాయింపూ లేకుండా నిందితులపై చర్యకు సిద్ధపడాలి. ఇది చాలా చాలా కష్టంతో కూడుకున్నదే అయినా ఇంతకు మించిన చికిత్స లేదు. ఈమధ్య బయటపడిన బడా కేసుల్లో ప్రభుత్వం దీన్ని అనుసరిస్తోందా? జరుగుతున్నదేమిటన్నది పాఠకులే నిర్ణయించుకోవాలి. నరేంద్ర మోదీ నీరవ్ మోదీ వ్యవహారం గురించి ఇంకా మాట్లాడలేదు. అతని పేరుగానీ, పీఎన్‌బీ పేరుగానీ ఎత్తకుండా శుక్రవారం ఆయన మాట్లాడుతూ 'ఆర్థిక సంస్థలు తమ పని తాము చేయడానికి అనుగుణమైన నిబంధనలనూ, విధానాలనూ రూపొందించేవారు... ముఖ్యంగా తనిఖీ, పర్యవేక్షక బాధ్యతలు తీసుకున్నవారు తమ పని తాము శ్రద్ధగా చేయాలి' అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేవారిపై చర్య తీసుకుంటూనే ఉంటామని కూడా ఆయన చెప్పారు. ఇంతకు ముందు పాలకులు కూడా తమ హయాంలో కుంభకోణాలు బయటపడక ముందు ఇలాగే చెప్పారు. ఆకర్షణీయంగా మాట్లాడి బ్యాంకుల్ని మాయ చేయగలుగుతున్న బడా బాబుల నుంచి మనల్ని మనం కాపాడుకునే మార్గమేదీ లేదనిపిస్తోంది. హర్షద్ మెహతా తన మదుపు తాత్వికతకు 'పునఃస్థాపక వ్యయ సిద్ధాంతం'(రీప్లేస్‌మెంట్ కాస్ట్ థియరీ) అని పేరెట్టాడు. సుస్థిరమైన ఒక కంపెనీ షేర్లను వాటి ప్రస్తుత రాబడుల ప్రాతిపదికన కాక, వాటిని పునఃస్థాపించడానికి లేదా భర్తీ చేయడానికి అవసరమయ్యే వ్యయంతో విలువ కట్టడం ఈ భావన సారాంశం. మూడు పదుల వయసులోనే హర్షద్ మెహతా 'బిగ్ బుల్'గా ప్రసిద్ధుడయ్యాడు. సింహంగా, మేధావిగా చలామణి అయ్యాడు. నీరవ్ మోదీ ఏడేళ్లక్రితమే పంజాబ్ నేషనల్ బ్యాంకును కొల్లగొట్టడం మొదలెట్టాడు. కుంభకోణం బయల్పడటానికి కొన్ని రోజుల ముందే అతడూ, అతని కుటుంబ సభ్యులూ దేశం విడిచి పారిపోవడం యాదృచ్ఛికం కాదు. ప్రభుత్వంలో కీలకమైన వారెవరో ఈ కుంభకోణం బయటపడబోతున్నదని అతడికి కచ్చితంగా ఉప్పందించి ఉంటారు.

నేను ప్రస్తావించిన ప్రసంగంలో మోదీ... తనిఖీ, పర్యవేక్షక బాధ్యతలు తీసుకున్నవారు శ్రద్ధాసక్తులతో తమ పని చేయాలని కోరడంతోపాటు ఆర్థిక అక్రమాల విషయంలో ప్రభుత్వం కఠిన చర్య తీసుకుంటుందని కూడా చెప్పారు. ప్రజాధనాన్ని అక్రమ విధానాల్లో పోగేసుకోవడాన్ని వ్యవస్థ అంగీకరించబోదన్నారు. కొత్త ఆర్థిక వ్యవస్థ, కొత్త నిబంధనకు సంబంధించిన మౌలిక మంత్రం ఇదేనని తెలిపారు. గత అనుభవాలనుబట్టి ఈ మాటల్ని నమ్మాలా లేదా అన్న సంగతలా ఉంచి ఈ దేశానికి ప్రజాధనం కొల్లగొట్టే వారి బెడద ఉండకూడదని అందరూ ఆశిస్తారు. హర్షద్ మెహతా, హితేన్ దలాల్, కేతన్ పరేఖ్, నీరవ్ మోదీల పరంపరకు ముగింపు ఉంటేనే ఉపశమనం కలుగుతుంది. కనీసం ఈ విషయంలో 'గుజరాత్ నమూనా' పునరావృతం కాకుండా ప్రధాని ఆపగలిగితే మనమంతా ధన్యులమవుతాం.

వ్యాసకర్త కాలమిస్టు, రచయిత I a

హోలీకి కొత్త రంగు

హోలీ వస్తోంది. రంగుల వానలకు సిద్ధంగా ఉండాలి. కానీ హోలీ పండుగకి కొత్త రంగు అద్దుదామని అంటున్నారు పర్యావరణప్రియులు, నిపుణులు. రంగులు అడ్డదిడ్డంగా చల్లుకోవడం కాదు, ఒక పచ్చని మొక్క, ఒక బంగారు నాణెం (శక్తి మేరకు)–పసుపు. కాషాయం రంగులో ఉండే మిఠాయిలు ఇరుగు పొరుగుకు ఇవ్వమని చెబుతున్నారు వారు. ఇందులో మొక్క ద్వారా వచ్చే పచ్చదనం శాంతికీ, సామరస్యానికీ సంకేతం. చిన్న చిన్న తొట్టెలలో పెంచిన మొక్కలు ఇస్తే మంచిది. ఇది ఎదుటివారి మీద ప్రకటించే ఆప్యాయతకు కూడా సంకేతం. ఇక బంగారు నాణెం పసుపు రంగును సూచిస్తుంది. దీని విలువ గురించి చెప్పేదేముంది? కాషాయ రంగు మిఠాయిలు పండుగలోని పవిత్రతకు చిహ్నం. అలాగే నీలం రంగు కూడా. ఇది నిశ్శబ్దాన్ని సూచిస్తుంది. ఇది ఎంతో అవసరం కదా! ఎరుపు రంగు మరొకటి. ఇది సౌభాగ్యానికి నిదర్శనం.

గ్రహం అనుగ్రహం

శ్రీహేవిళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి శు.దశమి సా.5.34 వరకు, తదుపరి ఏకాదశి, నక్షత్రం మృగశిర ఉ.7.35 వరకు, తదుపరి ఆరుద్ర తె.5.57 వరకు (తెల్లవారితే సోమవారం), వర్జ్యం ప.3.25 నుంచి 4.54 వరకు దుర్ముహూర్తం సా.4.26 నుంచి 5.13 వరకు అమృతఘడియలు రా.8.38 నుంచి 10.07 వరకు.


నమాజ్ వేళలు

ఫజర్	:	5.25
జొహర్	:	12.29
అసర్	:	4.44
మగ్రీబ్	:	6.21
ఇషా	:	7.34

సూర్యోదయం : 6.25
సూర్యాస్తమయం : 5.59
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

సాక్షి
జాతీయం / అంతర్జాతీయం
విజయవాడ
ఆదివారం । ఫిబ్రవరి । 25 । 2018
W

సగానికి తగ్గనున్న స్కూల్ సిలబస్



- ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ తగ్గిస్తున్నామన్న హెచ్చార్డీ మంత్రి
- 2019 విద్యా సంవత్సరం నుంచి అమలు
- డిటెన్షన్ విధానాన్నీ ప్రవేశపెడతామన్న జవదేకర్

న్యూఢిల్లీ: పాఠశాల విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించే దిశగా కేంద్రం చర్యలు ప్రారంభించింది. ప్రస్తుతమున్న ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌ను 2019 విద్యాసంవత్సరం నుంచి సగానికి తగ్గించనున్నట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి(హెచ్చార్డీ) శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పారు. బీఏ, బీకాం డిగ్రీల సిలబస్ కన్నా స్కూల్ పాఠ్యప్రణాళికనే ఎక్కువగా ఉందన్నారు. చదువే కాకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన ఇతర కార్యకలాపాల్లో పాల్గొనేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రాజ్యసభ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో జవదేకర్ మాట్లాడారు. 'సిలబస్‌ను సగానికి తగ్గించాలని ఎన్‌సీఈఆర్‌టీకి సూచించాను. 2019 విద్యా సంవత్సరం నుంచి ఇది అమల్లోకి వస్తుంది' అని అన్నారు. పాఠశాల స్థాయిలో డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతామన్నారు. పరీక్షలు లేకుండా విద్యార్థుల మధ్య పోటీ ఉండదని, మెరుగైన ఫలితాలు రాబట్టాలంటే పోటీ వాతావరణం అవసరమని స్పష్టం చేశారు. పాఠశాల విద్యకు సంబంధించిన ఈ సంస్కరణలకు ఉద్దేశించిన బిల్లును మలి విడత బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నామని తెలిపారు.

మార్చి తరువాత మే..

మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు మేలో పరీక్షలు నిర్వహిస్తామని జవదేకర్ చెప్పారు. ఈ రెండింట్లోనూ ఫెయిలైన విద్యార్థులనే పై తరగతులకు వెళ్లకుండా డిటెన్షన్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. 'విద్యార్థుల సామర్థ్యాలు, బలహీనతలు తెలుసుకుని అందుకు అనుగుణంగా వారికి దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయుల ప్రాథమిక విధి' అని ఆయన వ్యాఖ్యానించారు. విద్యా హక్కు చట్టం కింద 2015 నాటికి దాదాపు 20 లక్షల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాల్సి ఉండగా, 5 లక్షల మందికి మాత్రమే శిక్షణనివ్వడం సాధ్యమైందన్నారు. మరోవైపు, 14 లక్షల మంది ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ నెల చివరి నాటికి నూతన విద్యా విధానంపై నివేదిక సిద్ధమవుతుందని వెల్లడించారు.

ఇక హిందీలోనూ 'గూగుల్ అసిస్టెంట్'

ఏడాది చివరికల్లా అందుబాటులోకి

శాన్‌ఫ్రాన్సిస్కో: 2018 చివరికల్లా హిందీ సహా 30కిపైగా భాషల్లో గూగుల్ అసిస్టెంట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని ఆ సంస్థ తెలిపింది. ప్రస్తుతం గూగుల్ అసిస్టెంట్ కేవలం ఇంగ్లిష్, ఫ్రెంచ్, జర్మన్, ఇటాలియన్, జపనీస్, కొరియన్, స్పానిష్, పోర్చుగీస్ భాషల్లో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే ఆండ్రాయిడ్, ఐఫోన్ల కోసం హిందీ సహా డానిష్, డచ్, ఇండోనేషియన్, నార్వేజియన్, స్వీడిష్, థాయ్ భాషల్లో గూగుల్ అసిస్టెంట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపింది. ఒకే వ్యక్తి వేర్వేరు భాషల్లో ఇచ్చే ఆదేశాలను పాటించేలా ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తారు. ఏ స్మార్ట్‌ఫోన్‌లో అయినా హోమ్‌పేజ్ బటన్‌ను కొద్దిసేపు నొక్కిపట్టుకోవడం లేదా 'ఓకే గూగుల్' అని చెప్పడం ద్వారా 'గూగుల్ అసిస్టెంట్'ను యాక్టివేట్ చేయవచ్చు.



మహిళల్లో గర్భధారణ సామర్థ్యం ఆరేళ్లు పెంచే కొత్త డ్రగ్‌ను అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ పరిశోధకులు కనుగొన్నారు. ముందుగా దీన్ని కీటకాల్లో ప్రయోగించి విజయం సాధించారు.

మరో బ్యాంకు కుంభకోణం

ఓబీసీకి 390 కోట్ల రుణం ఎగవేసి పారిపోయిన ఢిల్లీ వ్యాపారి

- రుణాల ఎగవేతలపై సీబీఐకి బ్యాంకుల ఫిర్యాదు.. కేసులు నమోదు
- శనివారం రూ.523 కోట్ల నీరవ్ ఆస్తులు అటాచ్
- నీరవ్, చోక్సీల పాస్‌పోర్టులు రద్దు

న్యూఢిల్లీ/ముంబై: ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌ను రూ.390కోట్లకు ముంచేసిన ఓ కేసు తాజాగా వెలుగులోకి వచ్చింది. పీఎన్‌బీ, రొటొమ్యాక్ కుంభకోణాలపై దర్యాప్తు కొనసాగుతుండగానే ఢిల్లీలో వెలుగుచూసిన ఈ కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు మొదలైంది. ఢిల్లీకి చెందిన వజ్రాల నగల ఎగుమతిదారు ద్వారకాదాస్ సేథ్.. ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (ఓబీసీ)కు రూ.389.85కోట్ల రుణం ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయాడు. 'ద్వారకాదాస్ సేథ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ రుణఎగవేతకు పాల్పడినట్లు ఆరు నెలల క్రితమే బ్యాంకు అధికారులు సీబీఐకి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా తాజాగా సంస్థ డైరెక్టర్లుగా ఉన్న సభ్య సేథ్, రీటా సేథ్, కృష్ణ కుమార్ సింగ్, రవిసింగ్‌లతోపాటుగా ద్వారకాదాస్ సేథ్ సెజ్ ఇన్ కార్పొరేషన్ సంస్థపైనా సీబీఐ కేసు నమోదు చేసింది. 2007–12 మధ్య రూ.389 కోట్లమేర ఓబీసీ నుంచి రుణాలు పొందింది. ఆ తర్వాత గుర్తుతెలియని సంస్థలతో ఈ సంస్థ లావాదేవీలు జరుగుతున్నాయని బ్యాంకు ఫిర్యాదు చేసింది. బ్యాంకు ఇచ్చిన 'లెటర్ ఆఫ్ క్రెడిట్స్'ను అడ్డం పెట్టుకుని బయటి వ్యక్తుల దగ్గర బంగారం, వజ్రాభరణాలపై మరిన్ని రుణాలు తీసుకున్నారని, విదేశాలతో అనుమానాస్పద లావాదేవీలు జరుగుతున్నట్లు గుర్తించామని బ్యాంకు అధికారులు సీబీఐకి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

బ్యాంకుల ఫిర్యాదుతో మరో మూడు కేసులు

ద్వారకాదాస్ సేథ్‌తో పాటుగా ఢిల్లీకి చెందిన ఓ వ్యాపారవేత్త, ఓ బ్యాంకు అధికారి మోసం చేశారంటూ మూడు వేర్వేరు బ్యాంకులు ఈవారం ప్రారంభంలోనే సీబీఐకి ఫిర్యాదు చేశాయి. వీటి ఆధారంగా సీబీఐ కేసు నమోదు చేసింది. బుధ, గురువారాల్లోనే ఈ కేసులు నమోదైనా ఆలస్యంగా వెలుగుచూశాయి. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి, నేరపూరితంగా చట్టాలను దుర్వినియోగం చేసి రుణాలు పొందారంటూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఇచ్చిన ఫిర్యాదుమేరకు అమిత్ సింగ్లా అనే వ్యాపారవేత్తపై కేసు నమోదైంది. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పీఎన్‌బీ బార్మర్ బ్రాంచ్ మాజీ మేనేజర్ ఇందర్‌చంద్ చుండావత్‌ను సీబీఐ అరెస్టు చేసింది.



ద్వారకాదాస్ సేథ్ వజ్రాభరణాల షోరూం

రూ.523కోట్ల ఆస్తులు అటాచ్

పీఎన్‌బీ కుంభకోణం దర్యాప్తులో భాగంగా నీరవ్ మోదీకి సంబంధించిన రూ.523 కోట్ల విలువైన ఆస్తులను శనివారం ఈడీ అటాచ్ చేసింది. ఇందులో ఓ పెంట్‌హౌస్, ఫామ్‌హౌస్‌లున్నాయని పేర్కొంది. 'ముంబైలోని సముద్ర మహల్ అపార్ట్‌మెంట్‌లోని రూ.15.45 కోట్ల విలువైన ఫ్లాట్, మూడు ఫ్లాట్లు ఉన్న రూ.81.16కోట్ల విలువైన పెంట్‌హౌస్, ఆరు రెసిడెన్షియల్ ఆస్తులు, 10 ఆఫీసులు, ఓ సోలార్ పవర్ ప్లాంట్, అలీబాగ్‌లోని ఫామ్‌హౌస్, అహ్మద్‌నగర్ జిల్లాలోని 135 ఎకరాల స్థలాలను అటాచ్ చేసుకున్నాం. వీటి మార్కెట్ విలువ రూ. 523కోట్లు ఉంటుంది' అని ఈడీ పేర్కొంది.

నీరవ్, చోక్సీల పాస్‌పోర్టులు రద్దు

ఈడీ ఫిర్యాదుతో నీరవ్ మోదీతోపాటు ఆయన మామ మెహుల్ చోక్సీల పాస్‌పోర్టులను రద్దుచేస్తున్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈడీ సూచన మేరకు ఫిబ్రవరి 16 నుంచి నాలుగువారాలపాటు వీరిద్దరి పాస్‌పోర్టులను విదేశాంగ శాఖ సస్పెండ్ చేసింది. దీంతోపాటుగా వారం రోజుల్లో వారి పాస్‌పోర్టులను ఎందుకు జప్తు, రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. 'నీరవ్, చోక్సీలనుంచి ఎటువంటి సమాధానం రాలేదు. అందుకే ఇద్దరి పాస్‌పోర్టులను రద్దుచేస్తున్నాం' అని రవీశ్ కుమార్ తెలిపారు. పాస్‌పోర్టుల రద్దుపై నీరవ్ న్యాయవాది విజయ్ అగర్వాల్ మండిపడ్డారు. 'నీరవ్, చోక్సీలు విచారణకు హాజరవ్వాలని ఈడీ పిలుస్తోంది. అటు విదేశాంగ శాఖ మొదట పాస్‌పోర్టును సస్పెండ్ చేసింది.. ఇప్పుడు రద్దు చేసింది. పాస్‌పోర్టు లేకుండా విదేశాలనుంచి ఎలా రాగలరు?' అని విజయ్ ప్రశ్నించారు. మరోవైపు, గీతాంజలి జెమ్స్, రొటొమ్యాక్ కంపెనీల ఆస్తులపై ఈడీ, ఆదాయపుపన్ను శాఖ దాడులు కొనసాగుతున్నాయి. రొటొమ్యాక్ కంపెనీ ఇంతవరకు చెల్లించాల్సిన పన్ను బకాయి రూ.106కోట్లుగా ఉందని అధికారులు వెల్లడించారు. విక్రమ్ కొఠారీపై పన్ను ఎగవేతకు సంబంధించిన మరో ఆరు ఫిర్యాదులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఇది 'జన్‌ధన్ లూటీ' యోజన

ప్రధానిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు




న్యూఢిల్లీ: తాజాగా మరో బ్యాంకు కుంభకోణం వెలుగులోకి రావటంతో విపక్ష కాంగ్రెస్ పార్టీ.. ప్రధాని మోదీపై విమర్శల పదును పెంచింది. 'ఊహించినట్లే నీరవ్ మోదీ, విజయ్ మాల్యాల్లాగే మరో సంస్థ ప్రమోటర్ ప్రభుత్వం కన్నుగప్పి పారిపోయాడు. మోదీ పాలనలతో జన్‌ధన్ లూటీ పథకం నడుస్తోంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ ట్వీటర్‌లో విమర్శించారు. పీఎన్‌బీ కుంభకోణంలో ఆర్బీఐ ద్వారా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ డిమాండ్ చేశారు. బ్యాంకులను మోసం చేసే కేసుల్లో 60 రోజుల్లో నేరగాళ్లను అదుపులోకి తీసుకునే వ్యవస్థను ఏర్పాటుచేయాలని మోదీని కోరారు. 'ఈ కొద్ది రోజుల్లోనే భారత బ్యాంకులు రూ.21వేల కోట్లమేర నష్టపోయాయి. రానున్న రోజుల్లో మరిన్ని బ్యాంకు మోసాలు బయటపడొచ్చు. ప్రపంచంలోనే ప్రధాని మోదీ ఖరీదైన కాపలాదారు' అని సిబల్ విమర్శించారు. 'ప్రధాని ఈ అంశంపై ప్రజలకు భరోసా ఇవ్వనంతవరకు ప్రభుత్వమే ఈ నేరస్తులు పారిపోయేందుకు మద్దతిచ్చిందని దేశమంతా భావిస్తుంది. అందుకే పీఎన్‌బీ కుంభకోణంపై ఆర్బీఐ దర్యాప్తుకు వీలైనంత త్వరగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం' అని సిబల్ పేర్కొన్నారు.



శనివారం యూపీలోని బర్సానాలో 'లాత్‌మార్' ఉత్సవంలో భాగంగా హోలీ జరుపుకుంటున్న దృశ్యం. కృష్ణుడు రాధను ఆమె సొంతూరు బర్సానాలో ఆటపట్టించాడు. అందుకు ప్రతిగా నందగావ్ యువకులను రాధ స్నేహితురాళ్లు కొడుతున్నట్లుగా ప్రతీఏటా 'లాత్ మార్' ఉత్సవం, ఆ తర్వాత హోలీ జరుపుకుంటారు.

బ్యాంకులను ప్రైవేటీకరించబోం

- అందుకు విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం అవసరం
- గ్లోబల్ బిజినెస్ మీట్‌లో స్పష్టం చేసిన జైట్లీ



న్యూఢిల్లీ: పీఎన్‌బీ బ్యాంకు కుంభకోణం నేపథ్యంలో ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణపై వస్తున్న వార్తలను ఆర్థిక మంత్రి జైట్లీ తోసిపుచ్చారు. రాజకీయంగా ఆమోదయోగ్యంకాని ఈ నిర్ణయాన్ని తమ ప్రభుత్వమూ తీసుకోబోదన్నారు. ఢిల్లీలో జరుగుతున్న గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లో జైట్లీ శనివారం ప్రసంగించారు. 'ప్రైవేటీకరణకు రాజకీయ ఏకాభిప్రాయం అవసరం. దీంతోపాటుగా బ్యాంకింగ్ నియంత్రణ చట్టానికి సవరణలు చేయాలి. నా అభిప్రాయం ప్రకారం భారతీయ రాజకీయాలు ఈ ఆలోచనకు అంగీకరించవు. ఇది సవాలుతో కూడుకున్న నిర్ణయం' అని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సర్కారు వాటా 50 శాతానికన్నా తక్కువకు తగ్గించుకోవాలని ఫిక్కీ, అసోచామ్‌లు సూచిస్తున్నాయి. తద్వారా డిపాజిటర్లు, భాగస్వాములపై బ్యాంకుల జవాబుదారీ పెరుగుతుందంటున్నాయి. ఈ నేపథ్యంలోనే జైట్లీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఉన్నతస్థాయి ఉదాసీనతే..

పీఎన్‌బీ కుంభకోణానికి బ్యాంకులు, వాటి ఆడిటర్లు, రెగ్యులేటర్లు వ్యవహరించిన తీరే కారణమని జైట్లీ మండిపడ్డారు. వీరి ఉదాసీనత వల్లే రూ.11,400 కోట్ల భారీ మోసం జరిగిందన్నారు. కుంభకోణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటంలో ఉపేక్షించబోమన్నారు. 'బ్యాంకుల్లోని కొన్ని విభాగాల్లో విలువల్లేకపోవటం, వివిధ దశల్లో పనిచేసే ఆడిటింగ్ వ్యవస్థ సీరియస్‌గా లేకపోవటం వల్లే ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఉన్నత స్థానాల్లో పనిచేసే వారు కూడా వ్యవస్థలో ఏం జరుగుతుందో గుర్తించలేకపోవటం దారుణం. ఆర్థిక వ్యవస్థలో రెగ్యులేటర్ల పాత్ర కీలకం. బ్యాంకుల్లో ఏక్షణం, ఎక్కడ ఏమేం జరుగుతుందో మూడోకన్నుతో చూడాల్సిన బాధ్యత వీరిది. కానీ భారత వ్యవస్థలో రెగ్యులేటర్ల బదులు రాజకీయ నేతలు జవాబుదారీగా మిగిలిపోతున్నారు' అని జైట్లీ పేర్కొన్నారు. వ్యాపారస్తులు నీతి, నిజాయితీతో ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. తప్పుచేసిన వారెవరినీ వదలబోమని ఆయన స్పష్టం చేశారు.

అసోం గాయకుడు పపోన్‌పై ఎఫ్‌ఐఆర్



ముంబై / గువాహటి: అసోంకు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు పపోన్ అలియాస్ అన్గరంగ్ మహంతా వివాదంలో చిక్కుకున్నారు. ఓ చానెల్‌లో ప్రసారమయ్యే 'వాయిస్ ఆఫ్ ఇండియా కిడ్స్' రియాలిటీ షోలో జడ్జీగా ఉన్న పపోన్ అదే షోలో పాల్గొంటున్న ఓ అమ్మాయి(11)ముఖానికి రంగులు పూయడంతో పాటు ముద్దు పెట్టారు. ఈ ఘటనపై పపోన్‌ను ప్రశ్నిస్తామని మహారాష్ట్ర మహిళా హక్కుల కమిషన్ తెలిపింది. కాగా, గువాహటి పోలీసులు పపోన్‌పై పోక్సో చట్టం కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈపరిస్థితుల నేపథ్యంలో షో జడ్జీ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు పపోన్ వెల్లడించారు.

ఈ ఏడాది ఏడుగురు సుప్రీం జడ్జీలు రిటైర్!

న్యూఢిల్లీ: రానున్న 10 నెలల కాలంలో మొత్తం ఏడుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పదవీవిరమణ చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ, సుప్రీంకోర్టులు వెల్లడించాయి. ఇప్పటికే ఆరు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీ ఉండటంతో పాటు మరో ఏడుగురు జడ్జీలు రిటైర్ కానున్న నేపథ్యంలో కోర్టుపై ఒత్తిడి పడనుంది. మార్చి 1న రిటైర్ కావాల్సిన జస్టిస్ రాయ్ కోర్టు సెలవుల కారణంగా శుక్రవారమే తన ఆఖరి పనిదినాన్ని పూర్తి చేశారు. మిగిలిన న్యాయమూర్తుల్లో జస్టిస్ రాజేష్ అగర్వాల్ మే 4న, సీనియర్ జడ్జి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ జూన్ 22న, జస్టిస్ ఆదర్శ్ గోయల్ జూలై 6న రిటైర్‌కానున్నారు. సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ మిశ్రా అక్టోబర్ 2న బాధ్యతల నుంచి తప్పుకోనుండగా, జస్టిస్ కురియన్ జోసెఫ్ నవంబర్ 29న, జస్టిస్ మదన్ బి.లోకూర్ డిసెంబర్ 30న రిటైర్ కానున్నారు.

నేషనల్ హెరాల్డ్ ఎడిటర్ కన్నుమూత



చెన్నై: ప్రముఖ జర్నలిస్ట్, నేషనల్ హెరాల్డ్ ఎడిటర్ ఇన్ చీఫ్ నీలబ్ మిశ్రా(57) శనివారం కన్నుమూశారు. నీలబ్ కొంత కాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. కొద్ది రోజుల క్రితం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారని నేషనల్ హెరాల్డ్ వెబ్‌సైట్ వెల్లడించింది. నీలబ్ అంత్యక్రియలు నుంగంబాకంలో నిర్వహించినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. నీలబ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సంతాపం వ్యక్తం చేశారు. నీలబ్‌ను 'ఎడిటర్స్ ఎడిటర్'గా సంబోధిస్తూ ట్వీట్ చేశారు. 2016లో నేషనల్ హెరాల్డ్‌ను పునఃప్రారంభించడంలో నీలబ్ కీలక పాత్ర పోషించారు. జైపూర్‌లో 'న్యూస్‌టైమ్'కు కరస్పాండెంట్‌గా పనిచేశారు. 'ఔట్‌లుక్ హిందీ'కి ఎడిటర్‌గా పనిచేశారు.

పెళ్లి గిఫ్ట్ ప్యాక్‌లో బాంబు!

భువనేశ్వర్: వివాహం సందర్భంగా వచ్చిన ఓ కానుక.. వరుడు, అతని నాయనమ్మ ప్రాణాలు బలిగొన్నాయి. ఈ ఘటనలో నవవధువుకు తీవ్ర గాయాలయ్యాయి. ఒడిశాలోని బోలంగిర్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫిబ్రవరి 21న వివాహ విందు సమయంలో నవదంపతులకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఓ కానుక వచ్చింది. ఇంటికొచ్చాక దీన్ని తెరిచేందుకు ప్రయత్నిస్తుండగానే అందులోని బాంబు భారీ శబ్దంతో పేలిపోయింది. ఈ తీవ్రతకు అక్కడే ఉన్న వరుడి నాయనమ్మ ఘటనాస్థలంలోనే చనిపోగా.. వధువు, వరుడు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని రూర్కేలా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం వరుడు కన్నుమూయగా.. వధువు పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. వివరాలు, సాక్ష్యాలు సేకరించిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

'నా ప్రాథమిక హక్కుల్ని రక్షించండి'

న్యూఢిల్లీ: కేంద్ర మాజీ ఆర్థికమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.చిదంబరం శనివారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన ప్రాథమిక హక్కులతో పాటు వ్యక్తిగత గోప్యతకు రక్షణ కల్పించాలని పిటిషన్ దాఖలు చేశారు. ఎయిర్‌సెల్–మాక్సిస్, ఐఎన్‌ఎక్స్ మీడియా కేసుల్లో తన కుమారుడు కార్తీకి కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)లు సమన్లు జారీచేయడంతో పాటు ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో చిదంబరం కోర్టును ఆశ్రయించారు. తనతో పాటు కార్తీ పేరు ఎఫ్‌ఐఆర్‌లో లేకపోయినప్పటికీ ఈడీ, సీబీఐలు వేధిస్తున్నాయనీ, ఈ చట్టవిరుద్ధమైన విచారణను వెంటనే అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కేరళలో గిరిజనుడి దారుణ హత్య

దొంగతనం చేశాడని కొట్టి చంపిన స్థానికులు

పాలక్కడ్: కేరళలో దారుణం చోటుచేసుకుంది. ఆకలికి తాళలేక ఓ దుకాణంలో ఆహారపదార్థాలను దొంగిలించిన మధు(30) అనే గిరిజన యువకుడ్ని స్థానికులు కర్రలతో కొట్టి చంపారు. ఈ ఘటన పాలక్కడ్ జిల్లాలోని అగలీలో జరిగింది. ఈ దాడి సమయంలో కొందరు యువకులు సెల్ఫీలు, వీడియోలు తీసుకున్నారు. అట్టప్పాడి అటవీప్రాంతంలో ఉంటున్న మధు గురువారం సాయంత్రం అగలీలోని ఓ దుకాణంలో ఆహారపదార్థాలు దొంగలించాడు. ఈ విషయాన్ని సీసీటీవీలో గమనించిన స్థానికులు రెచ్చిపోయారు. అడవిలోని ఓ గుహలో మాసిపోయిన బట్టలతో ఉన్న మధును పట్టుకొచ్చి లుంగీతో కట్టేసి కర్రలతో చితకబాదారు. మధును పోలీసులు ఇక్కడి ప్రభుత్వ గిరిజన స్పెషాలిటీ ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయాడు. మధుకు మతిస్థిమితం లేదనీ, గత 8 ఏళ్లుగా అడవిలోనే ఉంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకూ 16 మందిపై హత్యానేరం కింద అభియోగాలు నమోదుచేసినట్లు అగలీ డీఎస్పీ సుబ్రమణియన్ చెప్పారు. కాగా, మృతుని కుటుంబానికి సీఎం విజయన్ రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ ఘటనపై నివేదిక సమర్పించాలని కేరళ ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించింది.



మధును కట్టేసిన దృశ్యం

విద్యార్థులను చిదిమేసిన బొలెరో

- తొమ్మిది మంది దుర్మరణం
- 20 మందికి గాయాలు
- బిహార్‌లోని ముజఫర్‌పూర్‌లో ఘటన

ముజఫర్‌పూర్(బిహార్): రోజూలాగే స్కూల్ నుంచి ఇంటికి బయలుదేరిన విద్యార్థులపైకి బొలెరో వాహనం మృత్యువుగా దూసుకొచ్చింది. విద్యార్థులు రోడ్డు దాటుతుండగా జరిగిన ఈ ఘటనలో 9 మంది అక్కడికక్కడే మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. హృదయ విదారకమైన ఈ సంఘటన బిహార్‌లోని మిణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. మధ్యాహ్నం స్కూల్ వదిలిపెట్టాక ఇంటికి బయలుదేరిన విద్యార్థులపైకి బొలెరో అదుపుతప్పి దూసుకొచ్చిందని ముజఫర్‌పూర్ ఎస్పీ వివేక్ కుమార్ తెలిపారు. దీంతో 9మంది విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారన్నారు. ప్రమాదంతో ఆ ప్రాంతం రక్తసిక్తంగా మారిందని చెప్పారు. గాయపడిన 20 మందిని చికిత్స కోసం శ్రీ కృష్ణా మెడికల్ హాస్పిటల్‌కు తరలించామని, వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.



ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం

స్త్రీ సంక్షేమానికి పెద్దపీట

- మహిళా సాధికారతతోనే కుటుంబ సంక్షేమం
- 'అమ్మ టూవీలర్' ప్రారంభ కార్యక్రమంలో మోదీ

సాక్షి ప్రతినిధి, చెన్నై: కుటుంబ సంక్షేమానికి మహిళా సాధికారత కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ నాలుగేళ్లలో మహిళల పురోగతికి తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టిందని తెలిపారు. తమిళనాడు దివంగత సీఎం జయలలిత 70వ జయంతి సందర్భంగా మహిళా ఉద్యోగులకు రాయితీపై ద్విచక్ర వాహనాలు అందించే పథకం 'అమ్మ టూవీలర్'ను మోదీ శనివారం ఇక్కడ ప్రారంభించారు. ఐదుగురు లబ్ధిదారులకు తాళాలు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు అందించారు. గవర్నర్ బన్వరీలాల్, సీఎం పళనిస్వామి, డెప్యూటీ సీఎం పన్నీర్ సెల్వం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2016 ఎన్నికల్లో జయలలిత ఈ పథకాన్ని తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చారు. దీని ప్రకారం.. స్కూటర్ కొనుగోలు చేయాలనుకుంటున్న ఉద్యోగినికి మొత్తం వ్యయంలో 50 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. ఇప్పటికే ఈ పథకానికి సుమారు 3 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలన జరుగుతోందని అధికార అన్నాడీఎంకే వర్గాలు తెలిపాయి. అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో సీఎం, డిప్యూటీ సీఎంలు జయలలిత విగ్రహాన్ని ఆవిష్కరించారు.

అన్ని పథకాల్లో మహిళలకే ప్రాధాన్యం..

సబ్సిడీ స్కూటర్ల పథకం ప్రారంభించాక మోదీ మాట్లాడారు. కుటుంబంలో ఒక మహిళకు సాధికారత కల్పిస్తే మొత్తం కుటుంబానికి సాధికారత లభిస్తుందని అన్నారు. జయలలిత ఎక్కడున్నా ఈ కార్యక్రమాన్ని చూస్తే ఎంతో సంతోషిస్తారని అన్నారు. తమిళంలో తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ..'తమిళనాడు రాష్ట్రానికి, తమిళ భాషకు, వారసత్వానికి శిరసు వంచి నమస్కరిస్తున్నా' అని అన్నారు. జయకు నివాళులర్పిస్తూ ఆమెను 'సెల్వి జయలలిత జీ' అని సంబోధించారు. 'మహిళా సాధికారతపై ఎక్కువగా దృష్టిసారిస్తూ అన్ని పథకాల్లోనూ వారికి ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళా సంక్షేమానికి కట్టుబడి ప్రసూతి సెలవులను 12 వారాల నుంచి 26 వారాలకు పొడిగించాం. ముద్ర యోజన పథకం కింద ఎలాంటి పూచీకత్తు లేకుండానే 4.60 లక్షల కోట్ల రుణాలు మంజూరు చేశాం' అని మోదీ పేర్కొన్నారు.



లబ్ధిదారుకు వాహనం 'కీ' అందజేస్తున్న మోదీ



చెన్నైలో పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించిన జయలలిత విగ్రహం

డామన్ డయ్యూకు రూ. వేయి కోట్ల పథకాలు...

కేంద్ర పాలిత ప్రాంతం డామన్ డయ్యూలో రూ. వేయి కోట్ల విలువైన అభివృద్ధి పథకాలను కూడా మోదీ ప్రారంభించారు. అలాగే అహ్మదాబాద్–డయ్యూ పట్టణాల మధ్య విమాన సేవలను ఆరంభించారు.మోదీ ప్రారంభించిన పథకాల్లో నీటి శుద్ధి ప్లాంట్, గ్యాస్ పైపులైన్, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్, మునిసిపల్ మార్కెట్, పాదచారుల వంతెన తదితరాలున్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్)లో భాగంగా నిర్మించిన అంగన్‌వాడీ పాఠశాల భవనాలను కూడా మోదీ ఆరంభించారు.



శంఖవరంలో జనానికి అభివాదం చేస్తున్న జగన్ (ఇన్‌సెట్‌లో) జగన్‌ను చూసి మిద్దె పైనుంచి అభివాదం చేస్తున్న అక్కచెల్లెమ్మలు

బాబు నోట పూటకో మాట

- ప్రజలు ప్రత్యేక హోదా కోరుకుంటున్నారని తెలిసి మాట మార్చిన వైనం
- నాడు ప్రత్యేక హోదా దండగ అన్న చంద్రబాబు..
- నేడు హోదా వల్లే రాష్ట్రానికి మేలు జరుగుతుందని సన్నాయి నొక్కులు
- ముఖ్యమంత్రి రెండు నాల్కల ధోరణిపై కనిగిరి సభలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ధ్వజం
- రంగులు మార్చే ఊసరవెల్లే బాబును చూసి సిగ్గుపడుతోందని ఎద్దేవా
- నాలుగేళ్లుగా రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని మండిపాటు
- అవినీతి సొమ్ము పంచుతూ పట్టుబడ్డా చట్టాలు పని చేయవని ఆవేదన
- ఇలాంటి నాయకుడు ఇంకా అవసరమా? ఆలోచించాలని మనవి
- మనందరి ప్రభుత్వం రాగానే నవరత్నాలతో పేదలందరినీ ఆదుకుంటాం..
- కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తాం..

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: రాష్ట్రంలో నాలుగేళ్లుగా మోసాలు, అబద్ధాలతో చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, ఈ నాలుగేళ్లలో మనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శనివారం 96వ రోజు ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ఆయన అశేషప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రోజుకో మాట మాట్లాడుతూ మళ్లీ మోసం చేయడానికి చంద్రబాబు ఎత్తులు వేస్తున్నారని మండిపడ్డారు. ఈ సభలో జగన్ ఇంకా ఏమన్నారంటే..

అవినీతి.. అబద్ధాలు..

''దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అవినీతి వరద పారుతోంది. కింది నుంచి పైవరకు అధికార దుర్వినియోగం జరుగుతోంది. నాలుగేళ్లుగా అన్యాయమైన పాలన సాగుతోంది. ఇసుక నుంచి మట్టిదాకా దేనినీ వదిలి పెట్టలేదు. బొగ్గు, మద్యం, కరెంటు కొనుగోళ్లు, కాంట్రాక్టులు, రాజధాని భూములు, గుడి భూములను కూడా వదిలిపెట్టకుండా తినేస్తున్నారు. పైన చంద్రబాబు అవినీతి చేస్తుంటే కింద జన్మభూమి కమిటీలు పెన్షన్‌లు, చివరకు మరుగుదొడ్ల మంజూరుకు కూడా లంచాలు తీసుకుంటున్నాయి. అవినీతి డబ్బుతో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ఆడియో, వీడియో టేపుల్లో అడ్డంగా దొరికిపోవడం



చిన్న ఇర్లపాడు వద్ద అక్కచెల్లెమ్మలను ఉద్దేశించి మాట్లాడుతున్న జగన్

మనమంతా చూశాం. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.20 కోట్లు, రూ.30 కోట్లు ఇచ్చి సంతలో పశువుల్లా కొనుగోలు చేశారు. ఇలా అడ్డంగా దొరికినా ఈ ముఖ్యమంత్రి రాజీనామా చేయడు. ఆ ముఖ్యమంత్రిని పదవి నుంచి తొలగించరు. చిన్న గవర్నమెంట్ ఉద్యోగి లంచాలు తీసుకుంటే వెంటనే ఉద్యోగం నుంచి తీసేసి జైలుకు పంపిస్తారు. ఒక ముఖ్యమంత్రి అవినీతి సొమ్ముతో పట్టుబడినా ఇవాళ వ్యవస్థలను ఏ స్థాయిలో మేనేజ్ చేస్తున్నారో అని చెప్పడానికి చంద్రబాబు పాలనే నిదర్శనం. ఆ మనిషి మీద ఏ కేసులూ ఉండవు. ఆ మనిషి అవినీతికి చక్రవర్తి అయిఉండీ అవినీతి గురించి మాట్లాడతాడు.

చట్ట సభలో చట్టాలు అమలు కావు..

ఈయన పాలనలో చట్ట సభల్లో చట్టాలు అమలు కావడం లేదు. అసెంబ్లీకి వెళ్లాలంటే మనసురాని పరిస్థితి. అసెంబ్లీకి వెళ్లినప్పుడు మన ఎమ్మెల్యే ఏమి మాట్లాడుతాడో మనందరం చూస్తాం. ఇలా చూసినప్పుడు చట్టాలు చేసే చట్ట సభల్లో చట్టాలను అవవహేళన చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా కొంటారు. కొనిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయరు. అనర్హులుగా ప్రకటించిన తర్వాత వాళ్ల పార్టీ టిక్కెట్‌పై గెలిపించే సత్తా, దమ్ము లేని పరిపాలన ఇవాళ చూస్తున్నాం. ఇలా కొనుగోలు చేసిన వారిలో కొందరికి మంత్రి పదవులు ఇచ్చి కొనసాగిస్తున్నారు. ఇటువంటి పాలన ఎప్పుడైనా చూశారా?

బాదుడే బాదుడు..

రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ధరలు పొరుగు రాష్ట్రాల్లో కంటే లీటరుకు రూ.7 ఎక్కువగా ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం కనిగిరిలో ఓ ఇంటికి పన్ను రూ.1200 వస్తుంటే ఈ పెద్దమనిషి ముఖ్యమంత్రి అయ్యాక రూ.12 వేలకు పెరిగిందట. కరెంటు బిల్లులు చాలా ఎక్కువగా వస్తున్నాయి.. తాను అధికారంలోకి రాగానే తగ్గిస్తానని చెప్పిన ఈ పెద్దమనిషి మూడు సార్లు పెంచాడు. నాడు రూ.50, రూ.100 వచ్చిన కరెంటు బిల్లులు నేడు రూ.500 నుంచి రూ.వెయ్యి దాకా వస్తున్నాయి. పేదవాడు ఇంట్లో కరెంట్ స్విచ్ ఆన్ చేయాలంటే భయపడుతున్నాడు. ఆర్టీసీ చార్జీలు మూడుసార్లు పెంచారు. ఇవాళ ఏదైనా పండగొస్తే ఆర్టీసీ బస్సెక్కాలంటే కొత్తసినిమాకు బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మినట్లుగా టిక్కెట్ల రేట్లు పెంచి బాదుతున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం రేషన్ షాపునకు వెళితే అన్ని సరుకులు దొరికేవి. ప్యాక్‌చేసి బ్యాగులో పెట్టి రూ.185కు చేతుల్లో పెట్టేవారు. ఇప్పుడు రేషన్ షాపుకెళితే బియ్యం తప్ప ఏమైనా దొరుకుతున్నాయా? ఇంట్లో ఆరుగురు ఉంటే వేలి ముద్రలు పడటం లేదని ఇద్దరికైనా ఆ బియ్యాన్ని ఎగ్గొడుతున్న పరిస్థితి.

పంటలకు గిట్టుబాటు ధర ఏదీ?

ఇవాళ రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధరలు లేదు. ఈ ప్రాంతంలో శనగ ఎక్కువగా వేస్తారు. క్వింటాల్ శనగ పండించడానికి అయ్యే ఖర్చు రూ.5500. ఇవాళ మార్కెట్‌లోకి పోయి శనగ అమ్మాలనుకుంటే రూ.3500 నుంచి రూ.3800 వరకు కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉంది. కందికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5450. ఇవాళ మార్కెట్లో అమ్మాలంటే రూ.3400 కూడా రాని పరిస్థితి. మినుములు క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.4500 ఉంటే రైతన్నలకు రూ.4000 కూడా రావడం లేదు. పొగాకు రైతులు పొగాకు కేంద్రాల వద్ద ధర్నాలు చేయని రోజు ఉందా? గిట్టుబాటు కావడం లేదు. పొగాకు వెయ్యలేక, బ్యారెన్‌లు వదల్లేక రైతన్నలు ఇవ్వాళ అవస్థ పడుతున్నారు. జామాయిల్ రైతులది దారుణ పరిస్థితి. ఏ పంటకూ గిట్టుబాటు ధరలు లేవు. ఎన్నికలప్పుడు రైతన్నలకు సంబంధించి రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలను బేషరతుగా మాఫీ చేస్తానన్నాడు. ఇవాళ రుణమాఫీ పథకం కింద ఇస్తున్న సొమ్ము వడ్డీలకు కూడా సరిపోవడం లేదు. ఇది వాస్తవం కాదా? పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల్నీ వదిలి పెట్టలేదు. వీరి అప్పు ఒక్కరూపాయి కూడా మాఫీ కాలేదు. నిరుద్యోగులనూ మోసం చేశారు. ఇంటికో ఉద్యోగం లేదా ఉపాధి చూపుతామన్నారు. లేకపోతే నెలకు రూ.2 వేల నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు. 45 నెలలైపోయింది. ఈ లెక్కన ఒక్కొక్కరికి రూ. 90 వేలు బాకీ పడ్డాడు. ఈ డబ్బులు ఎప్పుడు ఇస్తారని చంద్రబాబు కనిపిస్తే అడగండి. కాంట్రాక్ట్ ఉద్యోగులు ఐదు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. పట్టించుకునే నాథుడే లేడు. మనందరి ప్రభుత్వం రాగానే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తాం.

కనిగిరికి మంచినీరు దివంగత వైఎస్ చలవే..

ప్రకాశం జిల్లా ఫ్లోరైడ్ ప్రాంతం. చాలా మందికి ఎముకలు వంకర్లు తిరిగాయి. చాలా మంది కిడ్నీ పేషెంట్లు కనిపిస్తున్నారు. జిల్లాలో 2,333 గ్రామాలు ఉంటే ఇందులో 785 ఫ్లోరైడ్ బాధిత గ్రామాలు. తాగే నీళ్లలో ఫ్లోరైడ్ ఒకటి నుంచి ఒకటిన్నర పీపీఎం ఉండాలి. అయితే ఐదు నుంచి పది పీపీఎంలు ఉంది. కిడ్నీ వ్యాధితో జిల్లాలో 423 మంది చనిపోయారు. నాలుగేళ్లుగా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకుందా? ఈ ప్రాంతానికి నేనొచ్చి కిడ్నీ బాధితుల తరపున ధర్నా చేస్తే ఐదుచోట్ల డయాలసిస్ యూనిట్లు పెట్టారు. మార్కాపురం, కందుకూరు, కనిగిరి, ఒంగోలు రిమ్స్, చీరాలల్లో ఏర్పాటు చేసినా ఆ యూనిట్లలో ఇవాళ నెఫ్రాలజిస్టులు కనిపించడం లేదు. ల్యాబ్ టెక్నీషియన్స్‌తో డయాలసిస్ జరిపిస్తున్నారు. కిడ్నీ బాధితులు డయాలసిస్ కోసం వెళితే వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్ట్ ఉంది. కనిగిరిలో వైద్యం చేయించుకోలేక ఎక్కడెక్కడికో పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతం బాగుపడాలంటే నీళ్లు కావాలని దివంగత నేత, ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారు రామతీర్థం, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ కట్టారు. ఇవాళ కనిగిరికి మంచినీళ్లు వస్తున్నాయంటే రాజశేఖరరెడ్డి గారి చలవే. దాదాపుగా 337 గ్రామాలకు సాగర్ నీళ్లు అందించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ద్వారా సంతనూతలపాడు, అద్దంకి, ఒంగోలు ప్రాంతానికి నీళ్లిచ్చారు. కందుకూరు నుంచి కనిగిరి వరకు తాగునీరు అందుతోందంటే అది రాజశేఖరరెడ్డి గారి చలవే అని చెప్పటానికి నేను గర్వపడుతున్నా. వెలిగొండ ప్రాజెక్టును దాదాపు ఒక కొలిక్కి తీసుకొచ్చి పనులు జరిపించారు. మిగిలిన పనులు పూర్తి చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం ముందుకు రావడం లేదు. మనందరి ప్రభుత్వం రాగానే వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి మీ అందరి మన్ననలు పొందుతాను అని మీకు హామీ ఇస్తున్నా'' అని వైఎస్ జగన్ అన్నారు. సభలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సీపీ సమన్వయ కర్త బుర్రా మధుసూదన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కనిగిరిలో అశేషజనవాహిని వెంట నడుస్తుండగా ముందుకు సాగుతున్న ప్రతిపక్ష నేత

ఈ వ్యవస్థ మారాలి..

ఎన్నికలకు ముందు మద్యం గురించి ఏమన్నాడు? అధికారంలోకి రాగానే మద్యాన్ని, బెల్ట్ షాపులను తీసేస్తామన్నాడు. ఇవాళ గ్రామాల్లో మంచినీళ్లు దొరుకుతాయో లేదో కానీ ఫోన్ కొడితే మద్యం హోం డెలివరీ చేస్తున్నారు. ఏడాదిలో ఎన్నికలు జరుగుతాయని ఈ పెద్దమనిషి మాట మార్చి మళ్లీ మీ ముందుకొస్తున్నారు. ఈ చెడిపోయిన రాజకీయ వ్యవస్థలోకి విలువలు, విశ్వసనీయత అన్న పదాలు రావాలి. అప్పుడే వ్యవస్థ బాగుపడుతుంది. అది ఒక్క జగన్ వల్లే సాధ్యం కాదు. మీ అందరి దీవెనలు కావాలి. ఆశీస్సులు కావాలి. చంద్రబాబును పొరపాటున క్షమిస్తే రేపు ప్రతి ఇంటికీ కేజీ బంగారం ఇస్తామంటాడు. ప్రతి ఇంటికీ బెంజ్ కారు కూడా ఇస్తానంటాడు. ఇవన్నీ మీరు నమ్మరని.. ప్రతి ఇంటికీ తన మనిషిని పంపించి ప్రతి ఒక్కరి చేతుల్లో రూ.3000 డబ్బులు పెడతాడు. ఇస్తే మాత్రం వద్దని చెప్పమాకండి. మూడు వేలు కాదు ఐదు వేలు గుంజండి. అది మన డబ్బు. మన జేబులు కొట్టిన డబ్బు. గుంజిన తర్వాత ఓటు వేసేటప్పుడు మీ మనస్సాక్షి ప్రకారం ఓటు వెయ్యండి. అప్పుడు ఈ రాజకీయ వ్యవస్థ బాగు పడుతుంది.

మనందరి ప్రభుత్వం రాగానే ఇలా చేస్తాం..

- చంద్రబాబు అధికారంలోకి వచ్చాక బ్యాంకులకు వడ్డీ కట్టడం మానేయడంతో రైతులు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వడం లేదు. మన ప్రభుత్వం రాగానే వీరికి వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తాం. ఎన్నికల నాటికి డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు బ్యాంకుల్లో ఎంత రుణం ఉంటుందో ఆ మొత్తాన్ని నాలుగు విడతల్లో వారి చేతికే ఇస్తాం.
- పేద విద్యార్థుల ఉన్నత చదువుకు ఎంత ఖర్చు అయినా భరిస్తాం. హాస్టల్ ఖర్చు కోసం ఏటా రూ.20 వేలు ఇస్తాం.
- చిట్టి పిల్లలను బడికి పంపే తల్లులకు ఏటా రూ.15 వేలు ఇస్తాం.
- అవ్వాతాతలకు రూ.2 వేలు పింఛన్ ఇస్తాం. పింఛన్ వయసును 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గిస్తాం.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 45 ఏళ్లకే పింఛన్ ఇస్తాం.
- నవరత్నాలతో అన్ని వర్గాల్లోని పేదలందరినీ ఆదుకుంటాం.

ఇరుగు దిష్టి.. పొరుగు దిష్టి.. పాలకుల దిష్టి..

101 గుమ్మడి కాయలతో జగన్‌కు దిష్టితీసిన మహిళలు

ప్రజా సంకల్ప యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని ప్రత్యర్థి రాజకీయ పార్టీ నాయకుల దిష్టి తగలకూడదని ప్రకాశం జిల్లా కనిగిరి మండలం చింతలపాలెం మహిళలు గుమ్మడి కాయలతో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు దిష్టి తీశారు. శనివారం పాదయాత్ర చింతలపాలెం వద్దకు రాగానే 101 గుమ్మడి కాయలతో మహిళలు రోడ్డు మీదకు వచ్చి జగన్‌కు దిష్టి తీశారు. అధికార పార్టీ నేతల దిష్టితో పాటు ఏ దిష్టీ తగలకూడదని తాము దిష్టి తీశామని గ్రామానికి చెందిన మహిళలు పాపసాని లక్ష్మమ్మ, రామనబోయిన ప్రశాంతి, నూనె చెన్నమ్మలు చెప్పారు. అనంతరం తమ కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని పేరంగుడి పల్లిలో పలువురు మహిళా ఉద్యోగులు విన్నవించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం సక్రమంగా అమలు కావడం లేదని ఏబీఆర్ ఇంజనీరింగ్ విద్యార్థులు జగన్‌కు వివరించారు. చిన్న ఇర్లపాడు గ్రామంలో బత్తాయి, నిమ్మ తోటల రైతులు జగన్‌కు తమ సమస్యలు చెప్పుకున్నారు.



దివ్యాంగుడికి స్వీట్ తినిపిస్తున్న జగన్



శంఖవరం ఎస్సీ కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో ప్రతిపక్ష నేతను కలిసి మంచినీటి సమస్య గురించి వివరించారు.. ఈ సందర్భంగా ఖాళీ బిందెను పైకెత్తి సర్కారుపై నిరసన తెలుపుతున్న జగన్

ప్రజాసంకల్ప యాత్ర 96వ రోజు

ఇప్పటి వరకూ నడిచిన దూరం **1,295** కిలోమీటర్లు

96వ రోజు నడిచిన దూరం **12.7** కిలోమీటర్లు

ప్రారంభం: ఉ.8 గంటలకు హాజీస్‌పురం

ముగింపు: సా.6.30 టకారిపాలెం

ముఖ్యాంశాలు: హాజీస్‌పురం, కంఠంవారి పల్లి క్రాస్, చిన్న ఇర్లపాడు క్రాస్, పేరంగుంట కొత్తపల్లి క్రాస్, చింతలపాలెం, శంఖవరం, కనిగిరి, టకారిపాలెంలో జనంతో మమేకం.

- చింతలపాలెంలో పార్టీ జెండా ఆవిష్కరణ
- కనిగిరిలో బహిరంగ సభ

నేటి పాదయాత్ర షెడ్యూల్

ప్రారంభం: ఉ. 8 గంటలకు టకారిపాలెం

ముఖ్యాంశాలు

- టకారిపాలెం, చల్లగిరిగిల, గడ్డమీదపల్లి క్రాస్, నందనమారెళ్ల, యడవల్లి క్రాస్, పెదారికట్లలో జనంతో మమేకం
- చల్లగిరిగిల్ల, నందనమారెళ్లలో పార్టీ జెండా ఆవిష్కరణ



కనిగిరి సమీపంలో ఓ అవ్వ కళ్ల జోడు పడిపోతుండగా సరిచేస్తున్న ప్రతిపక్ష నేత



తాతతో ఆప్యాయంగా మాట్లాడుతున్న జగన్




కంఠంవారిపల్లె వద్ద అవ్వాతాతలతో ఆప్యాయంగా మాట్లాడుతున్న జగన్

96వ రోజు

24-02-2018, శనివారం

టకారిపాలెం, ప్రకాశం జిల్లా



స్థిరంగా నిలబడి.. తలెత్తి చూడలేని ధైన్యం వారిది

ఈ రోజు పాదయాత్ర అంతా సాగు నీరందని రైతన్నల వ్యథలు, ఫ్లోరైడ్ పీడిత ప్రజల కన్నీటి కథల ప్రతిధ్వనుల మధ్యనే సాగింది. సరిగ్గా చెప్పాలంటే.. కనిగిరి నియోజకవర్గమంతా సాగునీటికి, తాగునీటికి తీవ్రంగా ఇబ్బందిపడుతున్న ప్రాంతం. సాగునీటి సమస్యతో చేలన్నీ బీళ్లవుతున్న దృశ్యాలొక వైపు, తాగునీరే విషమవుతున్న విషాదఛాయలు మరో వైపు.. మనసును తీవ్రంగా కలచివేశాయి. రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లా ప్రకాశం. ఈ జిల్లాలోనే అతి ఎక్కువ పీడిత ప్రాంతం కనిగిరి. ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు ఫ్లోరైడ్ సమస్యతో కిడ్నీ పేషెంట్లయిన వాస్తవాలు కనిపిస్తాయి. వంకరపోయిన కాళ్లూచేతులు, దంతాలపై గార, వెన్ను, మెడ నొప్పులు, కిడ్నీ సమస్య, పెళుసుబారిన ఎముకలు.. ఫ్లోరైడ్ సమస్యతో ప్రజల్లో ఈ కష్టాలన్నీ తలెత్తుతున్నాయి. ఈ రోగగ్రస్తులు ఆకాశం కేసి చూడాలన్నా, ఎగిరెళ్లే విమానాన్ని చూడాలన్నా పడుకుని చూడాల్సిన పరిస్థితని అక్కడ ఒకాయన చెబితే.. దేవుడా! అనిపించింది. అవును మరి.. స్థిరంగా నిలబడి తలెత్తి చూడలేని దైన్యం వారిది. చిన్న వయసులోనే వృద్ధాప్యఛాయలు కమ్ముకుంటుంటే.. పాలకుల నిర్లక్ష్యం వారికెంత శాపమైందనిపించింది. ఇక్కడ వీరి కష్టాలు చూసి చలించిపోయిన నాన్నగారు.. ఈ ప్రాంతానికి శాశ్వత సాగునీరు, తాగునీరు అందించాలని తపించారు. రామతీర్థ, గుండ్లకమ్మ ప్రాజెక్టులను ప్రారంభించి, ఆయన హయాంలోనే పూర్తిచేశారు. కనిగిరి సమగ్ర రక్షిత మంచి నీటి పథకం ఆయన చలవతో రెండు దశలు పూర్తిచేసుకుంది. కానీ.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక, ఈ నాలుగేళ్లలో ఒక్కపనీ మొదలుపెట్టలేదు. ఒక్క రూపాయీ శాంక్షన్ కూడా చేయలేదు.. ఎంత బాధాకరమో!

కిడ్నీ బాధితుల సమస్యలకు చలించి నేను కూడా ఈ ప్రాంతానికొచ్చి ధర్నా చేశాను. అప్పుడు కదలిక వచ్చిన ప్రభుత్వం.. ఐదుచోట్ల మొక్కుబడిగా డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేసి చేతులు దులుపుకొంది. వాటి నిర్వహణను గాలికొదిలేసింది. ఈ ప్రభుత్వానికి పేదలన్నా, వారి ప్రాణాలన్నా లెక్కలేనితనం. అధికారంలోకొచ్చిన ఏడాదిలోనే ఇక్కడి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన బాబుగారు.. ఇప్పుడు ఆ మాటే మరిచారని ఇక్కడి ప్రజలు బాధపడ్డారు. 'నాన్నగారు ఉంటే వెలిగొండతో సహా మిగతా ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి.. మా బాధలు తీరేవి' అని చెప్పారు. 'మీ వల్ల కనీసం డయాలసిస్ కేంద్రాలొచ్చాయి.. అందుకు కృతజ్ఞతలు సార్' అని నాతో అక్కడివారంటుంటే.. వీళ్లకు ఫ్లోరైడ్ నుంచి శాశ్వతంగా విముక్తి కల్గించాలి.. ఫ్లోరైడ్ రహిత ప్రకాశం జిల్లానే నా ధ్యేయం.. అని మనసులో గట్టిగా తీర్మానించుకున్నాను.

ఈ రోజు ఉదయం బత్తాయి, నిమ్మ పండ్ల రైతులు కలిశారు. 'ఇంతకు ముందు పండ్ల తోటలు లాభదాయకంగా ఉండేవి. కానీ, గత నాలుగేళ్లుగా ప్రకృతి కన్నెర్రజేస్తోంది. దానికి ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా తోడైంది. జీవితకాలం ఆధారంగా ఉంటాయన్న నమ్మకంతో పండ్ల తోటలు వేసుకున్నాం. వర్షాల్లేక, బోర్లలో నీళ్లు సరిపోక చెట్లు చచ్చిపోతున్నాయి. తోటలకు తోటలే నాశనమైపోతున్నాయి' అని ఆ రైతన్నలు బాధపడిపోతుంటే.. అసలు రైతులకే ఇన్ని కష్టనష్టాలెందుకు? అనిపించింది. 'ఇంత ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తున్నా.. ప్రభుత్వం మా వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు' అని వారు చెబుతుంటే.. ప్రజా సమస్యలకన్నా ముఖ్యమైన విషయాలు ఈ పాలకులకేం ఉంటాయో.. అని ఆశ్చర్యం అనిపించింది. ఇలా సాగు, తాగు నీరు లేక, బతుకో జీవన్మరణ సమస్యగా తయారవుతుంటే, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులు పూర్తిచేయాల్సింది పోయి.. వాటిని గాలికొదిలేసిందీ ప్రభుత్వం.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. ప్రతి గ్రామానికి, పట్టణానికి రక్షిత నీటి సరఫరా, ప్రతి వీధికి ఉచిత కుళాయి, ఇంటింటికీ రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్ క్యాన్, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు ప్రత్యేక తాగునీటి సౌకర్యం, సముద్ర జలాలను శుభ్రపరిచి మంచి నీటిగా మార్చగల డిశాలినేషన్ ప్లాంట్లను మంజూరు చేస్తామంటూ మీ మేనిఫెస్టోలో ఎన్నో హామీలిచ్చారు కదా.. అవేమైనా గుర్తున్నాయా? వాటిలో ఏ ఒక్కటన్నా నెరవేర్చి ఉంటే.. ఇప్పుడు ప్రకాశం జిల్లా ఇంత దీనావస్థలో ఉండేదా?

వై.యస్. జగన్

ప్రజా సంకల్ప యాత్ర — మరిన్ని చిత్రాలు టాబ్లాయిడ్‌లో

సాక్షి
నేను శక్తి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం, 25-2-2018



ఫొటోలు: శివ మల్లాల

శ్రేష్ఠ, లిరిసిస్ట్



గాయత్రి గుప్తా, నటి

'**జీ**వితంలో ఎదుగుతూనే నన్ను నేను కాపాడుకోవాలి. నాపై విసిరే అనేకానేక వలల్లో చిక్కుకోకుండా జాగ్రత్త పడాలి. సినీరంగంలో ఇదో పెద్ద సవాల్ నాకు' అంటున్నారు గీత రచయిత్రి శ్రేష్ఠ. 2012లో సినీ సీమలోకి అడుగుబెట్టి పదిహేను సినిమాలకు పాటలు రాసిన ఈ మంచిర్యాల యువతి మొదటి నుంచి లైంగిక, మానసిక వేధింపులు ఎదుర్కొంటూనే ఉన్నారు.

'సమాజం.. కుటుంబం.. మగాడు ఎంత చెత్తగా ప్రవర్తించినా అతణ్ణి గౌరవిస్తాయి. ఆడపిల్ల విషయంలో మాత్రం చిన్న మచ్చ కూడా ఉండకూడదంటాయి. స్త్రీల పట్ల మన దృష్టికోణం మారాలి' అంటున్న శ్రేష్ఠ వేధింపులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

'ఒక రొమాంటిక్ క్రైమ్ కథ' శ్రేష్ఠ తొలి సినిమా. 2016లో విడుదలైన 'పెళ్లి చూపులు' సినిమా మంచి బ్రేక్ ఇచ్చింది. 'ఆ సినిమా హిట్ కావడంతో 'అర్జున్‌రెడ్డి'లో అవకాశం వచ్చింది. తర్వాత 'హలో' 'యుద్ధం శరణం' సినిమాలకు పాటలు రాశాను. 'అర్జున్‌రెడ్డి'కి రాసిన 'మధురమే ఈ క్షణమే చెలీ' పాటకు జీ గోల్డెన్ అవార్డు రావడం సంతోషంగా అనిపించింది. 'యుద్ధం శరణం' పాటలకూ మంచి అప్లాజ్ వచ్చింది. వేధింపు వ్యథల మధ్య నలిగిపోయిన నాకు ఈ విజయాలు కొంత శక్తినిచ్చాయి' అంటున్న శ్రేష్ఠ చేతిలో ప్రస్తుతం నాలుగైదు ప్రాజెక్టులున్నాయి.

చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే ఇష్టం. సినిమా పాటలు రాయాలనేది నా కోరిక. గీత రచనపై పట్టు సాధించేందుకు పుస్తకాలు చదివేదాన్ని. పాటలు బాగా వినేదాన్ని. కొన్ని పాటలు రాసుకున్నాక.. అవి బాగా వచ్చాయనే నమ్మకం కలిగాక.. సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించాను. ఓ నిర్మాతను కలసి చాన్స్ ఇవ్వమని అడిగాను. 'నువ్వే మాకు ఒక చాన్స్ ఇవ్వు' అని బదులిచ్చాడు ఆయన. ఇలా వెళ్లిన ప్రతిచోటా ఎన్నో చేదు అనుభవాలు. అవమానాలు. 'నీకు అవకాశమిస్తే మాకేంటి లాభం! నీ కంటే ఎంతో మంది గొప్ప రచయితలున్నారు. వాళ్లతో రాయించుకుంటాం' అని కూడా అన్నారు.

మొండిగా ముందుకు...

2013లో నా చేతిలోంచి చాలా ప్రాజెక్టులు జారిపోయాయి. నా తిరస్కారంతో ఇగో దెబ్బ తిన్నవాళ్లు కొందరు, నాతో మర్యాదగా మాట్లాడిన వాళ్లని ఇన్‌ఫ్లుయన్స్ చేసి, అవకాశాలు రాకుండా చేశారు. ఈ కారణంగా బతుకు మీదే విరక్తి పుట్టింది. ఆత్మహత్య చేసుకోవాలనిపించింది. సైలెంట్‌గా ఉంటే ఎక్కడైనా సంబంధాలు బాగుంటాయి. కానీ అలా ఉండకూడదనుకున్నాను. గట్టిగా పోరాడాలని నిర్ణయించుకున్నాను. మొండితనంతో ముందుకు సాగాను. ఎప్పుడూ భయపడలేదు. కానీ నీరసం వచ్చింది. ఓపిక లేనట్టు అన్పించింది. నా బాధను ఎవ్వరితోనూ పంచుకోలేకపోయాను. మన సమాజం – కుటుంబం బాధితురాలినే తప్పుబట్టి, ఆమె మాటలకు తప్పుడు వ్యాఖ్యలు జోడించి ప్రచారం చేస్తాయి. అబ్బాయిలకీ ఇబ్బందులు ఉంటాయి కదా అంటారు కొందరు. నిజమే, కానీ సక్సెస్ వచ్చేవరకే వాళ్లు ఇబ్బందిపడతారు. ఆ తరవాత వారికి రెడ్ కార్పెట్ పరుస్తారు.

అమ్మాయిలు 'ప్రిపేర్డ్'గా వస్తారనుకుంటారు పరిశ్రమలో చాలామంది. అందుకే మొదటి అవకాశం అందుకోవడానికి టైమ్ పట్టింది. కొందరు పది పదిహేనేళ్ల వరకూ ఎదురుచూడాల్సివస్తుంది. ఈ లోపు ఉత్సాహం సన్నగిల్లుతుంది. ఇక సినిమాలు వదిలేద్దాంలే అనిపిస్తుంది.

మహిళా దర్శకురాలే వల విసిరింది

అవకాశాల కోసం ప్రయత్నం చేస్తున్న రోజుల్లో ఒక మహిళా దర్శకురాలు పరిచయం అయ్యింది. ఆవిడని అక్కా అని పిలిచేదాన్ని. కాస్త సన్నిహితంగా మెలిగేదాన్ని. ఒకరోజు ఫోన్ చేసి, 'న్యూ ఇయర్ పార్టీకి వస్తావా' అని అడిగింది. ఆసక్తి లేదని చెప్పాను.

ఒక అబ్బాయి ప్రపోజ్ చేస్తున్నాడని, పార్టీకి వస్తే ఇద్దరూ కలవొచ్చని చెప్పింది. 'నన్ను ఎందరో ఇష్టపడుతుంటారు. నేను ఎందరినో కాదంటాను. నాకు ఇష్టం లేనప్పుడు మీరు ఎలా లీడ్ తీసుకుంటారు?

> **'పెళ్లిచూపులు' తర్వాత నా చేదు అనుభవాల్ని మీడియాతో పంచుకున్నాను. ఈ కారణంగా వేధింపులు తగ్గాయి. 'సాక్షి' ద్వారా నేను చెప్పగలిగింది ఒకటే. ఇలాంటి తోడేళ్లు ప్రతి చోటా ఉంటాయి. అప్రమత్తంగా ఉంటూ ముందుకు సాగాలి. సమస్యలు ఎదురైతే గొంతు విప్పాలి. నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాలి .**

నేను వద్దంటే ఎందుకు ఒత్తిడి చేస్తారు?' అని ఆ దర్శకురాలిని ప్రశ్నించాను. ఆమె ఇబ్బంది పెట్టడంతో తనతో కలసి చేద్దామనుకున్న ప్రాజెక్టును వదిలేసుకున్నాను.

ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కాలేదు. ఈ ఆలోచనల నుంచి బయటపడకముందే ఫోనొచ్చింది. అవతలి వాడి మాటలు అసభ్యంగా ఉన్నాయి. 'ఆవిడ నిన్ను ఆఫర్ చేసింది. నువ్వు కాదంటావేమిటి' అంటూ పిచ్చిపిచ్చిగా వాగాడు. నాకు కోపం ఆగలేదు. 'ఎవడ్రా నువ్వు' అని గట్టిగా అరుస్తూ కాల్ కట్ చేశాను. ఇది జరిగి నాలుగు సంవత్సరాలైంది.

ఈ రంగంలో అమ్మాయిల్ని నమ్మడం కూడా కష్టమవుతోంది. వాళ్లతో స్నేహం చేసే విషయంలో ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సి వస్తోంది. పురుషుల దురుద్దేశాన్ని తొందరగా పసిగట్టవచ్చు. కానీ స్త్రీల విషయంలో అది కష్టమవుతోంది.

'నీ దగ్గర ఏముందని ఇంత పొగరు? నన్నే కాదంటావా? నువ్వు నా గ్రిప్‌లో ఉండాలి. లేదంటే నీకు కెరీర్ లేకుండా చేస్తా' అన్నాడు ఓ దర్శకుడు. ఇలాంటి అనేకానేక చేదు అనుభవాల కారణంగా పురుష సమాజం మీదే జుగుప్స కలుగుతోంది.

సాధారణంగా ధనవంతుల కుటుంబాల్లో పుట్టిన వారికి లేదా వెన్నుదన్నులు ఉన్న వారికి సినీ పరిశ్రమలో అంతగా ఇబ్బందులు ఉండవు. ఏ పరిచయాలూ లేని నాబోటి మధ్యతరగతి వాళ్లది మాత్రం ముళ్లదారే! ఆ దారిలో నన్ను నేను కాపాడుకుంటూ ముందుకు సాగే క్రమంలో కనీసం పది సినిమాలు వదులుకున్నాను.

మంచి వాళ్లూ ఉన్నారు..

2016లో పెళ్లిచూపులు చిత్రం రచయిత్రిగా నన్ను నిలబెట్టింది. నాకు పేరు తీసుకొచ్చింది. అక్కడ ఎలాంటి అనుభవాలు ఎదురవుతాయోనని భయపడ్డాను. వాళ్లకు నా భయాలు – చేదు అనుభవాలు వివరించాను. 'అందరూ ఒకేలా ఉండరు. ఇక్కడ మీకు ఎలాంటి భయమూ ఉండదు' అని హామీ ఇచ్చారు వాళ్లు.

'పెళ్లిచూపులు' సినిమా ఇండస్ట్రీలో ఇక ముందుకు సాగవచ్చనే నమ్మకం ఇచ్చింది. మరో మూడు సినిమాల్లో పాటలు రాసే అవకాశం అందించింది. సినీసీమలో 'చాన్స్ ఇస్తావా' అని అడిగే వాళ్లతో పాటు స్త్రీని గౌరవించే వారూ తారసపడ్డారు. పెళ్లి చూపులు సినిమా తర్వాత మురికి మాటలు తగ్గాయి. నాకు గాలమేయాలని చూసిన 'పెద్దలు' ఇప్పుడు డౌన్‌లో ఉన్నారు. నేను వాళ్ల కంటే మెరుగ్గా ఉన్నాను. ఇది ఒకింత సంతోషపరిచే విషయం నాకు.

ఇటీవల ఓ టీవీ చానల్ నన్ను ఇంటర్వ్యూ చేసింది. 'ఆమెను ఎందుకు ప్రోత్సహిస్తున్నారు'అంటూ ఆ చానల్ ఆఫీసుకు ఫోన్లు వెళ్లాయి. ఇంటర్వ్యూ ప్రసారం కాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయి. కాల్ చేసింది ఓ మహిళేనట! ఈ విషయం తెలిసిన ఆ చానల్ ఉద్యోగులు నన్ను జాగ్రత్తగా ఉండమని చెప్పారు.

'పెళ్లిచూపులు' తర్వాత నా చేదు అనుభవాల్ని మీడియాతో పంచుకున్నాను. ఈ కారణంగా వేధింపులు తగ్గాయి. 'సాక్షి' ద్వారా నేను చెప్పగలిగింది ఒకటే. ఇలాంటి తోడేళ్లు ప్రతి చోటా ఉంటాయి. అప్రమత్తంగా ఉంటూ ముందుకు సాగాల్సిందే. సమస్యలు ఎదురైతే గొంతు విప్పాల్సిందే. నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాల్సిందే.

- హృదయ

ఆకాశం కథొకటి. భూమి కథొకటి. అంటే.. ఒకరి కథలో ఆకాశం..
ఇంకొకరి కథలో భూమీ.. ఉన్నాయని కాదు.
అలాగని లేవనీ కాదు! ఆకాశమూ భూమీ పుట్టినప్పటి నుండి
ఉన్న కథలని. అన్ని కథలని!
లైంగిక వేధింపులతో మన అమ్మాయిలకు... అన్ని వేధింపులని!!

మంచం కింద, తలగడ కింద, వంట గదిలో, ఫ్రిజ్ కింద... అన్ని చోట్లా కత్తులు ఉంచుకుంది ఫిదా ఫేమ్ గాయత్రి గుప్తా. ఎవరినీ చంపడానికి కాదు, తనను తాను రక్షించుకోవడం కోసమే ఈ ఏర్పాటంతా. ఆమె ఒంటరిగా జీవిస్తోంది. ఏక్షణమైనా ఏదైనా జరుగుతుందేమోనని ఆమెకు భయం. సినీ పరిశ్రమలో కొందరు తనను లైంగికంగా వేధించారని ఇటీవల మీడియా ముందు గొంతు విప్పింది గాయత్రి గుప్తా.

నేను షార్ట్‌ఫిల్మ్స్, ఫీచర్ ఫిల్మ్స్‌లో నటించాను. పాటలు పాడతాను, కథలు రాస్తాను. ఒక సినిమా షూటింగ్‌లో నేను లైంగిక వేధింపులకు గురయ్యాను. అందుకే మీడియా ముందుకు వచ్చి నా గొంతు వినిపిస్తున్నాను. చాలామంది ఆడవాళ్లు దుస్తులు సరిగా వేసుకుంటే

> **వేధింపులకు గురైన వారు గొంతు విప్పితేనే వేధించాలనుకునేవారు భయపడతారు. ఇబ్బందులు వచ్చినప్పుడు గట్టిగట్టిగా అరిస్తే, అవతలివారు నోరు మూసుకుని పారిపోతారు.**

వారి మీద లైంగిక దాడులకు అవకాశముండదు, ఒంటి నిండా బట్టలు కట్టుకోవాలి అంటున్నారు. భారత కాలంలో ద్రౌపది దుస్తులు సరిగా వేసుకోలేదనే ఆమె మీద దుశ్శాసనుడు, కీచకుడు, సైంధవుడు అత్యాచారం చేయబోయారా. మన వస్త్రధారణ మీద పాశ్చాత్య ప్రభావం ఎక్కువగా ఉంది. 'ఆడవాళ్లు ఏం వేసుకోవాలి' అనేది ఇంకా మగవారు నిర్ణయించక్కర్లేదు. నాకు అనువుగా ఉన్న బట్టలు వేసుకునే హక్కు నాకు ఉంది.

కారులో దింపుతూ మిస్‌బిహేవ్ చేశారు..

నేను ఒక చిత్రం ఒప్పుకున్న సందర్భంలో, ''ఇక్కడి వాతావరణం బాగుంటుందా'' అని నేరుగా అడిగాను. ''అంతా బాగుంటుంది, మీకు ఇబ్బంది ఏమీ ఉండదు'' అని సమాధానం చెప్పారు వారు. నిజమని నమ్మాను. సినిమా షూటింగ్ మొదలవ్వకుండానే, వారు నాతో అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టారు. ఎక్కడికక్కడ నేను జాగ్రత్తగా నన్ను రక్షించుకుంటూ వచ్చాను. పరిశ్రమలో అన్నీ నాలుగుగోడల మధ్య జరిగిపోతాయి. ఎవ్వరికీ బయటకు తెలియవు. పోలీస్ స్టేషన్‌కి వెళ్లాలన్నా ఆధారాలు కావాలి. ఇటువంటివి విన్నప్పుడే... సినీ పరిశ్రమకు అమ్మాయిల్ని పంపడానికి చాలామంది భయపడుతున్నారు.

ఫిర్యాదు చేయాలంటే ఆధారాలు లేవ్!

చాలామంది 'ఫిలిమ్ చాంబర్‌లో ఫిర్యాదు చేశారా' అని అడుగుతున్నారు. ఫిర్యాదు చేయడం నా ఉద్దేశం కాదు. పరిశ్రమలో పరిస్థితి ఇలా ఉంటుంది అని చెప్పడానికే నేను గొంతు విప్పాను. నాలాగే వేధింపులకు గురైన వారు గొంతు విప్పితేనే వేధించాలనుకునేవారు భయపడతారు. ఇబ్బందులు వచ్చినప్పుడు గట్టిగట్టిగా అరిస్తే, అవతలివారు నోరు మూసుకుని పారిపోతారు. అంతే. నాకు ఏం కావాలో, ఏది సంతోషం ఇస్తుందో నేను ప్లాన్ చేసుకుంటాను. ఇంటి నుంచి బయటకు వచ్చిన మూడు నాలుగు సంవత్సరాలు బాగా ఇబ్బంది పడ్డాను. ఆ టైమ్‌లో ఎమోషనల్ అయ్యాను కూడా. నేను అందరికీ చెప్పేది ఒక్కటే. తిండి కంటే కూడా ఆత్మ గౌరవం ప్రధానం. ఆ ఆత్మ గౌరవమే మనల్ని కాపాడుతుంది.

అవకాశాలు రాలేదని మీడియా కెక్కానట..

నేను మీడియాలో నా గొంతు వినిపించడాన్ని చాలా మంది విమర్శిస్తున్నారు. 'ఈ అమ్మాయికి ఆఫర్లు రావట్లేదు కాబట్టి, అటెన్షన్ కోసం ఇలా చేస్తోంది' అంటున్నారు. ఇలా మాట్లాడితే నేను ఏం చేయాలి. అందుకే నా సమస్యను నేనే పరిష్కరించుకుంటున్నాను. రాధికా ఆప్టే తెలుగులోనే కాదు దక్షిణాది సినిమాలు చేయనని గట్టిగా చెప్పేశారు. 'ఇక్కడ అసలు మనిషిలా చూడట్లేదు' అని చాలా ఘాటుగానే సినీ పరిశ్రమను విమర్శించారు.

అలాంటిదేం జరగలేదు

నేను చేసిన మొదటి సినిమా ఐస్‌క్రీమ్ 2. 'రామ్‌గోపాల్ వర్మతో చేస్తున్నావు, జాగ్రత్త' అని చాలామంది చెప్పారు. భయం భయంగానే సినిమా షూటింగ్‌కి వెళ్లాను. ఆయన ఏ మాత్రం అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టేయాలనుకున్నాను. ఆయనే కాదు, టీమ్‌లో అందరూ ఎంతో మంచిగా ఉన్నారు. వారంతా పని దాహం ఉన్నవారే.

నాకేమీ అక్కర్లేదు...


చాలామంది నన్ను వలలో వేసుకోవడానికి డబ్బు ఆఫర్ చేశారు. నాకు ఎవ్వరి డబ్బు అవసరం లేదు. అందునా నీతి తప్పి సంపాదించే డబ్బు అస్సలు అవసరం లేదు. తినడానికి తిండి, ఇల్లు అన్నీ ఉన్నాయి. డబ్బు సంపాదించడం నా జీవిత ధ్యేయం కాదు. నాకు నచ్చి, చేసిన పనికి డబ్బులు వస్తే సంతోషం. నేను రాయగలను, పాడగలను, డైరెక్ట్ చేయగలను. ఎవరో నాకు జీవితం ఇవ్వవలసిన అవసరం లేదు. ఇప్పుడు నేనే సొంతంగా సినిమా తీసే ఆలోచనలో ఉన్నాను.

- వైజయంతి

అవసరమైతే తిరగబడాలి

వేధింపులకు సినీరంగం సహా ఏ రంగమూ అతీతం కాదు. ఎవరికి వాళ్లు జాగ్రత్తగా ఉండాల్సిందే. లౌక్యంగానో, మొండిగానో ముందుకు సాగాల్సిందే. అవసరమైతే తిరగబడాలి కూడా.

సినిమా రంగంలో అవకాశాల కోసం తమను తాము ఆఫర్ చేసుకుంటున్న వారు, తమంతట తాము 'కమిట్' అవుతున్నట్టు ప్రకటించే వారు కూడా ఉన్నారు. కొందరు తల్లిదండ్రులు పదిహేడు పద్దెనిమిదేళ్ల అమ్మాయిల్ని తీసుకొచ్చి మా అమ్మాయిని మీకు అప్పజెపుతున్నాం.. మీదే పూచీ.. అన్నట్టు మాట్లాడుతుంటారు. ఈ కోణాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. శీలం అనేది నైతికతలో ఒక భాగం. అది ప్రధానం అనుకున్నవాళ్లు గట్టిగా నిలబడాలి. ఎదురు తిరగాలి. డబ్బు, అవకాశాలతో లొంగదీసుకోవాలనుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏ రంగంలోనైనా నీతికోసం నిలబడితే, ఎదురు తిరిగితే గెలుస్తాం. శ్రేష్ఠ ఇందుకు ఒక ఉదాహరణ. సినిమా, మోడలింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ వంటి రంగాల్లో ఆమెలా నిలబడుతున్న వాళ్లు కొందరున్నారు.



- తమ్మారెడ్డి భరద్వాజ, సినీ దర్శకులు.



• గెస్ట్ ఎడిటర్

సవాలక్ష సుడిగుండాలు



దేవి
సాంస్కృతిక కార్యకర్త

కీచకుడి కాలం నుంచో ఇంకా ముందు నుంచో పనికి వెళ్లిన ప్రతి స్త్రీపైనా కామపు కళ్లు, వెకిలి మాటలు, తేళ్లై కుట్టే చేతులు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని బెదిరింపులు, ఆ పైన తాయిలాలు ఆశ పెట్టి లొంగదీయడం. ఆమె బహుముఖ సామర్థ్యంతో పోటీ పడలేక నీచమైన వ్యాఖ్యలు చేయడం, పదోన్నతి పొందకపోవడానికి తమ సోమరితనం కారణమనేది కప్పిపుచ్చి 'ఆమె పడక లేసింది' అనే పైశాచిక పుకార్లు.. నైపుణ్యంతో అధిగమించలేని దుగ్ధ లైంగిక వేధింపులుగా రూపాంతరం.. ఓ 'మగతనపు ఆటవికత'. ఇంటి గడపే స్త్రీకి లక్ష్మణరేఖ.. వంటి కాలం చెల్లిన భావాలు పుణికిపుచ్చుకున్న ఆధునిక మనువులే ప్రతిచోటా.

పొలాల్లో, నిర్మాణంలో, గృహ పరిశ్రమల్లో ఒకటేమిటి.. అసంఘటిత రంగం నిండా స్త్రీలే. కడుపు నింపుకోవడం కోసం, కన్నబిడ్డల కోసం... అహరహం ఒళ్లు విరిగే చాకిరీ. అతి తక్కువ వేతనం. ఆపైన లైంగిక దోపిడీ. ప్రతి నిమిషం పనిపోతుందని భయం. ఎవరేం చేసినా భరించాలి. ఆకలి, అవసరం.. అభిమానాన్ని చంపుతాయి. రెక్కల కష్టం చేసే వీరి గౌరవం కాపాడటం.. ఉపాధికి – శరీరానికి భద్రత కల్పించటం ఎవరి బాధ్యత? 'మనిషి'గా మర్యాదగా బతికే హక్కుకు హామీ ఏదీ?

భద్రమైన ఉద్యోగాలు చేసే చోట కూడా కుత్సితపు చూపుల వేటలే. ఎవరితో చెప్పుకోవాలి? ఎలా నిరూపించుకోవాలి? చెబితే నమ్ముతారా? అంతర్గత ఫిర్యాదుల కమిటీ గోప్యత పాటిస్తుందా? అందరికీ తెలిసి మరింత మందికి చులకనై మరికొందరు చెయ్యేస్తే? అతివల సంపాదనను పూర్తిగా ఆమోదించని కుటుంబం పరువు కోసం ఉద్యోగం వదిలేయమంటే? ఇపుడిపుడే విచ్చుకుంటున్న 'స్వేచ్ఛ' లేత రెక్కల్ని కత్తిరిస్తే? తననే అనుమానిస్తే? అసలు తానేమైనా తన దుస్తులతో హావభావాలతో ప్రవర్తనతో వాడికి అలుసిచ్చిందా? స్త్రీ కావడం వల్లే వెంటాడే ఎన్నో అపరాధ భావనలు... ఎన్నెన్నో ప్రతిబంధకాలు.. లక్షల సుడిగుండాలు. ఎలా బయటపడాలి? ఇంటా బయటా శాంతిగా బతికే దారేదీ?

చట్టం కూడా అసమానతకు చుట్టమే. 'ఫిర్యాదు చేసిన లైంగిక వేధింపు నిరూపణ కాకపోతే దండనే'. ఏ చట్టం లోపలా లేని ఈ షరతు ఈ చట్టానికే ఎందుకు? అసలు బాధితులెవరిక్కడ? ఫిర్యాదు చేయకుండా హెచ్చరించడం నిరుత్సాహపరచడం కాదా? సుప్రీంకోర్టు 'విశాఖ తీర్పు' స్ఫూర్తికి తూట్లు పొడవడం కాదా?

సుప్రీం తీర్పు తర్వాత సాగలాగిలాగి పదిహేనేళ్లకు ఏడ్చుకుంటూ తెచ్చిన 'పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల (నివారణ – నిషేధం – పరిష్కార మార్గాలు, 2013) చట్టం' ఎంతమేరకు అమలవుతోంది? అనుభవాల పాఠాలతో చట్టాన్ని తాజాపరుద్దాం. పదండి.. వేధింపులు లేని జీవితం కోసం. ●


లెక్కల్లో లైంగిక హింస

రీటోల్డ్ స్టోరీ ఎర్ర కుందేలు

బట్టలు కాదు... బుద్ధులు మారాలి
నటి ఖుష్బూ ఇంటర్వ్యూ

- లోపలి పేజీల్లో

నేషనల్ బార్ అసోసియేషన్ 6,047 మంది ఉద్యోగినులపై జరిపిన సర్వే (2017) ప్రకారం లైంగిక వేధింపు బాధితుల శాతం



45.2%	బోధనారంగం
11.9%	ఆర్ట్ - మీడియా,ఎంటర్‌టైన్‌మెంట్ రంగం
9.5%	ఐటీ, బీపీవో, కేటీవోల్లో
7.1%	లీగల్ సెక్టార్
2.4%	ఆసుపత్రుల్లో
2.4%	ఆహార / వ్యవసాయ రంగం


70% మహిళలు వేధింపులపై ఫిర్యాదులు చేసేందుకు నిరాకరించారు

యాసిడ్ ఎటాక్స్



2010–2016 మధ్య **1,189** యాసిడ్ దాడి కేసులు నమోదయ్యాయి. కోర్టుల మార్గదర్శకాలకు అనుగుణంగా బాధితులకు సాయం అందడం లేదు. బహిరంగ మార్కెట్లో యాసిడ్ అమ్మకాల్ని నిషేధిస్తూ కోర్టులు జారీ చేసిన మార్గదర్శకాల్ని సైతం రాష్ట్రాలు పట్టించుకోవడం లేదు. దీనిపై సుప్రీంకోర్టు ఇటీవల కేంద్రాన్ని ప్రశ్నించింది.

2017 ఆగస్టులో మంత్రి హన్స్‌రాజ్ అహిర్ లోక్‌సభకు అందించిన స్టాకింగ్ (రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో స్త్రీలను వెంటాడి వేధిస్తూ లైంగికంగా హింసించడం) కేసుల గణాంకాలు



ఐసీసీలకూ గతి లేదు

వస్త్ర పరిశ్రమలో వేధించేదెవరు?

లోయిటర్ గాళ్స్



బట్టలు కాదు... బుద్ధులు మారాలి

సమాజంలో ఆడవాళ్ల పై జరుగుతున్న లైంగిక దాడుల గురించి నటి ఖుష్బూతో 'సాక్షి' స్పెషల్ ఇంటర్వ్యూ.



ఆడవాళ్లకు మీరిచ్చే సందేశం?

సందేశాలు ఇచ్చేంత కాదు కానీ.. నా మనసుకి తోచిన విషయాలు చెబుతాను. ఆత్మాభిమానం వదులుకోవాల్సి వచ్చే పరిస్థితులను సవాల్ చేయండి. తలొంచకూడదు.. తలెత్తుకునేలా మీ జీవితాన్ని ప్లాన్ చేసుకోండి. ఎదుటి వ్యక్తి దాడి చేస్తున్నాడనగానే భయపడి సహాయం కోసం అరవకండి. తిరగబడండి. మీ కళ్లెదుట ఉన్నది మీలాంటి మనిషే అనే విషయాన్ని మరచిపోవద్దు.

● స్త్రీ వస్త్రధారణ సరిగ్గా లేకపోవడంవల్ల కూడా దాడులు జరుగుతున్నాయన్నది కొందరి ఒపీనియన్.. మీరేమంటారు?
ఎనిమిదేళ్ల పాపపై అత్యాచారం జరిగింది. 67 ఏళ్ల వృద్ధురాలిపైనా లైంగిక దాడి జరిగింది. వారు ఎలాంటి బట్టలు వేసుకున్నారని అలా జరిగింది. 88ఏళ్ల తల్లిని 45ఏళ్ల కొడుకు రేప్ చేశాడు. ఆ వయసులో ఆ తల్లి ఎలాంటి బట్టలు వేసుకుని ఉంటుంది? వయసు మీద పడి, వాడిపోయిన ఆమె శరీరం కనిపిస్తే వేరే ఆలోచనలు వస్తాయా? చూసే కళ్లల్లో తేడా ఉంటే ఎదుటి వ్యక్తి నిండుగా కప్పుకున్నా చెడ్డ ఆలోచనలే వస్తాయి. పైన చెప్పిన ఉదాహరణలన్నీ మనుషులు చేయదగ్గవేనా? మనిషి రూపంలో ఉన్న మృగాలు వాళ్లు. అయినా మన దగ్గరే బట్టల గురించి మాట్లాడుతున్నాం. విదేశాల్లో మొత్తం కురచ దుస్తులే వేసుకుంటారు. రోడ్డు మీద వాళ్లు వెళుతుంటే ఎవరూ పట్టించుకోరు. మనకు మాత్రం చాలా వింతగా ఉంటుంది. చూసే దృష్టి మారాలి. బుద్ధి మారాలి.

● ఆ మధ్య వైజాగ్‌లో ఓ అమ్మాయిని రోడ్డు మీద రేప్ చేస్తుంటే జనాలు చూస్తూ ఉండిపోయారు. ఈ సంఘటన వినే ఉంటారు. కామన్ పీపుల్‌కి మీరిచ్చే సందేశం ఏంటి?
చూస్తూ నిలబడ్డానికి అక్కడేమైనా వినోదం జరిగిందా? అరాచకం జరిగినప్పుడు ఆపాల్సిన బాధ్యత లేదా? ఇవాళ అక్కడ ఉన్నది మన ఇంటికి సంబంధించిన అమ్మాయి కాకపోవచ్చు.. రేపు మన అమ్మాయి అవ్వొచ్చు. 'ప్రతి స్త్రీ మన ఇంటి సభ్యురాలే' అనుకుంటే చాలు. ఆ స్త్రీకి అన్యాయం చేయాలనుకునేవాళ్లు చేయలేరు. ఒకవేళ ఎవరైనా చేసినా మిగతావాళ్లు చూస్తూ ఉండలేరు. ఇంటి నుంచి రోడ్డు మీదకు వచ్చాక మన కళ్లెదుటే జరగరానిది జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలబడాలి. లేకపోతే 'మేం ఈ దేశ పౌరులం' అని చెప్పుకునే అర్హత మనకు లేదు. ఒకవేళ పట్టించుకుంటే మనకేదైనా జరుగుతుందేమోనని భయం. ఆ మైండ్‌సెట్ మారాలి.

● లో క్లాస్ ఆఫీసుల నుంచి హై క్లాస్ ఆఫీసుల వరకూ లైంగిక వేధింపులకు గురయ్యే ఆడవాళ్ల సంఖ్య చాలానే ఉంటుంది. 'ఉద్యోగంలోంచి తీసేస్తా' వంటి బెదిరింపులు ఎదుర్కొంటుంటారు. వాళ్ల గురించి?
మన వ్యక్తిగత మర్యాదను కాపాడుకోవడంకన్నా ఏ ఉద్యోగమూ గొప్పది కాదని నా అభిప్రాయం. ఉద్యోగం తప్పనిసరి అయిన పరిస్థితుల్లో కూడా రాజీపడకూడదు. ఎందుకంటే, ఒక్కసారి 'యస్' చెబితే అక్కడున్నంతకాలం అన్నింటికీ ఆమోదించాల్సిందే. అందుకే 'నో' చెప్పడం నేర్చుకోవాలి. ఆఫీసుల్లో ఉద్యోగాలు చేస్తున్నవాళ్లు కుదరదని నిర్మొహమాటంగా చెప్పేయొచ్చు. వేరే ఉద్యోగం వెతుక్కోవచ్చు. కానీ 'నో' చెప్పలేని పరిస్థితుల్లో వేరేవాళ్లు ఉంటారు. వాళ్లే 'సెక్స్ వర్కర్స్'. వాళ్లంటే నాకు గౌరవం ఉంటుంది. ఎందుకంటే వేరే ఏ దారీ దొరక్క తమ కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ఆ పని చేస్తున్నామని వాళ్లు బాహాటంగానే చెబుతుంటారు. ఏ స్త్రీ కూడా తన శరీరాన్ని ఇష్టపూర్వకంగా అమ్ముకోదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో అలా చేస్తుంది.

● ఇంతకుముందు స్కూల్ గురించి మాట్లాడుకున్నాం. స్కూల్‌లాంటి పవిత్రమైన మరో ప్లేస్ 'హాస్పిటల్'. అక్కడ పేషెంట్స్‌ని కూడా కొందరు డాక్టర్స్ వదలని సంఘటనలు బయటికొచ్చాయి. అంత చదివినవాళ్లు కూడా అలా అంటే కారణం ఏమంటారు?
పెరిగిన వాతావరణం ముఖ్య కారణం. ప్రాణం పోయాల్సిన డాక్టర్ దయనీయ స్థితిలో ఉన్న పేషెంట్‌పై లైంగిక దాడికి పాల్పడుతున్నాడంటే అతను డాక్టర్ ఎలా అయ్యాడు? అనిపిస్తుంది. చదువు.. సంస్కారం నేర్పిస్తుందంటారు. మరి.. ఆ చదువు ఎక్కడికి పోయినట్లు? ఇంటి వాతావరణం సరిగ్గా లేకపోయి ఉండొచ్చు. ఇంట్లో ఆడవాళ్లను మగవాళ్లు ఎలా ట్రీట్ చేస్తారన్నది చాలా ముఖ్యం. వాళ్లు చులకనగా చూస్తే.. ఆడవాళ్లను అవమానించడం, వాళ్ల పట్ల అమానుషంగా ప్రవర్తించడం తమ 'బర్త్ రైట్' అని అబ్బాయిలు అనుకుంటారు. పరాయి స్త్రీపై దాడి చేయాలనుకోవడానికి ఇదో కారణం అయ్యిండొచ్చు. అందుకే ఆడపిల్లల పెంపకం విషయంలో జాగ్రత్త తీసుకున్నట్లే మగపిల్లలను కూడా కేర్‌ఫుల్‌గా పెంచాలి. ఆడవాళ్ల విలువ చెప్పాలి.

● దాడులు జరగడం సరే.. కొందరు ఆడవాళ్లు తమంతట తాము మాయలో పడిపోతున్నారు. ఫర్ ఎగ్జాంపుల్ భక్తి పేరుతో ఏ స్వామీజీని పడితే ఆ స్వామీజీని నమ్మడంలాంటివి..
ఇదైతే చర్చించాల్సిన విషయం. దేవుడు ఉన్నాడని నమ్ముతాం. దేవుడి సహాయం కోరతాం. దేవుడి మీద నమ్మకం పోతే అది మూఢ నమ్మకం అవుతుందని నా ఒపీనియన్. ఆ మూఢ నమ్మకమే వాళ్లను నమ్మకూడని వాళ్లను నమ్మేలా చేస్తుంది. పిల్లలు పుట్టాలంటే స్వామీజీ ఎలా చెబితే అలా చేయాలట? అవన్నీ కూడా చేయదగ్గ పనులు కాదు. అప్పుడైనా అతనెలాంటివాడో గ్రహించాలి కదా. గుర్మీత్ రామ్ రహీమ్ చేసిన అకృత్యాలు గురించి కొత్తగా చెప్పక్కర్లేదు. అందుకే ఎవర్ని నమ్ముతున్నామన్నది ఒకటికి పది సార్లు ఆలోచించుకోవాలి.

సమాజంలో జరిగేవే సినిమాల్లో కనిపిస్తున్నాయా? సినిమాలు చూసి చేస్తున్నారా? కొన్ని సినిమాలు చెడు దారి పట్టిస్తున్నాయనే విమర్శకు మీ సమాధానం?
సమాజంలో జరిగేవే సినిమాల్లో చూపిస్తున్నాం. మీరు ఏ సినిమా తీసుకున్నా.. లవ్, ఫ్యామిలీ, యాక్షన్.. ఇలా ఏ జానర్ తీసుకున్నా.. ఫైనల్‌గా 'చెడుని మంచి గెలవడం' అనే పాయింట్‌తోనే సినిమా ఎండ్ అవుతుంది కదా. అన్ని సినిమాల్లో చెప్పే ఇంత సింపుల్ మెసేజ్‌ని గుర్తించలేకపోతున్నారా? విలనే కదా ఓడిపోతున్నాడు. సినిమాలో ఉన్న మంచిని తీసుకుని చెడుని వదిలేయొచ్చు కదా. చెడు మార్గంలో వెళ్లాలనుకునేవాళ్లు చెడుని తీసుకుంటారు. అలాంటివాళ్లు సినిమాలు చూసి మాత్రమే చెడిపోరు. స్వతహాగా వాళ్లల్లో చెడు ఉంటుంది.

సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఇద్దరు ఆడపిల్లల తల్లిగా కూతుళ్లు పుట్టినందుకు ఎప్పుడైనా బాధపడ్డారా?
నెవర్. చాలా ఆనందంగా ఉన్నాను. నేను, మా ఆయన (దర్శకుడు-నటుడు సుందర్. సి) ఆడపిల్లలు పుట్టాలనే కోరుకున్నాం. మేం లక్కీ. ఇద్దరు ఆడపిల్లలు పుట్టాక మగపిల్లాడు కావాలని కూడా అనుకోలేదు. ఏం ఆడపిల్లలు మన రక్తం కాదా? మరి.. మగపిల్లలనే ఎందుకు వారసులుగా ప్రకటిస్తున్నాం. మన కడుపున పుట్టిన మగబిడ్డ ఒంట్లో ఉండేదీ మన రక్తమే.. ఆడబిడ్డ ఒంట్లోదీ ఉండేది మన రక్తమే. అలాంటప్పుడు ఎందుకీ తేడా?

● ఫిల్మ్ ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ పేరుతో వేధిస్తారని నిర్మాత హార్వీ వెయిన్‌స్టీన్‌పై హాలీవుడ్ నటి ఆష్లే జడ్ ఆరోపణలు చేశాక చాలామంది 'మీటూ' అంటూ తమకెదురైన చేదు అనుభవాలను బయటపెడుతున్నారు. మీకలాంటి సంఘటనలు ఏమైనా?
టీనేజ్‌లో నేను సినిమాల్లోకొచ్చాను. ముంబై నుంచి ఇక్కడికొచ్చినప్పుడు ఇక్కడి పద్ధతులు తెలియవు. ఇక్కడి ఫిల్మ్ ఇండస్ట్రీ ఎలా ఉంటుందో కూడా తెలియదు. లక్కీగా నాకు ఎలాంటి వేధింపులు ఎదురు కాలేదు. కెరీర్ మొత్తం స్మూత్‌గా సాగింది. అయితే 'అన్‌లక్కీ' పీపుల్ ఉంటారు. వాళ్లు వేధింపులు ఎదుర్కొన్నారు. ఇక్కడ మనం తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే 'నో' చెప్పగలగడం. స్టార్టింగ్‌లోనే 'నో' చెప్పేశామనుకోండి.. ఇక్కడ ఉండనిస్తే ఉండనిస్తారు. లేకపోతే లేదు. వేరే ప్రొఫెషన్‌ని ఎంపిక చేసుకోవచ్చు.

● ఒక్క ఫిల్మ్ ఇండస్ట్రీ అనే కాదు.. గుడిలాంటి పాఠశాలల్లో మంచి మార్కులు వేసి, పాస్ చేస్తానంటూ స్టూడెంట్స్‌ని ట్రాప్ చేయడానికి ట్రై చేసే టీచర్స్ గురించి తెలిసినప్పుడు మీకేమనిపిస్తుంది?
నా రక్తం ఉడికిపోతుంది. అప్పటికప్పుడు ఏదో ఒకటి చేసేయాలనిపించేంత కసి. ఏమీ చేయలేం. మన పిల్లలు ఎక్కువ టైమ్ గడిపేది స్కూల్స్‌లోనే. అమ్మ లేని చోట పిల్లలను గైడ్ చేయడానికి టీచర్ ఉంటారంటారు. అలాంటి టీచర్సే ద్రోహం చేస్తుంటే ఇక పిల్లల్ని నమ్మి ఎక్కడికి పంపించాలి? స్కూల్‌కి పంపించాలంటే భయం. హాస్టల్‌లో ఉంచాలంటే భయం. ఎవర్ని నమ్మాలి? అందుకే పేరెంట్స్ జాగ్రత్తగా ఉండాలి. పిల్లలతో ఎక్కువగా మాట్లాడాలి. స్కూల్‌లో ఏం జరిగిందో తెలుసుకోవాలి. ఒకవేళ మూడీగా ఉంటే ఎందుకలా ఉన్నారో అడిగి తెలుసుకోవాలి. స్కూల్‌కి వెళ్లనని మొండికేస్తే బలవంతంగా పంపించేయకూడదు. అలా ఎందుకు చేస్తున్నారో ఆలోచించాలి. ఇంట్లో చెబితే నిన్ను ఫెయిల్ చేస్తామని టీచర్ బెదిరించి ఉండొచ్చు. అందుకే పదే పదే అడిగి, విషయం రాబట్టాలి. ముఖ్యంగా పిల్లల ప్రవర్తనలో మార్పొస్తే ఏదో జరగకూడనిది జరిగిందని గ్రహించాలి. అందుకే పిల్లల కోసం ఎక్కువ టైమ్ స్పెండ్ చేయాలి.

● ఓవైపు నిర్మాతగా అప్పుడప్పుడు నటిగా చేస్తున్నారు. మీ ఇద్దరు కూతుళ్లకు తగినంత టైమ్ స్పెండ్ చేస్తుంటారా?
ఇప్పుడు ఒక పాప టెన్త్, మరో పాప ట్వెల్త్ చదువుతున్నారు. చిన్నప్పుడు స్కూల్‌కి డ్రాప్, పికప్ నేనే. ఇప్పుడు వాళ్లే వెళతారు. మొదటి నుంచీ నా పిల్లలకు స్కూల్ నుంచి రాగానే ఆ రోజంతా ఏం జరిగిందో చెప్పే అలవాటు చేశాను. నేను పికప్ చేసుకోవడానికి వెళ్లినప్పుడు కారులో వచ్చేటప్పుడే అన్ని విషయాలూ అడిగి తెలుసుకునేదాన్ని. ఇప్పుడు నా పని మీద బిజీగా ఉండి, ఇంట్లో లేకపోతే స్కూల్ నుంచి రాగానే ఫోన్ చేస్తారు. 'ఈరోజు చాలా మూడీగా గడిచిందమ్మా' అంటే.. ఎందుకు? అని అడుగుతాను. 'హ్యాపీగా గడిచింది' అంటే కూడా కారణం అడుగుతాను. నా పిల్లల మూడ్స్ మీద నేను ఓ దృష్టి పెడతాను. అలాగని వాళ్లకు ఆంక్షలు పెట్టను. స్వేచ్ఛ లేకుండా చేయను. తల్లిగా ఓ కంట కనిపెడతా. అంతే.

● ఫైనల్లీ.. పూటకో లైంగిక వేధింపుల గురించి వింటున్నాం. ఇవి ఆగాలంటే ఏం చేయాలి?
చట్టరీత్యా పెద్ద దండన దొరుకుతుందనే భయం లేదు. అందుకే ఫ్రీగా ఉంటున్నారు. అరెస్ట్ చేసినా బెయిల్ మీద బయటికి వచ్చేయొచ్చనే ధీమా. నాన్–బెయిలబుల్ వారెంట్‌తో అరెస్ట్ చేయాలి. నేరం రుజువైతే శిక్ష వెంటనే పడాలి. పదీ పన్నెండేళ్లు లాగకూడదు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్‌లో తీర్పు చెప్పాలి. 'క్యాపిటల్ పనిష్‌మెంట్' ఇవ్వాలి. ఇలా చేస్తేనే నేరాలు కొంతైనా తగ్గుతాయి. లా స్ట్రిక్ట్‌గా ఉండాలి.

● తమిళనాడులో ఓ చిన్నారి రేప్ విషయంలో ఇలానే జరిగింది కదా?
తను ఏడేళ్ల పాప. చట్ట ప్రకారం బాధితుల పేరు మనం చెప్పకూడదు. నేరగాడి పేరు చెబుతాను. అతని పేరు ధశ్వంత్. ఏడేళ్ల పాపను రేప్ చేసి, చంపేశాడు. అతనికి న్యాయస్థానం మరణ శిక్ష విధించాలని తీర్పు ఇచ్చింది. ఈ కేస్ ఏళ్ల తరబడి సాగలేదు. ఏ కేస్ అయినా ఇంత త్వరగా మూవ్ అయితే బాగుంటుంది.

– డి.జి. భవాని

సమాంతర సంస్కృతి నిర్మాణ దిశలో...



కాత్యాయని విద్మహే

ఐ యామ్ నాట్ సిండ్రెల్లా




అప్పగింతలు




మా ఇంటి రాకుమారి మీ ఇంట మహారాణి

అతిథి దేవోభవ


అన్నం కాదు... ఆదరణ ముఖ్యం





ఉపశమనం


చిన్నచిన్న కారణాలకే చిటపటలా?



– పన్యాల జగన్నాథదాసు

మళ్లీ చెప్పకుందాం! రీటోల్డ్ కథలు - 15


ఎఱ్ఱ కుందేలు



● గోగు శ్యామల

సువార్త

ఒక అబల ప్రార్థనతో ఘనవిజయం



ఇస్లాం వెలుగు


ఏమిటి నా తప్పు..??



– ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

గృహస్థాశ్రమంలో భర్త పాత్ర

నేషనల్ బార్ అసోసియేషన్ 6,047 మంది ఉద్యోగినులపై జరిపిన సర్వే (2017) ప్రకారం లైంగిక వేధింపు బాధితుల శాతం



- 45.2% బోధనారంగం
- 11.9% ఆర్ట్ - మీడియా,ఎంటర్‌టైన్‌మెంట్ రంగం
- 9.5% ఐటీ, బీపీవో, కేటీవోల్లో
- 7.1% లీగల్ సెక్టార్
- 2.4% ఆసుపత్రుల్లో
- 2.4% ఆహార / వ్యవసాయ రంగం

70% మహిళలు వేధింపులపై ఫిర్యాదులు చేసేందుకు నిరాకరించారు

ఐసీసీలకూ గతి లేదు



పది, అంతకు మించి ఉద్యోగులున్న ప్రతి కంపెనీ అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) ఏర్పాటు చేసి తీరాలి. అయితే 36% భారతీయ కంపెనీలు, 25% మల్టీ నేషనల్ కంపెనీలు ఐసీసీలు ఏర్పాటు చేయలేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) 2015 అధ్యయనం చెబుతోంది. ఫిక్కీ పరిశీలించిన 120 కంపెనీల్లో సగం కంపెనీలు చట్ట పరిజ్ఞానం అంతగా లేని వాళ్లని ఐసీసీ సభ్యుల్ని చేశాయి.

వస్త్ర పరిశ్రమలో వేధించేదెవరు?

90% మగ సూపర్‌వైజర్లు / ఫ్లోర్ ఇన్‌చార్జ్ మేనేజర్లు

75% కంపెనీల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు లేవని చెబుతున్నవారు

3.6% వేధింపు కేసుల్లో తీసుకున్న క్రమశిక్షణ చర్యలు

కర్ణాటకలోని 5 లక్షలమంది గార్మెంట్ వర్కర్లపై 'సిస్టర్స్ ఫర్ చేంజ్' 2016లో జరిపిన అధ్యయనం

లోయిటర్ గాళ్స్




వాళ్లు మున్సిపల్ పార్కు పచ్చిక బయళ్లపై హాయిగా కబుర్లు చెప్పుకుంటారు. నవ్వుకుంటారు. చాయ్ తాగుతారు. సైకిళ్లు అద్దెకు తీసుకుని పొద్దున్నే నగరంలో లాంగ్ రైడ్‌కు పోతారు. ఇవన్నీ సరదా కోసం కాదు.. పబ్లిక్ స్పేస్‌పై స్త్రీలకూ సమాన హక్కులున్నాయనే విషయం చాటి చెప్పడానికి. వీళ్లనే 'లోయిటర్ గాళ్స్' అంటున్నారు.

'లోయిటర్' అంటే – పనితో నిమిత్తం లేకుండా విశ్రాంతపూర్వకంగా నడవటం, తారట్లాడటం అన్నమాట.'వై లోయిటర్? విమెన్ అండ్ రిస్క్ ఆన్ ముంబయ్ స్ట్రీట్స్' పుస్తకాన్ని చదివారు పై మహిళలు. ఆ పుస్తకం స్ఫూర్తితోనే నేహాసింగ్, దేవినా కపూర్ కలిసి ముంబయిలో వై లోయిటర్ మూమెంట్‌కి శ్రీకారం చుట్టారు. జైపూర్, అలీఘర్, పుణే మహిళలు కూడా ఈ ఉద్యమంలో భాగమయ్యారు. పుణే గాళ్స్ స్వాగత్ బస్ స్టాండ్‌లో కబుర్లాడుకుంటారు. అలీఘర్ అమ్మాయిలు మెన్స్ కాలేజీలోని కాఫీ హౌస్‌లో కలుసుకుంటారు. పబ్లిక్ స్పేస్‌లో మరింత మంది స్త్రీలు కనబడటమనేది ఒక చక్కటి మార్పుకు దోహదపడుతుందని 'లోయిటర్ గాళ్స్' సహా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్యకర్తలు చెబుతున్నారు. 'గాళ్స్ అట్ దాబాస్' మూమెంట్ కూడా ఇలాంటిదే. 2015లో కరాచీ యూనివర్సిటీకి చెందిన సారా నిసార్ సహా ముగ్గురు యూనివర్సిటీ విద్యార్థులు ఈ ఉద్యమానికి నాంది పలికారు.

యాసిడ్ ఎటాక్స్



2010–2016 మధ్య **1,189** యాసిడ్ దాడి కేసులు నమోదయ్యాయి. కోర్టుల మార్గదర్శకాలకు అనుగుణంగా బాధితులకు సాయం అందడం లేదు. బహిరంగ మార్కెట్లో యాసిడ్ అమ్మకాల్ని నిషేధిస్తూ కోర్టులు జారీ చేసిన మార్గదర్శకాల్ని సైతం రాష్ట్రాలు పట్టించుకోవడం లేదు. దీనిపై సుప్రీంకోర్టు ఇటీవల కేంద్రాన్ని ప్రశ్నించింది.



బీఎస్ఈ (బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్) టాప్ 100 కంపెనీల్లోని 52 కంపెనీల్లో మాత్రమే లైంగిక వేధింపు కేసుల గణాంకాలున్నాయి. సంబంధిత వివరాలు :

2017 ఆగస్టులో మంత్రి హన్స్‌రాజ్ అహిర్ లోక్‌సభకు అందించిన స్టాకింగ్ (రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో స్త్రీలను వెంటాడి వేధిస్తూ లైంగికంగా హింసించడం) కేసుల గణాంకాలు

సంవత్సరం	కేసులు	అరెస్టులు	శిక్షలు
2014	5,439	4,699	262
2015	6,694	6,266	473
2016	8,620	7,132	481

అపహరణ, అపహరణ ప్రయత్నాల తాలూకు కేసులు: 2014 – 57,000; 2015 – 64,000

రాష్ట్ర విభజన కాలం నుంచి 2016 డిసెంబర్ వరకు - కిడ్నాప్, అక్రమ రవాణా, వ్యభిచార కూపంలోకి నెట్టబడిన ఉదంతాలపై తెలంగాణలో నమోదైన కేసులు 2046. పోలీస్ శాఖ వీటిలో 472 కేసుల్ని తప్పుడు కేసులుగా తేల్చి, వాటిని మూసివేసింది. మిగిలిన కేసుల్ని దర్యాప్తుకు స్వీకరించింది. పోలీస్‌శాఖ అందించిన వివరాల ప్రకారం ఆయా కేసుల స్థితిగతులు దిగువ విధంగా ఉన్నాయి.

	కేసులు	దర్యాప్తు	చార్జిషీట్
(2014)	524	124	400
(2015)	463	148	315
(2016)	587	384	203

(2014) శిక్షా శాతం 5%
(2015) శిక్షా శాతం 8.3%
(2016) శిక్షా శాతం 8.3%

జాతీయ నేర నమోదు సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) 2016 నివేదిక ప్రకారం
- మహిళలను అగౌరవపర్చడంలో ఆంధ్రప్రదేశ్‌ది మొదటి స్థానం.
- అక్రమ రవాణాలో ఆంధ్రప్రదేశ్‌ది దేశంలోనే ఏడవ స్థానం.
- మహిళల అక్రమ తరలింపుపై నమోదైన కేసులు 239
- బాలికల (12 - 18) కిడ్నాప్ కేసులు 396

మహిళలపై వేధింపులకు సంబంధించి ఏపీలో నమోదైన కేసులు: 2016 – 5,135; 2017 – 5,453

సోర్స్ : ఏపీ పోలీసుల వార్షిక క్రైమ్ నివేదిక

సేకరణ: శిశిర, యిర్రింకి ఉమామహేశ్వరరావు, ఏపీ స్టేట్‌బ్యూరో, ఐ. శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ స్టేట్ బ్యూరో

● వేధింపుల కథ

సమాంతర సంస్కృతి నిర్మాణ దిశలో...



కాత్యాయనీ విద్మహే

- కాత్యాయనీ విద్మహే, సాహిత్య విమర్శకురాలు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

ఐ యామ్ నాట్ సిండ్రెల్లా

ప్రియమైన తిరోగామి భారతమా.. నాకు రాత్రింబవళ్లతో పని లేదు.. నచ్చింది చేస్తా. నన్ను ఆపగలిగే హక్కు నీకుందని ఎన్నడూ అనుకోవద్దు. # ఐ యామ్ నాట్ సిండ్రెల్లా



సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం, 25-2-2018

బట్టలు కాదు... బుద్ధులు మారాలి

సమాజంలో ఆడవాళ్ల పై జరుగుతున్న లైంగిక దాడుల గురించి నటి ఖుష్బూతో 'సాక్షి' స్పెషల్ ఇంటర్వ్యూ.



● స్త్రీ వస్త్రధారణ సరిగ్గా లేకపోవడంవల్ల కూడా దాడులు జరుగుతున్నాయన్నది కొందరి ఒపీనియన్.. మీరేమంటారు?

ఎనిమిదేళ్ల పాపపై అత్యాచారం జరిగింది. 67 ఏళ్ల వృద్ధురాలిపైనా లైంగిక దాడి జరిగింది. వారు ఎలాంటి బట్టలు వేసుకున్నారని అలా జరిగింది. 88ఏళ్ల తల్లిని 45ఏళ్ల కొడుకు రేప్ చేశాడు. ఆ వయసులో ఆ తల్లి ఎలాంటి బట్టలు వేసుకుని ఉంటుంది? వయసు మీద పడి, వాడిపోయిన ఆమె శరీరం కనిపిస్తే వేరే ఆలోచనలు వస్తాయా? చూసే కళ్లల్లో తేడా ఉంటే ఎదుటి వ్యక్తి నిండుగా కప్పుకున్నా చెడ్డ ఆలోచనలే వస్తాయి. పైన చెప్పిన ఉదాహరణలన్నీ మనుషులు చేయదగ్గవేనా? మనిషి రూపంలో ఉన్న మృగాలు వాళ్లు. అయినా మన దగ్గరే బట్టల గురించి మాట్లాడుతున్నాం. విదేశాల్లో మొత్తం కురచ దుస్తులే వేసుకుంటారు. రోడ్డు మీద వాళ్లు వెళుతుంటే ఎవరూ పట్టించుకోరు. మనకు మాత్రం చాలా వింతగా ఉంటుంది. చూసే దృష్టి మారాలి. బుద్ధి మారాలి.

● ఆ మధ్య వైజాగ్‌లో ఓ అమ్మాయిని రోడ్డు మీద రేప్ చేస్తుంటే జనాలు చూస్తూ ఉండిపోయారు. ఈ సంఘటన వినే ఉంటారు. కామన్ పీపుల్‌కి మీరిచ్చే సందేశం ఏంటి?

చూస్తూ నిలబడ్డానికి అక్కడేమైనా వినోదం జరిగిందా? అరాచకం జరిగినప్పుడు ఆపాల్సిన బాధ్యత లేదా? ఇవాళ అక్కడ ఉన్నది మన ఇంటికి సంబంధించిన అమ్మాయి కాకపోవచ్చు.. రేపు మన అమ్మాయి అవ్వొచ్చు. 'ప్రతి స్త్రీ మన ఇంటి సభ్యురాలే' అనుకుంటే చాలు. ఆ స్త్రీకి అన్యాయం చేయాలనుకునేవాళ్లు చేయలేరు. ఒకవేళ ఎవరైనా చేసినా మిగతావాళ్లు చూస్తూ ఉండలేరు. ఇంటి నుంచి రోడ్డు మీదకు వచ్చాక మన కళ్లెదుటే జరగరానిది జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలబడాలి. లేకపోతే 'మేం ఈ దేశ పౌరులం' అని చెప్పుకునే అర్హత మనకు లేదు. ఒకవేళ పట్టించుకుంటే మనకేదైనా జరుగుతుందేమోనని భయం.

● ఇంతకుముందు స్కూల్ గురించి మాట్లాడుకున్నాం. స్కూల్‌లాంటి పవిత్రమైన మరో ప్లేస్ 'హాస్పిటల్'. అక్కడ పేషెంట్స్‌ని కూడా కొందరు డాక్టర్స్ వదలని సంఘటనలు బయటికొచ్చాయి. అంత చదివినవాళ్లు కూడా అలా అంటే కారణం ఏమంటారు?

పెరిగిన వాతావరణం ముఖ్య కారణం. ప్రాణం పోయాల్సిన డాక్టర్ దయనీయ స్థితిలో ఉన్న పేషెంట్‌పై లైంగిక దాడికి పాల్పడుతున్నాడంటే అతను డాక్టర్ ఎలా అయ్యాడు? అనిపిస్తుంది. చదువు.. సంస్కారం నేర్పిస్తుందంటారు. మరి.. ఆ చదువు ఎక్కడికి పోయినట్లు? ఇంటి వాతావరణం సరిగ్గా లేకపోయి ఉండొచ్చు. ఇంట్లో ఆడవాళ్లను మగవాళ్లు ఎలా ట్రీట్ చేస్తారన్నది చాలా ముఖ్యం. వాళ్లు చులకనగా చూస్తే.. ఆడవాళ్లను అవమానించడం, వాళ్ల పట్ల అమానుషంగా ప్రవర్తించడం తమ 'బర్త్ రైట్' అని అబ్బాయిలు అనుకుంటారు. పరాయి స్త్రీపై దాడి చేయాలనుకోవడానికి ఇదో కారణం అయ్యుండొచ్చు. అందుకే ఆడపిల్లల పెంపకం విషయంలో జాగ్రత్త తీసుకున్నట్లే మగపిల్లలను కూడా కేర్‌ఫుల్‌గా పెంచాలి. ఆడవాళ్ల విలువ చెప్పాలి.

● దాడులు జరగడం సరే.. కొందరు ఆడవాళ్లు తమంతట తాము మాయలో పడిపోతున్నారు. ఫర్ ఎగ్జాంపుల్ భక్తి పేరుతో ఏ స్వామీజీని పడితే ఆ స్వామీజీని నమ్మడంలాంటివి..

ఇదైతే చర్చించాల్సిన విషయం. దేవుడు ఉన్నాడని నమ్ముతాం. దేవుడి సహాయం కోరతాం. దేవుడి మీద నమ్మకం పోతే అది మూఢ నమ్మకం అవుతుందని నా ఒపీనియన్. ఆ మూఢ నమ్మకమే వాళ్లను నమ్మకూడని వాళ్లను నమ్మేలా చేస్తుంది. పిల్లలు పుట్టాలంటే స్వామీజీ ఎలా చెబితే అలా చేయాలట? అవన్నీ కూడా చేయదగ్గ పనులు కాదు. అప్పుడైనా అతనెలాంటివాడో గ్రహించాలి కదా. గుర్మీత్ రామ్ రహీమ్ చేసిన అకృత్యాలు గురించి కొత్తగా చెప్పక్కర్లేదు. అందుకే ఎవర్ని నమ్ముతున్నామన్నది ఒకటికి పది సార్లు ఆలోచించుకోవాలి.

సమాజంలో జరిగేవే సినిమాల్లో కనిపిస్తున్నాయా? సినిమాలు చూసి చేస్తున్నారా? కొన్ని సినిమాలు చెడు దారి పట్టిస్తున్నాయనే విమర్శకు మీ సమాధానం?

సమాజంలో జరిగేవే సినిమాల్లో చూపిస్తున్నాం. మీరు ఏ సినిమా తీసుకున్నా.. లవ్, ఫ్యామిలీ, యాక్షన్.. ఇలా ఏ జానర్ తీసుకున్నా.. ఫైనల్‌గా 'చెడుని మంచి గెలవడం' అనే పాయింట్‌తోనే సినిమా ఎండ్ అవుతుంది కదా. అన్ని సినిమాల్లో చెప్పే ఇంత

ఆడవాళ్లకు మీరిచ్చే సందేశం?

- డి.జి. భవాని

అప్పగింతలు



మా ఇంటి రాకుమారి మీ ఇంట మారాణి

టంటే ఇంత మంచి వాళ్ళు కాబట్టి మీకు ఆమె దగ్గరవుతోంది.

ఒక రకంగా నా మొత్తం ప్రపంచాన్నే నేను మీకు ఇచ్చేస్తున్నాను. మా అమ్మాయి వెళ్ళిపోయిన తరువాత మాకు మిగిలేది శూన్యమే. అయినా సరే, ఆమె మీ దగ్గర సంతోషంగా ఉంటోంది అన్న భావనే ఇక మమ్మల్ని బతికిస్తుంది.

''ఇంతకాలం మేము ఆమెని ఒక రాకుమారి మాదిరిగా పెంచాము. మీరు రాణి మోస్తరుగా చూస్తారని నమ్మకం. ఒక మాట చెబుతున్నాను నన్ను నమ్మండి. ఒక చక్కని వ్యక్తిత్వంతో కూడిన మనిషిగా తీర్చి దిద్దడానికి నేను అహరహం కష్టపడ్డాను. మా నమ్మకాన్ని ఆమె ఎన్నడూ వమ్ము చేయలేదు. ఆమె ఇప్పుడు ఒక సంపూర్ణ మహిళ. అత్తమామల్ని గౌరవంగా చూసుకుంటుంది. మరదుల్ని, ఆడపడుచుల్నీ ప్రేమగా లాలిస్తుంది. తన భర్తను మీ బిడ్డగా మీకు మరింత దగ్గర చేస్తుంది. ఇవన్నీ నేర్చుకునే మీ ఇంట కుడికాలు మోపబోతోంది. ఏదో ఆశించి ఇవన్నీ చేయబోవడం లేదు, తన కర్తవ్యం అనుకుని చేస్తుంది. బదులుగా ఆమెకు నగలూ, నాణ్యాలు అక్కరలేదు, చీరెలూ సారెలూ అవసరం లేదు, మీ కుటుంబంలో అందరితో పాటుగా ఇంత ప్రేమను పంచండి చాలు.

పొరబాట్లు చేయని మనుషులు వుండరు. ఒకవేళ మా అమ్మాయి ఏదైనా పొరబాటు చేసి మీమనస్సును నొప్పిస్తే దాన్ని తప్పుగా ఎంచకుండా పెద్ద మనసుతో మన్నించండి. మళ్ళీ మళ్ళీ ఆ పొరబాటు చేయకుండా మీ మన్నింపే ఆమెకు అక్కరకు వస్తుంది. ఎప్పుడయినా నలత అనిపిస్తే ఒక్క మంచి మాట చెప్పండి చాలు... ఏ మందులూ మీ అనురాగ పూరిత పలుకులకు సాటికావు. సాటిరావు.

నెలలు తరబడి మేము తనను చూడకపోయినా బాధపడను. రోజూ మాట్లాడాలని ఆరాటపడను. ఆమె మీ దగ్గర హాయిగా ఉంటోంది అన్న ఒక్క కబురు తెలిస్తే చాలు! అంతేకాదు, ఆమె మమ్మల్ని మరచిపోయేంతగా మీతో కలిసిపోతే అదే పదివేలు.

అల్లుడు గారూ... ఒక్కమాట...


ఇప్పుడు ఈ మాటలన్నీ మీకు కాస్త చాదస్తంగా తోచవచ్చు. అయితే రేపు దేవుడి దయవల్ల ఒక బంగారు తల్లికి తండ్రి అయిన నాడు నా ఈ మాటల్లోని సత్యం మీకు బోధపడుతుంది. మీ గుండెలోని అణువణువూ, మా అమ్మాయి ఎక్కడున్నా చల్లగా వుండాలి, ఆనందంగా ఉండాలనే ఘోష పెడతాయి. అది అనుభవం మీద కానీ అర్థం కాదు. అందుకే మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. మళ్ళీ మళ్ళీ అర్థిస్తున్నాను. నా బంగారు తల్లిని మీ ఇంట హాయిగా వుంచండి.''

గృహస్థాశ్రమంలో భర్త పాత్ర


భార్య తన తల్లిదండ్రులను, తన వాళ్ళను, తన ఇంటి పేరును, గోత్రాన్ని వదులుకుని భర్తనే తన సర్వస్వమని భావిస్తుంది. అట్టి భార్య 'హృదయంతే దదామి' అంటుంది. అనగా నా హృదయాన్ని నీకు సమర్పిస్తున్నానని అర్థం. భర్త 'తవచిత్త మనుచిత్తం భవతు' అంటాడు. నీ హృదయం నన్ను అనుసరించుగాక అని అర్థం. భౌతికమైన ఆకర్షణలకే పరిమితం కాకుండా ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. ఇచ్చిపుచ్చుకునే గుణాన్ని అలవరచుకోవాలి. ఇబ్బందులు ఎదురైతే సర్దుకుపోయే స్వభావాన్ని కలిగి ఉండాలి. భార్యను అర్ధాంగిగా గుర్తించి అహంకారాలకు, అనుమానాలకు తావివ్వక అభిమానాన్ని, ఆనందాన్ని పంచుతూ భర్త తన పాత్రను గుర్తెరిగి గృహానికి యజమానిగా తనవంతు బాధ్యతను సదవగాహనతో పోషించాలి.

అతిథి దేవోభవ

అన్నం కాదు... ఆదరణ ముఖ్యం



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



ఈ జన్మలో ఒకరికి పెట్టనిది మరో జన్మలో నీకు ఎక్కడినుంచి వస్తుంది? ఈ జన్మలో నీకున్నది పెట్టాలి. డబ్బే పెట్టాలని లేదు. ఇంటికి అతిథిగా వచ్చిన వాడిని ఎంతగా ఆదరించావన్నది ప్రధానం. ఏదో దిక్కుమాలినవాడు వచ్చాడు, తప్పదు.. అని తంగున ఓ కంచం ముందు పారేసి, ఓ గ్లాసు పడేసి, ఓ గరిటెడు పెట్టి 'చాలా.. ఇంకా కావాలంటే పిలవండి..లోపల ఉంటా...' అని వెళ్ళిపోయారనుకోండి. వాడు బిక్కుబిక్కుమంటూ తిని.. నా ప్రారబ్ధం కొద్దీ వచ్చాననుకొని వెళ్ళిపోతాడు. అదా భోజనం పెట్టడం అంటే...!!!

అతిథికి పెట్టడం అంటే కేవలం అన్నం పెట్టడం కాదు. ఆదరణ... పరమ ఆదరణతో సేవించడం. లోపల అది లేకుండా యాంత్రికంగా చూసారనుకోండి. అది పూజ ఎలా అవుతుంది? పూజ అంటే పరమ ప్రీతితో సేవించుట. దీపం పెట్టండి.. అని పెద్దలు చెప్పారనుకోండి. జన్మజన్మాంతరం అవే అనుమానాలు... నువ్వుల నూనెనా, కొబ్బరినూనెనా....ఆవునెయ్యా... వత్తులు రెండా, మూడా, అయిదా.....!! అక్కడే ఆగిపోతే... ఇంకేం పూజ. ఈశ్వరుడు నీకు కన్ను ఇచ్చాడు, దానికి వెలుగిచ్చాడు, దానితో ఇన్ని సుఖాలనుభవిస్తున్నావు. దానికి నీవు కృతజ్ఞతాపూర్వకంగా ఈశ్వరుడి దగ్గర దీపం పెడుతున్నావు. ఆ కృతజ్ఞతతో నీవు వెలిగించే దీపం పూజ. అంతేకానీ అసలు ఆ భావనే లేకుండా ఎన్ని వత్తులు వేస్తే ఆయనకెందుకు? సూర్యచంద్రులు వెలగని చోట ఆయన వెలుగుతుంటాడు.'లోకంబులు లోకేశులు లోకస్థులు దెగిన తుదిన లోకంబగు పెంజీకటి కవ్వల నెవ్వడు వెలిగెడు ఏకాకృతితో డ ... అంటాడు పోతన గజేంద్రమోక్ష ఘట్టంలో. అందరూ, అన్నీ నశించిపోయిన తరువాత ఆ కటిక చీకటిలో ప్రకాశించే వాడు ఆ పరమాత్మ ఒకడే.అటువంటి వాడికి నీవు దీపం పెట్టకపోతే ఆయనకు కనపడదా! 'నా కంటికి చూపు ఇచ్చి, దానితో ఇన్ని చూసే ఆనందాన్నిచ్చి, బడలిపోతే నిద్రాకాలిక సుఖంలో మళ్ళీ ఆ కంటికి శక్తినిస్తున్నావు, ఈశ్వరా! నీకు దీపం పెట్టి కృతజ్ఞతను ఆవిష్కరిస్తున్నా' అనుకోవాలి. లోపల ఆ భావన ఉంటే కదూ, ఈశ్వరుడు సంతోషించి స్వీకరించేది..!

అతిథి అంటే లేక వచ్చినవాడు కాదు, నిన్ను ఉద్ధరించడానికి వచ్చినవాడు. అతనిని సేవించడం – అంటే నీ ఆదరణకు ఆయన పొంగిపోవాలి. అతిథి పూజ అంత తేలికయిన విషయమేమీ కాదు. ఎవరికి ఏం పెట్టావన్నది కాదు, ఎలా పెట్టావన్నది ముఖ్యం. ఒక్కొక్కసారి పాత్రత కలిగిన వాడు వస్తాడు. శంకరాచార్యులవారికి ఒక్క ఉసిరికాయ ఇచ్చి కొన్ని తరాలు అనుభవించగలిగిన ఐశ్వర్యాన్ని పొందింది అభాగ్య బ్రాహ్మణి. కాబట్టి అతిథి ఎవరో తెలియదు. నీకు అభ్యున్నతిని కట్టబెట్టడానికి, నిన్ను పరీక్షించడానికి పరమేశ్వరుడే నీ ఇంటి ముందుకు వచ్చి నిలబడవచ్చు.


ఇంట్లో వండినది తాను తినేసి మిగిలినది అతిథికి పెట్టడం కాదు. అతిథిని ఈశ్వరుడిగా పూజించి పెడతారు తప్ప తక్కువ చేసి పెట్టరు. అతిథిని ఆదరించి సత్కరించు. ఆదరణ బుద్ధి లేకుండా సత్కరించకు. ముందు అతిథికి పెట్టి అతిథి తినగా మిగిలింది... ఉచ్ఛిష్టం అంటారు.. భగవంతుడే స్వయంగా నీ ఇంట తినగా మిగిలిన ఉచ్ఛిష్టం నీకు దక్కిందని గుర్తు. ఈశ్వరోచ్ఛిష్టం నేను తింటున్నాను.. అన్న భావనతో ఎవడు తిన్నాడో వాడికి ఆ అభ్యున్నతి అంది తీరుతుంది. అదీ అతిథి దేవోభవ అంటే.

ఉపశమనం

చిన్నచిన్న కారణాలకే చిటపటలా?

కొందరికి పెద్దగా ఆర్థిక సమస్యలు ఉండవు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. అయితే, సంసార జీవితంలో మాత్రం మనశ్శాంతి కొరవడుతుంది. చిన్న చిన్న కారణాలకే భార్యాభర్తల మధ్య చిటపటలు మొదలవుతూ ఉంటాయి. క్షణికోద్రేకంలో తగవు పడటం, ఆ తర్వాత బాధపడటం దాదాపు దినచర్యలా మారుతుంది. ఇలాంటి పరిస్థితిని అధిగమించాలంటే...

- మనీపర్సులో లేదా హ్యాండ్‌బ్యాగులో చిన్న వెండికాసును ఎల్లవేళలా ఉండేలా చూసుకోండి. ఇంట్లో విలువైన వస్తువులు, డబ్బు దాచిపెట్టుకునే బీరువాలో మూడు గోమతి చక్రాలను భద్రపరచండి.
- గురువులను, గురు సమానులను గౌరవించండి. వారి నుంచి సలహా సహాయాలు పొందినప్పుడు వారు కోరినా, కోరకపోయినా వారికి తగిన ప్రతిఫలాన్ని ఏదో ఒక రూపంలో చెల్లించండి.
- శుక్రవారం రోజున పాలతో ఏదైనా తీపి వంటకాన్ని తయారు చేసి, చిన్నారులకు పంచి పెట్టండి.
- ఆదివారం రోజున పురోహితులకు ఎర్రని వస్త్రాలు, గోధుమలు, బెల్లం దానంగా ఇవ్వండి. అదే రోజు బెల్లం కలిపి తయారు చేసిన గోధుమ రొట్టెలను ఆవులకు తినిపించండి.
- మంగళవారం రోజుల్లో మద్య మాంసాలను పూర్తిగా మానేయండి. ఆ రోజున ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుని, ఆలయ అర్చకులకు కొబ్బరికాయ, అరటిపండ్లు, నూతన వస్త్రాలను తగిన దక్షిణతో దానంగా ఇవ్వండి.



- పన్యాల జగన్నాథదాసు

సువార్త

ఒక అబల ప్రార్థనతో ఘనవిజయం



దేవుని ఔన్నత్యమేమిటంటే, పరివర్తన చెందిన ఒక పాపికి పరలోకాన్ని మరింత ఆనంద భరితం చేసే శక్తినిచ్చాడు (లూకా 15 :7,10). పరలోకంలో దేవుణ్ణి కదిలించి జవాబును పొందగలిగిన శక్తిని అబలయైన ఒక స్త్రీకిచ్చాడు. హన్నా అనే స్త్రీ ఎల్కానా అనే ఒక యూదునికి రెండవ భార్య, పైగా గొడ్రాలు. అసలే స్త్రీని చిన్న చూపు చూసే నాటి సమాజంలో ఆమె గొడ్రాలైనా, వితంతువైనా ఆమె అవమానాలకు అంతేలేదు. అందువల్ల తన భర్తతో షిలోహులోని దేవుని మందిరానికొచ్చిన ప్రతిసారీ ఆమె తన సమస్య కోసం ప్రార్థించేది. అయినా ఆమె సమస్య తీరలేదు. కానీ ఆమె అవమానాలు అధికమైన పరిస్థితుల్లో ఒకసారి ఆమె తన 'ఆత్మనంతా దేవుని సన్నిధిలో కుమ్మరిస్తూ' ప్రార్థించింది (1సమూ 1:15). అవసరాల కోసం ప్రార్థించడం విశ్వాస జీవితంలో ప్రాథమిక స్థాయి. కాని దేవుని సంకల్పాలతో మన సంకల్పాలు కలిసిపోయేలా 'ఆత్మను కుమ్మరిస్తూ' ప్రార్థించడం అత్యున్నత స్థాయి. విశ్వాసుల ప్రార్థన ఆ స్థాయిలోనే అంటే ఆత్మతో, సత్యంతో చేసేదిగానే ఉండాలని యేసుప్రభువు బోధించాడు (యోహాను 4:24).

ఆనాడు షిలోహులో యాజకులు, విశ్వాసులున్నారు. బలులు, అర్పణలు, ఆరాధనలు జరుగుతున్నాయి. కానీ అక్కడ దేవుని ప్రత్యక్షత లేదు. అదీ ఆనాటి 'ఆత్మీయ సంక్షోభం'! వాళ్ళ జీవితాలు ఆలయానికి దగ్గరగా ఉన్నాయి, దేవునికి చాలా దూరంగా ఉన్నాయి. ఎంత ఘోరంగా జీవించినా, ఆలయానికొచ్చి తృణమో, ఫలమో చెల్లిస్తే చాలు దేవుడు ప్రసన్నమైపోతాడన్నది వాళ్ళ ధీమా. ఈ 'చీకటి'తో పోరాడి ప్రజల్ని తిరిగి దేవుని వైపునకు మళ్లించే ఒక ప్రవక్త కోసం అపుడు దేవుడు ఎదురుచూస్తున్నాడు. హన్నా సరిగ్గా అదే సమయంలో దేవా నాకొక కుమారుణ్నిస్తే నీకే ప్రతిష్ఠిస్తానంటూ ప్రార్థించింది. మన ఆత్మను దేవుని సన్నిధిలో కుమ్మరించే స్థాయిలో ప్రార్థించడమంటే, ప్రజలకోసమైన దేవుని సంకల్పాలతో విశ్వాసి ప్రార్థనలు ఏకీభవించడమన్న మాట. హన్నా అదే చేసింది. నాకొక కొడుకునిస్తే నీవు ఎదురుచూస్తున్న యాజకుడిగా అతన్ని తీర్చిదిద్దుతానని తనకు తెలియకుండానే ఆమె దేవునితో ఒప్పందపడింది. మనమంతా కూడా అదే చేయాలి. వెంటనే దేవుడు ఆమె గర్భాన్ని తెరిచి ఇచ్చిన బాలుడే సమూయేలనే ఒక గొప్ప ప్రవక్త అయ్యాడు. ఆయన ఇశ్రాయేలీయులకు అద్భుతమైన నాయకుడయ్యాడు. సౌలు రాజును, దావీదు చక్రవర్తిని ఆయనే అభిషేకించాడు. ఆ దావీదు ద్వారా ఇశ్రాయేలీయులలో గొప్ప విప్లవమే వచ్చింది. ఇదంతా హన్నా అనే ఒక అబల సాధించిన ప్రార్థనా విజయమే, ఆమె సంకల్పబలమే!!!

- రెవ.డా. టి.ఎ.ప్రభుకిరణ్

ఉపవాస ప్రార్థనాదీక్ష 'లెంట్' సందర్భంగా నాలుగు వారాలపాటు బైబిల్‌లో కొందరు చేసిన నాలుగు శక్తివంతమైన ప్రార్థనల గురించిన వ్యాసాలు

ఇస్లాం వెలుగు

ఏమిటి నా తప్పు..??



సుమారు వేయిన్నర సంవత్సరాల క్రితం.. ముహమ్మద్ ప్రవక్త (స)ప్రభవనకు పూర్వం.. ఆనాటి సమాజం ఎంతో ఆటవికంగా ఉండేది. అనేక మూఢనమ్మకాలు, అమానుషాలు రాజ్యమేలుతుండేవి. ఆ ఆటవిక దురాచారాల్లో ఆడపిల్లల్ని నిర్దాక్షిణ్యంగా చంపివేయడం లేదా ముక్కుపచ్చలారని ఆడశిశువును సజీవంగా సమాధి చేయడం వంటివి కూడా ఉండేవి. ఆడపిల్లల పట్ల నాటి ప్రజలు దుర్మార్గమైన, క్రూరమైన, పాశవికమైన, ఆటవికమైన, అమానవీయమైన దుస్సంప్రదాయాన్ని అవలంబించేవారు.

ముహమ్మద్ ప్రవక్త(స)ఈ అమానవీయ, అమానుష దుర్మార్గాన్ని శాశ్వతంగా నిర్మూలించారు. స్త్రీ జాతికి జరుగుతున్న అన్యాయాన్ని సమూలంగా తుడిచిపెట్టారు. స్త్రీకూడా పురుషుని లాగానే దేవుని సృష్టి అని, తనకూ సమస్త హక్కులున్నాయని ఎలుగెత్తి చాటారు. స్త్రీజాతిని గౌరవించని సమాజం అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. తల్లి పాదాల చెంత స్వర్గముందన్నారు. చెల్లెళ్ళను సాకిన అన్నదమ్ములకు స్వర్గ శుభవార్త వినిపించారు. ఆడపిల్లలను పోషించి పెద్దచేసిన తండ్రికి నరక జ్వాలలనుండి విముక్తి అని చాటారు. ఒక వ్యక్తికి ఒక కుమార్తె ఉండి, అతనామెకు ఎలాంటి లోటు రానివ్వకుండా, చూస్తే, అలాంటి వారు స్వర్గంలో తనతో కలిసి ఉంటారని చెప్పారు.

ఎంతో అభివృద్ధిని సాధించామని, శాస్త్రసాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న నేటి సమాజంలో మహిళల విషయంలో ప్రవక్త ప్రభవనకు ముందున్నపరిస్థితులే నేటికీ రాజ్యమేలుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఆనాడు మాతృగర్భంలో ఉన్నది ఆడ, మగ అని తెలుసుకునే తెలివితేటలు, విజ్ఞానం లేక ప్రసవం తరువాత చంపేసేవారు. ఈనాడు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలగానే మాతృగర్భంలోనే చిదిమేస్తు న్నారంటే మన పయనం పురోగమనం వైపా.. తిరోగమనంవైపా..!

ఈనాటికీ ఆడవాళ్ళంటే చులకనభావం ఉంది. ఆడ– మగ అసమానతలున్నాయి. మహిళను మనిషిగా కూడా చూడని కుసంస్కారం ఉంది. వారి హక్కుల నిరాకరణ ఉంది. లైంగిక వేధింపులున్నాయి. గృహ హింస ఉంది. అత్తింటి వేధింపులున్నాయి, వరకట్న హత్యలున్నాయి. అదీ ఇదీ అని లేకుండా అన్ని రంగాల్లో మహిళలకు రక్షణ లేని పరిస్థితి సర్వత్రా నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో, మహిళా సాధికారత అని గొంతుచించుకుంటున్న మనం, వేయిన్నర సంవత్సరాల క్రితమే మహిళలకు అన్నిరకాల హక్కులు ప్రసాదించిన ముహమ్మద్ ప్రవక్త బోధనల పట్ల దృష్టి సారించాల్సిన అవసరం లేదంటారా..?

- ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

మళ్లీ చెప్పకుందాం! రీటోల్డ్ కథలు - 15

ఎర్ర కుందేలు



● గోగు శ్యామల

పచ్చజొన్న చేనులో ఏదో కదిలి నట్టనిపించింది.

ఏంటది? పులా? దాని ముఖం. ఈ ఇలాకాలో ఒకటే పులి ఉంది. అది తను.

ఒక్క క్షణం కూసుగా చూపు సారించి, కదలిక లేకపోవడంతో చెల్కపార భుజాన పెట్టుకొని చేను గట్టు మీద తల ఎగరేస్తూ నిలబడింది.

ఆకాశం ఇంకా చీకటిని విడిచి పెట్టలేదు. చీకటి విడిచిపెట్టే లోపే– చలి అంటున్నా వినకుండా– ఒక్క దానివే అన్నా వినకుండా– చిన్న పిల్లవు అంటున్నా వినకుండా వచ్చేస్తుంది.

వేరుశనగపంట ఎదుగుదలలో ఉంది. చేను నీళ్లు తాగాల్సిన అదను. నీళ్లు తాగకపోతే చచ్చిపోదూ?

ఇరుగుపొలం వాళ్లు పొరుగు పొలంవాళ్లు వచ్చేలోపే పాచిపళ్లతో వచ్చి నీళ్లు పారించుకుంటుందని అందరికీ కోపం. 'ఒసేవ్ దెయ్యం' అని ఒక జీతగాడంటాడు. 'ఏమే తాటకి' అని ఇంకో జీతగాడంటాడు. వాళ్ల ఆలస్యం అయ్యేలోపు నీళ్ల మలుపుకుని చేను తడుపుకుంటుంది. చెరువు కాలువకు అందరూ మొగుళ్లే. అందరూ నీళ్ల మలుపుకుంటే కాలువ పలుచబడి చేను తడవాల్సినంత తడవదు. తడవకపోతే తండ్రి కష్టం చేతికి అందదు.

తండ్రంటే చాలా ఇష్టం తనకు. తండ్రికి తనంటే కూడా.

'నన్ను కని మాయప్ప నాకు చాకిరీ చేసేవాడు. నాకు కూతురులా పుట్టి మళ్లీ చాకిరీ చేస్తున్నాడు' అని పొంగిపోతుంటాడు. మొన్నటి మొల్కల పున్నమికి పన్నెండు వచ్చాయనీ అప్పుడే అన్ని పనులు చేతనవుతున్నాయని తల్లి దిష్టి తీసి బొగ్గునీ తమలపాకునీ దారిలో పారేసి వచ్చింది. చూసి నవ్వుకుంది. తనకెవరు దిష్టి పెడతారు? దొరికితే ఆ దిష్టిదాని ఊపిరి తీయదూ?

పచ్చజొన్న చేనులో మళ్లీ ఏదో కదలిక అయ్యింది.

ఉలిక్కిపడి చూసింది. ఏమీ కనిపించలేదు.

చీకటి వదలడానికి ఇంకా టైముంది. చలి ఎక్కువగా ఉంది. పక్కనే ఉన్న పచ్చజొన్న చేను జీతగాడు ఈసరికి రావాలి. రాలేదు. చలికి ముడుక్కుని నీళ్ల మలుపుకునే పని మరిచాడా? నిజానికి తను కూడా ఆలస్యం అయినట్టే లెక్క.

దానికి కారణం కుందేలు.

నిన్న సాయంత్రం చెరువు దగ్గర సోబతు పిల్లలతో గిల్లిదండా ఆడుతూ గిల్లిని లగాయించి కొట్టింది. అది గాలిలో తేలుతూ వంకరలు తిరుగుతూ వెళ్లి తునికి పొదల దగ్గర పడింది. లోపల నక్కి ఉన్న కుందేలు ఒకటే పరుగు.

'కుందేలు.. కుందేలు' అన్నారు సోబతులు.

అడవి కుందేలు కూరను తండ్రి జన్మకో శివరాత్రి అన్నట్టు కళ్లకద్దుకుని తిని తృప్తి పడటం గుర్తొచ్చింది.

'దారి మళ్లించండి... దారి మళ్లించండి' అరిచింది.

సోబతులు రెండుగా చీలి 'ఓ...ఓ...ఓ...ఊ....హా' అని మొత్తుకుంటుంటే కుందేలు కంగారు పడి చేన్ల వైపు మళ్లడానికి భయపడి చెరువు వైపు మళ్లీ నీళ్లలో దూకింది.

'ఇంకేంది... చెరువు దాటి అవతలి గట్టుకు వెళ్లిపోతుంది' అన్నాడు సోబతు.

'మధ్యలోనే చస్తుంది' అన్నాడింకొకడు.

ఇద్దరూ చెరువులోకెళ్లడానికి భయపడుతున్నారు లోతుకి. కుందేలు వేగంగా ఈదుతోంది. ఏం చేయాలి? లంగాను గోచి పోసి ఒక్క దూకు దూకింది. చేప చాలదు ఈతలో. కుందేలు ఎంత. వెళ్లి వెళ్లి మెడ మీదున్న ఒదులు చర్మాన్ని కతుక్కున పట్టుకుంది.

తండ్రి కల్లు సీసాతో ప్రత్యక్షమయ్యాడు ఇది తెలిసి. ఇప్పుడిక చాలా సంతోషంగా ఉంటాడు. రెండు ముద్దలు ఎక్కువ తింటాడు.

తండ్రి ఎప్పుడూ పరేషానుగా ఉంటాడని తనకు బెంగ.

'ఎందుకు పరేషానీ' అడిగింది ఒకసారి.

'చేను గురించమ్మా. ఈ చేను మన్ది కాదని దొర అంటాడు. మూడు తరాలకు ముందు బూదానోద్యమం జరిగి వాళ్ల తాత మన తాతకు రాసిచ్చాడట. తిరిగి తీసుకోవచ్చులే అనుకున్నారు. సీలింగు చట్టం వచ్చి ఆ భూమి మనకు మిగిలింది. అప్పటి నుంచి తకరారే. ఇప్పుడున్న దొర కిరికిరీ చేస్తూనే ఉంటాడు దాని కోసం. కొట్టాడు కూడా'...

ఆ బాధంతా మరిచి ఇవాళ కూర తింటాడని సంతోషం.

తను కూడా పీకల్దాకా తిని పడుకుంది. లేచే సరికి ఆలస్యం.

దూరంగా ఏదో పిట్ట నిద్ర లేచి కూత పెడుతూ ఎగిరెళ్లిపోయింది. చేను తృప్తిగా నీరు తాగుతూ ఉంది. దొర చేను కంటే ముందు తన చేను తడుపుకుంటుంది. జీతగాడు బెదిరిస్తుంటాడు దొరకు చెప్తానని... చెప్పుకోపో అని తల ఎగరేస్తుంది. ఏం.. దొరంటే భయమా?

పచ్చజొన్న చేను ఈసారి నిజంగానే కదిలింది.

చెయ్యెత్తు జొన్నమొక్కలను చీల్చుకుంటూ ఎలుగ్గొడ్డులా దొర ప్రత్యక్షమయ్యాడు.

పై ప్రాణాలు పైనే పోయాయి. వచ్చి రెక్క పట్టుకున్నాడు.

'ఏమే లంజ... మొగోని లెక్క చేనుకు నీళ్లు పారబెడుతున్నావే. మా ఇళ్లలో నీఅంత ఆడపిల్లలు చేను వైపే రారు. ఆడపిల్లలను ఎలా ఉంచాలో మీ మాల మాదిగోల్లకు తెలియదానే. చెప్తా ఉండు' అని రెండు చేతులు పైన వేసి వెతుకుతున్నాడు. దొర గురించి విన్నదంతా గుర్తుకొస్తోంది. గుండె గుబగుబలాడి పోతోంది.

'దొర.. ఇడిచిపెట్టు.. ఇడిచిపెట్టు' గింజుకుంటోంది.

దొర రెక్క పట్టి జొన్నచేనులోకి లాక్కు వెళుతున్నాడు.

'నీ బాబు చేనియ్యమంటే నకరాలు చేస్తున్నాడు. వాణ్ణి చంపితే కేసయ్యి నేను ఊరిడచాల. నిన్ను చెరిచితే సిగ్గతో మీ అయ్య ఊరిడుస్తాడు. నిన్నూ'... లాక్కు వెళుతున్నాడు.

పన్నెండేళ్ల పిల్ల. పులికి చిక్కిన కుందేలులా ఉన్న పిల్ల. కాని కుందేలు పిల్లా తను? చేయి గట్టిగా కొరికింది. 'స్స్'.. నేలకు విసిరి కొట్టాడు. కింద పడింది.

'బాడ్కవ్'.... మళ్లీ పట్టుకోవడానికి రాబోయాడు.

పాదాలున్నాయి తనకు. రెండు పాదాలు. మట్టి తొక్కిన పాదాలు. చెట్లెక్కిన పాదాలు. చెరువు గెలిచిన పాదాలు. తేళ్లు, జెర్రెలు కనబడితే నిమిషంలో నలిపిన పాదాలు. దగ్గరకు చేర్చింది.

ఒక్క తాపు...

'చచ్చాన్రో' దొర విరుచుకుపడ్డాడు.

'పట్టుకోండి... పట్టుకోండి' అరుస్తున్నాడు.

దొరుకుతుందా తను.


ఆ మరుసటి రోజంతా ఊళ్లో ఒకటే గోల. 'మనూరు తాటకి దొర పిచ్చలు పగలగొట్టింది' అని వాడ ఆడవాళ్లంతా మూతికి కొంగడ్డం పెట్టుకొని ఒకటే నవ్వడం.

కథ ముగిసింది.

గోగు శ్యామల రాసిన 'తాటకి' కథ ఇది.

సామాజిక ఆధిపత్యం, ఆర్థిక ఆధిపత్యం కోసం కూడా మొదటి ప్రతీకారం స్త్రీల మీదే తీర్చుకోవాలని చూస్తుంది మగ వ్యవస్థ. యుద్ధాలలో, అల్లర్లలో అందుకే స్త్రీల మీద అత్యాచారాలు జరుగుతుంటాయ్. మగాణ్ణి అణచడానికి స్త్రీని భయభ్రాంతం చేయడం ఒక మార్గం. సరే.. మనింటి ఆడపిల్లలను ఎలా పెంచుతున్నాం. అమ్మో.. అయ్యో.. అక్కడకు వెళ్లకు, ఇక్కడకు వెళ్లకు అని పెంచుతున్నామా? లేదా రెండు పాదాలు ఉన్న అమ్మాయిగా ఆయువు మీద తన్నే అమ్మాయిగా పెంచుతున్నామా? శక్తి కావాలిప్పుడు.

పునః కథనం: ఖదీర్





● రామ్‌చరణ్

మార్చిలో షురూ

కొబ్బరికాయ కొట్టి ఒకే ఒక్క నెల అయింది. ఈలోపే 'ఇన్‌కమ్' స్టార్ట్ అయితే ఆనందమే ఆనందం. రామ్‌చరణ్–బోయపాటి శ్రీను–డీవీవీ దానయ్య అలాంటి ఆనందంలోనే ఉన్నారు. షూటింగ్ స్టార్ట్ అయిన కొన్ని రోజులకే 'రైట్స్' రూపంలో ఫ్యాన్సీ ఆఫర్ వస్తే అది ఆ హీరో, డైరెక్టర్ స్టామినాని తెలియజేస్తుంది. చరణ్–బోయపాటి కాంబినేషన్‌లో దానయ్య నిర్మిస్తోన్న సినిమా ఇప్పటికి దాదాపు 47 కోట్లు రాబట్టిందని విశ్వసనీయ వర్గాల సమాచారమ్. రిలీజ్‌కి ముందే ఇన్ని కోట్లంటే నిర్మాతకు పండగే. ఇంతకీ 47 కోట్లు ఎలా రాబట్టిగలిగిందంటే... హిందీ శాటిలైట్, డబ్బింగ్ రైట్స్, తెలుగు శాటిలైట్ రైట్స్ ద్వారా ఇంత మొత్తం వచ్చిందని భోగట్టా. చిత్రీకరణ ప్రారంభించిన కొన్ని రోజులకే ఇంత పెద్ద బిజినెస్ జరగటంతో చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఇక షూటింగ్ విషయానికి వస్తే.. ఇప్పటివరకు రెండు షెడ్యూల్స్ పూర్తయ్యాయి. శుక్రవారంతో రెండో షెడ్యూల్ ముగిసింది. హైదరాబాద్ పరిసరాల్లో ఈ భారీ షెడ్యూల్ జరిగింది. బాలీవుడ్ హీరో వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నారు. సినిమాలో ఎంతో కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. 'జీన్స్' ఫేమ్ ప్రశాంత్, ఆర్యన్ రాజేశ్‌లు హీరో రామ్‌చరణ్‌కు అన్నదమ్ములుగా నటిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన సన్నివేశాల్లో హీరో పాల్గొనలేదు. నెక్ట్స్ మంత్ 8న ప్రారంభమయ్యే మూడో షెడ్యూల్‌లో రామ్‌చరణ్ పాల్గొంటారని చిత్రబృందం తెలియజేసింది.



● మహతి, మణిశర్మ, అశ్వనీదత్, నాని, శ్రీరామ్ ఆదిత్య

మల్టీస్టారర్ స్టార్ట్

నాగార్జున, నాని హీరోలుగా వైజయంతి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత సి. అశ్వనీదత్ నిర్మాణంలో ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో రూపొందనున్న ఈ మల్టీస్టారర్ మూవీ శనివారం హీరో నాని పుట్టినరోజు సందర్భంగా ప్రారంభమైంది. సాంగ్స్ రికార్డింగ్‌తో స్టార్ట్ చేశారు. నాగ్‌కి ఈ బేనర్లో సినిమా చేయడం కొత్త కాదు. ఆఖరి పోరాటం, ఆజాద్, రావోయి చందమామ వంటి సినిమాలు చేశారు. నానీకి మాత్రం ఈ బేనర్లో ఫస్ట్ మూవీ. చిత్రనిర్మాత సి.అశ్వనిదత్ మాట్లాడుతూ– ''నాగార్జున, నాని కాంబినేషన్‌లో ఓ ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్‌తో ఎంటర్‌టైన్మెంట్ అంశాలు కొదవ లేకుండా నిర్మిస్తున్నాం. మా బ్యానర్‌లో ఎన్నో మ్యూజికల్ హిట్స్ ఇచ్చిన మణిశర్మ సంగీత సారథ్యంలో పాటల రికార్డింగ్ ప్రారంభించాం. మార్చిలో షూటింగ్‌ను స్టార్ట్ చేస్తాం'' అన్నారు. ''వైజయంతి మూవీస్ వంటి పెద్ద బ్యానర్‌లో నాగార్జున, నాని కాంబినేషన్‌లో మూవీని డైరెక్ట్ చేయడం ఆనందంగా ఉంది. ఇది దర్శకుడిగా నాకు ప్రెస్టీజియస్ మూవీ అవుతుంది'' అన్నారు శ్రీరామ్ ఆదిత్య. ఈ చిత్రానికి కెమెరా: శ్యామ్ దత్, ఎడిటింగ్: ప్రవీణ్‌పూడి, మాటలు: వెంకట్ డి.



● ఇలియానా

పెళ్లయిందా? లేదా?

అవును.. ఇంతకీ ఇలియానాకి పెళ్లి అయిందా? లేదా? అనేదే ప్రస్తుతం ఇలియానా ఫ్యాన్స్ మదిలో మెదులుతున్న అతి పెద్ద ప్రశ్న. క్రిస్మస్ సందర్భంగా ఇలియానా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన తన ఫొటో కింద 'ఫొటో బై హబ్బీ' అనే క్యాప్షనే ఈ ప్రశ్నలన్నింటికీ దారి తీసింది. 'ఇంతకీ మీకు పెళ్లి అయిందా? లేదా?' అని ఇలియానాను అడిగితే ''పోస్ట్‌లో మీరేం చూశారో అదే. సోషల్ మీడియాలో గ్రేట్ థింగ్ ఏంటంటే వాళ్లు ఎంత వరకు తెలుసుకోవచ్చో అంతవరకే తెలుసుకోవచ్చు. పెళ్లి నా పర్సనల్ విషయం. దాని గురించి దాయాల్సింది ఏమీ లేదు. అలాగే కొట్టిపారేయాల్సిందీ కూడా ఏం లేదు. మీరెన్ని అడిగినా నేను చెప్పాలనుకున్నదే చెబుతా'' అని క్వశ్చన్‌ను క్వశ్చన్‌మార్క్ లాగానే ఉంచేశారు ఇలియానా. బ్యూటీ విత్ బ్రెయిన్ అని ఇలాంటి అమ్మాయిలనే అంటారామో. అసలు విషయం చెప్పకుండా తికమకలో పడేయడం ఇలాంటి వాళ్లకే చెల్లుతుంది.

ఈ క్షణమే

అనురాగ్‌ని హీరోగా పరిచయం చేస్తూ సాయిదేవ రామన్ దర్శకత్వంలో 'ఈ క్షణమే' సినిమా తెరకెక్కుతోంది. శ్వేత కథానాయిక. జనని క్రియేషన్స్ పతాకంపై పోకూరి లక్ష్మణాచారీ నిర్మిస్తోన్న ఈ సినిమా హైదరాబాద్‌లో శుక్రవారం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ క్లాప్ ఇవ్వగా, జడ్జి రామారావు కెమెరా స్విచ్చాన్ చేశారు. ''మా బ్యానర్‌లో 'ఈ క్షణమే' తొలి చిత్రం. సాయిదేవ్ కథే మా సినిమాకి ప్రధాన బలం. అన్నివర్గాలను అలరించే అంశాలతో రూపొందుతోంది. అనురాగ్‌కు మంచి ఇంట్రడక్షన్ సినిమా అవుతుంది'' అని నిర్మాత పోకూరి లక్ష్మణాచారీ అన్నారు. ''సింగిల్ సిట్టింగ్‌లో ఈ కథ ఓకే అయింది. జనని బ్యానర్‌లో ఓ మంచి సినిమాగా 'ఈ క్షణమే' నిలుస్తుంది'' అన్నారు సాయిదేవ రామన్. ''కథ బాగుంది. పది రోజుల్లో షూటింగ్ మొదలుపెడతాం. నాకు అవకాశం ఇచ్చిన దర్శక–నిర్మాతలకు ధన్యవాదాలు'' అని అనురాగ్ అన్నారు. శ్వేత, నటుడు సంపూర్ణేష్ బాబు, మైత్రి హాస్పిటల్ అధినేత డా.ప్రకాష్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సతీష్, పాటలు: అనంత్ శ్రీరామ్, మాటలు: హేమంత్ కార్తీక్.



● అనురాగ్, శ్వేత



● విజయ్ దేవరకొండ
శివానీ సింగ్

లవ్ గేమ్

మాట.. పాట.. ఫైట్.. కేరింగ్.. డేరింగ్... అమ్మాయిని లవ్‌లో దించాలంటే ఏదో ఒక మంత్రం వేయాల్సిందే. అమ్మాయిలు కూడా ఒక్కోసారి మంత్రం వేస్తుంటారు. టైటిల్‌ని బట్టి ఈ సినిమాలో అమ్మాయే అబ్బాయికి మంత్రం వేసి ఉంటుందని ఊహించుకోవచ్చు. ఆ లవ్‌మంత్రం ఏంటో తెలుసుకోవాలంటే సిల్వర్ స్క్రీన్‌పై చూడాల్సిందే. విజయ్ దేవరకొండ, శివానీ సింగ్ జంటగా మర్రి శ్రీధర్ స్వీయ దర్శకత్వంలో మల్కాపురం శివకుమార్ సమర్పణలో గోలీసోడా ఫిలిమ్స్ నిర్మాణంలో రూపొందుతున్న సినిమా 'ఏ మంత్రం వేశావే'. మార్చి 9న సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు. ''గేమ్ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది. విజయ్ దేవరకొండ పాత్ర డిఫరెంట్‌గా ఉంటుంది. 'పెళ్లిచూపులు, అర్జున్‌రెడ్డి' చిత్రాల తరహాలోనే ఈ సినిమా కూడా విజయ్ కెరీర్‌లో మరపురాని చిత్రంగా ఉంటుంది. విదేశాల్లో చిత్రీకరించిన సన్నివేశాలు హైలైట్‌గా ఉంటాయి'' అన్నారు మల్కాపురం శివకుమార్. శివన్నారాయణ, రాజబాబు, నీలాక్షి సింగ్, ఆశిష్ రాజ్ తదితరలు నటించిన ఈ సినిమాకు సంగీతం: అబ్బత్ సమత్.

థియేటర్స్ బంద్‌కు అందరూ సహకరించాలి

- ప్రతాని రామకృష్ణ గౌడ్



● ప్రతాని,రామకృష్ణ, సాయి వెంకట్

డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లకు, సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ జాయింట్ యాక్షన్ కమిటీకి ధరల విషయంలో జరిగిన చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మార్చి 2 నుంచి థియేటర్స్‌ను మూసివేయాలన్న నిర్మాతల నిర్ణయానికి తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా శనివారం పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ– ''సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా కలిసి డిజిటల్ వ్యవస్థపై పోరాటం చేయడం శుభపరిణామం. శుక్రవారం బెంగళూరులో జరిగిన చర్చల్లో డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థల వారు 9 శాతానికి మించి ధరలు తగ్గించేది లేదని తేల్చి చెప్పారు. అసలు డిజిటల్ చార్జీలు 5 ఏళ్లకు మించి ఉండకూడదు. 13 ఏళ్లైనా అవే రేట్లు తీసుకుంటూ నిర్మాతలను ఇబ్బందిపెడుతున్నారు. హాలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ విధంగా లేదు. క్యూబ్, యుఎఫ్‌ఓ, పిఎక్స్‌డి సంస్థలతో అగ్రిమెంట్స్ క్యాన్సిల్ చేసుకుంటే తక్కువ రేట్లకే డిజిటల్ సర్వీస్‌లు ప్రొవైడ్ చేస్తామని అనేక సంస్థలు ముందుకొస్తున్నాయి. కాబట్టి మార్చి 2 నుంచి ఈ థియేటర్స్ బంద్‌కు అందరూ సహకరించాలని కోరుకుంటున్నాను'' అన్నారు. టీఎఫ్‌సీసీ సెక్రటరీ సాయి వెంకట్ కూడా పాల్గొన్నారు.



● జ్యోతిక

తుమ్హారీ జ్యో...

'పెళ్లయిన తర్వాత మహిళలు కేవలం గృహిణిగా ఇంటికి అంకితం అయిపోవటం కాదు, వాళ్లకూ ఉద్యోగం చేయాలనే ఆశలుంటాయి. వారి కాళ్ల మీద వారు నిలబడాలనే కోరికలుంటాయి. అవి కలలు లాగే మిగిలిపోవద్దు' అనే కథాంశంతో విద్యాబాలన్ ముఖ్య పాత్రలో వచ్చిన హిందీ చిత్రం 'తుమ్హారీ సులు'. రేడియో జాకీ కావాలనే సులోచన పాత్రలో విద్యాబాలన్ కనిపించారు. ఇప్పుడు ఇదే సినిమాను తమిళంలో రీమేక్ చేయనున్నారు దర్శకుడు రాధామోహన్. ఈ తమిళ రీమేక్‌లో సులోచన పాత్రలో జ్యోతికను హీరోయిన్‌గా తీసుకునే ఆలోచనలో ఉన్నారట. సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసినప్పటి నుంచి క్యారెక్టర్స్‌ను చాలా జాగ్రత్తగా ఎంచుకుంటున్నారు జ్యోతిక. సెకెండ్ ఇన్నింగ్స్‌ను కూడా రీమేక్ (మలయాళ మూవీ 'హౌ ఓల్డ్ ఆర్ యు' రీమేక్ '36 వయదినిలే') తో స్టార్ట్ చేసిన జ్యోతిక ఈ రీమేక్‌లోనూ కూడా నటించనున్నారని సమాచారం. 2007లో రాధామోహన్ దర్శకత్వం వహించిన 'మొళి'లో జ్యోతిక నటించారు. ఆ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా రాలేదు. ఇప్పుడు 'తుమ్హారీ సులు' కుదిరే అవకాశం ఉంది. ఆల్మోస్ట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. ఇదిలా ఉంటే.. లకలక అంటూ 'చంద్రముఖి' సినిమాలో భయపెట్టిన జ్యోతిక పాత్రను హిందీ రీమేక్ 'భూల్ భులేయా'లో విద్యాబాలన్ పోషించారు. ఇప్పుడు విద్యాబాలన్ సూపర్ హిట్ 'తుమ్హారీ సులు' సినిమాను తమిళంలో జ్యోతిక పోషిస్తుండటం విశేషం.



● మోహన్‌లాల్



● జాకీ చాన్

భీమ్ కీ గురు?

మోహన్‌లాల్ భీముడిగా 'మహాభారతం' ఆధారంగా వెయ్యి కోట్లతో భారీ బడ్జెట్ మూవీ తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో విశేషాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. అన్ని భారతీయ భాషలకు చెందిన టాప్ హీరోలు ఈ సినిమాలో ఏదో ఓ పాత్రలో తళుక్కున మెరుస్తారని చిత్రబృందం ఇదివరకే ప్రకటించింది. ఇప్పుడీ సినిమా తారగణంలోకి చైనీస్ మార్షల్ ఆర్ట్స్ యాక్షన్ హీరో జాకీచాన్ కూడా యాడ్ అయ్యారు. భీమసేనుడికి యుద్ధవిద్యలు నేర్పిన నాగరాజు పాత్రలో జాకీచాన్ కనిపించనున్నారని సమాచారం. మలయాళ రచయిత ఎమ్.టీ వాసుదేవన్ నాయర్ రాసిన నవల ఆధారంగా రూపొందనున్న ఈ 'మహాభారతం' సినిమాను ఆల్రెడీ మోహన్‌లాల్‌తో 'ఒడియన్' అనే సినిమాను తెరకెక్కించిన శ్రీకూమార్ మీనన్ దర్శకత్వం వహించనున్నారు.

బాలీవుడ్ కాలింగ్

యాక్టింగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మూడేళ్లకే బాలీవుడ్ గడప తొక్కారు కన్నడ కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్. కన్నడ 'యూ టర్న్' సినిమాతో ఫేమ్‌లోకి వచ్చిన ఈ బ్యూటీ ఆ తర్వాత తమిళ్ ఇండస్ట్రీలోనూ మంచి ఫామ్‌లో కొనసాగుతున్నారు. ఇప్పుడు బాలీవుడ్‌కి వెళుతున్నారు. 'సాహెబ్ బీబీ ఔర్ గ్యాంగ్‌స్టర్' ఫ్రాంచైజ్ దర్శకుడు తిగ్మాంషు ధులియా దర్శకత్వంలో రూపొందనున్న ఓ సినిమాలో కథానాయికగా ఎంపికయ్యారు శ్రద్ధా. ఈ సినిమాలో అలీ ఫైజల్ హీరోగా నటించనున్నారు. ''బాలీవుడ్ సినిమా చేయబోతున్నందుకు హ్యాపీగా ఉంది. తిగ్మాంషు గారు 'పాన్‌సింగ్ తోమర్', 'సాహెబ్ బీబీ ఔర్ గ్యాంగ్‌స్టర్' వంటి గుడ్ ఫిల్మ్స్‌ను రూపొందించారు. ఆయన దర్శకత్వంలో నటించనుండటం ఆనందంగా ఉంది. ఫన్ లవ్‌స్టోరీగా తెరకెక్కబోయే ఈ చిత్రంలో ఆలీ ఫైజల్ నా కో–స్టార్'' అని పేర్కొన్నారు శ్రద్ధా. ఈ సినిమా షూటింగ్ వచ్చే నెలలో లక్నోలో స్టార్ట్ కానుంది.



● శ్రద్ధా శ్రీనాథ్

సదరన్ స్పైస్

గన్ను వదిలి.. నారు పట్టాడు

ఖాకీ వేసుకొని దొంగల్ని ఏరిపారేసిన కార్తీ పంచె కట్టుకొని కలుపు మొక్కల్ని ఏరిపారేస్తున్నారు. తుపాకీ పట్టుకొని గూండాల శరీరాన్ని తూట్లు పొడిచేసిన కార్తీ ఇప్పుడు నారు మాగాణిలో నాట్లు వేస్తున్నారు. ఏం చెబుతున్నామో అర్థం కావడం లేదా? కార్తీ నటించిన లాస్ట్ సినిమా 'ధీరన్ అధిగారం ఒండ్రు' తెలుగులో 'ఖాకీ' సినిమా పేరుతో రిలీజైన విషయం తెలిసిందే. అందులో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించిన విషయం గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కార్తీ నటిస్తున్న కొత్త సినిమా 'కడై కుట్టి సింగం' తెలుగులో 'చిన్నబాబు'గా రిలీజ్ కానుంది. ఇందులో ఆయన ఓ పల్లెటూరి రైతు పాత్రలో కనిపిస్తారు. కార్తీ సోదరుడు సూర్య తన సొంత బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్మెంట్ పై ఈ సినిమాను నిర్మిస్తుండటం విశేషం. పాండిరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో సయేషా కథానాయిక. డి.ఇమ్మాన్ సంగీత దర్శకుడు. ఏప్రిల్ 13న ఈ సినిమా విడుదల కానుంది.



● కార్తీ

సాక్షి పెళ్ళిచూపులు

ఆదివారం 25-2-2018

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



SC మాదిగ / B.Tech / Govt. Asst. డైరెక్టర్ (DRDO) / 50,000/- PM /5'10" ఎత్తు/ 29 సం॥ వరునికి తగిన వధువు కావలెను. Ph: 9515755529 [H-704782]

మాల/ M.Tech / Govt. AEE (R&B) / 80,000/- PM /5'10" ఎత్తు/ 28 సం॥ వరునికి తగిన వధువు కావలెను. Ph: 9703794175 [H-704782]

క్రిస్టియన్ మాల/ Govt. Engineer (R&B) / 50,000/- PM /M.Tech/ 5'8" ఎత్తు/ 29 సం॥ అబ్బాయికి అమ్మాయి కావలెను. Ph: 9642728299 [H-704782]

కమ్మ/28/5'10"/B.Tech / SWE / 1 L PM/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వరునికి తగిన వధువు కావలెను. Ph: 8790246602/9705345003 [H-704234]

కాపు/డైవర్సీ/35/5'9"/MBA /Manager /1 LPM/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వరునికి తగిన వధువు కావలెను. (కుల పట్టింపు లేదు) Ph: 9705345003/7673939882 [H-704234]

SCక్రిస్టియన్/28/5'9"/B.Tech /MBA /Manager /1 LPM/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వరునికి తగిన వధువు కావలెను. Ph: 9676768974/9951022798 [H-704234]

కాపు/ 32/5'9"/B.Tech / MS/9.5 L PA / 10 కోట్లు ఆస్తి గల Only Son అందమైన వరునికి తగిన వధువు కావలెను. B.Tech / MBA/ MSc / MCA/CA. 9059525255 [H-704117]

SC మాదిగ/ 30/5'10"/B.Tech / సాఫ్ట్‌వేర్ జాబ్/80000/- PM/ రిక్రూట్‌మెంట్/Any Graduation / Good Looking 7285998665/ 9959725419 [H-704117]

కుల పట్టింపులేదు/65'10"/Ph.D / ప్రైవేట్/ 80,000 /-PM / సొంత ఇల్లు / 40/5'6"/ B.Tech / Job (డైవర్స్) / 1 LPM ఉన్నవారు వరుడు కోసం తగిన వధువులు కావలెను. 9246331689/9398880714 [H-704193]

శెట్టి బలిజ/57 వయస్సు/ 5'5" నెలకు 25 వేలు గల వరుడికి కుల ప్రసక్తిలేదు/ విడో/ డైవర్సీ / ఏ బాధ్యత లేని వధువు కావలెను. 8179643909 [H-704193]

రజక/వయసు 38/5'5"/Qly: M.Com/ MBA/ సం॥ ఆదాయం/18 లక్షలు మొదటి పెళ్ళి గల వరునికి డిగ్రీ/MBA చదివిన వధువు కావలెను. Ph: 9885171562, 9885222017. [HA-704032]

మాదిగ: B.Tech, (IIT), 27Y, 5'8", V. Fair, 10Cr, నెలకు 1లక్షల జీతంతో DRDO సెంట్రల్ Govt.) జాబ్ చేస్తున్న వరుని కొరకు సంప్రదించండి. ✆ 90320 94810, 9666113494 [B-375]

49Yrs / 6'0" / Fair / ఏ బాదరబంది లేని ఒంటరి వ్యక్తికి 30సం॥ నుంచి 40సం॥లు వయస్సు లోపు అందమైన ఆడమనిషి కావలెను. కుల పట్టింపు లేదు. సంప్రదించండి : 73302 72643. [NA-9094]

కాపు: 2.వ.పెళ్ళి విడోవర్ 54సం॥లు H.5'7" C.Govt (ONGC) P.M. 1.లక్ష, పిల్లలు ఇద్దరు, (పిల్లలు లేని) హిందు కులం వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర : వాట్సప్ : 9491068035, 9441102936, కొట్టు త్రినాథరావు విద్యా నగర్, ఏలూరు, ప॥గో॥జిల్లా, నో బ్రోకర్స్. [P- 0926354]

★★

బ్రాహ్మిన్/29/ ఆరువేల N/BE/ SW/ 70 వేలు / ఆర్థికంగా OK గల వరుడికి వధువు కావలెను.& ST /నాయక్/Govt/ 40 వేలు / Govt ఉద్యోగి వధువు కావలెను. 9490570029/9154969331 [H-684844]

కాపు/65 సం॥/ విడో / ప్రైవేట్ జాబ్ / ఒంటరి వరునికి ఏ బాదరబందీలేని / డైవర్సీ/ విడో/ అనాథ వధువు కావలెను. సంప్ర॥ 8297211014 [H-684548]

రెడ్డి 42/5'.6"/87,000P.M.కోట్ల ఆస్తికలిగిన ప్రభుత్వ అధికారికి అందమైన ఒంటరి విడో, డైవర్సీ స్త్రీ తోడు కొరకు కావలెను. కుల, వయస్సు పట్టింపు లేదు. డైరెక్టుగా: 7287846129, (No Brokers) [T-0947879]

రెడ్డి / 28 సం॥ / 5.10" / MBA / Fair / బిజినెస్-2 L / 5 కోట్ల ఆస్తి కలిగిన అందమైన వరునికి, సాంప్రదాయ కుటుంబపు (కుల కట్న ప్రసక్తి లేదు) అందమైన వధువు కావలెను. డైరెక్ట్ : 9000311592. [A-4118]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై. లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015 Email: kcreddy43@gmail.com

వధువు కావలెను

Reddy/ Business/ B.Tech /300 Cr / 28/6" * 400Cr / 33/ 6" * 225 Cr / 30/5'8" * 30/5'10"/200 Cr * 150 Cr / 31/ 5'10" * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ Business/ B.Tech /MBA/ 100 Cr/ 27/6' * 80 Cr /30/5'7" * 75 Cr/26/5'9" * 31/200 Cr 5'9" * 31/5'10"/100 Cr * 70 Cr / 5'7" * 200 cr / 5'8" * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309

Reddy/ B.Tech /MS/H1/USA * 27/5'8"/50 Cr * 30/5'7"/70 Cr * 28/5'8"/30 Cr * 32/6' 30 Cr *34/5'10"/70 Cr * 27/5'6"/100 Cr * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ USA/Res-Doc * 30/5'10"/8 Cr * 27/5'7"/10 Cr * 31/5'7" *30/5'7"*28/6'/50 Cr * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MBBS / MD * ME ID/ 27/5'7 1/2"/ 10 Cr * Opth/30/5'10"/10 Cr * 29/5'11"/DM/80 Cr * 30/5'10"/DM/50 Cr * Cont: K.C. Reddy Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ IIT / BITS/ USA/ 32/6'/300K * 30/5'11"/200K * 32/6'/140 K/ 30 Cr * 30/5'7"/ 150 K /70 Cr* Cont: K.C. Reddy Marriage Bureau, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ IIT / B.Tech / M.Tech/ 35 L / Yr / 30 / 5'7"/ 15 Cr * BSc (Stat) / MSc (Actuarial)/ UK / 25 L / Yr / 15 Cr * Cont: K.C. Reddy Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Christian) / 27/5'11"/15 Cr (Prop) / Business - Builder / Hyd * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Ananthapur) / B.Tech / MIS / USA/ H1/ 29/6'/30 Cr (Prop) * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Divercee) / B.Tech (Contractor) 38/5'9"/ 60 Cr * USA / Green Card / MCA / 38/5'8" / 30 Cr * Cont: K.C. Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/ B.Com / MBA (USA) Now India / 25 / 5'7 1/2" / 10 Cr (Prop) / Needs India or USA Boys * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech / SWE/ Hyd / 10 L / Yr / 26 / 5'4"/ 5 Cr (Prop) * Cont: K.C. Reddy Mar Bur, Banjara Hills, Hyd. Ph: 9849321309

Reddy/B.Tech /MS/26/5'3"/150 Cr * 26/5'3 1/2" * 40 Cr * 28/5'5"/60 Cr * 26/5'7"/30 Cr * 28/5'4"/30 Cr * 27/5'6"/100 Cr * Cont: K.C. Reddy, Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech (IIT)/MS/USA * 30/5'5"/ 200K/ 15 Cr * 29/5'4"/180K * 27/5'4" * 26/5'7"/20 Cr 27/5'2"/5 Cr * 27/5'5" * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/ Res-Doc/USA*26/5'7"/ 50 Cr * 26/5'4"/120 Cr * 27/5'7"/10 Cr * 29/5'3" * 29/5'5"/10 Cr * 30/5'4" * Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech / MS/ Most Beautiful / 26/ 5'3"/50 Cr (Prop) * Cont: K.C. Reddy Marriage Bureau, Road No.3, B. Hills, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS /PG * 28/5'3" (Sur) / 27/5'6"/GM/ 29/5'3" (RAD) * 30/5'6" (DER) * 28/5'8"/GM * 29/5'4"/GM * 28/5'4"/ENT * 26/5'5" (Path)* Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309

Reddy/ Rich/ B.Tech 26/5'7"/6/100Cr * 30/5' 2 1/2" / 100 Cr * 28/5'7"/50 Cr * 28/5'3"/20 Cr * 28/5'5"/40 Cr* 29/5'3"/30 Cr * Cont: K.C.Reddy, Hyd. Ph: 9347807015

Reddy/ (Rich) / B.Tech 26/5'5"/10 Cr * 27/ 5'5"/25 Cr * 27/5'2"/20 Cr * 27/5'5"/ 20 Cr * 28/5'3"/20 Cr * 26/5'6"/30 Cr * 30/5'8"/30 Cr * Cont: K.C.Reddy Mar Bur, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ (Divercee) / Most Beautiful / 26/5'3"/BBA/. 10 Cr *32/5'6"/M.Tech/ 20 Cr * 28/5'6"/25 Cr * B.Tech / 31/5'2 1/2"/ 10 Cr* Cont: K.C.Reddy, Hyd. Ph: 9849321309

[D-058]

డైరెక్టు / 43 / 5.6 / ప్రభుత్వ ఉద్యోగం చేయుచున్న వరునికి కుల ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్‌గా సంప్ర: 73867 48951. [L- 702814]

సున్నీ ముస్లిం / 28 / 5.6 / B.D.S డాక్టర్. సొంత ఇల్లు, హాస్పిటల్, 2 డెంటల్ క్లినిక్‌లు గల ఏకైక వరునికి MBBS వధువు కావలెను. sgmsubhan99999@gmail.com డైరెక్ట్. 94407 54813, 83415 94545. [L- 702810]

రెడ్డి (2వ పెళ్ళి కూడా OK)/32/B.Sc/5'6" ప్రభుత్వ ఉద్యోగం జీతం 32,000/- కుల, కట్న ప్రసక్తి లేదు. ఫోన్ : 7288034590, నో బ్రోకర్స్ డైరెక్ట్. [P- 0967157]

క్రిస్టియన్ దేవాంగులు 27/ 5'6", B.Tech బిజినెస్ నెలకి 50,000/- ఇన్‌కమ్ గల అబ్బాయికి క్రిస్టియన్ దేవాంగులు అమ్మాయి కావలెను. Ph : 93932 60740. [V- 681162]

మాదిగ (SC)/విడో /కుల ప్రసక్తిలేదు/ 48/5'7" ఎత్తు/ రైల్వే జాబ్/ పిల్లలు ఇద్దరు/ జీతం 50,000/– Direct సంప్ర॥ 8124305693 [IA-143]

Reddy/ 30Y / 177/ Handsome / BE/ M.Tech (IIT) / SWE / Texas Instruments / Rs. 185000/- PM / Property Rs. 7 Cr / Bengaluru /Cell : 9341222222, 9341444444 [HA-346]

రెడ్డి/50/5'4"/ విడో/అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్/ 60000/- PM /Own House గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8712344858 [H-704782]

రెడ్డి/విడో/29/5'5"/ ENT డాక్టర్/ 50000/- PM /9 Cr ప్రాపర్టీ / ఈమధ్యనే ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు కుల/ఆస్తి ప్రసక్తిలేని ఇల్లరికం వరుడు కావలెను. Ph: 8886073965 [H-704782]

బ్రాహ్మణ/23/5'3"/8th * 24/5'4"/6th వధువులకు వరులు కావలెను. పూజారి అయిన Ok. బ్రాహ్మణులలో అన్ని శాఖలకై కట్నాలు ఇచ్చుకోలేని సంబంధాలు కలవు. Ph: 7674078296 /8106446865 [H-704782]

కమ్మ/24/5'5"/B.Tech /SWE / 40 K PM/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8790246602 /7702274416 [H-704234]

SC /24/5'4"/B.Tech /SWE / 40 K PM/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9676968974/9951022798 [H-704234]

వరుడు కావలెను



బ్రాహ్మణ/ 29 Yrs/5'2"/ సౌనకస గోత్రం/ BSc BEd / ప్రైవేట్ టీచర్/ రిక్రూట్‌మెంట్/Any Graduation / Pvt. / Govt Job/పురోహితం అయిన Ok. 8187000164/9110723130 [H-704117]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, 29, 6', 100 K, SWE, 10 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 29, 5'9", 140 K, H1, 7 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి 50 Crores, 27, 6', BE, MBA, Business, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, MBA, 27, 5'10", 30 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BDS, 22, 5'4", Rich Family, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 24, 5'6", Rich Family, Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Pharm D, 25, 5'5" Hyderabad, 4 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Doctor, 25, 5'5", USA, Rich Family, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp Colony) Hyderabad
98480 11818, 93933 11818

వధువు కావలెను

రెడ్డి MBBS, MD 30, 5'5", Doctor, Handsome, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS 26, 6', 150 Crores, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, USA, 30 Crores, 100 K, System Engineer, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Telangana, 28, 5'11", USA, BE, MS Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Bengaluru, BE, 26, 5'4" , Software, Fair & Slim, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి 29, 5'5" , BE,MS, 100 K, H1, Design Engineer, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి H1, BE,MS, 26, 5' 4", H1, 8 Crores, Fair, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5'1", Software, 55,000 P/M, Hyderabad, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

వైశ్య/24/5'4"/B.Tech /SWE / 40 K PM/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ కలిగిన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 76739 39882/9705345003 [H-704234]

కాపు/35/5'4"/VF/MBA/ లేట్ మ్యారేజ్/పిల్లలు పుట్టే అవకాశం లేని వధువుకు జాబ్ /బిజినెస్ వరుడు కావలెను. Second Also పిల్లలున్నా పర్వాలేదు. కాపు, కమ్మ, రెడ్డి మాత్రమే. 8074545221 [H-704117]

కాపు/25 Yrs /5'4"/MBA/ అకౌంటెంట్ జాబ్ / రిక్రూట్‌మెంట్/ Any Software / Govt. Employee / Ph: 7997628107/ 7285997452 [H-704117]

రెడ్డి/లేట్ మ్యారేజ్/30y/5'5"/ షాపింగ్ మాల్స్/ 8 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 8897055133 [H-704193]

రెడ్డి/విడో/30y/5'4"/ జ్యూలరీ బిజినెస్ / 9 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 7287896285 [H-704193]

కాపు/డైవర్సీ/29y/5'4"/ సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి / 10 కోట్ల ప్రాపర్టీగల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. 8790788977 [H-704193]

రెడ్డి/విడో/29 Yrs/B.Tech / 22 కోట్ల ప్రాపర్టీ కలిగి పిల్లలులేని అందమైన ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల, వయస్సు ప్రసక్తి లేదు) మీ ఫోటో, Details Whatsappలో send చేయండి. 7207214624 [H-704193]

రెడ్డి/డైవర్సీ/కుల పట్టింపు లేదు/30/5'2"/ B.Pharma/మంచి ఆస్తి మరియు నెలకు మంచి సంపాదన కలిగిన అందమైన వధువుకి ఇల్లరికం వరుడు కావలెను. 9581690158. [HA-704032]

SC మాల హిందూ/B.Tech/ 25Years/ 5'4" height/ SWE/Hyd/Infosys/ 40KPM చాలా అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Contact: 9705960270. [HA-704032]

రెడ్డి/28/5'4"/B.Tech/SWE/5LPA/అందమైన వధువుకి Software Job వరుడు కావలెను (అర్జెంట్) US Matches Prefered. 7077077441. [HA-704032]

KAAKATEEYA.COM (మ్యారేజెస్)

గత 36 సంవత్సరాలుగా 5 రాష్ట్రాలలో 25 బ్రాంచీలతో అన్ని కులాల వారికి వేలాది సంబంధాలు కుదిర్చిన అగ్రగామి సంస్థ కాకతీయ.కామ్ H.O.: 101,102 విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, వర్తూస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ -73. మరియు కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, విజయవాడ, ఏలూరు, విశాఖపట్నం, ఒంగోలు, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, బెంగుళూరు, చెన్నై, కోయంబత్తూరు, పాండిచ్చేరి www.kaakateeya.com / 9390999 999

వధువు కావలెను

REDDY USA/29/5.11/BE/MS/SWE/IBM/ $ 100K/ 20 CR *27/5.10/BE/MS/SWE /BLUE CROSS BLUE SHIELD / $ 100K *27/6/BE/MS/ HUNLOCKS TECHNOLOGY/$ 100K* 9618656877

REDDY INDIA 27/5.9/BE/ME/SWE/MNC /12 LAKHS P.A * 26/6/BE/ME/ SWE/ PWC/ 7.50 LAKHS P.A * 27/5.9/BE/ME/ SWE / WIPRO/7.20 LAKHS P.A *9502888000

REDDYDOCTORS 28/6/MBBS/MS (ORTHOPEDICS)/50CR *29/5.9/MBBS/ MD (GENERAL MEDICINE)/30 CR * 28/5.8/ MBBS/MS (OPTHAMOLOGY) * 7702525444

KAPU USA 28/6/BE/MS/SWE/ CLOUDWICK TECHNOLOGIES/ $ 110K * 28/5.11/BE/MS/ SOFRWARE DEVELOPER /MNC/ $ 105K * 29/5.8/BE/DOUBLE MS/ PROJECT MANAGER/ AIG/$100K * 9346009348

KAPU INDIA 29/5.9/BE/ME/SWE/TCS /13 LAKHS P.A * 29/5.8/BE/ME/SWE/ ROBERT BOSCH/ 12 LAKHS P.A *28/5.11/BE/ME/SWE/ ACCENTURE/9 LAKHS P.A * 7675818080

KAPU DOCTORS 28/5.10/MBBS/ MS (GENERAL SURGEON) * 26/ 5.7/ MBBS/MD(RADIOLOGY) * 27/ 5.9/ BDS/MDS * 9848944222

INTER CASTE USA 29/6/BE/MS/LEAD CONSULTANT/ DST SYSTEMS $ 130K * 28/5.11/BE/MS/SOFRWARE DEVELOPER/MNC/$105K*29/6/BE/MS/MBA/ SYSTEM ANALYST/ SUN TRUST BANK/$100K * 9848123222

INTERCASTE INDIA 29/5.11/BE/ME(IIT)/ MANAGER/ MERCK/12LAKHS P.A * 25/6.2/ BE/ MS/ SWE/MNC/9 LAKHS P.A * 29/5.8 /BE/ MS/SWE/VIRTUSA/7 LAKHS P.A * 9848133377

INTERCASTE DOCTORS 27/5.11/MBBS /MD (PEDIATRICS)/100 CR * 29/5.9/ MBBS /MS (ORTHOPEDICS) * 28/5.9/ BDS/ MDS/ 10 LAKHS P.A* 9848337378

REDDY DIVORCE 34/6/MBBS/MD(GENERAL MEDICINE) /DM(ONCOLOGY)/30 CR * 32/6/ MBBS/ MD(RADIOLOGY)/24 LAKHS P.A * 34/5.11/ BSC/MBA/SWE/MNC/8 LAKHS P.A * 9848535379

వరుడు కావలెను

REDDY INDIA 27/5.5/BE/ME(BITS)/ SWE/ MNC/15 LAK-PA * 27/5.5/BE/ME/ SWE/ IBM/14 LAK -PA * 26/5.2/BE/MBA/ SWE/ DELOITTE/12 LAK-PA * 9848535373

REDDY USA 25/5.6/BE/MS/SWE /CTS/$ 90 K * 27/5.4/BE/MS/SWE /ASPEN /$ 75 K * 28/5.3/ BE/MS/SWE/ ERICSSON/$ 72 K * 7337320066

REDDY DOCTOR 26/5.4/MBBS/MD (Pediatrics) * 26/5.5/MBBS/ MD (Radiotherapy) * 28/5.4/MBBS/ MS (General Medicine) * 70932 00777

KAPU INDIA 27/5.5/ME/MBA/ OLA/ 18 LAK-PA * 25/5.4/BE/ME /SWE/ MNC/15 LAK-PA * 27/5.3/BE/ SWE/ Procarma/7 LAK-PA * 9848566733

KAPU USA 26/5.3/BE/MS/SWE /MNC/$ 100K * 25/5.7/BE/MS/SWE /MNC/$ 70K * 29/5.4/BE/MS/SWE/ MNC/$ 90 K * 9966636222

KAPU DOCTOR 26/5.6/MBBS/MS (General Surgoen) * 28/5.4/MBBS/ MS (Opthamology) * 28/5.2/MBBS/ MD(Anesthesiologist) * 9177897788

CASTE NO BAR INDIA 27/5.7/BE/MBA(IIM) /ACCENTURE/24 LAK-PA * 25/5.5/BE/MBA (IIT) /SWE/MNC/ 12 LAK-PA * 26/5.8/MBA/ MANAGER/ RBL /7 LAK-PA * 9948297222

CASTE NO BAR USA 25/5.4/BE/MS/ SWE/JP MORGAN/$ 100K * 29/5.5/ BE/MS/SWE/EBAY/ $ 90K * 28/5.4/BE/ MS/SWE/HPE/$ 70K * 7337320044

CASTE NO DOCTOR 26/5.3/MBBS/MD (Gynecology) * 28/5.6/MBBS/MS (Gynaecology) * 25/5.6/MBBS/DNB (Ophthalmology) * 91776 84466

CASTE NO BAR 28/5.4/BS/MS/ MNC/US/ 30CR * 26/5.9/BE/ BUSINESS/50 CR * 28/5.3/MBBS/ 50 CR * 93920 09391

Letter

★★

కాపు/లేట్ మ్యారేజ్ 30/5'5, డిగ్రీ, 10 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకి కుల, ధన ప్రసక్తి లేని ఇల్లరికం వరుడు కావలెను. సంప్ర : 79971 56704. [V- 1780]

రజక 24/5'5, B.Tech S/W/E, Tech-Mahindra, 35,000/- P.M. అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకి తగిన వరుడు కావలెను. ఫోన్ : 80080 55675. [V- 681169]

Reddy/ 24Y / 162/ Beautiful / B.Tech/M.Tech (ECE) / HR CISCO/ Good Salary / Bengaluru / Seeks Suitable Groom/ Contact : 9342939344, 9342939345 [HA-346]

వేదికలు



మీ జీవితంలో ఒంటరి అని బాధపడుతున్నారా? జీవిత భాగస్వామి తోడు కావాలని కోరుకుంటున్నారా? మీ భాగస్వామి కోసం వెంటనే సంప్ర॥ కుల పట్టింపులేని 1వ/2వ/లేట్ / పెన్షనర్స్ వ॥ 22-60 సం॥ 7286031653 [H-704117]

ఫ్రీ రిజిస్ట్రేషన్ బ్రాహ్మణ మరియు అన్ని కులాల వధూవరులకు సువర్ణ అవకాశం. Just Call : bhavanimatrimony.com/ Ph: 9704656103, 9533608887 [HA-20093]

సూజిత్ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాలవారికి వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యక్తిగత శ్రద్ధతో సర్వీస్ చేస్తూ 1 నెలలో సంబంధం కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ. పు॥ సర్వీస్ చార్జ్ ఓన్లీ. 7893688483 [H-684995]

అన్ని కుల కులాంతర దేశ, విదేశ 1వ, 2వ, లేట్ ఉన్నత మధ్య తరగతి కుటుంబ సంబంధాలకై సంప్రదించండి. హేమ 7032252439 [HA-704707]

గంగపుత్రుల పెళ్ళి సంబంధాలకై శ్రీ గంగ భావాని గంగపుత్రుల వివాహ పరిచయాలు (అగ్ని కుల, క్షత్రియ, బెస్త, గూండ్ల, జాలరి, వాడ బలిజ & ఇతరత్రా) అంబర్‌పేట్. Hyd. 9000541008 [H- 684872]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS/IPS/ MBBS/MD/MCA/Abroad & Govt Job Holders సంప్ర॥ శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182. [H-684483]

కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్/ అన్ని కులముల వారికి డైవర్సీస్/ విడోస్/ విడోవర్స్, పెన్షనర్స్‌కు సంబంధములు త్వరగా కుదర్చబడును. స్త్రీలకు ఫ్రీ రిజి॥ 7286931144 [H-704201]

నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో (Since 2000)

No.1 రెడ్డీస్ మ్యారేజ్ బ్యూరో, హెడ్ ఆఫీసు, G-6, అమృతవిల్లె, యశోద హాస్పిటల్ ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్– ☎ 040-65599985 బ్రాంచి ఆఫీసులు: 501, PVT మార్కెట్, కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్, ఫోన్: 040–65089999 * ఫారెస్టు ఆఫీసు ప్రక్కన, సుబేదారి, హన్మకొండ, ఫోన్: 8143186899 * కోర్టు సర్కిల్, కరీంనగర్ ఫోన్: 78933 33726. **గమనిక:** మా యొక్క కస్టమర్లకు విజ్ఞప్తి. ప్రతి 15 రోజులకు ఒకసారి మీ దగ్గరలోని మా ఆఫీసును స్వయముగా సంప్రదించగలరు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారు స్వయముగా మీ దగ్గరలోని మా ఆఫీసుకు వచ్చి చేసుకోగలరు. E-mail: naveenreddy0033@yahoo.com, Whatsup No. 9848221166

వధువు కావలెను

రెడ్డి 1987/5'11"/B.Tech/ MS/ US/100K Ric * 1987/5'11"/B.Tech/ Sr. SWE /Europe / 35 L PA * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1989/5'8"/B.Tech/ MS/ US/ 85K/24 L PA / Rents * 1991/5'7 1/2"/ B.Tech / MS/ US / Rich * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1992/5'10"/MS/ UK Citizen/ 60 Cr/ Business * 1990/5'11"/MS/US/ Green Card / 20 Cr / 95K * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1988/5'10"/ENG (NIT) / Business / 50 Cr / Hyd * 1989/5'10"/MS/UK/25L PA/ Pune / 25 Cr * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1989/5'9"/BE (BITS) / MBA (IIM) / 15 L PA / Hyd/ Rich * 1989/5'9"/ CNG (NIT) / MBA (MDI) / 18.5 l PA / BNG* సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166

రెడ్డి 1986/5'11"/ MS (Ortho) / 2nd Year * 1989 / 5'7"/MD Peadiatrics / 12 L PA/ Rich / Hyd * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1987/6'/B.Tech/ MS/ SWE / Singapore / 50 L PA/70 Cr * 1986/6'/ B.Tech / MS/ US/ 90K / 48 LPA / Rents/ Rich * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9505551788

రెడ్డి 1990/5'6"/B.Tech (IIT) & M.Tech / MBA/USA/90K / Rich * 1987/5'8"/BE / *MBA (IBS) / 20 L PA / BNG / Rich * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166

రెడ్డి 1989/5'5"/B.Tech / MBA / 8.5 L PA / Rich *1989/5'11"/ BBA / MBA/Business / 100 Cr * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి/డైవర్సీ 1988/5'6"/MBA/ Business / 10 LPA / Rich * 1986 / 6'1"/MBBS / US/ Residency Doctor * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

వరుడు కావలెను

రెడ్డి 1991/5'3"/B.Tech / Wipro / 18 L PA/Fair * 1995 / 5'6"/ B.Tech / MBA/ Fair / Genpact / Hyd * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1990/5'5"/ MBBS / MS (OBG) / II nd / Fair * 1991/5'2"/ MBBS / Fair / 3 Cr * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1988/5'4 1/2"/ B.Tech / MS /US/ Intel / H1B / Fair * 1994/5'5"/ B.Tech / Fair & 15 Cr * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1996/5'6"/B.Tech / Fair * 1994/5'2 1/2"/ B.Tech / SWE / 3.6 L PA / V. Fair * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1986/5'3"/B.Com / Very Rich / Hyd * 1993/5'3 1/2" / MBBS / Fair / Rich * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1993 / 5'5"/B.Tech / MBA/ Very Fair / US / H1B * 1992 / 5'5"/ B.Com / MBA/ Fair * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1993 / 5'5"/MBBS / DNB (Cardio Thorasic) 1st Year / Fair/ Hyd * 1991/ 5'6"/MBBS / MD (Gynic) /1st Year / V. Fair * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166

రెడ్డి 1989/5'3"/B.Tech / MS / Fair & Rich * 1989/5'6"/BDS / Lecturer / 10 Cr / Fair * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి 1982/5'4"/MBBS / V. Fair / 3 Cr * 1989/5'7"/MBBS / Fair / 40 Cr / US Citizen * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166 / 9505551788

రెడ్డి డైవర్సీ 1985/5'3"/B.Tech / MS/ SWE/ Hyd 11.5 L PA / Fair * 1986 /5'4"/B.Tech / M.Tech / Asst. Professor * సంప్ర॥ నవీన్ రెడ్డి, Ph : 9848221166

LETTER

నేడే JIO వివాహ వేదిక 30 వేలు ప్రొఫైల్స్‌తో 100 మంది Assioatsతో అన్ని కులాలు వారికి www.jiomatrimony.in. 8885410555, 8555800692. event@jiomatrimony.in [R-857984]

మొదటి, రెండవ, లేట్ సంబంధాలు మీరు కోరినట్టే అతి త్వరగా కుదర్చబడును. Govt, Pvt, Doctors, S.Engg, దేశ, విదేశీయ వెల్ సెటిల్డ్ వధూవరుల సంబంధాలకై సంప్ర॥ 8328398670. [HA-704032]

ముస్లిం సంబంధాలు అతి త్వరగా కుదుర్చబడును. Govt. Pvt, Doctors, SWE ఇతర జాబ్ హోల్డర్స్ దేశ విదేశీయ వధూవరుల సంబంధాలకై సంప్ర॥ 8801056724. [HA-704032]

15రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 9849058673, 94418 29644, 94920 33897, 94407 85888 [B-1073]

మారు మనస్సు, రక్షణ, ప్రార్థన అనుభవము కలిగిన అన్ని కులముల వధూవరులకై వెంటనే సంప్రదించండి. ది కార్నర్‌స్టోన్ ✆ 89777 70727, 83095 47432 [B-3067]

అన్నికులస్థుల వారికి మరియు NRIలకి 30రోజులలో తగిన పెళ్ళి సంబంధములు చూడబడును. అధిక వివరాలకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించ గలరు. ✆ 91334 91337, 913377 7879 [R-980782]

SC మాలల మ్యారేజ్‌బ్యూరో...డాక్టర్లు, ఇంజనీర్లు, బ్యాంక్, టీచర్లు, ప్రభుత్వ/ప్రైవేటు ఉద్యోగస్తుల వివాహ సంబంధాల కొరకు సంప్ర॥ ఏడుకొండలు మాల. వాట్సాప్: 99484 70576 [R-1980]

Wish N Bless/ Somajiguda/ Hyd/ Confidential / High Profile & Genuine Reddy Alliance/ India / Abroad Free Registration Contact : 7036459403 / 7799999247/040-23312332 [H-684943]

★★

మాల, క్రైస్తవ, హిందూ, MS/ M.Tech / M.Sc/ MA/ CA/MBA/ MBBS చదువులతో దేశ, విదేశాలలో ఉద్యోగములు చేయుచున్న వధూవరుల కొరకు సుమమాల. kalyanamala.org ✆ 94405 45049. [B-0866770]

విశ్వబ్రాహ్మణ పెళ్ళి సంబంధాల ప్రత్యేక సంస్థ, బ్రహ్మముడి, గుంటూరు. కమీషన్ డిమాండ్ లేదు. 0863–2261898, 94911 25725 [G-700124]

మీ అమ్మాయికి/అబ్బాయికి సంబంధాలు కావాలా? డాక్టర్స్, ఇంజనీర్స్, పీజీ, డిగ్రీ గవర్నమెంట్/PVT సంబంధాలు చాలా కలవు. www.sweethomemarriage.com. ✆0891–2739003, 98490 72372. [V- 681170]

ప్రైవేటు బ్యాంకుకు 1.95 కోట్లు టోకరా

- రోజువారీ కూలీలను ఉద్యోగులుగా పేర్కొంటూ రుణాలు
- ప్రధాన నిందితుడితో సహా ఆరుగురు అరెస్టు
- ద్విచక్ర వాహనం, కంప్యూటర్, పెన్‌డ్రైవ్ స్వాధీనం
- విలేకరుల సమావేశంలో కడప డీఎస్పీ షేక్ మాసుంబాష



విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ షేక్ మాసుంబాష

కడప అర్బన్: నకిలీ పే స్లిప్పులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు సృష్టించి రూ. 1.95 కోట్ల మేరకు రుణం తీసుకుని ఓ ప్రైవేటు బ్యాంకును మోసం చేసిన కేసులో సూత్రధారి అబ్దుల్ గఫార్‌తోపాటు మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు వైఎస్సార్ జిల్లా కడప డీఎస్పీ షేక్‌మాసుంబాష తెలిపారు. నిందితులలో ముగ్గురు బ్యాంకు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారన్నారు. ఈ సంఘటన వివరాలను కడప డీఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులకు వెల్లడించారు. ప్రధాన సూత్రధారి అబ్దుల్ గఫార్ 'వే టు వెల్త్ బ్రోకర్స్ ప్రైవేటు లిమిటెడ్' సంస్థను సృష్టించి అందులో పనిచేస్తున్నట్లు పలువురిని నమ్మించాడు. రుణాలు ఇప్పిస్తానంటూ లక్షకు రూ. 20 వేలు కమీషన్ ఇవ్వాలంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు రుణాలు కావాలన్న 42 మంది వద్ద ఆధార్ కార్డులు, పాన్ కార్డులు సేకరించాడు. ఆ 42 మంది తన వే టు వెల్త్ కంపెనీలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, వారి పేరిట నకిలీ పేస్లిప్పులు, నకిలీ బ్యాంకు స్టేట్‌మెంట్లు తయారుచేశారు. బ్యాంకు నుంచి 42 మందికి రూ. 1.95 కోట్ల మేరకు రుణం మంజూరు చేయించారు. కొద్దిరోజుల తర్వాత కొంత మంది రుణం తీసుకున్న వ్యక్తులు వాయిదాలు కట్టక పోవడంతో సదరు బ్యాంకు రిస్క్ ఇంటెలిజెన్స్ విభాగం ఆరా తీయగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. 42 మంది బ్యాంకు స్టేట్‌మెంట్లు, పేస్లిప్పులు నకిలీవిగా బ్యాంకు అధికారులు గుర్తించి.. వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. రుణాలు తీసుకున్న వారందరూ రోజువారి కూలీ పనులు, వ్యాపారం చేసుకునే వారిగా తేలింది. వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని తన వే టు వెల్త్ కంపెనీలో ఉద్యోగులుగా పేర్కొంటూ తప్పుడు పత్రాలను సృష్టించి వారి వద్ద నుంచి సంతకాలు తీసుకుని మోసానికి పాల్పడ్డాడు. ఈ వ్యవహారంలో సూత్రధారి అబ్దుల్ గఫార్‌తోపాటు ఏజెంట్లుగా వ్యవహరించిన ఆంథోనిబాబు, మహబూబ్‌బాషా, బ్యాంకు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హరి, బాలయ్య, రాజశేఖర్‌రెడ్డిలను శుక్రవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనం, కంప్యూటర్, పెన్‌డ్రైవ్ స్వాధీనం చేసుకున్నారు.

హోదా ఇవ్వకపోతే ఢిల్లీ వీధుల్లో పోరాటాలు


మంత్రి నక్కా ఆనందబాబు

తెనాలి అర్బన్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోతే ఢిల్లీ వీధుల్లో, పార్లమెంటులో పోరాటాలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు హెచ్చరించారు. గుంటూరు జిల్లా తెనాలిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విభజన సమయంలో ప్రత్యేక హోదా పదేళ్లు ఇవ్వాలని బీజేపీ ఎంపీలు సుష్మాస్వరాజ్, వెంకయ్యనాయుడు, అరుణ్‌జైట్లీలు డిమాండ్ చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ కూడా విభజన చట్టంలోని అన్ని హామీలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రకటించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని, బీజేపీ వల్ల టీడీపీకి ఒరిగిందేమీ లేదన్నారు. బీజేపీ వారు తమ పొత్తు లేకుండా కనీసం వార్డు సభ్యుడిగా కూడా గెలవలేరని ఎద్దేవా చేశారు.

వైఎస్సార్‌సీపీ ఎన్నారై కమిటీల్లో నియామకాలు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యూఎస్‌ఏ, ఖతార్, సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా ఎన్‌ఆర్‌ఐ విభాగాల్లో కమిటీలను ఏర్పాటు చేసినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. యూఎస్‌ఏ ఎన్‌ఆర్‌ఐ వింగ్ కమిటీలో చవ్వా మధులిక, పండుగయాల రత్నాకర్, డాక్టర్ నలిపిరెడ్డి వాసుదేవ, డాక్టర్ కొర్సపాటి శ్రీధర్‌లను కన్వీనర్లుగా నియమించారు. అదేవిధంగా గవర్నింగ్ కౌన్సిల్‌గా 9 మంది, కోర్ కమిటీ రీజనల్ ఇన్‌చార్జిలుగా 26 మందితో పాటు స్టేట్, సిటీ ఇన్‌చార్జిలుగా 85 మందిని, స్టేట్, సిటీ టీమ్ సభ్యులుగా 80 మందిని నియమించారు. ఖతార్ ఎన్‌ఆర్‌ఐ వింగ్ కమిటీలో కన్వీనర్‌గా దొండపాటి శశికిరణ్, అడ్వయిజర్‌గా సుంకర సాంబశివరావు, ట్రెజరర్‌గా నేమాని లియోపాడ్ కింగ్, స్పోర్ట్స్ ఇన్‌చార్జిగా వర్దనపు ఏసురత్నం, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా గెడ్డం చంటి, యూత్ ఇన్‌చార్జిగా ఆర్.ఆరోన్ మానేష్, ఐటీ ఇన్‌చార్జిగా ఎన్.గణేష్(హేమంత్)లను నియమించారు. వీరితో పాటు కమిటీలో కో కన్వీనర్లుగా ముగ్గురు, గవర్నింగ్ కౌన్సిల్‌గా నలుగురు, అసిస్టెంట్ ట్రెజరర్లుగా ఇద్దరు, స్పోర్ట్స్ మెంబర్లుగా నలుగురు, సోషల్ మీడియాలో ఇద్దరు, యూత్ మెంబర్లుగా ఏడుగురు, బీసీ మెంబర్‌గా ఒకరికి అవకాశం కల్పించారు. సింగపూర్ ఎన్‌ఆర్‌ఐ వింగ్ కమిటీలో కన్వీనర్లుగా బొమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి, వత్సవాయి పృథ్వీరాజు, డక్కాట జయప్రకాశ్, ట్రెజరర్‌గా ఎన్.వేణుగోపాల్‌రెడ్డిని నియమించారు. కార్యదర్శులుగా 10 మందిని, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా 25 మందిని, సోషల్ మీడియా టీమ్‌లో ఐదుగురికి చోటు కల్పించారు. మలేషియా ఎన్‌ఆర్‌ఐ వింగ్ కమిటీ కన్వీనర్లుగా కనమాల మహేష్‌బాబు, లేబాకు విజయభాస్కర్‌రెడ్డి, షేక్ బాజిబాబా, రేవంత్‌రాజు, ఆకేపాటి సురక్షిత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా సత్తిరాజు గోపాల్‌కృష్ణ, రామకృష్ణారెడ్డి, సుంద్రారెడ్డి, రాంబాబు, పెనుకొండ అవినాష్, విష్ణులను నియమించారు. కార్యదర్శులుగా నలుగురు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లుగా ముగ్గురు, ట్రెజరర్లుగా ముగ్గురు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ఐదుగురికి కమిటీలో చోటు కల్పించారు. ఆస్ట్రేలియా ఎన్‌ఆర్‌ఐ వింగ్ కమిటీ మీడియా ఇన్‌చార్జిగా భవనం భార్గవరెడ్డిని నియమించారు.

న్యాయదేవతకు... న్యాయమేదీ?



న్యాయ వ్యవస్థలో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కరువు

6 ...68 ఏళ్లలో సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులైన మహిళలు

ప్రస్తుతం సుప్రీం కోర్టులో జడ్జీగా విధులు నిర్వర్తిస్తున్న మహిళలు.. **1**

10% ప్రస్తుతం హైకోర్టు జడ్జీల్లో మహిళలు..

అన్ని హైకోర్టుల్లో 676 మంది జడ్జీల్లో మహిళలు **74**

7 ఒక్క మహిళా న్యాయమూర్తీ కూడా లేని హైకోర్టులు...

కిందిస్థాయి కోర్టుల్లో మహిళా న్యాయాధికారులు **27.7%**

అందరికీ న్యాయం చేసే న్యాయ వ్యవస్థలోనే మహిళలకు తగిన న్యాయం జరగడం లేదు. న్యాయమూర్తుల పోస్టుల్లో సముచిత స్థానం దక్కడం లేదు. దేశంలో న్యాయస్థానాలు ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు పరిస్థితి ఇలానే ఉంది. 1959లో జస్టిస్ అన్నా చాందీ దేశంలనే తొలిసారిగా హైకోర్టు మహిళా న్యాయమూర్తిగా నియమితులైనప్పుడు.. ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం లభిస్తుందని భావించారు. కానీ వాస్తవం మాత్రం అందుకు భిన్నంగానే ఉంది. దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుతో పాటు అన్ని హైకోర్టుల్లో మహిళా న్యాయమూర్తుల సంఖ్య ఇప్పటికీ అతి తక్కువగా ఉండడం ఈ దుస్థితికి తార్కాణంగా నిలుస్తోంది. కిందిస్థాయి న్యాయవ్యవస్థలో మహిళల పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా సముచిత స్థానం మాత్రం దక్కడం లేదు.

- సాక్షి, హైదరాబాద్

సుప్రీంకోర్టులో 68 ఏళ్లలో ఆరుగురే..

సుప్రీంకోర్టులో ప్రస్తుతమున్న 25 మంది న్యాయమూర్తుల్లో కేవలం ఒక్క మహిళా న్యాయమూర్తే ఉన్నారు. భారత సుప్రీంకోర్టు 1950 జనవరి 26న ఏర్పాటైంది. అప్పటినుంచి ఇప్పటివరకు అంటే 68 ఏళ్ల సుప్రీంకోర్టు చరిత్రలో న్యాయమూర్తులుగా నియమితులైన మొత్తం మహిళల సంఖ్య ఆరుగురు మాత్రమే. ఇటీవలే సుప్రీంకోర్టుకు న్యాయమూర్తిగా ప్రముఖ న్యాయవాది ఇందూ మల్హోత్రాను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. అయితే ఆమెకు అవకాశం లభించే పరిస్థితి లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. 1989లో సుప్రీంకోర్టుకు తొలి మహిళా న్యాయమూర్తిగా కేరళ నుంచి జస్టిస్ ఫాతిమా బీవీ నియమితులయ్యారు. అంటే సుప్రీంకోర్టు ఏర్పాటైన 39 సంవత్సరాలకు ఓ మహిళ న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 29 ఏళ్లలో సుప్రీం న్యాయమూర్తులుగా నియమితులైన మహిళలు ఐదుగురే. మొత్తంగా 1950 నుంచి ఇప్పటివరకు సుప్రీంకోర్టుకు 229 మంది న్యాయమూర్తులు నియమితులైతే.. అందులో పురుష న్యాయమూర్తులు 223 మందికాగా.. మహిళా న్యాయమూర్తులు ఆరుగురే. 2014 నుంచి సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తి లేరు.



హైకోర్టుల్లోనూ మహిళల పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. దేశవ్యాప్తంగా 24 హైకోర్టుల్లో ప్రస్తుతం పనిచేస్తున్న మొత్తం న్యాయవాదులు 676 మందికాగా.. అందులో మహిళా న్యాయమూర్తులు కేవలం 74 మంది మాత్రమే. అసలు ఏడు హైకోర్టుల్లో ఒక్క మహిళా న్యాయమూర్తి కూడా లేరు. ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్, మణిపూర్, మేఘాలయ, త్రిపుర, ఉత్తరాఖండ్ హైకోర్టుల్లో ఒక్క మహిళా న్యాయమూర్తి లేరు. ఇక దేశంలోకెల్లా అలహాబాద్ హైకోర్టు పెద్దది. ఇక్కడ ప్రస్తుతం పనిచేస్తున్న 104 మంది న్యాయమూర్తుల్లో మహిళా న్యాయమూర్తులు ఆరుగురే. అత్యధికంగా బొంబే హైకోర్టులో 70 మంది న్యాయమూర్తులకు గాను 11 మంది.. మద్రాసు హైకోర్టులో 58 మంది న్యాయమూర్తులకు గాను 11 మంది మహిళా న్యాయమూర్తులు ఉన్నారు. మన ఉమ్మడి హైకోర్టులో ముగ్గురు మాత్రమే మహిళా న్యాయమూర్తులు ఉన్నారు.

హైకోర్టుల్లో 10 శాతమే..

ఉమ్మడి ఏపీ హైకోర్టులో 8 మందే..

1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు 8 మంది మహిళా న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. 1977లో ఉమ్మడి హైకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా జస్టిస్ కె.అమరేశ్వరి నియమితులయ్యారు. అంటే హైకోర్టు ఏర్పాటైన 21 సంవత్సరాలకు తొలి మహిళా న్యాయమూర్తి నియామకం జరిగింది. 1992లో జస్టిస్ ఎస్.వి.మారుతి, 1998లో జస్టిస్ టి.మీనాకుమారి, 2001లో జస్టిస్ రోహిణి, 2013లో జస్టిస్ అనిస్, 2017లో జస్టిస్ జె.ఉమాదేవి, జస్టిస్ తెలప్రోలు రజని, జస్టిస్ కొంగర విజయలక్ష్మి న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. ప్రస్తుతం జస్టిస్ ఉమాదేవి, జస్టిస్ రజని, జస్టిస్ విజయలక్ష్మి న్యాయమూర్తులుగా కొనసాగుతున్నారు. మొత్తంగా దేశంలోని అన్ని హైకోర్టుల్లో కలిపి.. మహిళా న్యాయమూర్తుల సంఖ్య 10.94 శాతమే కావడం గమనార్హం.



కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్య ఇదీ..

రాష్ట్రం	పురుషులు	శాతం	మహిళలు	శాతం	రాష్ట్రం	పురుషులు	శాతం	మహిళలు	శాతం
ఆంధ్రప్రదేశ్	341	61.55	208	37.54	మధ్యప్రదేశ్	938	74.98	312	24.94
అసోం	179	61.72	110	37.93	మహారాష్ట్ర	1,484	70.84	574	27.39
పశ్చిమ బెంగాల్	526	71.47	210	28.53	మణిపూర్	12	46.15	7	26.92
బిహార్	857	88.16	110	11.52	మేఘాలయ	11	26.2	31	73.80
చండీగఢ్	21	70	9	30	మిజోరాం	6	25	5	20.83
ఛత్తీస్‌గఢ్	265	65.92	134	33.33	నాగాలాండ్	32	78.05	8	19.51
ఢిల్లీ	274	66.19	140	33.81	ఒడిశా	365	60.84	213	35.5
గోవా	15	34.1	29	65.9	పుదుచ్చేరి	12	50	10	41.66
గుజరాత్	811	82.33	148	15.11	పంజాబ్	306	60.71	197	39.08
హరియాణా	312	65.14	165	34.44	రాజస్థాన్	703	73.15	255	26.53
హిమాచల్‌ప్రదేశ్	86	71.67	33	27.5	సిక్కిం	6	35.3	11	64.7
జమ్మూకశ్మీర్	166	81.38	38	18.62	తమిళనాడు	607	62.13	357	37.03
జార్ఖండ్	322	84.96	53	13.98	త్రిపుర	64	65.98	33	34.02
కర్ణాటక	646	70.52	258	28.16	ఉత్తరప్రదేశ్	1,401	78.4	383	21.4
కేరళ	295	66.75	147	33.25	ఉత్తరాఖండ్	122	65.24	65	34.76

సుప్రీంకోర్టు మహిళా న్యాయమూర్తులు వీరే..



జస్టిస్ సుజాత వి.మనోహర్



జస్టిస్ ఆర్ భానుమతి



జస్టిస్ ఫాతిమా బీబీ



జస్టిస్ రుమా పాల్



జస్టిస్ రంజన్ ప్రకాశ్‌దేశాయ్



జస్టిస్ జ్ఞాన్ సుధామిశ్రా

27.7 శాతమే మహిళా న్యాయాధికారులు

దేశవ్యాప్తంగా కిందిస్థాయి న్యాయవ్యవస్థలో మొత్తం 11,382 మంది పురుష న్యాయాధి కారులు పనిచేస్తుంటే.. 4,408 మంది మహిళా న్యాయాధికారులు ఉన్నారు. అంటే మహిళా న్యాయాధికారుల శాతం 27.7 మాత్రమే. చిన్న రాష్ట్రాలైన గోవా, మేఘాలయ, సిక్కింలలో మహిళా న్యాయాధికారుల సంఖ్య 60 శాతానికి మించి ఉంది. అత్యధికంగా మేఘాలయలో 73.08 శాతం న్యాయాధికారులు మహిళలే. ఆ రాష్ట్రంలో 42 మంది న్యాయాధికారులుంటే.. అందులో 31 మంది మహిళలే కావడం విశేషం. అత్యల్పంగా బిహార్‌లో 11.52% మాత్రమే మహిళా న్యాయాధికారులు ఉన్నారు. అక్కడ 967 మంది న్యాయాధికారులు ఉండగా.. మహిళలు 110 మంది మాత్రమే. బిహార్‌లో దేశంలోనే అత్యధికంగా 35 శాతం మేర మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నా.. మహిళా న్యాయాధికారుల సంఖ్య తక్కువగా ఉండడం గమనార్హం. బిహార్ తర్వాత గుజరాత్‌లో తక్కువ శాతం మహిళా న్యాయాధికారులు ఉన్నారు. ఇక్కడ మొత్తం 959 మంది న్యాయాధికారులు ఉండగా.. 148 మంది మాత్రమే మహిళా న్యాయాధికారులు కావడం ఆందోళనకరం.



పలు హైకోర్టుల్లో మహిళా న్యాయమూర్తుల సంఖ్య...

అలహాబాద్ (06), ఏపీ-తెలంగాణ (03), బాంబే (11), కోల్‌కతా (04), ఢిల్లీ (10), గౌహతి (01), గుజరాత్ (04), కర్ణాటక (03), కేరళ (05), మధ్యప్రదేశ్ (03), మద్రాస్ (11), ఒడిశా (01), పట్నా (02), పంజాబ్-హరియాణా (06), రాజస్థాన్ (02), సిక్కిం (01), జార్ఖండ్ (01).



దక్షిణాదిలో తెలుగు రాష్ట్రాలే టాప్...

దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోనే అత్యధిక శాతం మహిళా న్యాయాధికారులు పనిచేస్తుండటం విశేషం. తెలంగాణలో 197 మంది పురుష న్యాయాధికారులు పనిచేస్తుంటే, 155 మంది మహిళా న్యాయాధికారులు బాధ్యతలు నిర్వస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జూనియర్ సివిల్ జడ్జీల్లో 51.98 శాతం మంది మహిళలు ఉండటం విశేషం. ఆంధ్రప్రదేశ్‌లో 37.54 శాతం మంది మహిళా న్యాయాధికారులున్నారు. మొత్తం 549 మంది న్యాయాధికారులు పనిచేస్తుండగా, 208 మంది మహిళా న్యాయాధికారులున్నారు. ప్రస్తుతం ఉన్న జూనియర్ సివిల్ జడ్జీల్లో 44.13 శాతం మంది మహిళలు ఉన్నారు.

అమ్ముడుపోయిన ఆదినారాయణరెడ్డి దొంగా? దొరా?

- మంత్రి ఆది తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం
- 'ఓటుకు కోట్లు' కేసు తుట్టె కదలడంతో బాబుకు ముచ్చెమటలు
- చంద్రబాబు రాజకీయం అంతా వెన్నుపోట్లు, లొంగుబాట్లే..
- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పద్మజ ధ్వజం



సాక్షి, హైదరాబాద్: సంతలో పశువులా అమ్ముడుబోయిన మంత్రి ఆదినారాయణరెడ్డికి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి నారమల్లి పద్మజ ధ్వజమెత్తారు. చంద్రబాబు వేసిన బిస్కెట్లకు అమ్ముడుబోయిన ఆదినారాయణరెడ్డిని దొంగ అనాలా? దొర అనాలా? అని ఆమె ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు తన అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు మంత్రులతో అడ్డగోలు ఆరోపణలు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సంకల్ప యాత్రకు వస్తున్న ఆదరణను చూసి టీడీపీ నేతలు భయపడుతున్నారని.. అందుకే ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై నోరు పారేసుకుంటున్నారని విమర్శించారు. కేశవరెడ్డి స్కాం నుంచి తప్పించుకునేందుకు పార్టీ ఫిరాయించిన ఆదికి.. రాజీనామా చేసే దమ్ము లేదన్నారు. ఆదినారాయణరెడ్డి తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే రకమన్నారు. రామసుబ్బారెడ్డి, తాను చెరో 50–50 శాతం వాటాలు పంచుకుంటున్నామని మంత్రి ఆది చెబుతున్నారంటే అవినీతి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. మంత్రి అచ్చెన్నాయుడుకు శరీరం పెరిగింది కానీ మెదడు పెరగలేదన్న విషయం జగన్‌పై ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే అర్థమవుతోందన్నారు. మహిళలపై అత్యాచారాలకు పూనుకునే ఆంబోతులకు జగన్‌ను విమర్శించే నైతిక హక్కు ఎక్కడిదని ఆమె నిలదీశారు. జైలు శిక్ష పడిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, భూకబ్జాలకు పాల్పడిన ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, ఎమ్మెల్యే బోండా ఉమా, ఆర్థిక నేరాలకు పాల్పడిన వాకాటి నారాయణ రెడ్డి గురించి టీడీపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. చంద్రబాబుకు, వైఎస్ జగన్‌కు నక్కకు నాకలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. వందేళ్ల కాంగ్రెస్ పార్టీని ఎదిరించి.. వైఎస్సార్‌సీపీని స్థాపించి 67 స్థానాలు గెలిపించుకున్న వ్యక్తి వైఎస్ జగన్ అయితే.. వెన్నుపోట్లు, కుట్రలతో అడ్డదారుల్లో అందలం ఎక్కిన వ్యక్తి చంద్రబాబు అని ఆమె దుయ్యబట్టారు. ప్రజాసంకల్ప యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి టీడీపీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. కేంద్రం నుంచి ఏం సాధించారో చెప్పలేని పరిస్థితుల్లో చంద్రబాబు ఉన్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు.. ప్రజల కోసం తాను ఏంఏం చేశారో దర్జాగా చెప్పుకునే వారని గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడలేని అసమర్థ సీఎం..

నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ప్రత్యేక హోదా కోసం అలుపెరుగని పోరాటాలు చేశారని, ఇప్పుడు ఎంపీలతో రాజీనామాలు చేయించడానికి, కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కూడా సిద్ధమయ్యారని నారమల్లి పద్మజ చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో ఢీ కొట్టడానికి వైఎస్ జగన్ సిద్ధమన్నారు. ప్రత్యేక హోదాపై చంద్రబాబు మళ్లీ కొత్త డ్రామాలు మొదలుపెట్టారని ధ్వజమెత్తారు. ఓటుకు కోట్లు కేసు తుట్టె మళ్లీ కదలడంతో చంద్రబాబుకు ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో పోరాడలేని అసమర్థ సీఎం చంద్రబాబు అని దుయ్యబట్టారు. ఫిబ్రవరి 27తో చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చి 40 ఏళ్లైందని టీడీపీ నేతలు గొప్పగా చెప్పుకుంటున్నారని, కానీ అప్పట్లో చంద్రబాబుకు పందుల శాఖ ఇచ్చారని, అందుకే పందులను చేరదీసి కేబినెట్‌లో స్థానం కల్పించి రాష్ట్రం మీదకు ఉసిగొల్పుతున్నారని ఎద్దేవా చేశారు. బాబు రాజకీయ జీవితమంతా వెన్నుపోట్లు, లొంగుబాట్లేనన్నారు.

ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా?

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతంపేట(విశాఖ ఉత్తరం): 'విశాఖలో ఎన్నో సదస్సులు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం హంగూ ఆర్భాటాలే గానీ ఈ మూడేళ్లలో ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా?.. విశాఖలో ఎంతమందికి ఉద్యోగాలొచ్చాయి?' అని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ప్రశ్నించారు. అన్ని సంస్థలు, పరిశ్రమలు విజయవాడలోనూ, రాజధానిలో పెడతామని అనడం సరికాదన్నారు. అన్ని జిల్లాల్లోనూ అభివృద్ధి జరగాలన్నారు.

హోదా ఇవ్వకున్నా పెట్టుబడులొస్తున్నాయ్

ఎంపీ హరిబాబు

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా రాష్ట్రానికి పెట్టుబడులొస్తున్నాయని విశాఖ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.హరిబాబు పేర్కొన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించాక కూడా రాష్ట్రంలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హోదాకు, పెట్టుబడులకు సంబంధం లేదన్నారు. రాయితీలపై ఆధారపడి పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలుండరని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులివ్వడం లేదని టీడీపీ విమర్శలు చేయడం తగదన్నారు.

ఉద్యోగాల పేరుతో వసూళ్లు

గృహనిర్మాణ శాఖలో దందా

సాక్షి, అమరావతి : ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు వల వేస్తున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించకుండా లక్షల్లో వాటికి బేరం కుదుర్చుకుంటున్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో కొద్దిరోజులుగా ఈ దందా సాగుతోంది. ఔట్ సోర్సింగ్ పద్ధతిన సివిల్, ఐటీ విభాగాల్లో సహాయ ఇంజనీర్ పోస్టుల భర్తీకి ఇటీవల ఒక సొసైటీ ప్రకటన జారీ చేసింది. సహాయక ఇంజినీర్ల (సివిల్) ఉద్యోగానికి సివిల్ ఇంజినీరింగ్‌లో ఎంటెక్, బిఇ., బిటెక్, డిప్లొమా విద్యార్హతతో పాటు కన్‌స్ట్రక్షన్స్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలని పేర్కొంది. సహాయక ఇంజినీర్ల (ఐటి) ఉద్యోగానికి ఎంటెక్/బి.టెక్/సీఎస్‌సి/ఈసీఈ/బీసీఏ విద్యార్హతగా నిర్ణయించారు. డిగ్రీ అర్హతతో ఎంపికైన వారికి నెలకు రూ.30 వేలు, డిప్లొమా ఉన్న వారికి రూ.25 వేలు వేతనంగా పేర్కొన్నారు. ఆ సంస్థ నిర్వాహకులు కొందరు నిరుద్యోగులతో నేరుగా మాట్లాడుకుని వారి నుండి లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. వాస్తవానికి గృహ నిర్మాణ శాఖలో జిల్లా మహిళా సమాఖ్యల ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఎంపిక చేసేవారు. ప్రస్తుతం ఆ విధానానికి స్వస్తి పలికి ఎంపికలను ఒకే సొసైటీకి ఇవ్వడంతో ఈ అక్రమాలు జరుగుతున్నట్లు విమర్శలున్నాయి. ఈ విషయాన్ని ఆ శాఖ మంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లగా.. నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే సొసైటీని ఆ బాధ్యతల నుంచి తప్పిస్తామని సంబంధిత అధికారి తెలిపారు.

పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి

ఏపీజేఏసీ రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్

నెల్లూరు (పొగతోట): పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఏపీజేఏసీ రాష్ట్ర చైర్మన్, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం నెల్లూరు లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 11వ పీఆర్సీ కమిటీని నియమించాలని, డీఏలు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ ఇళ్ల స్థలాల తగాదాలను సాధారణ ఉద్యోగుల నివాస స్థలాలకు ముడిపెట్టొద్దన్నారు. కోర్టులతో చర్చించి కేబినెట్ ఆమోదం ద్వారా ఉద్యోగులకు ఇళ్లస్థలాలు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. సమావేశంలో ఏపీజేఏసీ జిల్లా చైర్మన్ చొప్పా రవీంద్రబాబు, జిల్లా కార్యదర్శి చేజర్ల సుధాకర్, ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యదర్శి అల్లంపాటి పెంచలరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
రాష్ట్రీయం
విజయవాడ
ఆదివారం | ఫిబ్రవరి | 25 | 2018
www.sakshi.com
13

ప్రపంచంలోనే అత్యంత విషపూరితమైన జెల్లీ ఫిష్ పేరు 'ఇరుకాండ్జి'. ఇది మనిషి గోరులో సగం పరిమాణంలో ఉంటుంది.

ప్లాస్టిక్ బీచ్..



కొత్తది కాదు.. చెత్తది

పణజీ: ఇవేవో కొత్త తరహా బీచులు...వెంటనే వెళ్లి చూసొద్దామని అనుకుంటున్నారా? అయితే మీరు పొరబడినట్టే..! గోవా బీచులు మొత్తం దేశంలోనే అధిక మోతాదులో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి ఉన్నాయి. ఈ బీచుల్లోనే అత్యధికస్థాయిలో ప్లాస్టిక్ అవశేషాలు, చెత్త కేంద్రీకృతమైనట్లు కొచ్చిలోని సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ) తాజా అధ్యయనం తేల్చింది. గోవా బీచుల్లోని ప్రతీ మీటర్ ఇసుకలో 25.47 గ్రాముల ప్లాస్టిక్ అవశేషాలున్నట్లు కనుగొన్నారు. దీనితో పాటు భారత్‌లోనే అత్యధికంగా ఇక్కడి బీచుల్లోనే ప్రతీ మీటర్‌కు 205.75 గ్రాములు/ఎం2- చొప్పున నైలాన్ చేపల వలలు, గాజు, ఈ-వ్యర్థాలు, స్టయిరోఫోమ్, థర్మోకోల్‌లతో కూడిన చెత్తా చెదారం ఉన్నట్టు వెల్లడించింది.

గోవా తర్వాతి స్థానాల్లో కర్ణాటక, గుజరాత్...

దేశవ్యాప్తంగా 7,516 కి.మీ మేర ఉన్న తీరప్రాంతంలోని బీచుల్లో 12 మంది సభ్యుల బృందం ఈ అధ్యయనం నిర్వహించింది. గోవాలోని 12 బీచులతో సహా, 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 254 బీచుల్లో పరిశీలన జరిపారు. ఇందులోని చెత్తా చెదారాన్ని ఆరు కేటగిరిల కింద వర్గీకరించారు. గోవా తర్వాత కర్ణాటకలోని 33 బీచుల్లో ప్లాస్టిక్, నైలాన్ వలలు, ఇతర వ్యర్థాలు ఎక్కువ మోతాదులో ఉన్నట్టు వెల్లడైంది. అక్కడి బీచుల్లో ప్రతీ మీటర్‌కు 21.91 గ్రాములు/ఎం2 చొప్పున చెత్త, ప్లాస్టిక్ అవశేషాలు కేంద్రీకృతమై ఉన్నాయి. ఈ జాబితాలో తర్వాతి స్థానంలో గుజరాత్‌లోని 12 బీచులున్నాయి. ఇక్కడ సగటున 12.62 గ్రాములు/ఎం2 వ్యర్థాలున్నట్లు స్పష్టమైంది. అండమాన్ నికోబార్, లక్షదీవులలోని బీచుల్లోనూ ప్లాస్టిక్ వ్యర్థాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

ఏయే రూపాల్లో...

ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రధానంగా ప్లాస్టిక్ కవర్లు, క్యారీబ్యాగులు, డిటర్జెంట్ సబ్బుల సాచెట్లు, పాల ప్యాకెట్లు, టూత్‌పేస్ట్, నూనె, ఇతర సౌందర్య సాధనాలు, ప్లాస్టిక్ వాటర్‌బాటిళ్ల రూపంలో ఉంటున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు, అవశేషాలతో బీచులకే కాకుండా సముద్ర జీవజాతులకు కూడా నష్టం వాటిల్లుతుందని నిపుణులు చెబుతున్నారు. సముద్ర పక్షులు, తాబేళ్లు, వేల్ చేపలు ,పగడపు దిబ్బలపై ప్రభావం చూపుతాయన్నారు. 'నిత్యావసర సరుకులు మొదలుకుని మిగతా వస్తువుల వరకు అన్నింటికీ ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. వాడేసిన తర్వాత బయట పడేసిన ఈ ప్లాస్టిక్ అంతా నదుల మీదుగా సముద్రాలను చేరుతోంది. వేడితో పాటు తేమ వాతావరణం కారణంగా బీచుల్లో విసిరేసిన ప్లాస్టిక్ చెత్త కాస్తా మైక్రో ప్లాస్టిక్‌ల కింద మారి సముద్రంలోకి చేరుతోంది' అని సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన పరిశోధకుడు పి.కళాధరన్ తెలిపారు. సముద్రంలోని ప్లాస్టిక్ అవశేషాల ప్రభావం మొత్తం ఏడు రకాల తాబేళ్లపై పడుతున్నట్లు, ఏడువందలకు పైగా సముద్ర జీవుజాతులు అంతరించేపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్టు మరో పరిశీలనలో వెల్లడైంది.

రెండేళ్లలోనే తుది కేటాయింపులు!



- దేశంలో నదీ జలాల వివాదాలపై ఒకే శాశ్వత ట్రిబ్యునల్‌తో సత్వర పరిష్కారాలు
- బిల్లు ఆమోదం పొందిన మూడు నెలల్లో పాత ట్రిబ్యునళ్లన్నీ రద్దు
- శాశ్వత ట్రిబ్యునల్ తీర్పే అంతిమ తీర్పుగా ఉండేలా చర్యలు
- మార్చిలోనే పార్లమెంట్‌లో బిల్లు పెట్టేలా కేంద్రం కసరత్తు

సాక్షి, హైదరాబాద్

అంతరాష్ట్ర నదీ జలాల వివాదాలను త్వరితగతిన పరిష్కరించడం, అవి వెలువరించిన తీర్పులను పక్కాగా అమలు చేసే దిశగా కేంద్రం కీలక ముందడుగు వేస్తోంది. దేశంలో అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలను విచారించడానికి ఏర్పాటైన వివిధ ట్రిబ్యునళ్లను రద్దు చేసి.. దేశవ్యాప్తంగా ఒకే శాశ్వత ట్రిబ్యునల్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు మార్చిలో జరుగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే.. బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని నిర్ణయించింది. అంతర్రాష్ట్ర జల వివాదాలపై రెండేళ్లలోనే తుది తీర్పు వెలువరించేలా గడువు నిర్దేశించాలన్న పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫార్సులను కూడా బిల్లులో పొందుపరిచింది. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిన అనంతరం మూడు నెలల వ్యవధిలోనే పాత ట్రిబ్యునళ్లన్నీ రద్దయి.. దేశవ్యాప్తంగా ఒకే ట్రిబ్యునల్ అమల్లోకి రానుంది.

ఆ తీర్పే అంతిమం..!

ప్రస్తుతం దేశవ్యాప్తంగా కృష్ణా, కావేరీ, వంశధార, మహాదాయి, రావి తదితర నదీ జలాల వివాదాలకు సంబంధించి ఎనిమిది ట్రిబ్యునళ్లు పనిచేస్తున్నాయి. అంతర్రాష్ట్ర జల వివాదాల చట్టం–1956 ప్రకారం.. నదీ జలాల పంపిణీపై ఏదైనా రాష్ట్రం తలెత్తిన అభ్యంతరాలను పరిశీలించి కేంద్రం ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేస్తూ వస్తోంది. అలా ఏర్పాటు చేసిన కృష్ణా ట్రిబ్యునల్ విచారణ ఏకంగా పదమూడేళ్లుగా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ వివాదాలకు తగిన పరిష్కారం దొరకలేదు. ప్రస్తుతమున్న అంతర్రాష్ట్ర జల వివాద పరిష్కార చట్టం–1956లోని సెక్షన్ 5(2) ప్రకారం.. వివాదంపై నివేదిక అందించడానికి ట్రిబ్యునల్‌కు ప్రాథమికంగా మూడేళ్ల గడువు ఉంది. ఏదైనా కారణంతో తుది నిర్ణయం వెలువరించలేకపోతే గడువును మరో రెండేళ్లు పొడిగించే అధికారం కేంద్రానికి ఉంది. ఇక ట్రిబ్యునల్ నిర్ణయంపై వాద, ప్రతివాదుల్లో ఎవరైనా విభేదిస్తూ సెక్షన్ 5 (3) కింద పునఃపరిశీలించాలని కోరితే.. దానిపై తీర్పు చెప్పడానికి మరో ఏడాది సమయం ఉంది. అప్పటికీ తుది నివేదిక ఇవ్వలేకపోతే కేంద్రం గడువు పొడిగించే వీలుంది. ఇందుకు నిర్దిష్ట కాలపరిమితి లేదు. అంటే గడువును నిరవధికంగా పొడిగించే వెసులుబాటు ఉంది. ప్రస్తుతం అలాగే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో త్వరగా జల వివాదాలను పరిష్కరించే దిశగా ఒకే ట్రిబ్యునల్ అంశం తెరపైకి వచ్చింది.

పటిష్టంగా కొత్త ట్రిబ్యునల్

ఒకే ట్రిబ్యునల్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న చట్టాలను సవరించి కొత్త చట్టాన్ని తెస్తోంది. దీనిపై ఇప్పటికే బిల్లును కూడా రూపొందించింది. దాని ప్రకారం...

- ప్రతిపాదిత శాశ్వత ట్రిబ్యునల్‌కు చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు ఆరుగురు సభ్యులు ఉంటారు. వీరిని సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నుంచి నియమిస్తారు.
- ఈ నియామకాల కోసం నలుగురు సభ్యులతో ప్రత్యేక ప్యానల్ లేదా కొలీజియం ఏర్పాటు చేయాలి. ఇందులో ప్రధానమంత్రి, లేదా ఆయన నియమించిన ప్రతినిధి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా ఆయన నియమించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ప్రతిపక్ష నాయకుడు, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సభ్యులుగా ఉండాలి.
- సభ్యులను తొలగించే అధికారం కూడా కొలీజియానికి ఉండాలి. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చైర్‌పర్సన్‌గా ఉండనున్నారు.
- ట్రిబ్యునల్ రెండేళ్లలో తీర్పు వెలువరించాలి.
- వివాదాలను పొడిగించడానికి వీలులేకుండా 'ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పే అంతిమం' అని చెబుతూ బిల్లులో కొత్తగా 6వ సెక్షన్‌ను కూడా చేర్చారు.
- ఈ ట్రిబ్యునల్ తీర్పు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో సమానం కాబట్టి అన్ని రాష్ట్రాలూ కట్టుబడి ఉండాల్సిందే.

'ఓటుకు కోట్లు'తో హోదా తాకట్టు

చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరుగ ధ్వజం



పట్నంబజారు(గుంటూరు): రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయలేని అసమర్థ సీఎం చంద్రబాబు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మేరుగ నాగార్జున ధ్వజమెత్తారు. హోదా కోసం పాటు పడుతున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై టీడీపీ నేతలు ఆరోపణలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. భాష రాని బుద్ధా వెంకన్న, జ్ఞానం లేని అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, జి.వి.ఆంజనేయుల ఉడత ఊపులకు భయపడేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. గుంటూరు అరండల్‌పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండెకరాల నుంచి దేశంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరుగా చంద్రబాబు నిలిచారని, ఈ విషయాన్ని అనేక సంస్థలు, సర్వేలు నిర్ధారించాయన్నారు. ఇదంతా ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిన చంద్రబాబు హోదాను తాకట్టుపెట్టిన విషయం అందరికీ తెలుసన్నారు. చంద్రబాబు, ఆయన పుత్రరత్నం లోకేశ్‌బాబు, మంత్రుల అవినీతికి తట్టుకోలేకపోతున్నామంటూ జపాన్‌కు చెందిన మకీ కంపెనీ ప్రతినిధులు చెప్పిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. హోదా కోసం నోరు మెదపలేక చంద్రబాబు అండ్ కో పిచ్చిపట్టిన కూతలు కూస్తున్నారని, అసలు టీడీపీ నేతలకు సిగ్గు ఉందా అని మండిపడ్డారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థో, పాథాలజీ పోస్టులకు అర్హులు కరువు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వైద్యవిధాన పరిషత్ పరిధిలోని వివిధ పోస్టులకు ఏపీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఆర్థోపెడిక్స్, పాథాలజీ పోస్టులకు అర్హులు కరువయ్యారు. ఈ పోస్టులకు పరీక్షలు రాసిన అభ్యర్థుల్లో ఒక్కరు కూడా నిర్దేశించిన అర్హత మార్కులు సాధించలేకపోయారు. శుక్రవారం విడుదల చేసిన ఈ ఫలితాల్లో ఇతర పోస్టులకు కూడా తగినంత మంది అభ్యర్థులు అర్హత సాధించకపోవడం విశేషం. సివిల్ అసిస్టెంట్ సర్జన్(గైనకాలజీ) పోస్టులు 36 ఉండగా 20 మంది మాత్రమే అర్హత సాధించారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్(అనస్థీషియా)లో 24 పోస్టులుండగా 13 మంది, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పెడియాట్రిక్స్‌లో 24 పోస్టులకు గాను 19 మంది, సివిల్ అసిస్టెంటు సర్జన్(జనరల్ మెడిసిన్)లో 19 పోస్టులకు గాను ఆరుగురు, సివిల్ అసిస్టెంట్ సర్జన్(జనరల్ సర్జరీ)లో 8 పోస్టులకు గాను ఐదుగురు, సివిల్ అసిస్టెంటు సర్జన్(ఈఎన్‌టీ)లో 7 పోస్టులకు ఏడుగురు అర్హత సాధించారు. అయితే సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఆర్థోపెడిక్స్‌లో 3 పోస్టులు, సివిల్ అసిస్టెంటు సర్జన్ పాథాలజీలో 8 పోస్టులుండగా.. వీటికి ఒక్కరూ అర్హత సాధించలేదు.

బెఫీ జాతీయ మహాసభలు ప్రారంభం



ర్యాలీలో పాల్గొన్న ఇండియన్ బ్యాంకు ఉద్యోగులు

సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్): ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(బెఫీ) 12వ జాతీయ మహాసభలు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభలను ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ బిస్వాస్ ప్రారంభించగా అధ్యక్షుడు కె.కృష్ణన్ సభకు అధ్యక్షత వహించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్ సంస్థలుగా మారుస్తూ ప్రధాని మోదీ కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరుస్తున్నారని మండిపడ్డారు. బెఫీ ఏపీ, తెలంగాణ ప్రధాన కార్యదర్శి పి.వెంకటరామయ్య మాట్లాడుతూ.. బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలకు, ఎన్‌పీఏలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, బెఫీ మాజీ అధ్యక్షుడు సదాశివన్‌పిళ్లై తదితరులు పాల్గొన్నారు.

రుణం కావాలా? కోరిక తీర్చు..!

- మహిళను వేధించిన టీడీపీ కౌన్సిలర్ భర్త
- గుడివాడలో ఘటన.. కేసు నమోదు



గుడివాడ టౌన్(గుడివాడ): రుణం కోసం వెళ్లిన మహిళను తన కోరిక తీర్చమని టీడీపీ కౌన్సిలర్ భర్త వేధించాడు. తన గోడును కౌన్సిలర్‌కు చెప్పుకోవడానికి వెళ్తే తిరిగి బాధితురాలిపైనే దాడి చేశారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గుడివాడలో జరిగింది. కేసు వివరాలను గుడివాడ వన్‌టౌన్ సీఐ రమణ శనివారం విలేకరులకు తెలిపారు. ఆయన కథనం మేరకు.. గుడివాడ పట్టణం 34వ వార్డు టీడీపీ కౌన్సిలర్ బొడ్డు శివశ్రీ భర్త బొడ్డు నారాయణ వార్డుకు చెందిన ఓ మహిళకు రుణం ఇప్పిస్తానని హామీ ఇచ్చి తిప్పించుకుంటున్నాడు. పది రోజుల కిందట రుణం గురించి మాట్లాడాలంటూ ఆ మహిళను ఇంటికి పిలిపించి లైంగికదాడికి యత్నించగా ఆమె అక్కడి నుంచి తప్పించుకుంది. కొన్నాళ్లుగా మానసిక క్షోభ అనుభవించిన ఆమె కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి విషయాన్ని కౌన్సిలర్ బొడ్డు శివశ్రీ దృష్టికి తీసుకెళ్లేందుకు వారి ఇంటికి వెళ్లింది. భర్తతో క్షమాపణ చెప్పిస్తానని లోపలికి పిలిచి తలుపులు వేసిన కౌన్సిలర్ శివశ్రీ.. భర్తతో కలసి బాధితురాలి బంధువులపై దోమలమందు హిట్ స్ప్రే చేసి, దాడికి తెగబడ్డారు. వారి నుంచి ఓ మహిళ తప్పించుకుని బయటకు వచ్చి కేకలువేయగా చుట్టుపక్కల వారు మిగిలినవారిని విడిపించారు. ఈ సంఘటనలో కౌన్సిలర్ శివశ్రీకి స్థానికులు దేహశుద్ధి చేశారని సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు బొడ్డు నారాయణ, అతని భార్య శివశ్రీపై ఐపీసీ 354, విషపదార్థాలతో దాడి, బెదిరింపులపై కేసు నమోదు చేశారు. శివశ్రీ ఫిర్యాదు మేరకు మరో ఏడుగురుపై కూడా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పూలింగ్‌కి భూములివ్వని రైతులపై కక్ష సాధింపు

- సీఆర్‌డీఏ అధికారులు అనైతికంగా వ్యవహరిస్తున్నారని రైతు మండిపాటు
- భూమి ఇవ్వకపోయినా రోడ్డు నిర్మించారని ఆవేదన
- రాష్ట్రపతి వివరణ కోరినా స్పందించని అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న రైతు తాతబాబు. పక్కన శ్రీమన్నారాయణ

సాక్షి, అమరావతి బ్యూరో/గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): రాజధాని కోసం భూములివ్వని రైతులపై రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) అధికారులు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని రైతు పాతూరి తాతబాబు ఆరోపించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం పర్యావరణవేత్త, సామాజిక ఉద్యమకారుడు పండలనేని శ్రీమన్నారాయణతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తాతబాబు మాట్లాడుతూ.. మందడం గ్రామంలో తన పేర 18.50 ఎకరాల భూమి ఉందన్నారు. లాండ్ పూలింగ్‌కు తాను అంగీకరించకపోవడంతో సీఆర్‌డీఏ అధికారులు తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పొలంలో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్లు తొలగించారని చెప్పారు. రాత్రికి రాత్రి దౌర్జన్యంగా తన భూమిలో రోడ్డు నిర్మించారని.. గ్రామంలోని చెత్తనంతటిని పొలంలో అడ్డగోలుగా పడేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తన భూమిని ఇతరులు తమదంటూ పూలింగ్‌కు ఇచ్చి కౌలు పొందినట్లు ఆలస్యంగా తెలిసిందన్నారు. పూలింగ్‌లో భూమి ఇవ్వకపోయినా తన భూమిలో ఏ విధంగా రోడ్లు వేస్తారని తాతబాబు ప్రశ్నించారు.

రాష్ట్రపతికి ఫిర్యాదు

ల్యాండ్ పూలింగ్ కోసం భూములివ్వని రైతులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తాతబాబు ధ్వజమెత్తారు. ఈ విషయంపై రాష్ట్రపతి గ్రీవెన్స్ సెల్‌కు ఫిర్యాదు చేశానని, వివరణ ఇవ్వాలని రాష్ట్రపతి కార్యాలయం కేంద్రానికి అక్కడి నుంచి కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించకుండా రెండు రోజుల కిందట 8 ఎకరాలలో రోడ్ల నిర్మాణం చేపట్టారని ఆవేదన వ్యక్తంచేశారు.

గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా బేఖాతర్

ప్రముఖ సామాజిక, పర్యావరణవేత్త శ్రీమన్నారాయణ మాట్లాడుతూ, చెరువులను, వాగులను పూడ్చుతూ రాజధాని నిర్మాణం చేపడుతున్నారని, వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కొండవీటి వాగు, పాల వాగు, కోటివాగులను పూడ్చవద్దని గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించినా ప్రభుత్వం పట్టించుకోకుండా వాగులతో పాటు చెరువులను కూడా పూడ్చివేస్తోందని విమర్శించారు.

ప్రాథమిక ఆరోగ్యానికి ప్రపంచ బ్యాంకు రుణం

- రూ.3,365 కోట్లు ఇవ్వాలని కోరిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం రూ.4,807 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో(సబ్‌సెంటర్స్) మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని యోచిస్తోంది. ఇందులో ప్రపంచ బ్యాంకు రుణం రూ.3,365 కోట్లు, రాష్ట్రం వాటా రూ.1,442 కోట్లు. రుణం కోసం ఇప్పటికే ప్రపంచ బ్యాంక్‌కు అధికారులు లేఖ రాశారు. ఈ నిధులతో ఆరోగ్య కేంద్రాల్లో అభివృద్ధి పనులను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం(పీపీపీ) విధానంలో చేయనున్నట్టు లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 1,157 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7,600కు పైగా ఉప కేంద్రాలు ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు నిధులతో వీటిని బలోపేతం చేయాలని భావిస్తున్నారు. ఇక్కడ మౌలిక వసతులు కల్పిస్తారు. నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమిస్తారు. ప్రసవాలకు లేబర్ రూమ్‌లను అభివృద్ధి చేస్తారు. జీవన శైలి వల్ల వచ్చే జబ్బులను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రంలో మధుమేహ పరీక్షలకు అవసరమైన గ్లూకోమీటర్, రక్తపోటును నిర్ధారించే బీపీ యంత్రాన్ని ఏర్పాటు చేస్తారు. వివిధ రకాల జబ్బులకు వైద్య పరీక్షలూ చేస్తారు. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టే ఈ కార్యక్రమానికి ఒక్కో పీహెచ్‌సీకి అదనంగా ఐదుగురు లేదా ఆరుగురు ఉద్యోగులను నియమించాల్సి ఉంటుంది. ఇప్పటికే పీపీపీ కింద పనులు దక్కించుకున్న కార్పొరేట్ సంస్థలు రూ.కోట్లు దండుకున్నాయి. ప్రపంచ బ్యాంకు రుణంతో చేపట్టే పనులను పీపీపీ కింద ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని సర్కార్ నిర్ణయించడం గమనార్హం.

మాతృభాషకు మంగళం..!

ప్రాథమిక పాఠశాలల స్థాయి నుంచే ఆంగ్ల మాధ్యమం



- హెచ్‌ఎంలు, యాజమాన్య కమిటీల నుంచి పత్రాలు
- తెలుగు భాషాభివృద్ధికి విఘాతమంటున్న నిపుణులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మాతృభాషను పరిపుష్టం చేయాల్సిన ప్రభుత్వం నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతోంది. ప్రజల కోరిక మేరకు ప్రాథమిక పాఠశాలల స్థాయి నుంచే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నామంటూ వారి నుంచే బలవంతంగా సంతకాల సేకరణ చేయిస్తోంది. ఈ పరిణామం తెలుగు భాషాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని నిపుణులు అంటున్నారు. ప్రైవేటు స్కూళ్లు, కొన్ని గురుకుల పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్ల మాధ్యమం అమలవుతోందని, వేల సంఖ్యలో ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్, తదితర పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని పాఠశాల విద్యాశాఖ గత అక్టోబర్ 5న జీవో 78 జారీ చేసింది. అయితే గ్రామీణ విద్యార్థులకు మాతృభాషలో బోధిస్తేనే అవగాహన, సృజనాత్మక పెరుగుతాయని నిపుణులు పేర్కొంటున్నా విద్యాశాఖ పట్టించుకోవడం లేదు. మున్సిపల్ స్కూళ్లలో ఇటీవల ఆంగ్ల మాధ్యమం పెట్టిన తర్వాతే చేరికలు పెరిగాయని, అందువల్లే అన్ని స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమం పెడుతున్నట్లు చెబుతోంది. అయితే పట్టణ, గ్రామీణ విద్యార్థుల్లో అవగాహన తదితర అంశాల్లో వ్యత్యాసం అధికంగా ఉంటుందన్న అంశాన్ని విస్మరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్రంలోని అన్ని ఎలిమెంటరీ స్కూళ్లలోనూ..

రాష్ట్రంలో 47 వేల వరకు ప్రభుత్వ స్కూళ్లు ఉన్నాయి. ఇందులో 37 వేల వరకు ప్రాథమిక పాఠశాలలు కాగా తక్కినవి ప్రాథమికోన్నత, హైస్కూళ్లు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో 2018–19 నుంచి ఒకటో తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమం ప్రారంభించాలని విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆయా స్కూళ్ల హెడ్మాస్టర్లు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీల నుంచి సంతకాలతో కూడిన పత్రాలను తీసుకుంటోంది. నిర్ణీత ప్రొఫార్మాను రూపొందించి అన్ని జిల్లాల డీఈవోలు, డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలకు ఆదేశాలు ఇచ్చి మరీ ఆ పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతానికి ఆంగ్ల మాధ్యమాన్ని తెలుగు మాధ్యమానికి సమాంతరంగా ప్రవేశపెడుతున్నట్లు చెబుతున్నా రానున్న కాలంలో తెలుగు మాధ్యమానికి మంగళం పాడే ప్రమాదముందని నిపుణులు అంటున్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు మాధ్యమంలో బోధన ఉండదని, పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలోనే బోధన సాగుతుందని గతేడాది మున్సిపల్ శాఖ డైరెక్టర్ కన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఒకేసారి అన్ని తరగతుల్లో తెలుగు మాధ్యమం ఎత్తేసి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో గందరగోళం ఏర్పడింది. తెలుగు మాధ్యమం పాఠ్యపుస్తకాల పంపిణీని కూడా నిలిపివేశారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో తెలుగు మాధ్యమం పుస్తకాలు విడుదల చేసి ఆంగ్ల మాధ్యమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం టెన్త్ పరీక్షలు రాయబోయే వారు దీనివల్ల తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆంగ్ల మాధ్యమం గురించి చర్చ జరిగినప్పుడు మాతృభాషను ఎత్తేయడం సరికాదని, ఆసక్తి ఉన్న వారి కోసం కావాలంటే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు టీచర్లకు శిక్షణ ఇప్పించి, ఎంపిక చేసిన 6,500 స్కూళ్లలో సమాంతరంగా ఆంగ్ల మాధ్యమం ప్రారంభించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక సక్సెస్ స్కూళ్లన్నిటిలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతూ తెలుగు మాధ్యమాన్ని ఎత్తేస్తూ జీవో జారీ చేసింది. దీనిపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో జీవోను ఉపసంహరించుకుంది. ఇప్పుడు ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతూ ఏర్పాట్లు చేస్తోంది.

హోదా కోసం మదీనాలో ప్రార్థనలు!

వైఎస్ జగన్‌తోనే హోదా సాధ్యమన్న ప్రవాసాంధ్రులు



మదీనా మసీదు వద్ద ప్రత్యేక హోదా పోస్టర్లు ప్రదర్శిస్తున్న ప్రవాసాంధ్రులు

సాక్షి, హైదరాబాద్: ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని సౌదీ అరేబియాలోని ప్రవాసాంధ్రులు మండిపడ్డారు. ప్రత్యేక హోదా- ఆంధ్రుల హక్కు' అంటూ నినదిస్తున్న నాయకుడు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఒక్కరే అని వారు కొనియాడారు. ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక హోదాను వెంటనే ప్రకటించాలని కోరుతూ సౌదీ అరేబియాలోని ప్రవాసాంధ్రులు మదీనా మసీదులో శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా వేమూరుకు చెందిన ఎన్‌ఆర్ఐ షేక్ సలీం మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర దిగ్విజయంగా కొనసాగాలని, ఆయన లక్ష్యం నెరవేరాలని మదీనాలో ప్రార్థనలు చేశామన్నారు. హోదా కోసం నాలుగేళ్లుగా వైఎస్సార్‌సీపీ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. చివరికి ప్రత్యేక హోదా అంటే జైలుకే అన్న చంద్రబాబు నోటితో హోదా ఇవ్వాల్సిందే అని చెప్పించిన ఘనత జగన్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ జలీల్, షేక్ ఫరీద్, మహమ్మద్ రిజ్వాన్, సాద్ బిన్ సుల్మీ, ఇర్ఫాన్, గఫార్, సయ్యద్ మున్వర్, అల్తాఫ్ హుస్సేన్, ఎండీ సిరాజ్, ఇర్షాన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి రౌండప్
విజయవాడ
ఆదివారం । ఫిబ్రవరి । 25 । 2018
www.sakshi.com
14

భూమ్మీద నివసిస్తున్న 10 లక్షల జాతుల జీవరాశుల్లో మొత్తం మూడు జాతుల జీవ రాశులు మాత్రమే నవ్వగలవు. అందులో మొదటి జాతి మనషులు కాగా, మిగతా రెండు జాతులు చింపాంజీలు, ఎలుకలు.

జైలులో ‘జ్ఞాన సాగరం’

చదువులకు నిలయంగా విశాఖ కేంద్ర కారాగారం ◆ బంగారు పతకాలు సాధించి సత్తా చాటుతున్న ఖైదీలు

వారంతా క్షణికావేశంలో ఏదో ఒక తప్పు చేసి జైలుకు వచ్చినవారే.. వారిలో కొందరు రిమాండ్ ఖైదీలు కాగా మరికొందరు.. వివిధ కేసుల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. దారితప్పిన వీరందరితో అక్షరాలు దిద్దిస్తూ వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతోంది.. విశాఖ కేంద్ర కారాగారం. వారిలో పరివర్తన కల్పించడానికి జైలులోనే ప్రత్యేక సౌకర్యాలు కల్పించి పాఠాలు బోధిస్తూ.. పరీక్షలు నిర్వహిస్తూ ఉన్నత విద్యావంతులవడానికి దారిచూపుతోంది. పదో తరగతి నుంచి పీజీ కోర్సుల వరకూ, కంప్యూటర్ కోర్సుల నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల వరకూ అందిస్తూ వారికి మార్గనిర్దేశం చేస్తోంది. ‘ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాం.. విశాఖ జైలులో’ అంటూ ఖైదీలు తమ తప్పుల్ని మరిచిపోయి అక్షర యోధులవుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీల చదువులపై ప్రత్యేక కథనం..


కేంద్ర కారాగారం


గ్రంథాలయంలో ఖైదీల కోసం సిద్ధంచేసిన పుస్తకాలు

ఆరిలోవ (విశాఖ తూర్పు): విశాఖ కేంద్ర కారాగారం.. విద్యాలయంగా అలరారుతోంది. ఇక్కడ రిమాండ్ ఖైదీలతో కలిపి మొత్తం 900 మంది వరకు ఖైదీలు ఉంటున్నారు. నేరారోపణలపై జైల్‌కు వచ్చినవారు, శిక్షపడినవారు కొన్నాళ్లు జైలులో ఉండాల్సిందే. అలాంటివారిలో అప్పటికే ఎవరైనా చదువుకుంటుంటే వారి చదువు మధ్యలో ఆగిపోకుండా కొనసాగించే వీలుంది. అసలు చదువుకోని వారికి కూడా అడల్ట్ ఎడ్యుకేషన్ పేరుతో అక్షర జ్ఞానం కలిగిస్తున్నారు. వీరికి ఓనమాలు నుంచి ప్రారంభించి.. చదవడం, రాయడం నేర్పుతున్నారు. వారి కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయుడిని నియమించారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి 4 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు.

చేతివృత్తిల్లోనూ ప్రత్యేక శిక్షణ

జైలులో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి 10 కంప్యూటర్లు అందుబాటులో ఉంచారు. ఎంఎస్ ఆఫీస్, ఎక్సెల్, పవర్‌పాయింట్ వంటివి నేర్పుతున్నారు. ఇటీవల 80మంది ఇందులో సర్టిఫికెట్లు కూడా అందుకున్నారు. చేతివృత్తుల్లోనూ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్లంబింగ్‌లో 30 మంది, వెల్డింగ్‌లో మరో 30 మంది ఖైదీలు శిక్షణ పొందుతున్నారు. వీరికి 45 రోజులపాటు శిక్షణ ఇస్తారు. ‘జ్ఞాన సాగరం’ అనే పేరుతో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. నైతిక విలువలు, సమాజ సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి నీతి కథలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, గొప్ప వ్యక్తుల స్వీయ చరిత్రలకు చెందిన పుస్తకాలను అందిస్తున్నారు. స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

పీజీలు చదివిన జీవిత ఖైదీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐవోఎస్) ద్వారా పదో తరగతి పరీక్షలకు 13 మంది ఖైదీలు సిద్ధమవుతున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ దూరవిద్య విభాగం ద్వారా 40 మంది డిగ్రీ, 13 మంది ఎంఏ తెలుగు చేస్తున్నారు. గత నాలుగేళ్లలో 40 మంది పీజీ, 120 మంది డిగ్రీ పూర్తి చేశారు. గతంలో ఓ జీవిత ఖైదీ పీజీలో బంగారు పతకం సాధించాడు. కొన్నాళ్ల క్రితం అతడు విడుదలయ్యాడు. చిలకలూరిపేట బస్ దగ్ధం కేసులో నిందితుడిగా ఉన్న చలపతిరావు విశాఖ జైల్‌లోనే ఇటీవల పీజీ పట్టా అందుకున్నాడు.

ఖైదీల్లో పరివర్తన కోసం..



ఖైదీల్లో పరివర్తన కల్పించడానికి చదువు ఉపయోగపడుతోంది. ప్రత్యేకంగా ఉపాధ్యాయుడిని నియమించి వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నాం. ఖైదీల చదువుకయ్యే ఖర్చు, ఫీజులు జైల్ సంక్షేమ నిధి నుంచే చెల్లిస్తున్నాం. ఇక్కడ చదువులు, శిక్ష పూర్తిచేసుకుని బయటకు వెళ్తున్నవారు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. వారు స్వయంఉపాధి పొందడానికి రుణాలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదించాం. ఆయన కూడా సానుకూలంగా స్పందించారు.

–ఎస్.రాహుల్, సూపరింటెండెంట్, విశాఖ కేంద్ర కారాగారం

నిరుద్యోగ సమస్య పరిష్కారం కోరుతూ వినూత్న ప్రదర్శన

పకోడి వండి విక్రయించిన యువత


పకోడి వేసి నిరసన తెలుపుతున్న యువత

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలని, దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువత శనివారం విజయవాడ లెనిన్‌సెంటర్ వద్ద పకోడి వండి విక్రయించి నిరసన తెలిపింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ అస్ఫర్ మాట్లాడుతూ..ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల్లో మోదీ, చంద్రబాబు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. నెలకు రూ.2,500 నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగుల సహనాన్ని ప్రభుత్వం పరీక్షిస్తుందన్నారు. ఏఐవైఎఫ్ నాయకులు మోతుకూరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ..యువతను పట్టించుకోకుండా మోదీ, చంద్రబాబు విదేశీ పర్యటనలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని దుయ్యబట్టారు. ధర్నాలో ఏఐవైఎఫ్ నాయకులు పటమట సురేష్, బొక్కా ప్రభాకర్, సుభానీ, క్రాంతికుమార్, చిన్నారావు, శివకుమార్, ఆంజనేయులు, కొండయ్య పాల్గొన్నారు.


సాహితీ సదస్సులతో హింసకు తావులేని సమాజం

అంతర్జాతీయ ఆంగ్ల సాహితీ సదస్సులో వక్తలు

గుంటూరు ఎడ్యుకేషన్: అంతర్జాతీయ సాహితీ సదస్సుల ద్వారా హింసకు తావులేని సమాజం ఏర్పడుతుందని వక్తలు తెలిపారు. గుంటూరులోని జేకేసీ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ‘నోవెల్ ఇష్యూస్ ఇన్ ఇండియన్ రైటింగ్ ఇన్ ఇంగ్లీష్’ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సాహితీ సదస్సు శనివారంతో ముగిసింది. సదస్సు రెండో రోజున వివిధ దేశాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు, కవులు, సాహితీ విమర్శకులు మానవ హక్కులతో పాటు బాలలు, మహిళలు, పర్యావరణ పీడిత ప్రజలకు సంబంధించి తాము రాసిన పత్రాలపై తమ భావాలను పంచుకున్నారు. ఐరనీ అండ్ హ్యూమన్ టు డాక్టర్ ఆర్‌కే.నారాయణ్, రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ ఎంకరేజింగ్ టాలెంటెడ్ రైటర్స్, అనితా దేశాయ్ రాసిన నవల నుంచి వై.సుమిత్ర మారిటల్ డిజార్మనీపై ప్రసంగించారు. తెలంగాణకి చెందిన మన్సూర్ ఆంజనేయులు ట్రెడిషన్స్ అండ్ హ్యూమన్ వేల్యూస్ ఇన్ ఇండియన్ రైటింగ్స్‌పై మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మధు కామ్రా మాట్లాడుతూ.. ఇటువంటి సదస్సుల ద్వారా మనుషుల మధ్య ప్రాంతాలకు అతీతంగా మానవీయ విలువలు పెంపొందుతాయని చెప్పారు. సదస్సు నిర్వాహకులు పరుచూరి గోపీచంద్, పంచుమర్తి నాగ సుశీల మాట్లాడుతూ.. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహించిన సదస్సుకు కవులు, సాహితీవేత్తల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఆదర్శ్ ప్రెస్ నిర్వాహకుడు సుదర్శన్ పాల్గొన్నారు.

ప్రముఖ కథా రచయిత మునిపల్లె రాజు కన్నుమూత

- 2006లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు
- నేడు అంత్యక్రియలు



హైదరాబాద్: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కథా రచయిత మునిపల్లె రాజు (92) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజు శనివారం హైదరాబాద్ సైనిక్‌పురిలోని స్వగృహంలో మృతి చెందారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబసభ్యులు తెలిపారు. ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన రాజు 1925లో జన్మించారు. తెనాలిలో బాల్యం గడిపారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాజుకు కళలు, సాహిత్య విభాగంలో 2006లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆయన సాహితీ రంగంలో చేసిన కృషికి జ్యేష్ఠ లిటరసీ అవార్డు, శాస్త్రి మెమోరియల్ అవార్డు, తెలుగు విశ్వ విద్యాలయ అవార్డు(రెండుసార్లు) గోపీచంద్ అవార్డు, ఆంధ్ర సారస్వత సమితి తదితర అవార్డులను అందుకున్నారు.

‘పెద్దలే’ లబ్ధిదారులు

- పట్టణ ప్రాంత పేదల ఇళ్ల నిర్మాణంలో వంచన
- ఒక్కో చదరపు అడుగుకు రూ.1,700 ఖర్చు చేస్తారట!
- అందులో సగం ఖర్చుతోనే ఇల్లు కట్టొచ్చంటున్న అధికారులు
- నిర్మాణ సంస్థలకు, ప్రభుత్వ పెద్దలకు అపరిమిత లబ్ధి



సాక్షి, అమరావతి: పట్టణ ప్రాంతాల్లో పేదల కోసం చేపట్టే ఇళ్ల నిర్మాణాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విధానం లోపభూయిష్టంగా ఉందని సాక్షాత్తూ అధికార వర్గాలే చెబుతున్నాయి. పట్టణాల్లో ఇళ్ల నిర్మాణానికి షేర్ వాల్ టెక్నాలజీని ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో జారీ చేసింది. ఈ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణాలకు ఇప్పటిదాకా స్టాండర్డ్ షెడ్యూల్ రేట్ (ఎస్ఎస్ఆర్) లేదని ఇంజనీర్లు స్పష్టం చేశారు. అయినా సరే నిర్మాణ సంస్థలకు భారీగా ప్రయోజనం కలిగేలా ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయాన్ని ప్రభుత్వం రూ.7.66 లక్షలుగా నిర్ధారించింది. జిల్లా యూనిట్‌గా టెండర్లను ఆహ్వానించాలని ఆదేశించింది. టెండర్లలో ఎస్కలేషన్ క్లాజ్‌ను వర్తింపజేయాలని పేర్కొనడం గమనార్హం. ఇప్పటికే షేర్ వాల్ టెక్నాలజీ పేరుతో భారీ ధరను నిర్ణయించినప్పటికీ మళ్లీ ఎస్కలేషన్ క్లాజ్‌ను వర్తింపజేస్తామనడం పట్ల అధికార యంత్రాంగం విస్మయం వ్యక్తం చేస్తోంది.

రూ.3 లక్షలతో ఇల్లు నిర్మించొచ్చు

పేదల ఇళ్ల నిర్మాణం లేదా ఇతర పథకాల్లో ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా, లబ్ధిదారుల వాటా తక్కువగా ఉండడం సర్వసాధారణం. కానీ, పట్టణ ప్రాంత పేదల ఇళ్ల నిర్మాణంలో అందుకు భిన్నంగా ఉండడం గమనార్హం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.లక్ష మేర రాయితీగా ఇస్తోంది. అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన వాటా రాయితీగా ఇస్తుంది. లబ్ధిదారుడు తన వాటా కింద రూ.లక్ష చెల్లించాలి. రూ.3 లక్షలతో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వొచ్చు.

లబ్ధిదారుల వాటా ఎక్కువ

ప్రధానమంత్రి ఆవాస్ యోజన–ఎన్టీఆర్ నగర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం 300 చదరపు అడుగులు, 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగులు.. ఇలా మూడు కేటగిరీల్లో నిర్మించాలని నిర్ణయించింది. పట్టణ ప్రాంతాల్లో మొత్తం 5 లక్షల గృహాలను షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మించాలని తీర్మానించారు. మౌలిక సదుపాయాలు, ఇళ్ల స్థలం వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ప్రాజెక్టు వ్యయం రూ.38,265.88 కోట్లు. ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా రూ.13,035 కోట్లు, కేంద్ర సర్కారు వాటా రూ.7,500 కోట్లు, లబ్ధిదారుల వాటా రూ.17,730.88 కోట్లుగా నిర్ధారించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, రాష్ట్ర ప్రభుత్వం భరించే వాటా కంటే లబ్ధిదారుల వాటా ఎక్కువగా ఉండటం గమనార్హం. లబ్ధిదారులు చెల్లించాల్సిన రూ.17,730.88 కోట్లను బ్యాంకుల నుంచి రుణాలుగా మంజూరు చేస్తారు. వాయిదాల రూపంలో తిరిగి బ్యాంకులకు చెల్లించాల్సి ఉంటుంది.

పేదలు అప్పులపాలు కావాల్సిందేనా?

మూడు కేటగిరిల్లో ఒక్కో యూనిట్‌కు(ఇల్లుకు) రూ.7.66 లక్షల వ్యయం అవుతుండగా, ఇందులో కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.2.61 లక్షలు, లబ్ధిదారుడు రూ.3.55లక్షలు భరించాల్సి ఉంటుంది. 430 చదరపు అడుగుల నిర్మాణానికి గాను ఒక్కో చదరపు అడుగుకు రూ.1,700 ఖర్చు చేయాలని నిర్ణయించారు. ఇది చాలా ఎక్కువని, ఇందులో సగం ఖర్చుతోనే ఇంటి నిర్మాణం పూర్తిచేయొచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. కమీషన్లు కొట్టేసేందుకే ప్రభుత్వ పెద్దలు వ్యయాన్ని భారీగా పెంచారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధిక వ్యయం వల్ల లబ్ధిదారుల అప్పులపాలు కావడం ఖాయమని అంటున్నారు.

ఎస్కలేషన్ క్లాజ్ ఎందుకో?

షేర్ వాల్ టెక్నాలజీ అంటే గోడలకు ప్లాస్టరింగ్ చేయాల్సిన పని లేదని, కూలీల అవసరం కూడా తక్కువని చెబుతున్నారు. ఈ పరిజ్ఞానంతో 15 నెలల్లోనే ఇల్లు నిర్మించవచ్చని ప్రభుత్వం పేర్కొంది. త్వరగా నిర్మాణాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఎస్కలేషన్ క్లాజు ఎందుకు పెట్టాల్సి వచ్చిందని అధికారులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాను వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణంగా సేకరించనున్నారు.

లబ్ధిదారు చెల్లించాల్సిన వాటా (రూ.లలో)

కేటగిరీ	లబ్ధిదారు వాటా
300 చదరపు అడుగులు	2,65,000
365 చదరపు అడుగులు	3,65,000
430 చదరపు అడుగులు	4,65,000


వివరాలు వెల్లడిస్తున్న రవీస్ అమెరికన్ క్యాన్సర్ కేర్ వైద్యులు

ప్లేట్‌లెట్స్ ఎక్కించడమే మార్గం కాదు

- ‘ఎప్లాస్టిక్ ఎనీమియా’పై రవీస్ అమెరికన్ క్యాన్సర్ కేర్ వైద్యులు
- ప్రాథమిక దశలో గుర్తిస్తే మందులతో నయం చేయొచ్చని వెల్లడి

సాక్షి, అమరావతి: బోన్‌మారో ఫెయిల్యూర్ సిండ్రోమ్ (ఎప్లాస్టిక్ ఎనీమియాగా చెప్పుకునే రక్తహీనత జబ్బు) అనగానే చాలామంది హడలిపోతున్నారని, కానీ ఆధునిక వైద్య పద్ధతులతో దీని నుంచి సులభంగా బయట పడొచ్చని రవీస్ అమెరికన్ క్యాన్సర్ కేర్ ఆస్పత్రికి చెందిన రక్తవ్యాధుల నిపుణులు డా.రవికిరణ్ బొబ్బా తెలిపారు. చాలా మంది దీనికి ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక్కటే మార్గమని, లేదంటే జీవితాంతం రక్తం ఎక్కించుకోవడం, ప్లేట్‌లెట్స్ ఎక్కించుకోవాల్సి ఉంటుందని భావిస్తున్నారని చెప్పారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే మందులతోనే నయం చేయొచ్చని తెలిపారు. శనివారం ఆయన హెమటో పెథాలజిస్ట్ డా.స్వాతీ యార్లగడ్డతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎప్లాస్టిక్ ఎనీమియా ఎక్కువగా జన్యుపరమైన సమస్యలతో వస్తుందని, ఇటీవల ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాలు, పెస్టిసైడ్స్ వల్ల కూడా వస్తోందని చెప్పారు.

సంస్థ ఉన్నతిలో హెచ్‌ఆర్‌ఎం కీలకం

- ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఎస్.విజయరాజు

ఏఎన్‌యూ (గుంటూరు): మానవ వనరుల నిర్వహణ (హెచ్‌ఆర్‌ఎం) విభాగం ప్రాతినిధ్యం లేకుండా ఏ సంస్థ ఉన్నతినీ ఆశించలేమని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఎస్.విజయరాజు అన్నారు. సంస్థ కార్యకలాపాల్లో హెచ్‌ఆర్‌ఎం కీలకమని చెప్పారు. ఏఎన్‌యూ ఆర్ట్స్, కామర్స్, లా కళాశాల ఎంహెచ్‌ఆర్‌ఎం విభాగం ఆధ్వర్యంలో ‘డిజిటల్ యుగంలో మానవ వనరుల నిర్వహణ’ అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. ఆచార్య విజయరాజు మాట్లాడుతూ.. మానవ వనరుల నిర్వహణ క్లిష్టమైన అంశమన్నారు.

బోటు దగ్ధం.. ఒకరి సజీవదహనం

- ముగ్గురికి గాయాలు
- మరమ్మతులు చేస్తుండగా అగ్నిప్రమాదం
- విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో దుర్ఘటన



పాత పోస్టాఫీసు (విశాఖ దక్షిణ): విశాఖ ఫిషింగ్ హార్బర్ 4వ నంబరు జెట్టీ మీద నిలిపి ఉంచిన మరబోటు శనివారం రాత్రి దగ్ధమైంది. ఈ బోటులో చెక్క పని చేసేందుకు వచ్చిన కార్మికుడు పొట్టి చిన్ని (32) మంటల్లో చిక్కుకుని సజీవదహనమయ్యాడు. అతనితో పాటు పనిచేయడానికి వచ్చిన దౌలపల్లి చిన జంపన్న, అంకాన శేషుబాబులకు 40–50 శాతం గాయాలు కాగా, సూరాడ అప్పారావుకు 20 శాతం శరీరం కాలింది. బోటులో పనికి దిగిన మరో ఇద్దరు గణగళ్ల రాము, చినకొండ సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. తోలాడకొండకు చెందిన బోటు వేట సాగించి శుక్రవారం రేవుకు చేరుకుంది. సోమవారం తెల్లవారుజామున తిరిగి బోటును వేటకు పంపేందుకు శనివారం మధ్యాహ్నం నుంచి బోటులో ఉన్న పాత ఆయిల్ ట్యాంకులను తొలగించి కొత్త వాటిని అమర్చే పనిని కార్మికులు చేపట్టారు. కటింగ్ యంత్రంతో పాత డీజిల్ ఆయిల్ ట్యాంకుల మూతలను, తుప్పుపట్టి బిగుసుకుపోయిన బోల్టులను కోస్తున్న సమయంలో నిప్పురవ్వలు చెలరేగాయి. దీంతో ఆయిల్ ట్యాంకులో ఉన్న సుమారు 20 లీటర్ల డీజిల్‌కు నిప్పంటుకుంది. దీంతోపాటు ఇన్వర్టరు కూడా పేలిపోయింది. బోటు కాలిపోవడంతో సుమారు రూ.30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బోటు యజమాని తెలిపాడు.

కాకినాడ నుంచి వచ్చి..

కాగా, మంటల్లో సజీవదహనమైన పొట్టి చిన్నికి భార్య రామలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాకినాడ నుంచి బతుకుతెరువు కోసం ఆరు నెలల క్రితం విశాఖపట్నం వచ్చినట్టు భార్య రామలక్ష్మి తెలిపింది. వీరు ఫిషింగ్ హార్బర్‌కు సమీపంలో ఉన్న కొత్త జాలరిపేటలో ఉంటున్నారు.

కిక్కెక్కించే ‘కమీషన్’..!

- కమీషన్ 7 నుంచి ఏకంగా 18 శాతానికి పెంపు
- మెమో జారీ చేసిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- ప్రతిఫలంగా సర్కారు పెద్దలకు భారీగా లబ్ధి
- రూ.50 కోట్ల ముడుపులు ఇచ్చిన వైన్ డీలర్స్ అసోసియేషన్!



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మద్యం వ్యాపారులకు ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ప్రస్తుతం వారికి ఇస్తున్న 7 శాతం కమీషన్‌ను ఏకంగా 18 శాతానికి పెంచేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంఓ) చేసిన సిఫార్సును ఉటంకిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తాజాగా మెమో జారీ చేశారు. మద్యం అమ్మకాలను ప్రోత్సహించేలా వ్యాపారులకు కమీషన్ పెంచడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కమీషన్ పెంచినందుకు ప్రతిఫలంగా వైన్ డీలర్స్ అసోసియేషన్ ప్రభుత్వ పెద్దలకు భారీగా ముడుపులు ముట్టజెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యాపారుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తోందన్న ఆరోపణలు ఊతమిస్తూ కమీషన్‌ను ఒకేసారి రెండున్నర రెట్లు పెంచేయడం గమనార్హం. కమీషన్‌ను 7 శాతం నుంచి 18 శాతానికి పెంచినందుకు గాను వైన్ డీలర్స్ అసోసియేషన్ ప్రభుత్వ పెద్దలకు రూ.50 కోట్లు అందజేసినట్లు మద్యం సిండికేట్లు బాహాటంగానే చెబుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 4,380 మద్యం దుకాణాలు, 779 బార్లు ఉన్నాయి. కమీషన్ పెంచినందుకు ప్రతిఫలంగా ఒక్కో మద్యం దుకాణం నుంచి రూ.లక్ష, బార్ నుంచి రూ.లక్షన్నర చొప్పున వసూలు చేశారు. ఈ వసూళ్లలో గుంటూరుకు చెందిన ఓ మద్యం వ్యాపారి కీలక పాత్ర పోషించారు. కమీషన్ పెంచాలంటూ ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలను కోట్ చేసిన మెమో కాపీని అన్ని మద్యం దుకాణాలకు పంపించారు.

ఇక లిక్కర్ విక్రయాల జోరు

కమీషన్ పెంపు ద్వారా వ్యాపారులకు మరింత ప్రోత్సాహం లభించి, మద్యం అమ్మకాలు పుంజుకుంటాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. రాష్ట్రంలో గత ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలు రూ.13,640 కోట్లకుపైగా జరిగాయి. ఇందులో రూ.954.8 కోట్లు కమీషన్ కింద మద్యం వ్యాపారులకు అందాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.17 వేల కోట్లకు పైగా విలువైన లిక్కర్ విక్రయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కమీషన్‌ను 18 శాతానికి పెంచడంతో వ్యాపారులకు రూ.3,060 కోట్లు దక్కనున్నాయి.

● తెలంగాణ

కమనీయం శ్రీలక్ష్మీనృసింహుల కల్యాణం

పట్టు వస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



సాక్షి, యాదాద్రి: రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం శనివారం కమనీయంగా జరిగింది. ఉదయం 11 గంటలకు కొండపైన ఉన్న బాలాలయంలో, రాత్రి 10.30 గంటలకు యాదగిరిగుట్ట పట్టణంలోని పాత హైస్కూల్ మైదానంలో భక్తుల మధ్య అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. హనుమంత సేవ, గజవాహనాలపై శ్రీలక్ష్మీనరసింహుడు కల్యాణ నరసింహుడిగా ఊరేగాడు. స్వామి, అమ్మవార్లకు ప్రభుత్వం తరఫున దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అర్చకులు ముందుగా స్వామి, అమ్మవార్లకు కంకణధారణ చేసి తర్వాత మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డిలకు కంకణాలను కట్టారు. ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈఓ గీతారెడ్డిలకు కల్యాణ సంకల్పం చేశారు. రాత్రి 9.08 గంటలకు స్వామికి బంగారు యజ్ఞోపవీతధారణ చేశారు. 9.43కు తులా లగ్న పుష్కరాంశ సుముహూర్తాన వేదమంత్రోచ్చరణల మధ్య మాంగళ్యధారణ గావించారు.

ఇక చిటికెలో నేరస్తుల చిట్టా

దేశవ్యాప్తంగా ఉన్న క్రిమినల్స్ వివరాలు అందుబాటులోకి

సాక్షి, హైదరాబాద్: దేశంలోని వివిధ ప్రాంతాల్లో నేరాలకు పాల్పడుతూ తప్పించుకొని తిరిగే అంతర్రాష్ట్ర నేరస్తులను పోలీసులు ఇకపై గుర్తించడం, వారి వివరాలు సేకరించడం సులభం కానుంది. కేంద్ర హోంశాఖ అమలు చేస్తున్న క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్) ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్లలోనూ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో క్రిమినల్స్ వివరాలన్నీ డేటా బేస్‌లోకి వచ్చేశాయి. దీంతో నేరస్తుల వివరాలను అన్ని రాష్ట్రాల పోలీసులు సులువుగా తెలుసుకోనున్నారు. కేంద్ర హోంశాఖ 2009లో ప్రారంభించిన సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టును ఇప్పటివరకు దశలవారీగా అమలు చేస్తూ వచ్చారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌కు ఇంటర్నెట్ సౌకర్యం, కంప్యూటర్లు, ఎఫ్ఐఆర్‌ల అప్‌లోడ్, నేరస్తుల వివరాలు... ఇలా తొమ్మిది రకాల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో అప్‌డేట్ చేస్తూ వచ్చారు. తొమ్మిదేళ్ల తర్వాత ప్రతి రాష్ట్రంలోని నేరస్తుల డేటా, వారికిపడ్డ శిక్షలు, పెండింగ్‌లో ఉన్న కేసులు, నిందితులు, పరారీలో ఉన్న నేరస్తుల వివరాలు, ప్రస్తుతం ఆ కేసుల స్టేటస్ వంటివన్నీ సీసీటీఎన్ఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు.

మార్చి మొదటి వారం నుంచి...

దేశంలోని అన్ని రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతాల్లోని అన్ని పోలీసుస్టేషన్లకు మార్చి మొదటి వారం నుంచి సీసీటీఎన్ఎస్ డేటా బేస్ అందుబాటులోకి రానుంది. రూ. 2 వేల కోట్లతో అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్టులో 20 వేల పోలీస్‌స్టేషన్ల నుంచి డేటా అప్‌లోడ్ అయింది. 5 వేల మంది అధికారులు డేటాను చూసేలా అవకాశం కల్పించారు. ఎఫ్ఐఆర్, ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్, చార్జిషీట్, ఇంటర్‌లింక్ పోలీస్‌స్టేషన్, రాష్ట్ర, దేశ డేటాబేస్ సెంటర్ లింకులు, వాహనాల డేటా, వాటికి అనుసంధానమైన ఆధార్ వివరాలు, పాస్‌పోర్టు డేటా, మొదలైన 44 రకాల వివరాలను ఈ ప్రాజెక్టు ద్వారా పొందేలా సమకూర్చారు.

20 లక్షల మంది నేరస్తులు...

దేశవ్యాప్తంగా ఏకంగా 20 లక్షల మంది ఆర్గనైజ్‌డ్ అఫెండర్స్ (వ్యవస్థీకృత నేరస్తులు) ఉన్నట్లు కేంద్ర హోంశాఖ వర్గాల ద్వారా తెలిసింది. తెలంగాణలో 1.8 లక్షల మంది, ఆంధ్రప్రదేశ్‌లో 2.2 లక్షల మందికిపైగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే నిందితులున్నట్లు సమాచారం.

‘ఫార్మా’ వృద్ధికి ఊతమిస్తాం

బయో ఆసియా సదస్సులో కేంద్ర మంత్రి ప్రభు

సాక్షి, హైదరాబాద్: ఫార్మా రంగంలో పరిశ్రమల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూనే సామాన్యుడి వైద్య ఖర్చులు పెరగకుండా చూడాల్సిన అవసరముందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేశ్ ప్రభు పేర్కొన్నారు. ఫార్మా రంగం 20 ఏళ్లలో అన్నివిధాలుగా అభివృద్ధి చెందిందని, మారుతున్న ప్రపంచంలో ఈ రంగంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు పరిశ్రమ సిద్ధంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న బయో ఆసియా సదస్సులో శనివారం సురేశ్ ప్రభు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మనిషి ఆయుఃప్రమాణాలు పెరుగుతున్న తీరు ఫార్మా రంగానికి డిమాండ్ కల్పిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఆరోగ్య పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా దాదాపు లక్ష వెల్‌నెస్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆరేడు గ్రామాలకు ఒకటి చొప్పున ఏర్పాటయ్యే ఈ కేంద్రాలు వైద్యాన్ని సామాన్యుడి చెంతకు తీసుకుపోవడంతోపాటు ఫార్మా కంపెనీలకు కొత్త మార్కెట్లను సృష్టిస్తాయని చెప్పారు.

బులెటిన్ బోర్డ్

సీఆర్ఐడీఏలో 28 ఖాళీలు

హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో ఉన్న సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ (సీఆర్ఐడీఏ)... 28 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** యంగ్ ప్రొఫెషనల్ (2)-21, యంగ్ ప్రొఫెషనల్ (1)-6, ఆఫీస్ అసిస్టెంట్-1.
- **వేతనం:** యంగ్ ప్రొఫెషనల్ (2)-రూ.25,000; యంగ్ ప్రొఫెషనల్ (1), ఆఫీస్ అసిస్టెంట్-రూ.15,000.
- **విభాగాలు:** అగ్రికల్చరల్ ఎకనమిక్స్, బయో ఇన్ఫర్మేటిక్స్, సాయిల్ సైన్స్/ఆగ్రోనమీ/ఆగ్రోఫారెస్ట్రీ, మెటియొరాలజీ, సాయిల్ అండ్ వాటర్ కన్జర్వేషన్, రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్, అగ్రికల్చర్, ప్లాంట్ బయోకెమిస్ట్రీ, అగ్రికల్చర్ మైక్రోబయాలజీ, అగ్రికల్చరల్ బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఈఆర్పీ, ఐపీఆర్, టాక్సేషన్/ఇన్సూరెన్స్.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను అనుసరించి మాస్టర్స్ డిగ్రీ/బ్యాచిలర్ డిగ్రీ/డిప్లొమా. అలాగే నిబంధనల మేర అనుభవం, సంబంధిత రంగాల ప్రత్యేకాంశాల్లో నైపుణ్యం తదితర అర్హతలుండాలి.
- **వయసు:** ఇంటర్వ్యూ తేదీ నాటికి 21-45 ఏళ్ల లోపు ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్లో చూపిన నమూనా దరఖాస్తుపత్రంలో వివరాలు నింపి, దానికి సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి నేరుగా వాకిన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలి.
- **ఎంపిక:** వాకిన్ ఇంటర్వ్యూ.
- **వాకిన్ ఇంటర్వ్యూ తేదీ:** పోస్టు, విభాగాన్ని బట్టి మార్చి 12-14, 2018.
- **వాకిన్ వేదిక:** ఐసీఏఆర్-సీఆర్ఐడీఏ, సంతోష్‌నగర్, సైదాబాద్ పీవో, హైదరాబాద్-500059.
- **వెబ్‌సైట్:** www.crida.in

నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీలో 10 ఖాళీలు

న్యూఢిల్లీలోని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్).. 10 రీసెర్చ్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇది కేంద్ర ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖకు చెందింది.

- **పోస్టు-ఖాళీలు:** రీసెర్చ్ అసోసియేట్ (ఆర్ఏ)-5; రీసెర్చ్ ఫెలో (ఆర్ఎఫ్)-5.
- **స్టైపెండ్:** ఆర్ఏ-రూ.36,000; ఆర్ఎఫ్-రూ.25,000. దీంతోపాటు డీఎస్‌టీ/ఎంవోఈఎస్ నిబంధనల ప్రకారం హెచ్ఆర్ఏ, మెడికల్ అలవెన్సులు ఉంటాయి.
- **అర్హతలు:** జియాలజీ/జియోఫిజిక్స్/సిస్మాలజీ/ఫిజిక్స్/కంప్యూటర్స్‌లో మాస్టర్స్ డిగ్రీ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్/కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బీఈ/బీటెక్ లేదా తత్సమాన విద్యలో ఉత్తీర్ణత. నెట్/గేట్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. అలాగే రీసెర్చ్ అసోసియేట్స్‌కు ఏదైనా అకడమిక్ ఇన్‌స్టిట్యూషన్/సైన్స్ అండ్ టెక్నాలజీ ఆర్గనైజేషన్‌లోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో నోటిఫికేషన్ వెలువడిన 15 రోజుల్లోపు.
- **వెబ్‌సైట్:** www.moes.gov.in

సరికొత్త సాంకేతిక విప్లవం




యావత్ ప్రపంచం సరికొత్త టెక్నాలజీ యుగంలోకి ప్రవేశించింది. కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ల విప్లవం తర్వాత ఇప్పుడు కృత్రిమ మేధ (ఏఐ), రోబోటిక్స్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతూ వినియోగంలోకి వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా యంత్ర పరికరాల ఉత్పాదన తొలి పారిశ్రామిక విప్లవానికి నాంది కాగా.. విద్యుదుత్పత్తి, వినియోగం రెండో పారిశ్రామిక విప్లవానికి దారి తీసింది. ఆపై 20వ శతాబ్దం మధ్యకాలం నుంచి కంప్యూటర్లు, ఇంటర్నెట్, డిజిటల్ టెక్నాలజీలు మూడో విప్లవానికి కారణమయ్యాయి.

నాలుగో పారిశ్రామిక విప్లవం

ప్రస్తుతం సరికొత్త టెక్నాలజీలు నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని ఆవిష్కరించాయి. రోబోటిక్స్, బిగ్ డేటా అండ్ అనలిటిక్స్, కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) తదితర న్యూ టెక్నాలజీల అభివృద్ధి, వినియోగం ద్వారా ఆర్థికాభివృద్ధితో పాటు సామాజిక ప్రగతి సాధ్యమవుతోంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ రకమైన టెక్నాలజీలను అభివృద్ధి చేసి, వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ప్రపంచ జీడీపీలో తమ వాటాలను వేగంగా పెంచుకునేందుకు అవకాశముంది. యాక్సెంచర్ నివేదిక ప్రకారం 2035 నాటికి కృత్రిమ మేధ ద్వారా భారత జీడీపీకి అదనంగా 957 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశముంది. ఫలితంగా దేశ జీడీపీ 15 శాతం పెరుగుదలను నమోదు చేసుకుంటుంది. ప్రైస్ వాటర్‌హౌస్ కూపర్స్ నివేదిక ప్రకారం కృత్రిమ మేధ ద్వారా 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విలువ అదనంగా 15.7 ట్రిలియన్ డాలర్లు పెరగనుంది. అదే విధంగా రోబోటిక్స్ రంగంలో పెట్టుబడులు, మానవ వనరుల నైపుణ్యాలను పెంచడం ద్వారా కృత్రిమ మేధ, ఐవోటీ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అభివృద్ధితో భారత్ పూర్తిస్థాయి డిజిటల్ దేశంగా అవతరించేందుకు అవకాశముంది.

- దేశంలో తొలిసారిగా ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ప్రపంచ ఐటీ కాంగ్రెస్'లో అంతర్జాతీయంగా శరవేగంగా అభివృద్ధిలోకి వస్తున్న కొత్త టెక్నాలజీలు ఆవిష్కృతమయ్యాయి. ఈ క్రమంలో డేవిడ్ హాన్సన్ అభివృద్ధి చేసిన, కృత్రిమ మేధ ఆధారిత రోబో సోఫియా తన ప్రతిభను ప్రదర్శించింది. కృత్రిమ మేధ లాభాలు, నష్టాలు, భయాందోళనలు తదితర అంశాలపై సదస్సులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి నిపుణులు ప్రసంగించారు.



కృత్రిమ మేధ

- మనిషిలా ఆలోచించి, నిర్ణయాలు తీసుకునే రోబోలు, యంత్రాలు, కంప్యూటర్లను అభివృద్ధి చేసే శాస్త్రసాంకేతిక విజ్ఞానమే కృత్రిమ మేధ (ఏఐ). జాన్ మెక్‌కార్థి అనే శాస్త్రవేత్త తొలిసారిగా ఈ పదాన్ని ఉపయోగించాడు. కేవలం సోఫియా వంటి హ్యూమనాయిడ్ రోబోలే కాకుండా కృత్రిమ మేధస్సు ద్వారా వైద్య రంగంలో డీఎన్ఏ విశ్లేషణ రోబోలు, రవాణా రంగంలో డ్రైవర్ రహిత కార్లు వంటివి ఆవిష్కృతమవుతున్నాయి. పరిశ్రమల్లో కృత్రిమ మేధ ఆధారిత అసెంబ్లీకి డిమాండ్ పెరిగింది. క్రీడారంగంలోనూ ఏఐ కీలకంగా నిలుస్తోంది. 1997లోనే చదరంగంలో గ్యారీ కాస్పరోవ్‌ను డీప్ బ్లూ అనే కృత్రిమ మేధ యంత్రం ఓడించింది. అదే విధంగా గూగుల్ అభివృద్ధి చేసిన 'ఆల్ఫాగో' అనే కంప్యూటర్.. గో ఆటలో ప్రపంచ చాంపియన్ లీ సిడాల్‌ను ఓడించింది.
- కృత్రిమ మేధ.. ఉద్యోగాల కోతకు కారణమవుతుందన్న ఆందోళన ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది. కంప్యూటర్లు వినియోగంలోకి వచ్చిన ప్రారంభంలో ఇదే రకమైన భయాందోళనలు కలిగాయి. కానీ, కంప్యూటర్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగావకాశాలు భారీగా పెరిగాయి. మెకిన్సీ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధ, ఆటోమేషన్ వల్ల 2030 నాటికి 40-80 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశముంది. అయితే వీరు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ద్వారా సమస్య నుంచి బయటపడొచ్చు. మరో అడుగు ముందుకేసి కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా రంగంలో సరికొత్త కెరీర్ అవకాశాలను కూడా అందిపుచ్చుకోవచ్చు.

బిగ్‌డేటా



- బిగ్‌డేటా, డేటా అనలిటిక్స్ రంగం కూడా అద్భుత ప్రగతి సాధించనుంది. సాధారణ, సంప్రదాయ కంప్యూటింగ్ ప్రక్రియల ద్వారా ప్రాసెసింగ్ చేయలేని భారీస్థాయి సమాచార వ్యవస్థలను బిగ్‌డేటా అంటారు. ప్రారంభం నుంచి 2003 వరకు మనిషి 5 బిలియన్ గిగాబైట్ల సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురాగా, 2011లో రెండు రోజులకోసారి ఇంత మొత్తం సమాచారం ఉత్పత్తి అయింది. 2013లో ప్రతి 10 నిమిషాలకు 5 బిలియన్ గిగాబైట్ల సమాచారం అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం కొన్ని సెకన్లకే ఇంత సమాచారం ఉనికిలోకి వస్తోంది. ఇలా రోజురోజుకూ అధిక మొత్తంలో, అధిక వేగంతో, అధిక వైవిధ్యంతో బిగ్‌డేటా అందుబాటులోకి వస్తోంది. స్టాక్ ఎక్స్ఛేంజీ డేటా, సోషల్ మీడియా డేటా, బ్లాక్ బాక్స్ డేటా, ప్రభుత్వ డేటా, పవర్ గ్రిడ్ డేటా, సెర్చ్ ఇంజన్ల డేటా, ఆరోగ్య, క్రీడా రంగాల డేటా- ఇలా భిన్న రూపాల్లో బిగ్‌డేటా అందుబాటులోకి వస్తోంది. ముడి డేటాను విశ్లేషించి.. దాన్నుంచి అర్థవంతమైన సమాచారం పొందడానికి వీలు కల్పించే విజ్ఞానమే 'డేటా అనలిటిక్స్'. ప్రస్తుతం అమల్లో ఉన్న వ్యూహాల పనితీరును అంచనా వేయడానికి, లోపాలను గుర్తించి భవిష్యత్తులో మరిన్ని లాభాలు పొందేలా సరికొత్త వ్యూహాల రూపకల్పనకు 'డేటా అనలిటిక్స్' ఉపయోగపడుతుంది. వాణిజ్య సంస్థలు ఇప్పటికే బిగ్‌డేటా ఆధారంగా మనుషుల వ్యక్తిగత ఆసక్తులు, ప్రజలు ఎలాంటి ఉత్పత్తులను ఎక్కువగా ఇష్టపడుతున్నారు వంటి విషయాలను తెలుసుకుంటున్నాయి.
- బిగ్‌డేటా సమాచారం ఆధారంగా వినియోగదారులను ఆకట్టుకునేలా ప్రకటనలు రూపొందించొచ్చు. ఆరోగ్య రంగంలో రోగుల పూర్వ వైద్య చరిత్రను సరైన రీతిలో విశ్లేషించడం ద్వారా ఆస్పత్రులు త్వరితగతిన, సమర్థవంతమైన వైద్య సేవలను అందిస్తున్నాయి. జీవుల డీఎన్ఏలో అపారంగా ఉన్న సమాచారాన్ని కొన్ని నిమిషాల వ్యవధిలో అభివృద్ధి చేసేందుకు బిగ్‌డేటా అనలిటిక్స్ తోడ్పడుతుంది.

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్

- ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) అతిపెద్ద సాంకేతిక విప్లవంగా నిలవనుందని అంచనా. ఇంటర్నెట్ ఆధారంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లు, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను దూరం నుంచే నియంత్రించే వ్యవస్థను ఐఓటీ అంటారు. ఐఓటీ ద్వారా ఆఫీస్‌లో కూర్చొని లేదా ప్రయాణిస్తూ ఇంట్లోని వాషింగ్ మెషీన్‌లను, ఎయిర్ కండిషనర్‌లను నియంత్రించొచ్చు. ఐఓటీ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో 2025 నాటికి 2.7 నుంచి 6.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక ప్రగతి సాధ్యమయ్యే అవకాశం ఉంది. భారత్‌లో ఐఓటీ ద్వారా పెనుమార్పులు జరగనున్నాయి. యాజ్-ఎ-సర్వీస్ రూపంలో ఐఓటీ అనువర్తనాలు అందుబాటులోకి రానున్నాయి. ఫలితంగా పరిశ్రమలన్నీ వాణిజ్య నమూనాలను మార్చుకోక తప్పని పరిస్థితి. స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ ఆదా అవడంతోపాటు ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుంది. వివిధ రకాల యంత్రాలకు ఐఓటీ సెన్సరు అనుసంధానిస్తే వాటి నిర్వహణ ఖర్చు 25-30 శాతం మేర తగ్గుతుంది. ఆరోగ్య రంగంలో సుదూర ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ సులభతరం అవుతుంది. మొబైల్ హెల్త్ వేగంగా విస్తరిస్తుంది.

బ్లాక్ చైన్ టెక్నాలజీ

- బ్లాక్ చైన్ టెక్నాలజీపై ప్రస్తుతం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. నిరంతరం పెరిగే రికార్డు జాబితా (బ్లాక్స్‌గా పిలుచుకొనే)లను క్రిప్టోగ్రఫీని ఉపయోగించి ఏర్పరిచే.. భద్రతతో కూడిన అనుసంధాన, ఇంటర్నెట్ వ్యవస్థను బ్లాక్‌చైన్ టెక్నాలజీ అంటారు. ఇదొక పూర్తిస్థాయి వికేంద్రీకరణ టెక్నాలజీ. భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థ పూర్తిగా బ్లాక్‌చైన్ టెక్నాలజీ పైనే ఆధారపడుతుందని విశ్లేషకుల అంచనా. ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగించే అవకాశం ఉంది. దీనిద్వారా భవిష్యత్‌లో సైబర్ నేరాలను నియంత్రించొచ్చు. చిన్న వ్యాపారులు సైతం ప్రత్యేక ట్రేడింగ్ వేదికలను ఏర్పరచుకొనే అవకాశాన్ని బ్లాక్‌చైన్ టెక్నాలజీ కల్పిస్తుంది. పరిశ్రమల్లో కొత్త అవకాశాలతోపాటు సామర్థ్య పెంపునకు బ్లాక్‌చైన్ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. బ్లాక్‌చైన్ ఆధారిత స్మార్ట్ కాంట్రాక్టుల ద్వారా లిటిగేషన్ తగ్గి.. పారదర్శకత, నిబద్ధతలు పెరుగుతాయి. భూ లావాదేవీల్లో అవినీతి తగ్గుతుంది.



సి.హరికృష్ణ
డైరెక్టర్, సి.హరికృష్ణ ఐఏఎస్ స్టడీ సర్కిల్

అందిపుచ్చుకోవాలి..

- సాంకేతిక రంగంలో వస్తున్న పెను మార్పులను గుర్తించి భారత్ సైతం నూతన టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలి. అయితే దీనికోసం ఆయా రంగాల్లో నిపుణులైన మానవ వనరులను అభివృద్ధిలోకి తీసుకురావాలి. దేశంలోని ప్రాథమిక విద్యను సమూలంగా మారిస్తే తప్ప.. తక్కువ సమయంలో ఆయా రంగాల్లో అంతర్జాతీయ స్థాయి పోటీని తట్టుకొని..వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలను అందిపుచ్చుకోలేం! ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్‌ను మరింత వేగంగా విస్తరించాలి. స్త్రీలలో డిజిటల్ అక్షరాస్యతను పెంచే కార్యక్రమాలను రాష్ట్ర స్థాయిలో అమలుచేయాలి. కేరళ ప్రభుత్వం అమలు చేసిన అక్షయ తరహా కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు సైతం అమలుచేయాలి. హైస్కూల్ విద్యలో రొబోటిక్స్‌ను ముఖ్యాంశంగా చేర్చాలి. కేవలం బోధనకే పరిమితం కాకుండా రొబోటిక్స్ యంత్రాల రూపకల్పనలో సాంకేతికత శిక్షణపై దృష్టిపెట్టాలి. ఈ దిశగా విద్యాభ్యాసంలో 3డీ, మల్టీమీడియా విధానాన్ని దేశవ్యాప్తంగా అమలుచేయాలి. ఒకేషనల్ విద్యలో మెకానికల్ విద్యతోపాటు రొబోటిక్ విద్యను పెంపొందించాలి.
- రోబోటిక్స్, కృత్రిమ మేధ, ఐఓటీ వంటి అంశాల్లో వేగవంతమైన ప్రగతికి.. పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాలి. ఉన్నత విద్యను అభ్యసించేవారికి విదేశీ శిక్షణ అందించాలి. దేశీయ, విదేశీ పెట్టుబడులను ఈ రంగాల్లో ప్రోత్సహించాలి. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు ఇప్పుడిప్పుడే నూతన పారిశ్రామిక విప్లవం వైపు అడుగులేస్తున్నాయి. కాబట్టి మనదేశం కూడా మానవ, సాంకేతిక వనరులను త్వరితగతిన అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే భారత్ ఈ నూతన పారిశ్రామిక విప్లవ ఫలాలను అందుకోగలదు.

స్కిల్స్ For సక్సెస్

శాస్త్ర సాంకేతికరంగాల్లో సరికొత్త ఆవిష్కరణల ఫలితంగా పరిశ్రమల ముఖచిత్రం శరవేగంగా మారిపోతోంది. ఇదే క్రమంలో జాబ్ మార్కెట్ కూడా కొత్త ధోరణులకు వేదికవుతోంది. 'డిజిటల్ విప్లవ' దశ తీసుకొస్తున్న పెనుమార్పులకు తగ్గట్లు అత్యాధునిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడమే ఉద్యోగార్థుల కర్తవ్యం! ప్రధాన రంగాలైన మ్యానుఫ్యాక్చరింగ్, టెలికాం, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా, బీఎఫ్ఎస్ఐ విభాగాల్లో కెరీర్‌ను సుస్థిరం చేసుకునేందుకు పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలపై ఫోకస్..

మ్యానుఫ్యాక్చరింగ్



- మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రాసెస్‌పై పరిజ్ఞానం.
- పూర్తిస్థాయి కంప్యూటరైజ్డ్ వాతావరణంలో పనిచేయడం.
- మెషీన్ ప్రోగ్రామింగ్ కోడ్‌ను చదివి అర్థం చేసుకోవడం.
- మ్యానుఫ్యాక్చరింగ్ బ్లూప్రింట్‌లను అర్థం చేసుకోవడం.
- ఆటోమేటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సిస్టమ్స్‌ని ఆపరేట్ చేయడం.
- హైడ్రాలిక్, ఎలక్ట్రికల్ సిస్టమ్స్‌పై అవగాహన.
- కొద్దిపాటి డిజిటల్ నైపుణ్యం అవసరం.
- తాజా మార్కెట్ పరిస్థితులపై అవగాహన.
- రీసెర్చ్, ఇన్నోవేషన్, డెవలప్‌మెంట్ అంశాలపై దృష్టిసారించాలి.
- మ్యానుఫ్యాక్చరింగ్ లోపాలను పసిగట్టగలగాలి.
- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌పై అవగాహన.

టెలికాం




- టెక్నలాజికల్ (ఐఓటీ, బిగ్‌డేటా, అనలిటిక్స్, క్లౌడ్, ఏఐ) స్కిల్స్.
- రూటర్స్, గేట్ వేస్, వాన్, లాన్ తదితరాలపై అవగాహన.
- కేబ్లింగ్; నెట్‌వర్క్స్ డిజైన్ అండ్ డిప్లాయిడ్ స్కిల్స్.
- ట్రబుల్ షూటింగ్ స్కిల్స్.
- డాక్యుమెంటేషన్ స్కిల్స్.
- కమ్యూనికేషన్ స్కిల్స్.
- క్రాస్-ప్లాట్‌ఫామ్ టెలికాం సిస్టమ్స్ (VOIP, Telephony Networks, Cellular Services) స్కిల్స్.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ



- మల్టిపుల్ ప్రోగ్రామింగ్ స్కిల్స్.
- లాజికల్ అండ్ స్ట్రక్చరల్ స్కిల్స్.
- మల్టిపుల్ కోడింగ్ లాంగ్వేజెస్.
- లెర్నింగ్ న్యూ టెక్నాలజీస్.
- అనలైజ్ కాంప్లెక్స్ టెక్నికల్ ఇన్ఫర్మేషన్.
- కంప్యూటర్ ఆర్కిటెక్చర్, ఆపరేటింగ్ సిస్టమ్స్, డేటా స్ట్రక్చర్స్‌పై అవగాహన.
- టీం వర్క్ స్కిల్స్.
- ఇన్నోవేటివ్ మైండ్‌సెట్.
- కమ్యూనికేషన్ స్కిల్స్.
- అప్‌కమింగ్ టెక్నాలజీస్ (ఫిన్‌టెక్, సోషల్ అండ్ డిజిటల్ మీడియా)పై అవగాహన.
- పీఆర్ (పర్సనల్ రిలేషన్స్) స్కిల్స్.

ఎఫ్ఎంసీజీ



- క్రాస్ ఫంక్షనల్ స్కిల్స్.
- రియల్ కమర్షియల్ ఎక్స్‌పోజర్.
- వెర్బల్ కమ్యూనికేషన్.
- ప్రొడక్ట్ నాలెడ్జ్.
- ఆర్గనైజింగ్ స్కిల్స్.
- టైం మేనేజ్‌మెంట్ స్కిల్స్.
- స్ట్రాంగ్ కస్టమర్ ఫోకస్.
- ఎఫెక్టివ్ ఇన్‌ఫ్లుయెన్సింగ్ అండ్ నెగోసియేషన్ స్కిల్స్.
- కంప్యూటర్, న్యూమరికల్ స్కిల్స్.
- క్రియేటివిటీ.
- లోగోస్ క్రియేషన్ అండ్ డిజైనింగ్.
- సోషల్ మీడియా స్ట్రాటజీ.
- ఫైనాన్షియల్ అనాలసిస్.
- ప్రొడక్ట్ ప్రమోషనల్ స్కిల్స్.


ఫార్మా



- బల్క్ డ్రగ్ ఫార్ములేషన్.
- క్లినికల్ ట్రయల్స్.
- డ్రగ్ ప్రొడక్షన్ ప్రాసెస్.
- కెమికల్ ఫార్ములేషన్.
- స్ట్రాంగ్ అనలిటికల్ స్కిల్స్.
- మల్టీటాస్కింగ్.
- కమ్యూనికేషన్ స్కిల్స్
- ప్రొడక్ట్ నాలెడ్జ్.
- డేటా అనలిటికల్ స్కిల్స్.
- ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ స్కిల్స్.
- అడాప్ట్ టెక్నాలజీ.
- క్వాలిటీ మైండ్‌సెట్.
- ప్రాబ్లమ్ రికగ్నేషన్.
- ప్రాబ్లమ్ సాల్వింగ్ స్ట్రాటజీస్.

బీఎఫ్ఎస్ఐ

జాబ్ స్కిల్స్



- ఫైనాన్స్ అండ్ ఇండస్ట్రీ నాలెడ్జ్.
- ఎంట్రప్రెన్యూవల్ స్పిరిట్.
- అనలిటికల్ థింకింగ్.
- పీపుల్ మేనేజ్‌మెంట్.
- సాఫ్ట్‌వేర్ (వీఆర్, ఏఆర్, మెషీన్ లెర్నింగ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, డిజిటల్ మార్కెటింగ్, ఐఓటీ, ప్రాసెస్ ఆటోమేషన్) నాలెడ్జ్.
- గ్లోబల్ అవుట్‌లుక్.
- కస్టమర్ సర్వీస్.
- న్యూమరికల్ స్కిల్స్.
- టీం వర్క్.
- క్విక్ లెర్నింగ్- న్యూస్కిల్స్.
- స్మార్ట్‌నెస్.
- ఎఫెక్టివ్ కమ్యూనికేషన్.
- అలర్ట్ అండ్ అవేర్‌నెస్.
- రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్.
- రిస్క్ మేనేజ్‌మెంట్.
- డిజిటల్ టెక్నాలజీ అవేర్‌నెస్.

నాలెడ్జ్ Bytes


Everyday Vocabulary

మనం రోజూ ఇంగ్లిష్ వార్తా పత్రికలు చదువుతున్నప్పుడు తరచూ కనిపించే ఇంగ్లిష్ పదాలు, వాటి అర్థాలు తెలుసుకుందాం..



- **MANDATE:** assign authority to (ex: popular mandate, mandate of people), ప్రజల తీర్పు, అధికారం ఇవ్వడం.
- **REINS:** any means of control (of the government), రాజ్య పాలన సాధనం. కళ్లెం, పగ్గం.
- **CADRE:** a small unit/cell (of the party), శ్రేణి, స్థాయి, కార్యకర్తలు.
- **DOWNTRODDEN:** oppressed, poor (అణగారిన, పీడిత, అట్టడుగు వర్గాల ప్రజలు).
- **GRAFT:** bribery (ex: allegation of graft- అవినీతి ఆరోపణలు) అవినీతి, అక్రమార్జన.
- **SABOTAGE:** deliberate act of destruction, విద్రోహక చర్య, విధ్వంసక చర్య, (ex: railway tracks sabotaged).
- **ABORTED:** terminated/end before the completion; మధ్యలోనే రద్దు చేయడం, అర్థాంతరంగా నిలిపేయడం (ex: aborted attempt)
- **DEGENERATIVE:** gradual deterioration/ decline; దిగజారడం, భ్రష్టుపట్టడం.
- **PAUPERISATION:** making someone poor/ impoverishment; పేదలుగా మార్చడం, పేదరికం.
- **ANECDOTE:** short interesting account of real events, ఆసక్తికర, స్ఫూర్తివంతమైన విషయం, సమాంతర విషయ ప్రస్తావన, పిట్టకథ
- **RENEGADE:** rebel/one who defies convention, సంప్రదాయానికి వ్యతిరేకంగా, తిరుగుబాటు ఆలోచనలు
- **SCURRILOUS:** abusive/offensive; నిందాత్మకమైన, తిట్లదండకం.

Quote of the Day
Do not judge me by my successes, judge me by how many times I fell down and got back up again.
- Nelson Mandela



'రేబాక' క్షతగాత్రుల్లో ముగ్గురు మృతి

అనకాపల్లి: విశాఖ జిల్లా అనకాపల్లి మండలం రేబాకలోని టైర్ల కంపెనీలో ఈ నెల 20న జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రగాయాలపాలైన ఆరుగురిలో ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.

26న కలెక్టర్లతో సామూహిక రాయబారాలు

సమావేశంలో తీర్మానించిన కార్మిక సంఘాలు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కార్మిక సంఘాలన్నీ కలిసి ఈనెల 26న రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల కలెక్టర్లతో సామూహిక రాయబారాలు చేపట్టాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. కార్మిక సంఘాలన్నీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఏఐటీయూసీ, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ఓబులేసు, ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కోలో 24 వేల మంది కార్మికులు పీస్ రేటు పద్ధతిపై పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని, వేతనాలు పెంచుతామని టీడీపీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులరైజ్ చేస్తారని కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణలో కార్మికులను దశలవారీ రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించినా, ఏపీ ప్రభుత్వం ఆ దిశగా చొరవచూపడం లేదని విమర్శించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోతే రోడ్లెక్కి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు స్వరూపారాణి, సుబ్బరావమ్మ, ఇఫ్టూ నాయకులు కె.పోలారి, కె.రామారావు, ఏఐయూటీయూసీ నాయకులు శ్రీధర్, ఎ.వి.నాగేశ్వరరావు, ముజఫర్, ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యం అంతంత మాత్రమే...


రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది. కేంద్రం నుంచి భారీగా నిధులు అందుతున్నా రాష్ట్రంలో ఆరోగ్య సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయని నీతిఆయోగ్ కుండబద్దలు కొట్టింది. మెరుగైన వైద్యం అందిస్తారంటూ వివిధ ఆరోగ్య పథకాలను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తూ రూ.కోట్లు చెల్లిస్తున్నా ఫలితం ఉండటం లేదు.

పడిపోయిన టీకాలు, వ్యాక్సిన్‌ల శాతం

- భారీగా పెరుగుతున్న క్షయ వ్యాధి బాధితులు
- తగ్గుముఖం పట్టిన నివారణ రేటు
- పడిపోయిన 24 గంటల పీహెచ్‌సీల శాతం
- మెరుగైన వైద్యమంటూ ప్రైవేటు సంస్థలకు కోట్లు సమర్పణ
- నీతి ఆయోగ్‌లో పలు అంశాలు వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మెరుగైన వైద్యసేవల కోసం రూ.కోట్లు వ్యయం చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్పుకుంటోంది. జాతీయ ఆరోగ్యమిషన్ నుంచి కూడా భారీగా నిధులు వస్తున్నాయి. అయినా సరే ఆరోగ్య సేవలు మెరుగుపడటం లేదు. ఇది ఎవరో చెప్పింది కాదు, స్వయానా నీతిఆయోగ్ నివేదికలో బయటపడిన అంశాలు. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్(పీపీపీ) పద్ధతిలో రోజుకో కార్యక్రమాన్ని రూపొందించడం, కార్పొరేట్ సంస్థలకు వందల కోట్లు చెల్లించడం ఇదీ తంతు. మెడాల్ సంస్థకు రక్తపరీక్షలు నిర్వహణ బాధ్యతలు ఇవ్వగా ఫ్రాంచైజీల లెక్కన అమ్మేసుకుంది. ప్రభుత్వాస్పత్రుల్లో పారిశుధ్యం పేరుతో ముంబైకి చెందిన ఏ1 సర్వీసెస్ సంస్థకు అప్పజెపితే సబ్ లీజులంటూ ఓపెన్‌గా విక్రయాలు చేసుకుని కోట్లు గడిస్తోంది. అన్ని సేవలూ ప్రైవేటుకు అప్పగించినా మెరుగుపడలేదు.

క్షయ బాధితుల నిర్ధారణ వివిధ రాష్ట్రాల లెక్కలు (ప్రతి లక్షకు)



భారీగా తగ్గిన టీకాల కార్యక్రమం

రాష్ట్రంలో గతానికి నేటికీ చూస్తే టీకాల కార్యక్రమం భారీగా తగ్గినట్టు నివేదికలో వెల్లడైంది. 2014–15 సంవత్సరంలో 97.6 శాతం మందికి టీకాలు వేయగా... 2015–2016 సంవత్సరంలో 91.6 శాతానికి తగ్గింది. జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలు ముందుండగా.. ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాలు కూడా మెరుగుపడటం గమనార్హం. రాష్ట్రంలో తక్కువ బరువుతో పుట్టే శిశువుల శాతం పెరిగినట్లు వెల్లడైంది. 2014–15 సంవత్సరంలో బరువు తక్కువ పిల్లల శాతం 5.6 శాతం ఉండగా, 2015–16 సంవత్సరానికి 6.7 శాతానికి పెరిగింది. ఈ పరిణామాలు చూస్తే గర్భిణుల్లో పౌష్టికాహార లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు.

భయాందోళన కలిగిస్తున్న క్షయ వ్యాధి

దేశం నుంచి క్షయ వ్యాధిని నిర్మూలించాలన్న కేంద్ర ప్రభుత్వ నినాదం రాష్ట్రంలో నీరుగారి పోయింది. రాష్ట్రంలో క్షయ వ్యాధి బాధితులు పెరుగుతున్న తీరు భయభ్రాంతులకు గురిచేస్తోంది. ప్రతి లక్ష మందికి 145 నుంచి 150 మంది ఏటా కొత్తగా క్షయ వ్యాధి బారిన పడుతున్నట్టు తేలింది. హెచ్ఐవీ బాధితులు పెరుగుతున్న కారణంగా కూడా టీబీ బాధితులు పెరుగుతున్నారు. 90 శాతం మంది హెచ్ఐవీ బాధితులు క్షయ బారిన పడుతున్నారు. హెచ్ఐవీ బాధితులతో పాటు ప్రత్యేకంగా క్షయ బాధితులు పెరుగుతున్నారు. అంతేగాకుండా నివారణ రేటు గతంలో 90.4 శాతం ఉండగా ఇప్పుడు 88.5 శాతానికి పడిపోయింది. అన్నిటికీ మించి రాష్ట్రంలో 24 గంటలూ పనిచేసే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సంఖ్య పడిపోవడం గమనార్హం. గతంలో 33.2% ఉండగా ఇప్పుడు 29.2 శాతానికి పడిపోయింది. నవజాత శిశువులు, ఐదేళ్లలోపు శిశువుల మృతుల శాతంలో అనుకున్నంత పురోగతి సాధించలేక పోయారు. గతంలో ప్రతి వెయ్యి మందికి 40 మంది మృతి చెందుతుండగా, ఇప్పుడది 39కి వచ్చింది.

నీతి ఆయోగ్‌లో వెల్లడైన అంశాల శాతం ఇలా ఉంది

కేటగిరీ	2014–15	2015–16
ఇమ్యునైజేషన్	97.6	91.6
తక్కువ బరువు శిశుజననం	5.6	6.7
టీబీ కేసులు లక్షకు	136	145
ఆడపిల్లల రేషియో	919	918
ట్రీట్‌మెంట్ సక్సెస్	90.4	88.5
శిశు మరణాలు (వెయ్యికి)	40	39
24 గంటల పీహెచ్‌సీలు	33.2	29.2

కాపులను బీసీ-ఎఫ్ జాబితాలో చేర్చాలి

కాపు ఉద్యమ నేత ముద్రగడ డిమాండ్



ఓర్వకల్లు: కాపులను బీసీ-ఎఫ్ జాబితాలో చేర్చాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం హుసేనాపురంలో కాపుల భేటీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాపులను బీసీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపితే చట్టబద్ధత కల్పించకుండా కేంద్రం తాత్సారం చేస్తోందన్నారు. ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తమ వర్గానికి చెందిన యువత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. మార్చి 31లోగా బీసీల్లో చేర్చాలన్నారు.

ఏడుగురి జీవితాల్లో వెలుగులు నింపి..

- రోడ్డు ప్రమాదంలో 15 ఏళ్ల బాలుడికి గాయాలు
- బ్రెయిన్‌డెడ్ కావడంతో బాలుడి అవయవాలు దానం చేసిన తల్లిదండ్రులు



విలపిస్తున్న తల్లి కవిత



రాకేశ్ (ఫైల్)

పెనమలూరు: ఆడుతూ పాడుతూ సందడి చేసే కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి, బ్రెయిన్‌డెడ్ కావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. తమ బిడ్డ భౌతికంగా దూరమైనా, అతని అవయవాలు పుట్టెడు దుఃఖంలోనూ దానం చేసి ఏడుగురి జీవితాల్లో వెలుగులు నింపారు. కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకిలోని కామినేని ఆస్పత్రిలో శనివారం రాకేశ్ అవయవాలు జీవన్‌దాన్ కింద వివిధ ఆస్పత్రుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఏడుగురు వ్యక్తులకు అమర్చేందుకు పంపించారు.

అసలేం జరిగిందంటే..

జిల్లాలోని మండల కేంద్రమైన పమిడిముక్కలకు చెందిన చోరగుడి కవిత, సురేశ్ దంపతుల కుమారుడు రాకేశ్ (15) ఏడో తరగతి చదువుతున్నాడు. ఈనెల 18న మిత్రుడు గురుచందుతో కలిసి నిడుమోలు బైక్‌పై రాకేశ్ సెల్‌ఫోన్‌లో పాటలు లోడ్ చేయించుకోవాలని ఉయ్యూరు వెళ్లారు. సెల్‌షాపు తెరవకపోవడంతో కాటూరు రోడ్డులోకి వెళ్లి తిరిగి వస్తుండగా బైపాస్ వంతెన వద్ద ఓ చానల్‌కు చెందిన కారు బైక్‌ను ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. బైక్ వెనుక కూర్చున్న రాకేశ్ కింద పడటంతో తలవెనుక భాగంలో తీవ్ర గాయమైంది. అతడిని హుటాహుటిన ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషయంగా ఉండటంతో పోరంకిలోని కామినేని ఆస్పత్రిలో చేర్చారు. బాలుడి బ్రెయిన్‌డెడ్ అయిందని వైద్యులు శుక్రవారం తెలిపారు.

ఏడుగురికి ప్రాణదానం

తమ బిడ్డ కోలుకోలేడని తెలిసిన కవిత, సురేశ్ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు. తమ బిడ్డ రాకేశ్ చాలా మంచివాడని, అతని అవయవాలను దానం చేస్తామని ప్రకటించారు. దీంతో జీవన్‌దాన్ సిబ్బంది వచ్చి రాకేశ్ గుండెను చెన్నైలోని ఫోర్టిస్ ఆస్పత్రికి, ఊపిరితిత్తులు చెన్నై గ్లోబల్ ఆస్పత్రికి గన్నవరం నుంచి విమానంలో తరలించారు. అతని కిడ్నీలను మణిపాల్, అరుణ్ కిడ్నీ సెంటర్‌కు, కళ్లు కాకానిలోని శంకరనంద ఆస్పత్రికి, కాలేయాన్ని ఆయుష్ ఆస్పత్రికి పోలీసుల సహకారంతో తరలించారు. ఆయా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి రాకేశ్ అవయవాలను అమర్చుతారని కామినేని ఆస్పత్రి సీఈవో రావిపాటి శ్రీనివాసకుమార్ తెలిపారు. కాగా, తన కుమారుడు మరణానికి కారకుడైన ఓ చానల్‌కు చెందిన కారు డ్రైవర్‌పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లితండ్రులు కవిత, సురేశ్ కోరారు.

హోదాతోనే యువతకు భవిష్యత్తు

- రాజకీయ లబ్ధికే సీఎం డ్రామాలు
- ఉద్యోగాలకు వేరే రాష్ట్రాలకు వెళ్లాలా?
- గళం విప్పిన విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు

నెల్లూరు (సెంట్రల్): ప్రత్యేక హోదా కల్పిస్తేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని, అది లేకపోతే భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తంచేశారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్లు సీఎం చంద్రబాబు రోజుకో మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని మండి పడ్డారు.



కేఎస్ఆర్ లైవ్‌షోలో పాల్గొన్న ప్రముఖ పాత్రికేయుడు కేఎస్ఆర్, వివిధ పార్టీల నేతలు

తన సొంత ప్రయోజనాలు చూసుకుంటూ ప్రజలను వంచించడం ఎంతవరకు న్యాయం అంటూ ప్రశ్నించారు. 'సాక్షి' ఆధ్వర్యంలో 'హోదా కోసం ఎందాకైనా' పేరుతో కేఎస్ఆర్ లైవ్‌షో చర్చా వేదికను శనివారం నెల్లూరులోని టూరిజం హోటల్‌లో నిర్వహించారు. ప్రముఖ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజకీయ, విద్యార్థి, ప్రజాసంఘాలు ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడారు.

రాజకీయ లబ్ధి కోసం కాదా..

హోదా అంటే జైలుకే అని నాలుగేళ్లుగా చంద్రబాబు చెబుతూ.. ఇప్పుడు ఉన్న పళంగా హోదా కావాలని కోరడం రాజకీయ లబ్ధికోసమేనంటూ పలువురు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ, ఓట్ల కోసమే బాబు హోదా డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. మొదటి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హోదా కోసం పోరాడుతోందని గూడూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పలత చెప్పారు.

ఇతర రాష్ట్రాలకు వెళ్లాలా?

రాష్ట్రంలో కష్టపడి చదువుకున్న పిల్లలు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన ఖర్మ ఏమిటని పలువురు వక్తలు ప్రశ్నించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రూప్‌కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రావణ్, యువజన విభాగం నగర అధ్యక్షుడు గంధం సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సవరణలు చేసి రాష్ట్రానికి న్యాయం చేయండి

ప్రధానికి పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి లేఖ

సాక్షి, అమరావతి/మడకశిర: బడ్జెట్‌లో తగిన సవరణలు చేసి రాష్ట్రానికి ప్రాధాన్యతతో నిధులు కేటాయించాలని కోరుతూ ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి శనివారం ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. ప్రత్యేక హోదాతో పాటు, అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలు, విభజన చట్టంలోని అన్ని అంశాల అమలుకు సంపూర్ణ బాధ్యత తీసుకుంటామని పార్లమెంటులో చేసిన బీజేపీ వాగ్దానాలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలు, చేసిన చట్టాలు అమలు కాకపోవడంతో రాష్ట్ర ప్రజలు మొదటిసారి భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, భారత సమాఖ్య వ్యవస్థల మీద అవిశ్వాసాన్ని వ్యక్తం చేసే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పడానికి విచారం వ్యక్తం చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని అన్నారు. అనంతపురం జిల్లా మడకశిరలో రఘువీరా మాట్లాడుతూ..కేంద్రం ఏపీకి న్యాయం చేయకపోతే 2019లో రాహుల్‌గాంధీ ప్రధాని అయిన వెంటనే ప్రత్యేక హోదా అమలుపై తొలి సంతకం చేస్తారన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక హోదా కావాలని కోరుకుంటుంటే, సీఎం మాత్రం అసెంబ్లీ స్థానాలను 175 నుంచి 225కు పెంచాలని ఆశిస్తున్నారని ధ్వజమెత్తారు.

పురుగుమందు తాగి గిరిజన రైతు ఆత్మహత్య

అప్పుల బాధ అధికమై బలవన్మరణం



మృతి చెందిన చంద్రయ్య

పార్వతీపురం: చేతికందాల్సిన పంట పాడై.. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఓ గిరిజన రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విజయనగరం జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, మృతుడి భార్య తెలిపిన మేరకు.. కొమరాడ మండలం మసిమండ గ్రామానికి చెందిన జీలకర్ర చంద్రయ్య (55) తనకున్న 8 ఎకరాల పోడు భూమిలో పత్తిపంట వేశాడు. ఈ ఏడాది పంట ఆశించిన స్థాయిలో కాపునకు రాలేదు. దిగుబడి గణనీయంగా పడిపోయింది. పత్తి విత్తనాల కొనుగోలు, దుక్కి, గొప్పులు, పురుగు మందులు ఇలా అన్నింటికి అప్పు చేసి పెట్టుబడి పెట్టాడు. కనీసం వాటిని తీర్చే దారి కనిపించకపోవడంతో నిత్యం ఆందోళన చెందేవాడు. చివరకు పత్తి చేనులో పురుగు నివారణకు తెచ్చిన మందునే తన ఇంట్లో తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గుర్తించిన కుటుంబసభ్యులు ఆటోలో పార్వతీపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యం పొందుతుండగానే చంద్రయ్య మృతి చెందాడు. భార్య జమ్మలమ్మ మాట్లాడుతూ సుమారు లక్షన్నర వరకు అప్పు ఉందనీ, పంట చేతికి రాగానే తీర్చి వేద్దామంటూ ఎప్పుడూ తన భర్త చెప్పేవాడని కన్నీరుమున్నీరైంది. అప్పు ఎవరి వద్ద తెచ్చాడో ఏనాడూ చెప్పలేదంది. ఘటనపై కొమరాడ ఎస్ఐ దినకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చంద్రయ్యకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

సాక్షి స్పోర్ట్స్

ఆదివారం 25-2-2018


రోహిత్, ధావన్, రైనా

‘మిషన్’ ముగిసింది

మూడో టి20లో భారత్‌దే విజయం

- సిరీస్ 2-1తో కైవసం
- రాణించిన ధావన్, రైనా
- డుమిని, జాన్‌కర్ శ్రమ వృథా

దక్షిణాఫ్రికా ఆధిపత్యంతో టెస్టు సిరీస్ ఫలితం ముందే తెలిసిపోయింది. భారత్ దూకుడుతో వన్డే సిరీస్ ఏకపక్షంగా సాగింది. ఉత్కంఠ రేపే టి20 ఫార్మాట్లో మాత్రం రెండు జట్లూ పోటాపోటీగా ఆడాయి. సిరీస్ విజయం కోసం ఆఖరి మ్యాచ్ వరకు ఆగాయి. ఇందుకు తగ్గట్లే ఒకింత ఆసక్తిగా సాగిన మూడో టి20లో విజయం మన జట్టునే వరించింది. తద్వారా సఫారీ గడ్డపై వన్డే, టి20 సిరీస్‌లు గెలిచిన తొలి జట్టుగా రికార్డు సొంతమైంది. ఏ లక్ష్యంతో దక్షిణాఫ్రికాకు టీమిండియా వచ్చిందో దానిని సాధించి సగర్వంగా తిరుగు పయనం కానుంది.

కేప్‌టౌన్: సఫారీ పర్యటనలో ఆఖరి పంచ్ మనదే అయింది. దక్షిణాఫ్రికా పోరాటంతో శనివారం ఇక్కడ ఒకింత ఉత్కంఠగా సాగిన చివరిదైన మూడో టి20 మ్యాచ్‌లో 7 పరుగులతో భారత్ జయకేతనం ఎగురవేసింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. ఓపెనర్ శిఖర్ ధావన్ (40 బంతుల్లో 47; 3 ఫోర్లు), సురేశ్ రైనా (27 బంతుల్లో 43; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. అనంతరం ఆతిథ్య జట్టు 6 వికెట్లు కోల్పోయి 165 పరుగులు మాత్రమే చేయగలిగింది. కెప్టెన్ డుమిని (41 బంతుల్లో 55; 3 సిక్స్‌లు, 2 ఫోర్లు) అర్ధ శతకం, జాన్‌కర్ (24 బంతుల్లో 49; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపులు ప్రొటీస్‌ను గెలిపించలేకపోయాయి. దీంతో భారత్ 2-1 తేడాతో సిరీస్‌ను గెల్చుకుంది. సురేశ్ రైనాకు ‘మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు... భువనేశ్వర్‌కు ‘ప్లేయర్ ఆఫ్ ద సిరీస్’ పురస్కారం లభించింది. మూడో మ్యాచ్‌కు సఫారీ జట్టులో స్మట్స్ స్థానంలో క్రిస్టియన్ జాన్‌కర్ అరంగేట్రం చేయగా, ప్యాటర్సన్ బదులు ఫాంగిసోను తీసుకున్నారు. భారత్ మూడు మార్పులతో బరిలో దిగింది. వెన్ను పట్టేయడంతో కెప్టెన్ విరాట్ కోహ్లి దూరం కాగా... అతడి స్థానంలో దినేశ్ కార్తీక్ వచ్చాడు. గత మ్యాచ్‌లో విఫలమైన చహల్, ఉనాద్కట్‌లను పక్కనపెట్టి అక్షర్ పటేల్, బుమ్రాలకు చోటిచ్చారు.

రైనా మెరుపులు... ధావన్ నిలకడ

టాస్‌కు కోహ్లి కాకుండా రోహిత్ శర్మ మైదానంలోకి రావడంతో ఆశ్చర్యపోవడం అభిమానుల వంతైంది. అయితే సారథ్య బాధ్యత కూడా రోహిత్ (11) ఆటలో మార్పు చూపలేదు. ఈ ఫార్మాట్‌లో అతడి పేలవ ఫామ్ కొనసాగింది. మోరిస్ వేసిన ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లో రెండు ఫోర్లు కొట్టినప్పటికీ... రెండో ఓవర్ మూడో బంతికే డాలాకు ఎల్బీగా చిక్కాడు. మూడు టి20ల్లోనూ డాలా బౌలింగ్‌లోనే రోహిత్ అవుటవడం గమనార్హం. భారత ఇన్నింగ్స్‌లో హైలైట్ ఆటంటే రైనాదే. వన్‌డౌన్‌లో మరోసారి మెరుపులు మెరిపించాడీ లెఫ్ట్ హ్యాండర్. ఎదుర్కొన్న తొలి బంతినే స్క్వేర్ లెగ్‌లో సిక్స్ బాదాడు. ఓవైపు ధావన్ టైమింగ్ కుదరక ఇబ్బంది పడుతుంటే తను మాత్రం స్వేచ్ఛగా ఆడాడు. చకచకా సింగిల్స్, డబుల్స్ తీస్తూనే అలవోకగా ఫోర్లు కొట్టాడు. వీరిద్దరు రెండో వికెట్‌కు 49 బంతుల్లోనే 65 పరుగులు జోడించారు. ఇదే ఊపులో షమ్సీ బంతిని భారీ షాట్ ఆడబోయిన రైనా లాంగాన్‌లో బెహర్దీన్‌కు చిక్కాడు. మరోవైపు రెండు లైఫ్‌లు పొందిన ధావన్ 29వ బంతికి తొలి బౌండరీ సాధించాడు. వెంటవెంటనే ఇంకో రెండు ఫోర్లు కొట్టినా... జట్టు అవతలి ఎండ్‌లో


కోహ్లి

మనీశ్ పాండే (10 బంతుల్లో 13; 1 సిక్స్) వికెట్ కోల్పోయింది. కొద్ది సేపటికే రెండో పరుగుకు యత్నించిన ధావన్ డీప్ మిడ్‌వికెట్ నుంచి డాలా విసిరిన డైరెక్ట్ హిట్‌కు రనౌటయ్యాడు. హార్దిక్ పాండ్యా (17 బంతుల్లో 21; 1 సిక్స్), ధోని (11 బంతుల్లో 12) బ్యాట్ ఝళిపించలేకపోయారు. క్రీజులో కీలక బ్యాట్స్‌మెన్ ఉన్నా ఆతిథ్య జట్టు బౌలర్లు పుంజుకోవడంతో ఒక దశలో టీమిండియాకు 29 బంతుల పాటు బౌండరీ కూడా రాలేదు. చివర్లో దినేశ్ కార్తీక్ (6 బంతుల్లో 13; 3 ఫోర్లు) దూకుడుతో స్కోరు బోర్డులో కొంత కదలిక వచ్చింది.

డుమిని నిలిచాడు... జాన్‌కర్ భయపెట్టాడు

173 పరుగుల ఛేదనలో ప్రొటీస్‌కు శుభారంభం దక్కలేదు. భారత ప్రధాన పేసర్లు భువనేశ్వర్, బుమ్రా, శార్దుల్‌తో పాటు హార్దిక్ కట్టుదిట్టమైన బౌలింగ్‌కు ఆ జట్టు లక్ష్యం దిశగా పరుగులు చేయలేకపోయింది. మూడో ఓవర్లో హెన్‌డ్రిక్స్ (7)ను అవుట్ చేసి భువీ బ్రేక్ ఇవ్వగా, ఓపెనర్‌గా వచ్చిన మిల్లర్ (23 బంతుల్లో 24; 1సిక్స్, 2 ఫోర్లు)ను రైనా వెనక్కుపంపాడు. విధ్వంసక క్లాసెన్ (7) ఆటలు ఈసారి సాగలేదు. కానీ కెప్టెన్ డుమిని పోరాటం సాగించాడు. ప్రమాదకరంగా కనిపిస్తున్న ఇతడిని శార్దుల్ ఔట్ చేశాడు. వెంటనే మోరిస్ (4) కూడా అవుటయ్యాడు. అప్పటికి విజయ సమీకరణం 21 బంతుల్లో 59. అయితే... అరంగేట్ర ఆటగాడు జాన్‌కర్ తన విధ్వంసంతో భయపెట్టాడు. బెహర్దీన్ (15 నాటౌట్) తోడుగా విరుచుకుపడ్డాడు. జాన్‌కర్ ధాటికి 17, 18, 19 ఓవర్లలో కలిపి సఫారీ జట్టుకు ఏకంగా 45 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్‌లో 19 చేయాల్సి ఉండగా భువీ 11 పరుగులతోనే సరిపెట్టాడు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (ఎల్బీడబ్ల్యూ) (బి) డాలా 11; ధావన్ (రనౌట్) 47; రైనా (సి) బెహర్దీన్ (బి) షమ్సీ 43; మనీశ్ పాండే (సి) మిల్లర్ (బి) డాలా 13; హార్దిక్ పాండ్యా (సి) క్లాసెన్ (బి) మోరిస్ 21; ధోని (సి) మిల్లర్ (బి) డాలా 12; దినేశ్ కార్తీక్ (ఎల్బీడబ్ల్యూ) (బి) మోరిస్ 13; అక్షర్ పటేల్ (నాటౌట్) 1; భువనేశ్వర్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 172.**

వికెట్ల పతనం: 1-14, 2-79, 3-111, 4-126, 5-151, 6-163, 7-168.

బౌలింగ్: మోరిస్ 4-0-43-2, డాలా 4-0-35-3, డుమిని 3-0-22-0, ఫెలుక్‌వాయో 3-0-26-0, షమ్సీ 4-0-31-1, ఫాంగిసో 2-0-13-0.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: హెన్‌డ్రిక్స్ (సి) ధావన్ (బి) భువనేశ్వర్ 7; మిల్లర్ (సి) అక్షర్ (బి) రైనా 24; డుమిని (సి) రోహిత్ (బి) శార్దుల్ 55; క్లాసెన్ (సి) భువనేశ్వర్ (బి) పాండ్యా 7; జాన్‌కర్ (సి) రోహిత్ (బి) భువనేశ్వర్ 49; మోరిస్ (బి) బుమ్రా 4; బెహర్దీన్ (నాటౌట్) 15; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 165.**

వికెట్ల పతనం: 1-10, 2-45, 3-79, 4-109, 5-114, 6-165; **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-24-2; బుమ్రా 4-0-39-1, శార్దుల్ ఠాకూర్ 4-0-35-1, హార్దిక్ పాండ్యా 4-0-22-1, రైనా 3-0-27-1, అక్షర్ పటేల్ 1-0-16-0.

అరుణ చరిత్ర

విశ్వ వేదికపై మరో తెలుగు తేజం మెరిసింది. ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్‌లో తెలుగమ్మాయి బుద్దా అరుణ రెడ్డి కొత్త చరిత్ర లిఖించింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో అరుణ మహిళల వాల్ట్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించింది. తద్వారా ఈ టోర్నమెంట్ చరిత్రలో పతకం నెగ్గిన తొలి భారతీయ జిమ్నాస్ట్‌గా ఈ హైదరాబాద్ అమ్మాయి రికార్డు నెలకొల్పింది. ఆమె ఖాతాలో మరో పతకం చేరే అవకాశం ఉంది. నేడు జరిగే ఫ్లోర్ ఎక్సర్‌సైజ్ ఫైనల్లో ఆమె తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్‌లో కాంస్య పతకం

- ఈ ఘనత సాధించిన తొలి భారతీయ జిమ్నాస్ట్‌గా రికార్డు
- వాల్ట్ ఈవెంట్‌లో 13.649 స్కోరుతో మూడో స్థానం


కాంస్యంతో అరుణ

సాక్షి, హైదరాబాద్: అందరి అంచనాలను తారుమారు చేస్తూ తెలుగు అమ్మాయి బుద్దా అరుణ రెడ్డి ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్‌లో పతకం సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన 22 ఏళ్ల అరుణ వాల్ట్ ఈవెంట్‌లో మూడో స్థానాన్ని సంపాదించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్లో అరుణ రెడ్డి 13.649 పాయింట్లు స్కోరు చేసింది. జాసా కిస్‌లెఫ్ (స్లొవేనియా–13.800 పాయింట్లు) స్వర్ణం దక్కించుకోగా... ఎమిలీ (ఆస్ట్రేలియా –13.699 పాయింట్లు) రజతం గెల్చుకుంది. భారత్‌కే చెందిన ప్రణతి నాయక్ (13.416 పాయింట్లు) ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ప్రపంచ చాంపియన్‌షిప్ తర్వాత అంతే ప్రాముఖ్యత కలిగిన టోర్నమెంట్‌గా ప్రపంచకప్‌కు పేరుంది. అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ సమాఖ్య ఆధ్వర్యంలో 2010లో ప్రపంచకప్ సిరీస్ మొదలైంది. రియో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ ఆసియా చాంపియన్‌షిప్, 2014 కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాలు గెలిచినా... ప్రపంచకప్‌లో మాత్రం పతకాలను సాధించలేకపోయింది.

నిరీక్షణ ముగిసింది...

పద్నాలుగేళ్లుగా జిమ్నాస్టిక్స్‌లో కొనసాగుతున్న అరుణ రెడ్డి జాతీయస్థాయిలో ఎన్నో పతకాలు సాధించింది. అయితే అంతర్జాతీయస్థాయిలో మాత్రం పతకం నెగ్గడం ఇదే తొలిసారి. 2013 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో, 2014 కామన్వెల్త్ క్రీడలు, 2014 ఆసియా క్రీడలు, 2017 ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించినా క్వాలిఫయింగ్ దశను దాటలేకపోయింది. ఈసారి మాత్రం రెండు ఈవెంట్స్‌లో ఫైనల్‌కు చేరుకోవడంతోపాటు కాంస్య పతకాన్ని దక్కించుకుంది.

కరాటే నుంచి జిమ్నాస్టిక్స్ వైపు...

ఐదేళ్ల వయసులో కరాటేలో అడుగు పెట్టిన అరుణ మూడేళ్లపాటు అదే క్రీడలో కొనసాగింది. ఈ దశలో అరుణ శరీరాకృతి జిమ్నాస్టిక్స్‌కు అనువుగా ఉందని ఆమె కరాటే మాస్టర్ సలహా ఇచ్చారు. దాంతో ఆమె కరాటేను వదిలి జిమ్నాస్టిక్స్ వైపు మళ్లింది. హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో కోచ్ బ్రిజ్ కిశోర్ వద్ద పదేళ్లుగా శిక్షణ పొందుతోన్న అరుణ ఒక్కో అడుగు ముందుకేస్తూ నేడు అంతర్జాతీయ జిమ్నాస్ట్‌గా ఎదిగింది.

నాన్నకు ప్రేమతో...

జిమ్నాస్ట్‌గా కెరీర్‌లో కుదురుకుంటున్న వేళ 2012లో అరుణ రెడ్డి కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. తన కూతురును ఏనాటికైనా చాంపియన్‌గా చూడాలనుకున్న ఆమె తండ్రి నారాయణ రెడ్డి హఠాన్మరణం చెందారు. ఈ ఘటనతో కలత చెందిన అరుణ ఒకదశలో ఆటకు వీడ్కోలు చెప్పాలని భావించింది. అయితే తన కెరీర్‌కు ఎలాంటి ఆటంకం ఉండకూడదనే ఉద్దేశంతో... సొంత ఇంటిని విక్రయించిన నాన్న త్యాగం వృథా కాకూడదని అరుణ భావించింది. అదే ఏడాది ఉదయ్‌పూర్‌లో జరిగిన జాతీయ పోటీల్లో వాల్ట్, బ్యాలెన్సింగ్ బీమ్‌లో స్వర్ణాలు గెలిచి నాన్న కలను సాకారం చేసింది. తండ్రి మరణంతో ఆటపై ఏకాగ్రత లోపించిన దశలో ఆమె తల్లి, అక్క, బావ ధైర్యం చెప్పి నిరంతరం ప్రోత్సహించడంతో అరుణ కెరీర్ మళ్లీ సరైన ట్రాక్‌లోకి వచ్చింది.

ఆస్ట్రియా ఓపెన్ విజేత కశ్యప్



వియన్నా: మూడేళ్ల తర్వాత భారత బ్యాడ్మింటన్ స్టార్ పారుపల్లి కశ్యప్ తన ఖాతాలో మరో అంతర్జాతీయ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. శనివారం ముగిసిన ఆస్ట్రియా ఓపెన్ ఇంటర్నేషనల్ చాలెంజ్ టోర్నీలో ఈ హైదరాబాద్ ప్లేయర్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో కశ్యప్ 23-21, 21-14తో జూన్ వె చీమ్ (మలేసియా)పై గెలుపొందాడు. సెమీఫైనల్లో కశ్యప్ 21-18, 21-4తో రౌల్ మస్ట్ (ఎస్తోనియా)ను ఓడించాడు. 2015లో సయ్యద్ మోదీ గ్రాండ్‌ప్రి గోల్డ్ టైటిల్ గెలిచాక కశ్యప్ నెగ్గిన మరో టైటిల్ ఇదే కావడం గమనార్హం. మరోవైపు స్విస్ ఓపెన్‌లో భారత్‌కే చెందిన సమీర్ వర్మ కూడా ఫైనల్‌కు చేరాడు. సెమీఫైనల్లో సమీర్ వర్మ 21-14, 11-21, 21-12తో వాంగ్‌చరోయిన్ (థాయ్‌లాండ్)ను ఓడించాడు.

స్మిత్‌కు రాజస్తాన్ పగ్గాలు

ముంబై: ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్‌కే రాజస్తాన్ రాయల్స్ పగ్గాలు అప్పగించారు. రెండేళ్ల నిషేధం తర్వాత మళ్లీ లీగ్‌లోకి వచ్చిన రాజస్తాన్ రాయల్స్ ఫ్రాంచైజీ శనివారం స్మిత్‌ను తమ సారథిగా నియమించింది. 2014, 2015 సీజన్లలో రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన స్మిత్ ఇప్పుడు జట్టును నడిపించనున్నాడు.

హుసాముద్దీన్‌కు కాంస్యం



సోఫియా (బల్గేరియా): స్ట్రాండ్జా స్మారక అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ బాక్సర్ మొహమ్మద్ హుసాముద్దీన్ కాంస్య పతకం సాధించాడు. శనివారం జరిగిన పురుషుల 56 కేజీల విభాగం సెమీఫైనల్లో షక్రియర్ అహ్మదోవ్ (రష్యా) చేతిలో హుసాముద్దీన్ ఓడిపోయాడు. మరోవైపు వికాస్ (75 కేజీలు), అమిత్ (49 కేజీలు) ఫైనల్లోకి ప్రవేశించారు.

టైటిల్ పోరుకు కర్ణాటక

న్యూఢిల్లీ: దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. శనివారం జరిగిన తొలి సెమీఫైనల్లో కర్ణాటక తొమ్మిది వికెట్ల తేడాతో మహారాష్ట్రను ఓడించింది. మొదట మహారాష్ట్ర 44.3 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌటైంది. కర్ణాటక బౌలర్లలో కృష్ణప్ప గౌతమ్ 3, ప్రసిద్ కృష్ణ 2 వికెట్లు తీశారు. తర్వాత సునాయాస లక్ష్యాన్ని కర్ణాటక కేవలం 30.3 ఓవర్లలో వికెట్ కోల్పోయి 164 పరుగులు చేసి గెలిచింది. మయాంక్ అగర్వాల్ (81; 8 ఫోర్లు, 1 సిక్స్) మళ్లీ చెలరేగాడు. కెప్టెన్ కరుణ్ నాయర్ (70; 10 ఫోర్లు)తో తొలి వికెట్‌కు 155 పరుగులు జోడించాడు. ఈ టోర్నీ లో అత్యధిక (633) పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా మయాంక్ రికార్డులకెక్కాడు. నేడు ఆంధ్ర, సౌరాష్ట్రల మధ్య జరిగే రెండో సెమీస్ విజేతతో మంగళవారం ఫైనల్లో కర్ణాటక ఆడుతుంది.



సఫారీ గడ్డపై నారీభేరి

దక్షిణాఫ్రికా పర్యటనలో భారత నారీమణుల జట్టు చరిత్రకెక్కే సిరీస్‌లను కైవసం చేసుకుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మొదట వన్డే సిరీస్‌ను, తాజాగా టి20 సిరీస్‌నూ కైవసం చేసుకొని ఇక్కడ రెండు ఫార్మాట్లలలో నెగ్గిన తొలి జట్టుగా ఘనత వహించింది. శనివారం జరిగిన ఆఖరి టి20లో బ్యాటింగ్‌లో మిథాలీ రాజ్, ముంబై టీనేజ్ సంచలనం జెమీమా రోడ్రిగ్స్... బౌలింగ్‌లో శిఖా పాండే, రుమేలీ ధర్, రాజేశ్వరి అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నారు.

టి20 సిరీసూ భారత్ వశం

- ఆఖరి పోరులో 54 పరుగుల తేడాతో గెలుపు

కేప్‌టౌన్: భారత మహిళల జట్టు సఫారీ పర్యటనను దిగ్విజయంగా ముగించింది. ఆఖరి టి20లో హర్మన్‌ప్రీత్ బృందం 54 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘనవిజయం సాధించింది. ఐదు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ను భారత మహిళల జట్టు 3-1తో కైవసం చేసుకుంది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో చేజిక్కించుకున్న భారత్ వరుస సిరీస్‌లతో దక్షిణాఫ్రికా గడ్డపై చరిత్ర సృష్టించింది. శనివారం జరిగిన పోరులో మొదట బ్యాటింగ్ చేపట్టిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. అనుభవజ్ఞురాలైన మిథాలీ రాజ్ (50 బంతుల్లో 62; 8 ఫోర్లు, 3 సిక్సర్లు)తో పాటు టీనేజ్ సంచలనం జెమీమా రోడ్రిగ్స్ (34 బంతుల్లో 44; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపులు మెరిపించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (17 బంతుల్లో 27; 1 ఫోర్, 2 సిక్సర్లు) కూడా ధాటిగా ఆడింది. సఫారీ బౌలర్లలో మరిజనే కాప్, అయబొంగ కాకా, షబ్నిమ్ ఇస్మాయిల్ తలా ఒక వికెట్ తీశారు. అనంతరం దక్షిణాఫ్రికా జట్టు 18 ఓవర్లలో 112 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లు శిఖా పాండే (3/16), రుమేలీ ధర్ (3/26), రాజేశ్వరి గైక్వాడ్ (3/26) సమష్టిగా విజృంభించడంతో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ చేతులెత్తేశారు. మరిజనే కాప్ చేసిన 27 పరుగులే ప్రత్యర్థి ఇన్నింగ్స్ టాప్‌స్కోర్ కాగా... ట్రియాన్ 25 పరుగులు చేసింది. సిక్సర్లతో చెలరేగుతున్న కాప్ ఇన్నింగ్స్‌కు జెమీమా అద్భుతమైన క్యాచ్‌తో ముగింపు పలికింది. రుమేలీ బౌలింగ్‌లో మరిజనె కాప్ భారీ షాట్ బాదగా... బౌండరీ లైన్ దగ్గర జెమీమా కళ్లు చెదిరే క్యాచ్ అందుకోవడం మ్యాచ్‌లో హైలైట్. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ రెండూ మిథాలీకే లభించాయి.


సాక్షి రౌండప్
విజయవాడ
ఆదివారం | ఫిబ్రవరి | 25 | 2018
www.sakshi.com

ఎక్కువ సేపు ఫేస్‌బుక్ చూడటం కారణంగా 'ఫేస్‌బుక్ అడిక్షన్ డిజార్డర్' అనే మానసిక వ్యాధి వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

స్నేహమంటే ఇదేరా!



చిన్ననాటి స్నేహితులను కలసి మన జ్ఞాపకాలను పంచుకుంటే ఆ మధురమే వేరు. ఆ పాత స్మృతులను తలుచుకుంటూ ఒక్కసారిగా బాల్యంలోకి తొంగిచూస్తుంటే ఒళ్లు పులకరిస్తుంటుంది. తన చిన్ననాటి ఓ స్నేహితుడు కష్టాల్లో ఉన్నాడని తెలిసి చేరదీసి.. అతడిని మామూలు మనిషిని చేసి.. ఆహా అనిపించుకుంది. కెన్యాకి చెందిన ప్యాట్రిక్ హింగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడి.. దాదాపు జీవితం మొత్తాన్ని కోల్పోయాడు.. ఇదే సమయంలో అదృష్ట దేవత తలుపు తట్టింది. తనతో చిన్నప్పుడు చదువుకున్న వంజా వారా అనే అమ్మాయికి ప్యాట్రిక్ ఎదురయ్యాడు. అతడిని గుర్తుపట్టిన వారా ప్యాట్రిక్ జీవితాన్ని సమూలంగా మార్చేసింది. ఎన్నో ఆస్పత్రులు తిప్పి కావాల్సిన చికిత్సలు చేయించి కంటికి రెప్పలాగా చూసుకుంది. ప్యాట్రిక్ మామూలు మనిషి అవ్వడమే కాదు.. అన్ని దురలవాట్లకు దూరమై.. ఇప్పుడు బుద్ధిగా ఉద్యోగం చేసుకుంటూ తన కాళ్లపై తాను నిలబడ్డాడు.



భిక్షాటనతో పాఠశాలలకు సాయం

అన్నానగర్ (చెన్నై): భిక్షమెత్తగా వచ్చిన సొమ్ములో కొంత భాగాన్ని ఓ స్కూలుకు అందిస్తూ ఓ వృద్ధుడు అందరి మన్ననలు అందుకుంటున్నాడు. తమిళనాడు, తూత్తుకుడి జిల్లా సాత్తాన్‌కుళం సమీపంలోని ఆలంగినరు గ్రామానికి చెందిన భూల్ పాండి (68). ఇతని భార్య సరస్వతి. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నాడు. భూల్‌పాండి తన పిల్లలకు పెళ్లిళ్లు చేశాడు. క్రమంగా వారు అసహ్యించుకోవడంతో భూల్‌పాండి ఇంటి నుంచి బయటకి వచ్చిభిక్షమెత్తుకోవడం ప్రారంభించాడు. భిక్షాటనతో వచ్చిన డబ్బును పాఠశాలల విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు అందజేస్తున్నాడు.

బ్యాంకులు హ్యాండ్సప్!

మళ్లీ చుట్టుముట్టిన కరెన్సీ కష్టాలు

- పెద్దనోట్ల రద్దు నుంచీ వెంటాడుతున్న సమస్యలు
- ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లు భయంతో పెరిగిన విత్‌డ్రాలు
- ఐటీ నోటీసుల ఆందోళనతో తగ్గిన డిపాజిట్లు
- పెరుగుతున్న డిఫాల్టర్లతో ఖాతాదారులు దూరం
- నీరవ్ మోదీ దెబ్బతో బ్యాంకులపై సన్నగిల్లిన నమ్మకం
- జన్‌ధన్ ఖాతాల నుంచీ ఉపసంహరణ.. 40 శాతం ఖాతాలు క్లోజ్
- విత్‌డ్రా చేసుకునేవారికి నగదు సర్దలేక బ్యాంకులు సతమతం
- తెలుగు రాష్ట్రాల్లోని 60 శాతం బ్యాంకుల్లో నో క్యాష్
- ఏటీఎంల పరిస్థితి మరీ ఘోరం.. పనిచేస్తున్నవి 20 శాతమే



కడపలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు.. ఇటీవల ఆర్‌బీఐని నగదు కావాలని అభ్యర్థించింది. అంతే.. మూడు లారీల్లో రూ.2 కోట్లను పంపారు! అదేంటి లారీల్లో ఎందుకు పంపారంటారా? పంపినవన్నీ రూ.10 నాణేలు మరి! కూలీలను పెట్టి మరీ ఆ బస్తాలను దించుకుంది బ్యాంకు యాజమాన్యం. ఆర్‌బీఐ వద్ద తగినన్ని నోట్లు లేకపోవడంతో ఇలా నాణేల్ని పంపాల్సి వచ్చింది!

– నోట్ల కష్టాలకు ఇదో ఉదాహరణ

సాక్షి, బిజినెస్ విభాగం

పెద్ద నోట్ల రద్దు.. జనం నెత్తిన ఓ పిడుగు! దాచుకున్న డబ్బులు చేతికివ్వలేని బ్యాంకులపై విశ్వాసం తగ్గటానికదే నాంది. ఆ తర్వాత ఒక్కొక్కరిగా ఎగవేతదారులు బయటపడడంతో జనం ఆందోళన మరింత పెరిగింది. ఇంతలో.. ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లు వస్తోందంటూ కథనాలు ఖాతాదారుల్ని కంగారెత్తించాయి. రెండు లక్షలకన్నా ఎక్కువ డిపాజిట్ చేసినవారికి వచ్చిన ఐటీ నోటీసులు.. ఆ కంగారును మరింత పెంచాయి. ఇక వీటన్నిటినీ మరిచిపోయే దెబ్బ కొట్టాడు నీరవ్ మోదీ. రూపాయి హామీ లేకుండా ఏకంగా 11,400 కోట్లను దేశం దాటించేసి తానూ పరారైన నీరవ్.. భారతీయ బ్యాంకుల ఆయువుపట్టుపై కొట్టాడు. ఆ దెబ్బ జనం విశ్వాసానికి రాసిన మరణ శాసనమే! నిపుణుల మాటల్లో చెప్పాలంటే.. వీటి నుంచి మన బ్యాంకులు తేరుకోవటం అంత తేలికేంకాదు!!

నిపుణుల హెచ్చరికలు పక్కనపెడదాం! మనకు తక్షణం ఎదురవుతున్న ప్రమాదమేంటి? ఇంకేముంది. మళ్లీ పెద్ద నోట్ల రద్దునాటి పరిస్థితే. అప్పట్లోనైతే కొత్త నోట్లు లేవు. కాబట్టి ఏటీఎంల్లో, బ్యాంకుల్లో కటకట. మరి 15 నెలల తర్వాత.. అదికూడా వేల కోట్ల నగదును ముద్రించి పంపించాక కూడా ఎందుకిలా? ఎందుకంటే వరస పరిణామాలతో బెంబేలెత్తుతున్న జనం.. బ్యాంకుల్లో డిపాజిట్లను తగ్గించేశారు. కొందరు మానేశారు. వేతన జీవులు జీతం పడితే రెండ్రోజుల్లోనే ఖాళీ చేసేస్తున్నారు. చేతికందిన నోట్లను ఇళ్లలో ఉంచుకుంటున్నారు తప్ప వడ్డీకి ఆశపడి బ్యాంకుల్లో వేయటం లేదు. నగదు దందాలు మరింత పెరిగిపోయాయి. ఖాతాదారులు బ్రాంచీకి వచ్చి విత్‌డ్రా చేసినా తామేమీ చేయలేమని చేతులెత్తేస్తున్నాయి పలు బ్యాంకులు. ముందుముందు డిపాజిట్ల పరిస్థితి ఇలాగే సాగితే..? అమ్మో!! ఆ సంక్షోభాన్ని ఊహించలేం!!

తగ్గిన డిపాజిట్లు.. పెరిగిన విత్‌డ్రాలు

పెద్ద నోట్ల రద్దు తర్వాత నగదు కొరతతో మూతపడ్డ ఏటీఎంలలో 25 శాతం ఇప్పటికీ తెరుచుకోలేదు. నిజానికి గతేడాది మే తర్వాత పరిస్థితులు చాలావరకూ సద్దుమణిగాయి. మళ్లీ నగదు వ్యవస్థ కళకళలాడింది. కాకపోతే ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్‌ఆర్‌డీఐ) బిల్లు రానుందని వచ్చిన కథనాలు ఖాతాదారుల్లో వణుకు పుట్టించాయి. ఈ బిల్లుతో డిపాజిట్లకు గ్యారంటీ ఉండదని, బ్యాంకులు తమ ఇష్టానుసారం డిపాజిట్లను ఉంచేసుకుంటాయని కథనాలొచ్చాయి. దీనికితోడు 2 లక్షలకన్నా ఎక్కువ డిపాజిట్ చేసినవారికి ఐటీ నోటీసులు. వీటన్నింటినీ మించి నీరవ్ మోదీ దెబ్బ! ఈ పరిణామాలన్నీ బ్యాంకులపై జనానికి ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీంతో కొత్త డిపాజిట్లు తగ్గాయి. అదే సమయంలో నగదు విత్‌డ్రాలు పెరిగాయి. బ్యాంకుల్లో దాచుకున్న ఎఫ్‌డీలతోపాటు జన్‌ధన్ ఖాతాలనూ రద్దు చేసుకొని నగదు వెనక్కి తీసుకుంటున్నారు. ఈ దెబ్బకు బ్యాంకులలో గల్లా పెట్టెలు ఖాళీ అయ్యాయి. ''బ్యాంకింగ్ వ్యాపారం, ఆదాయంలో 70 శాతం ప్రభుత్వ రంగ బ్యాంక్‌లదే. దీన్ని కూకటివేళ్లతో సహా పెకిలించేందుకు కొందరు కార్పొరేట్లు పథకం వేశారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని 60 శాతం బ్యాంకుల్లో డబ్బుల్లేవు''అని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ నేషనల్ అడ్వైజర్ హర్షవర్ధన్ మాడభూషి చెప్పారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకుల్లో పరిస్థితి మరీ ఘోరంగా ఉందని 'సాక్షి'ప్రతినిధితో పేర్కొన్నారు. సేవింగ్స్ ఖాతాల నుంచి సొమ్ము విత్‌డ్రా అవుతుండటమే నగదు కొరతకు ప్రధాన కారణమని మరో అధికారి చెప్పారు. ''గతంలో సేవింగ్స్ ఖాతాలో వేతనం పడ్డాక నాలుగైదు రోజుల వరకూ ఖాతాల్లో సగానికి పైగా డబ్బుండేది. నోట్ల రద్దు తర్వాత అకౌంట్‌లో జీతం పడిన 10 గంటల్లోపు డ్రా చేసేస్తున్నారు''అని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ ఒకరు వ్యాఖ్యానించారు.

పరిస్థితి మారిందిలా..

నిజానికి దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థలో ఎప్పుడూ రుణాలకన్నా డిపాజిట్లు దాదాపు 40 లక్షల కోట్ల మేర అధికంగా ఉంటాయి. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం డిసెంబర్ నాటికి డిపాజిట్లు రూ.125 లక్షల కోట్లు కాగా మొత్తం రుణాలు రూ.85 లక్షల కోట్లు. కానీ తర్వాత ఈ పరిస్థితి పూర్తిగా మారింది. అందువల్లే ఇబ్బందులు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ''తెలుగు రాష్ట్రాల్లో ఏపీలో 6,552, తెలంగాణలో 4,875 బ్యాంక్ బ్రాంచీలున్నాయి. వీటిల్లో 8 కోట్ల ఖాతాలున్నాయి. ఇక్కడ రూ.లక్ష కోట్ల వరకు డిపాజిట్లుంటే.. రూ.90 వేల కోట్ల వరకు రుణాలుంటాయి''అని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రీజినల్ రూరల్ బ్యాంక్ ఆఫీసర్స్ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. ''డిపాజిట్ల కంటే విత్‌డ్రాలు పెరిగాయి. దీంతో అనధికారికంగా నగదు ఉపసంహరణలపై నియంత్రణ పెట్టాం. రోజుకు గ్రామాల్లో రూ.5 వేలు, పట్టణాల్లో రూ.10–30 వేలకు మించి ఇవ్వటం లేదు''అని ఓ బ్యాంకు ఉన్నతాధికారి చెప్పారు.

లక్ష కోసం మూడ్రోజుల ప్రదక్షిణ

విజయవాడలోని ఆంధ్రాబ్యాంకు బ్రాంచీకి రెండ్రోజుల కిందట ఓ ఖాతాదారు వెళ్లి తన డిపాజిట్‌ను ఉపసంహరించుకున్నాడు. లక్ష రూపాయల నగదు అడిగాడు. వారు ఆ డబ్బులివ్వటానికి మర్నాడు రమ్మన్నారు. నగదు లేదని మూడురోజులుగా తిప్పుతున్నారు తప్ప తన పని కాలేదని సదరు వ్యక్తి వాపోయాడు. ఇక శ్రీకాకుళంలో ఓ విద్యార్థిని కాలేజీ ఫీజుకు డబ్బులు విత్‌డ్రా చేసుకోవటానికి ఎస్‌బీఐకి వెళ్తే.. వారు 15 వేలు కావాల్సిన చోట 5 వేలిస్తామని, 8 వేలిస్తామని బేరం పెట్టారు. చివరకు ఆమె నాలుగు గంటలపాటు అదే పనిగా కూర్చుని తన అవసరాన్ని చెప్పటంతో డిపాజిట్లు వచ్చేదాకా చూసి సాయంత్రానికిచ్చారు. ''గత 3 నెలలుగా గుంటూరు జిల్లాలో జాతీయ బ్యాంక్‌ల నుంచి ఏకంగా రూ.2,800 కోట్లు విత్‌డ్రా చేశారు. వరంగల్‌లో గడిచిన 10 రోజుల్లో రూ.9 కోట్ల నగదు విత్‌డ్రా చేసుకున్నారు. డిపాజిట్లు అందులో సగం కూడా లేవు''అని ఓ బ్యాంకు అసోసియేషన్ అధ్యక్షుడు వివరించారు.

దేశంలో మొత్తం బ్యాంకు శాఖలు:	1,35,946
సేవింగ్స్ ఖాతాలు:	38.8 కోట్లు
కరెంట్ ఖాతాలు:	2.83 కోట్లు
జన్‌ధన్ ఖాతాలు:	31.11 కోట్లు

బ్యాంక్‌లకు రాని రూ.2 వేల నోట్లు

సాధారణంగా జాతీయ బ్యాంక్‌కు రోజుకు రూ.60 లక్షల నగదు కావాలి. ఇందులో రూ.30 లక్షలు బ్యాంకులో పంపిణీకి, 20 లక్షలు ఏటీఏంలో పంపిణీకి, రూ.10 లక్షలు రిజర్వ్‌గా ఉపయోగపడతాయి. కానీ గత ఆరేడు నెలలుగా వచ్చే నగదు రూ.20 లక్షలకు మించట్లేదని ఓ సీనియర్ బ్యాంక్ అధికారి చెప్పారు. ''ఆరేడు నెలలుగా బ్యాంకుల్లో రూ.2 వేల నోట్ల డిపాజిట్లు పూర్తిగా తగ్గిపోయాయి. సగటున బ్యాంక్ బ్రాంచీకి రోజూ రూ.10 లక్షల విలువైన రూ.2 వేల నోట్లు వస్తాయి. కానీ రెండు నెలలుగా ఇవి 4 లక్షలకు పడిపోయాయి. జనం తమ వద్దకు వచ్చిన రూ.2 వేలు, రూ.500 నోట్లను తమ వద్దే ఉంచుకుంటున్నారు''అని ఆయన చెప్పారు. గత ఆరేడు నెలలుగా జన్‌ధన్ ఖాతాల్లోని సొమ్మును కూడా ఖాతాదారులు విత్‌డ్రా చేసుకుంటున్నట్లు ప్రముఖ ప్రైవేటు బ్యాంకు అధికారి ఒకరు చెప్పారు. జీరో సొమ్ముతో జన్‌ధన్ ఖాతాలు ఆరంభమైనా.. తర్వాత వీటిల్లో కనీసం రూ.100 ఉంచాలన్న నిబంధన పెట్టారు. దీంతో చాలా మంది ఖాతాలు మూసేశారు. ఖాళీ ఖాతాలను నిర్వహించడం, పర్యవేక్షించడం భారంగా మారుతుండటంతో 40 శాతం ఖాతాల్ని తొలగించే పనిలో ఉన్నామని మరో బ్యాంకు అధికారి చెప్పారు. ఏటీఎంల పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. దేశంలోని మొత్తం ఏటీఎంలలో కేవలం 20 శాతం మాత్రమే పనిచేస్తున్నాయి.

వైఎస్సార్‌టీఎఫ్ అడహాక్ కమిటీ నియామకం

సాక్షి, అమరావతి: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ (వైఎస్సార్‌టీఎఫ్) రాష్ట్ర నూతన అడహాక్ కమిటీని శనివారం ఎంపిక చేశారు. వి.రెడ్డిశేఖరరెడ్డి (చిత్తూరు)ని అధ్యక్షుడిగా, వి.సుధీర్ (పశ్చిమగోదావరి)ను ఉపాధ్యక్షుడిగా, కె.వెంకటరెడ్డి (ప్రకాశం)ని కోశాధికారిగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. విజయవాడలో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మరో 14 మందిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ వెన్నపూస వేణుగోపాలరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ..విద్యావ్యవస్థను ప్రభుత్వం భ్రష్టుపట్టిస్తోందని విమర్శించారు. ప్రైవేటీకరణ కుట్రను తిప్పికొట్టాలని, సీపీఎస్ విధానం దుర్మార్గమని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి రాగానే సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అభినందనీయులన్నారు. పీఆర్సీ బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ ద్రోహం చేస్తోందని విమర్శించారు. సమావేశంలో ఆయా జిల్లాలకమిటీ చైర్మన్లుగా అనంతపురానికి గిరిధరరెడ్డి, కడపకు రమణారెడ్డి, చిత్తూరుకు రెడ్డి శేఖరరెడ్డి, నెల్లూరుకు జి.మోహన్, ప్రకాశానికి వెంకటరెడ్డి, గుంటూరుకు ఫ్రాన్సిస్ కిషోర్, కృష్ణాకు పూర్ణచంద్రరావు, పశ్చిమగోదావరికి టి.గోవిందరాజులు ఎంపికయ్యారు. వీరు కాకుండా వై.రాంబాబు, జె.సుబ్రహ్మణ్యంలను ఎన్నుకున్నారు.

సత్యదేవుని సన్నిధిలో జస్టిస్ బాలయోగి



ఆలయం వద్ద కుటుంబసభ్యులతో జస్టిస్

అన్నవరం (ప్రత్తిపాడు): ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.బాలయోగి తన కుటుంసభ్యులతో కలసి శనివారం తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలోని శ్రీ సత్యదేవుడిని దర్శించి పూజలు చేశారు. వీరికి ఆలయం వద్ద పండితులు,అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులందజేయగా, స్వామివారి ప్రసాదాలను ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్యశ్రీనివాస్ అందజేశారు.

ప్రధాని చెబితేనే 'అనంత'లో కియా

బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి



సాక్షి, అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ చెబితేనే కియా సంస్థ అనంతపురం జిల్లాలో యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మిత్ర పక్షమైన తెలుగుదేశం పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తుండటం ఆశ్చర్యాన్ని కల్గిస్తోందన్నారు. హోదా రాదని తెలిసి ప్యాకేజీకి ఒప్పుకున్న మీరు, ఇప్పుడు అదే మాట మేము మాట్లాడితే.. దొంగలం, ఏజెంట్లు, కుక్కలం అని అంటారా అని దుయ్యబట్టారు. గ్రాఫిక్ బొమ్మల కోసం రూ. 3,500 కోట్లు, సచివాలయంలో షెడ్డుల ఏర్పాటు కోసం అడుగుకు రూ. 6,500 ప్రకారం గొప్పగా ఖర్చు చేసినా ఆ విషయమై తాము విమర్శించడం లేదని ఎద్దేవా చేశారు. ఒక బీసీ కులానికి చెందిన వ్యక్తి ప్రధాని అయితే ఓర్చుకోరా, కాపు కులానికి చెందిన వీర్రాజు మాట్లాడితే ఒప్పుకోరా, ఒక దళితుడు దారా సాంబయ్యను ఏజెంట్ అంటారా? అని నిలదీశారు.

విలువలతో కూడిన విద్య అవసరం

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్
- వైభవంగా విశ్వభారతి స్వర్ణోత్సవాలు
- విశ్వభారతి వైజ్‌ఉడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న జస్టిస్ జాస్తి చలమేశ్వర్

వానపాముల (గుడివాడ): దేశ భవిష్యత్తును నిర్ణయించే పాఠశాలల్లో విలువలు తగ్గిపోతున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. విలువలతో కూడిన విద్య అవసరమని, విద్యార్థులు తమకు ఇష్టమైన అంశాల్లో రాణించేలా విద్యాబోధన ఉండాలని సూచించారు. విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ స్వర్ణోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం, వానపాముల గ్రామంలో ఉన్న విశ్వభారతి వైజ్‌ఉడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తొలుత వైజ్‌ఉడ్ స్కూల్ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ఆవిష్కరించారు. అనంతరం హాస్టల్ భవనాల ప్రారంభోత్సవ శిలాఫలకాలను సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కొసరాజు వీరయ్య చౌదరి ఆవిష్కరించారు. తరువాత స్వర్ణోత్సవాల ప్రారంభ సూచికంగా జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ జాస్తి చలమేశ్వర్ మాట్లాడుతూ.. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పించిన విశ్వభారతి చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణను ఆయన అభినందించారు. పాఠశాల విద్యారంగంలో విశ్వభారతి 50 ఏళ్ల ప్రస్థానం పూర్తిచేసుకోవడం అభినందనీయమన్నారు. సీవీసీ కొసరాజు వీరయ్య చౌదరి మాట్లాడుతూ.. ఎంతో మంది విశ్వభారతి విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం అభినందనీయమన్నారు. విశ్వభారతి విద్యార్థుల విజయాలు ఈ ప్రాంతానికి గర్వకారణమని ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. కేంద్రీయ హిందీభాషా సంఘం సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాధినేతలు మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకుంటుంటే.. మన ప్రజలు మాత్రం విదేశీ మోజులో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. 1968లో 70 మంది విద్యార్థులతో ప్రారంభమైన విశ్వభారతి పాఠశాల.. నేడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది... దేశవిదేశాల్లో తమ విద్యార్థులు సత్తా చాటుతుండడం గర్వంగా ఉందన్నారు. ప్రతి ఏటా ఐఐటీ వంటి జాతీయ విద్యాసంస్థల్లో తమ విద్యార్థులు మొదటి పది స్థానాల్లో నిలిస్తున్నారని చెప్పారు.

పూర్వ విద్యార్థులకు సన్మానం

విశ్వభారతిలో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించిన పూర్వ విద్యార్థును ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పాఠశాల డైరెక్టర్ ప్రణీత్, విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, అక్కినేని నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు సుప్రియ, సుమంత్, నాగసుశీల, గుడివాడ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ ఆర్డీఓ ఎం.చక్రపాణి, గుడివాడ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎ.శామ్యూల్ తదితరులు హాజరయ్యారు.

'భోగాపురం టెండర్ రద్దు చేయాలని మేమే సలహా ఇచ్చాం'



సాక్షి, విశాఖపట్టణం: భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు టెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లు పిలవాల్సిందిగా తామే సలహా ఇచ్చినట్లు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి అశోక్ గజపతిరాజు తెలిపారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ)కు మెయింటెనెన్స్ రిపేర్ ఓవరాలింగ్ (ఎంఆర్‌వో) నిర్వహణ సామర్థ్యం లేకపోవడంతో కొత్త నిబంధనలతో టెండర్లు పిలవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చినట్లు చెప్పారు. ఏఏఐ దక్కించుకున్న భోగాపురం ఎయిర్‌పోర్టు టెండరును రద్దుచేసి కొత్త టెండర్లను పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిపై మంత్రి స్పందిస్తూ ఏఏఐకి ఎంఆర్‌వో అనుభవం లేకపోవడంతో నాగపూర్‌లోని ఎంఆర్‌వో నిర్వహణ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పిందన్నారు. తాను కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేనాటికి దేశంలోని విమానాలు ఎంఆర్‌వో కోసం ఏటా 750 మిలియన్ డాలర్ల వ్యయం చేస్తున్నాయని, ఈ మొత్తం సింగపూర్, దుబాయ్, శ్రీలంక దేశాలకు వెళుతోందన్నారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.